సంపుటము XIII
నెం. 6

20 మార్చి, 1991
బుధవారము,
(శక.సం. 1912,
ఫాల్గుణ 1-29)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజి.నెం.
1.	ప్రశ్నలు – వాగ్రూపక సమాధానములు	.. 681
2.	స్వల్ప వ్యవధి ప్రశ్న – సమాధానములు	.. 728
3.	విశేషాధికారముల సమస్య:–	
	భారత ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యను గురించి.	.. 731
4.	సభా కార్యక్రమము	.. 734
5.	ప్రకటన:–	
	1. సభా సమక్షములో ఉంచిన పత్రములు	.. 751
	2. సభా సమక్షములో పెట్టిన పత్రము:–	
	సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు	.. 752
6.	ప్రభుత్వబిల్లు:–	
	1991, ఆంధ్రప్రదేశ్ శిక్షణపొందని ఉపాధ్యాయుల విద్యా సర్వీసు (సర్వీసుల క్రమబద్ధీకరణ మరియు వేతన నిర్ధారణ) బిల్లు: – (ప్రవేశపెట్టబడినది)	.. 754

(తరువాయి 3వ కవర్పులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసన సభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది

J.No. 6 1991.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	.. .. ..
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. శ్రీవాదరావు
	:	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	:	శ్రీ పి. రామయ్య
	:	డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి
కార్యదర్శి	:	శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
ఉపకార్యదర్శులు	:	శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి
	:	శ్రీ ఏ. పద్మనాభన్
	:	శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎన్. స్వామిదాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ పి. మల్లికార్జున సింగ

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమ్మైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాటికి సమాధానములు

DEVELOPMENT OF TRIBAL AREAS

41-

*1707-(z)-Q.- Sarvasri T. Purushothama Rao, (Warangal), P.V. Ranga Rao (Hanumakonda), D.S. Redyanaik (Dornakal), P. Kista Reddy (Narayankhed), K.R. Suresh Reddy (Balkonda), R. Damodar Reddy (Thungathurti), T. Jeevan Reddy (Jagityal), C. Damodar Rajanarasimha (Andole), V. Jagapathi Rao (Karimnagar), J. Ratnakar Rao (Buggaram), P. Narasimha Reddy (Zaheerabad), R. Ravindranadha Reddy (Alampur), and B. Bal Reddy (Karwan):- Will the MINISTER FOR TRIBAL WELFARE be pleased to state:

(a) whether it is a fact that International Fund for Agriculture Development (IFAD), Paris has agreed to finance Rs. 64 crores for the development of the Tribals in certain districts of Andhra Pradesh;

(b) if so, the districts covered under this scheme and the criteria adopted in the selection of districts; and

(c) the details regarding the district-wise tribal population and their percentage in the total state tribal population be placed on the Table of the House?

*An asterisk before the name indicates confirmation by the Member.

Minister for Tribal Welfare (Sri K. Bhim Rao):-

(a) It is fact that International Fund for Agriculture Development, Rome (not France) has agreed to finance for implementation of Andhra Pradesh Tribal Development project at a cost of Rs. 77.00 crores for the benefit of 63,370 tribal families in four Integrated Tribal Development Agencies and entered into agreement with Government of India and State Government on 18-12-1990.

(b) The following districts are covered:-
1. Srikakulam
2. Vizianagaram.
3. Visakhapatnam.
4. East Godavari.

The criteria followed is the continguity of the areas and existance of large number of Podu Cultivators.

(c) The total Scheduled Tribe population in the districts as per 1981 Census is 31,76,001. A statement showing the district-wise tribal population and their percentage to the total Scheduled Tribes population is laid on the Table of the House.

PAPER TO BE LAID ON THE TABLE OF THE HOUSE TO L.A.Q (STARRED) NO. 1707-Z

Sl. No.	District	Tribal Population	Percentage to the State Tribal Population
(1)	(2)	(3)	(4)
1.	Srikakulam	1,05,142	3.31
2.	Vizianagaram	1,53,344	4.82
3.	Visakhapatnam	3,54,127	11.15
4.	East Godavari	1,43,422	4.51

సమాధానములు·

(1)	(2)	(3)	(4)
5.	West Godavari	66,586	2.09
6.	Krishna	66,927	2.1
7.	Guntur	1,39,749	4.4
8.	Prakasam	77,847	2.45
9.	Nellore	1,77,497	5.58
10.	Chittoor	78,834	2.48
11.	Cuddapah	37,580	1.18
12.	Anantapur	82,026	2.58
13.	Kurnool	39,914	1.25
14.	Mahaboobnagar	1,55,240	4.88
15.	Ranga Reddy	72,656	2.88
16.	Hyderabad	14,488	0.45
17.	Medak	68,516	2.15
18.	Nizamabad	90,262	2.84
19.	Adilabad	2,72,886	8.59
20.	Karimnagar	60,567	1.9
21.	Warangal	2,92,772	9.2
22.	Khammam	4,29,959	13.53
23.	Nalgonda	1,95,660	6.16
	Total:	31,76,001	--

శ్రీ డి ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కొరకు కేటాయించిన రు· 64 కోట్లలో మైదాన ప్రాంతాలలో వున్న ప్రజల గురించి ఏమయినా డబ్బు ఖర్చు పెడుతున్నారా? మైదాన ప్రాంతాలలో ఏ కార్యక్రమాలు తీసుకున్నారు?

శ్రీ కె భీంరావు – అధ్యక్షా, ప్రత్యేకంగా పోగు కల్టివేటర్స్ పునరావాసం కొరకు రు 77 కోట్లు ఖర్చు చేయడం జరిగింది· శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్లలో కల్టివేటర్స్

మెజారిటీ పాపులేషన్ వున్నది. ఐ.ఎఫ్.ఎ.డి. స్కీము ద్వారా చేస్తున్నాము. ప్లెయిన్ ఏరియాలో వేరే మాడా ప్రాజెక్టులు వున్నవి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– వారు ఇచ్చిన లెక్కల ప్రకారం ఇప్పుడు మొత్తం రాష్ట్రంలో 31 లక్షల గిరిజన జనాభా వున్నది. అందులో దాదాపు 23 లక్షల మంది మైదాన ప్రాంతాలలోను, మిగతా వారు ఏజెన్సీ ప్రాంతాలలోను నివశిస్తున్నారు. మైదాన ప్రాంతాలకు ప్రభుత్వం ఇంత వరకు ఏ కార్యక్రమాలు తీసుకొని డబ్బు ఖర్చు పెడుతున్నారు? కేంద్రం ఇచ్చే డబ్బు కూడా ఏజెన్సీ ప్రాంతాలకే ఖర్చు పెడుతున్నారు. కానీ మైదాన ప్రాంతాలలో వున్న 23 లక్షల మందికి అందులో 5 శాతం డబ్బు కూడా ఖర్చు పెట్టడం లేదు. నిజంగా ఇది చాలా అన్యాయం. గిరిజనులు అని చెప్పడం చెబుతున్నారు కానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు. మాడా ప్రాజెక్టు ద్వారా ఏదో ఆర్థిక సహాయం – ఏదన్నా మోటార్లు యివ్వడం కానీ, బావులు త్రవ్వడం కానీ, మంచి నీటి సౌకర్యం కానీ, రోడ్లు వసతి కానీ, ఆశ్రమ పాఠశాలలు కానీ, రెసిడెన్షియల్ స్కూల్స్‌కానీ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మైదాన ప్రాంతాలలో కనిపించడం లేదు. మైదాన ప్రాంతాలలోని గిరిజనులకు కనీసం ఇరిగేషన్ సౌకర్యం సేఫ్టీ ట్యాంక్స్, బావులు త్రవ్వడం ఇలాంటి సౌకర్యాలు కల్పించాలి. ముఖ్యంగా రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టల్స్ ఒక్కటి కూడా అక్కడ యివ్వలేదు. తప్పని సరిగా ఆ సౌకర్యాలు కల్పించే అవకాశం కలుగజేయాలని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. భీంరావు:– మైదాన ప్రాంతాలలో ఆల్‌రడీ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ వున్నాయి. మాడా ప్రాజెక్టులు కూడా వున్నాయి. వాటి ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఇప్పుడు కూడా మెంబర్ చెప్పినట్లు బడ్జెట్‌లో డబ్బు తక్కువగా వున్నది. దాని గురించి కూడా ఆలోచన చేస్తున్నాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– మైదాన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ వున్న మాట వాస్తవం కాదు. ఇది తప్పుడు సమాచారం. ఉన్నది వున్నట్లు చెప్పడం సరైన పద్ధతి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మైదాన ప్రాంతాల విషయంలో శ్రద్ధ తీసుకొంటారా అని అడుగుతున్నారు.

సమాధానములు·

శ్రీ కె· భీంరావు:– తప్పకుండా తగిన శ్రద్ధ తీసుకుంటాము·

శ్రీ డి· శ్రీపాదరావు:– అంతర్జాతీయ నిధి నుంచి ఒకటేమో ఏజెన్సీ ఏరియాకు, రెండు మైదాన ప్రాంతాలకు డబ్బు వస్తుంది· ఏజెన్సీ ఏరియాకు పాపులేషన్ బేసిస్ మీద వారు ఇచ్చే పర్సంటేజ్ సరిగ్గా రాసిది ఏజెన్సీ ఏరియా అని డిక్లేర్ కాదు· అయితే కొన్ని గ్రామాలలో ఎస్·టి· పాపులేషన్ ఎక్కువగా వున్నది· ఎస్·టి· పాపులేషన్ గ్రామాలను మైదాన ప్రాంతాలుగా తీసుకొని అక్కడ రెసిడెన్షియల్ స్కూల్స్ కానీ, వాటర్ సప్లయ్ స్కీమ్స్ కానీ మాడా ప్రాజెక్టుల ద్వారా ఇచ్చే ఫండ్స్‌లో తీసుకోలేదు· ఉదాహరణకు మాదగ్గర వున్న మంతెని, మహాదేవపురంలో మైదాన ప్రాంతాలు వున్నవి· వారు ఏజెన్సీ ఏరియాలలో ఏ స్కీములు ఇంప్లిమెంట్ చేస్తున్నారో అదే విధంగా ఇక్కడ వున్న ఉద్యోగులకు కూడా ఏజెన్సీ ఏరియాలో ఇచ్చినట్లు పర్సంటేజ్ ఎక్కువ ఇచ్చుకుంటూ, వాటర్ సప్లయ్ స్కీమ్స్, లోన్స్ ఇంప్లిమెంట్ చేస్తారా? అంతేగాకుండా ఆ గ్రామాలను వారు ఏజెన్సీ ఏరియా క్రింద డిక్లేర్ చేస్తారా? ఈ నిధులను ఖర్చు పెట్టవలసిన అవసరం వున్నది·

శ్రీ కె· భీంరావు:– ఏజెన్సీ ఏరియగా డిక్లేర్ చేయలేము· మెంబర్ చెప్పిన ప్రకారంగా వాటర్ సప్లయ్ స్కీమ్స్, స్కూల్స్ తప్పకుండా టేకప్ చేస్తాము· పరిశీలనలో వున్నవి·

శ్రీ కె· మాధవరెడ్డి:– అధ్యక్షా, అంతర్జాతీయ నిధి క్రింద ఇంతవరకు ఎన్ని కోట్ల రూపాయలు విడుదల చేయబడ్డాయి· అందులో నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ డెవలప్‌మెంట్ కార్యక్రమం క్రింద ఎంత ఖర్చు చేశారు? ఎందుకంటే అక్కడ ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన కార్యక్రమాలు తీసుకోకపోతే ఆ డబ్బు కూడా మిగిలిపోయే పరిస్థితి వున్నది· ఆ డబ్బు ఖర్చు చేయడానికి ఏ, ఏ కార్యక్రమాలు తీసుకో బోతున్నారు?

శ్రీ కె· భీంరావు:– ఈ ప్రాజెక్టు అక్టోబరు మొదటి తేదీనుంచి ఉ· 8–40
స్టార్టు అవుతుంది· దీనికి గాను 1·25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి అంచనావేయబడింది· మాకు గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి టోటల్ ఎమౌంటు రాలేదు· అందువల్ల దీనికి సంబంధించిన లెక్కలు యిపుడు చెప్పలేదు·

శ్రీ ఏ. మాధవరెడ్డి.– ఇపుడు మంత్రిగారు గత సంవత్సరం విషయం చెబుతున్నారు. ఇపుడు దీనికి కేటాయించిన డబ్బు విడుదల కాకపోవడానికి కారణం ఏమిటి? దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం అలక్ష్యమా? గిరిజనులకు డబ్బు ఖర్చు చేస్తున్నామని ప్రచారం చేస్తూ ప్రాజెక్టులు కట్టకుండా దానికి కారణాలు కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బు రాలేదని అంటున్నారు. డబ్బు రానిదే ఎందుకు ప్రచారం చేస్తున్నారు?

శ్రీ కె. భీంరావు:– ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఫార్మాలిటీస్ పూర్తి కాలేదు. అవి పూర్తి అయిన తరువాత పని ప్రారంభం అవుతుంది.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– ఇంతవరకూ యీ ప్రాజెక్టుకు సంబంధించిన క్లియరెన్సుకు ఫార్మలిటీస్ పూర్తి కాలేదంటే దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యమా?

శ్రీ కె. భీంరావు:– 1990 సంవత్సరానికి గాను 1.25 కోట్ల రూపాయలు రిలీజ్ అయింది. 1991 సంవత్సరానికి 2 కోట్ల రూపాయలు రిలీజ్ చేయబడతాయి.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, 64 కోట్ల రూపాయలు కాగితాలమీద యిస్తామని వ్రాసుకున్నారు తప్ప ఫండ్స్ రిలీజ్ కాలేదు. ఈ డబ్బుతో ఎన్ని కిలోమీటర్లు రోడ్లు వేసారు? ఎన్ని చెక్ డామ్స్ కట్టారు? ఈ మూడు సంవత్సరాలకు గాను రిలీజ్ అయిన డబ్బు 64 కోట్ల రూపాయలు దేనికి ఖర్చుపెట్టారో వివరాలు చెబుతారా?

శ్రీ కె. భీంరావు:– ఇపుడు గౌరవ సభ్యులు రిమోట్ ఏరియాల గురించి అడుగుతున్నారు. ఆ ఇన్‌ఫర్‌మేషన్ నా దగ్గరలేదు.

శ్రీ ఎం. ఓంకార్:– మంత్రిగారు యీ ప్రాజెక్టు క్రింద ట్రయిబల్స్‌కు 77 కోట్ల రూపాయలు పోడు వ్యవసాయానికి యిచ్చినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఆ స్కీములు ఏమిటో సభా సమక్షంలో పెడతారా? రెండవది నాన్ షెడ్యూల్ ఏరియాలలో ట్రయిబల్స్ కోసము పేర్కొన్న డబ్బు షెడ్యూలు ఏరియా లోని కొండరెడ్లు మొదలగువారి కోసము ఉద్దేశించినది లంబాడీలు వినియోగించుకోకుండా మీరు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా?

సమాధానములు·

శ్రీ కె· భీంరావు:– ఇపుడు గౌరవ సభ్యులు చెప్పిన సూచనలు ప్రభుత్వం పరిశీలనలో వున్నవే· ఎక్కడా ఎవరికీ ట్రాయిబల్స్‌కు అన్యాయం జరగకూడదని ప్రయత్నాలు చేస్తున్నాము· తప్పకుండా సభ్యులు చెప్పి నటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొంటాము·

నిజాం చక్కెర కర్మాగారానికి చెందిన వ్యవసాయ క్షేత్ర భూమిలో నష్టాలు

42–

*2050–సర్వశ్రీ ఎం· వెంకటేశ్వర రావు (డిచ్‌పల్లి), కె·రమాకాంత్ (బోధన్), ఎన్· ఆంజనేయులు (ఎల్లారెడ్డి), కె· బిక్షం (బూర్గంపహాడ్), కె· గంగాధర్ (బాన్సువాడ):– చక్కెర పరిశ్రమ, వాణిజ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజాం చక్కెర కర్మాగారానికి చెందిన 16,000· ఎకరాల వ్యవసాయ క్షేత్ర భూమిలో నష్టాలు వస్తున్న విషయం వాస్తవమేనా:

(ఆ) సదరు భూములను అయాక్షేత్రాల కార్మికులకు కౌలుకిచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్‌జాని):–

(అ) అవునండీ, చెరకు పంట సాగునీటి అవసరాలకు నిజాం సాగర్ రిజర్వాయరు లో నమ్మకంగా నీరు లభించడం లేదు పంటల సాగు విధానంలో తీవ్ర మార్పులు కలిగాయి· అప్పటినుండి కంపెనీకి చెందిన చెరకు క్షేత్రాలకు నష్టాలు సంభవిస్తున్నాయి·

(ఆ) లేదండీ, కంపెనీ భూములను క్షేత్ర కార్మికులకు కౌలుకిచ్చే ప్రతిపాదన ఏదీ లేదు·

శ్రీ ఎం· వెంకటేశ్వరరావు:– మంత్రిగారు యీ షుగర్ ఫ్యాక్టరీలకు కేటాయించిన భూములలో వేసిన పంటలవల్ల నష్టాలు వస్తున్నాయని అంగీకరించారు· 15 టన్నులు ఎకరానికి చెరుకు దిగుబడి వస్తున్నది· అందువల్ల ప్రభుత్వం పేదవారికి భూములను పంచిపెట్టే ఉద్దేశ్యంతో ఉన్నారు కాబట్టి యీ నిజాము షుగర్ ఫ్యాక్టరీ వారి భూములను మొత్తం 16,000 ఎకరాలను పేదవారికి పంచియివ్వాలని కోరుతున్నాను· దీనికి మంత్రిగారు అంగీకరిస్తారా?

శ్రీ మహమ్మద్‌జానీ:– అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని చెబుతున్నాను అవి నిజాము ఫ్యాక్టరీ వారి స్థలాలు. ఆ విధంగా ఉన్న స్థలాలను పేద వారికి పంచడమనేది మంచి పద్ధతి కాదు ఆ భూములను సాగులోనికి తీసుకురావడానికి కృషిచేస్తాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– నిజాము షుగర్ ఫ్యాక్టరీలు నష్టములో నడుస్తున్నాయి కాబట్టి ప్రస్తుతానికి ఆ భూములలో లాభసాటిగా పంటలను వేయడానికి సాధ్యము కాదు. 10,000 ఎకరాలు ఆ విధంగా నష్టాలు పడుతూ ఫ్యాక్టరీవారు ఉంచుకునే కన్న వారికి చెందిన భూములను పేదలకు పంచితే వారు లాభదాయకమైన పంటలు పండించుకుంటారు కదా?

శ్రీ మహమ్మద్‌జానీ:– నిజాము షుగర్ ఫ్యాక్టరీవారికి ఉన్న భూములను పేదవారికి యిచ్చే ప్రశ్నలేదు. వారికి ఉన్న మొత్తము భూములను సాగు లోనికి తీసుకురావడానికి కృషిచేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– ఇపుడు యీ భూములలో 16 టన్నుల చెరకు కంటె ఎక్కువ పండడములేదు. అందువల్ల నిజాము షుగర్ ఫ్యాక్టరీ వారు ఆ భూములను ఉంచుకొని ఏమి లాభము?

శ్రీ మహమ్మద్‌జానీ:– మేము ఎకరాకు 26 టన్నులు షుగర్ కేన్ పండించడానికి కృషిచేస్తున్నాము.

శ్రీ కె. రమాకాంత్.– అధ్యక్షా, యీ నిజాము షుగర్ ఫ్యాక్టరీ వారికి సంబంధించిన భూములు నా నియోజకవర్గంలో కూడా ఉన్నాయి బోధన్‌లో షుగర్ ఫ్యాక్టరీ ఉన్నది. అక్కడ 16,000 ఎకరాలు భూమిలోనూ 5 వేల ఎకరాలు మాత్రమే సాగుబడి చేస్తున్నారు. ఆ ఫ్యాక్టరీలకిందఫీల్డ్ ఆఫీసర్సు, యంత్రసామగ్రి ఉండి కూడా ప్రక్కనే ఉన్న భూములలో పండించే షుగర్‌కేన్ 25 టన్నుల చొప్పున కూడా యీ భూములలో పండించ లేకపోతున్నారు. ఎకరానికి 15 టన్నులు షుగర్‌కేన్ మాత్రమే పండిస్తున్నారు. అక్కడ ఉన్న సిబ్బందికూడా బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారు. కాబట్టి ఈ వ్యవహారాలన్ని ఎంక్వయిరీ చేయడానికి ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను. అపుడే ఇందులోని అవకతవకలు బయట పడతాయి. తరువాత అక్కడ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు ఇళ్ల స్థలాలు లేకుండా చేస్తున్నారు. వారు 30 సంవత్సరాల నుంచీ కూడా ఫ్యాక్టరీలలోపనిచేసినవారు ఉన్నారు. అటువంటి వారికి వ్యవసాయానికి పనికి రాని భూములను ఇళ్ల స్థలాలకొరకు కేటాయించవలసిందిగా కూడ కోరు తున్నాను.

సమాధానములు·

శ్రీ మహమ్మద్‌జాని:– ఇపుడు అక్రమాలు గురించి గౌరవసభ్యులు చెబుతున్నారు· కాని స్పెసిఫిక్‌గా ఏమైనా ఎలిగేషన్స్ చెబితే వాటిమీద పరిశీలన చేయిస్తాము· కాని దీనిమీద హౌస్ కమిటీని వేయవలసిన అవసరంలేదు· తరువాత 16 వేల ఎకరాలలో 13 వేల ఎకరాలు మాత్రమే సాగుబడి అవుతున్నాయని అంటున్నారు· వేస్ట్ లాండును వర్కబుల్‌కు మిగులు భూములు కిందపంచమని అంటున్నారు· ఆ నిజాముషుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన భూములను మేము వేరొకరికి సరెండర్ చేయడానికి సిద్ధంగా లేమని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఏమైనా ఎలిగేషన్స్ ఉంటే తమదృష్టికి తీసుకురమ్మని చెబుతున్నారు· అవకతవకలు జరుగుతున్నా కాని ఆ భూములలో సాగువల్ల నిజాము షుగర్ ఫ్యాక్టరీ వారికి నష్టాలు వస్తున్నాకాని ఆభూములను పేదవారికి పంచి యివ్వడానికి సిద్ధంగా లేనట్లు మంత్రిగారు చెబుతున్నారు· ఇపుడు నిజాము షుగర్ ఫ్యాక్టరీ వారికి ఉన్న భూములలో 16,000 ఎకరాలలో 5 వేల ఎకరాలు మాత్రమే సాగులోనికి వచ్చి అది కూడా సరిగా మంచి పెర్మిటీకాకుండా తక్కువ దిగుబడి వస్తున్నది· అందువల్ల ఫ్యాక్టరీవారు నష్టపోతున్నారు· నేను పబ్లిక్ అండర్‌టేకింగ్సు కమిటీ ఛైర్మెన్‌గా ఉండినపుడు ఆ ప్రాంతాలు చూసి వచ్చాను· ఇపుడు 5 వేల ఎకరాలు వేస్ట్ చేస్తున్నారని మీమీద ఆరోపణ చేయాలనే మా ఉద్దేశ్యము ఏ మాత్రము కాదు· ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసినది ఏమిటంటే సాగుకు వీలుకాని భూములను పేదవారికి పంచియివ్వడం జరుగుతుందని ప్రకటించారు· ఇపుడు కొంత భూమిని రెవెన్యూ వేగన్స్ యార్డుగా యిచ్చారు· కొంతభూమి సాగులో ఉంది· కొంత భూమి సాగులోనికి తీసుకురాలేకపోయారు ఈ విధంగా అవకతవకలు జరగడంవల్ల దాదాపు 2 కోట్ల రూపాయలు లాస్ వస్తున్నది· ఇటువంటి పరిస్థితులలో అక్కడ జరుగుతున్న అవకతవకలకు బాధ్యులైన అధికారుల మీద చర్య తీసుకోవడానికి వీలుగాను హౌస్‌కమిటీని వేయాలని కోరుతున్నాను· మంత్రిగారు అధికారులు సప్లయిచేసే సమాధానాలమీద యిక్కడ జవాబులు చెపుతున్నారు· Sir, I have gone there as the Chairman of Public Undertakings Committee. I have seen the situation there. The Government is incurring crores of rupees as losses. అందుకనీ దయ చేసి ఇప్పటికైనా సరే–సంబంధిత మంత్రి గారికి; ముఖ్యమంత్రి గారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే వెంటనే ఒక హైలెవెల్ కమిటీని· పంపించి, నానషీషియల్స్‌తో క్రూడిన కమిటీని, అఫీషయల్స్ అంటే ఇదే సమాధానం ఇస్తుంది· 6-50

Let a High Level Non-Officials Committee visit. మీరు నానఫిషియల్స్ సంఘాన్ని అక్కడికి పంపిస్తే వారు వెరిఫైచేసి ఏదయితే సాగుబాటు అవడం లేదో ఆ భూమిని ఎవరికి అయితే ఎలిజిబిలిటీ ఉందో అటువంటి పేదవారికి పంచినట్లయితే ఆదాయం· రెవేన్యూ ఎక్కువ చేయగలుగుతాము· అదే విధంగా సిరుపయోగమైన పరిక్రాలను అమ్మేసి ఆదాయం చేసుకొనే దానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ మహమ్మద్‌జాని:– ఇక్కడ నష్టం లేదనే మాట నేను చెప్పడం లేదు· నష్టం వస్తున్న మాట వాస్తవం, అంగీకరిస్తున్నాను· ఎలగేషన్ – అంటే అక్రమాలు జరుగుతున్నాయి అంటే అక్కడ స్పెసిఫిక్‌గా ఏమిటో చెబితే విచారణకు సిద్ధముగా ఉన్నామని చెప్పడం జరిగింది· నష్టం వస్తున్న మాట నిజం· దానిని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది· అందుకనే ఈ సంవత్సరం 5153 ఎకరాలు సాగులోకి పోతున్నాము· రోటేషన్ పద్ధతిలో 10 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది· మిగతా 3 వేల ఎకరాల చిల్లరకు నీరు అందడం లేదు ఇప్పుడు· నీజాంసాగర్ రిజర్వాయర్ మీద ఆధారపడితే ఇది చివరలో ఉంది కాబట్టి నీరు రావడం లేదు· 85 దాకా వాటర్ ఉండేడి ఆ భూములకు· ఇప్పుడు మేము గ్రౌండ్ వాటర్ కోసం ప్రయత్నం చేస్తున్నాము· సాగులోకి రావడానికి వీలుంది· మీరు చెపుతున్నట్లుగా విచారణ చేయించడానికి వెనుకాడము, తప్పకుండా పెడతాము·

శ్రీ కె· విద్యాధరరావు:– పరస్పర విరుద్ధమైన సమాధానం వారే చెప్పారు· 3 వేల ఎకారాలు అన్నారు· రొటేషన్ పద్ధతిలో 10 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని వారే చెప్పారు· 16 వేల ఎకరాలలో 10 వేల ఎకరాలు పోతే వారి చెప్పిన దానిని బట్టి చూసుకున్నా 5 వేల చిల్లర ఎకరాలు ఉంటుంది· వారు చెప్పిందే పరస్పర విరుద్ధంగా ఉంది· దయచేసి నానఫీషయల్స్‌తో కూడిన హై లెవెల్ కమిటీని పంపి తగు చర్య తీసుకోండి· You improve it. You develop it. Let the High Level Committee visit and suggest suitable steps.

శ్రీ మహమ్మద్‌జాని:– గౌరవనీయులైన విద్యాధరరావు గారికి రోటేషన్ పద్ధతిన 5 వేల ఎకరాలు అయితే 10 వేల ఎకరాలు వస్తుందా లేదా? మూడు వేల ఎకరాలకు నీరు అందడం లేదని మొదటి ప్రశ్నకు జవాబుగా చెప్పాను· విచారణ చేయవలసిన అవసరం ఉందని నేను ఒప్పుకుంటాను· దీనిని లాభాలలోకి మార్చడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని చెపుతున్నాను·

శ్రీ కె. గంగాధర్:– మంత్రివర్యులు నష్టం వస్తోందని వారే ఒప్పుకున్నారు. ఎన్.ఎస్.ఎఫ్ యాజమాన్యం కాకుండా రైతులు కూడా పంట పండిస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

నష్టం వస్తోందని దానికి కారణం ఏమిటంటే నీరు నిజాంసాగర్‌లో లేకపోవడమని చెప్పారు. అదే ప్రాంతములోని రైతులు చెరకు పంటను 40, 50 టన్నులు పండిస్తున్నారు. అంత కష్టపడి పండిస్తున్నా పంటకు రిస్ట్రిక్షన్స్ సెట్ట్, కోటా ఫిక్స్ చేసి చెరకు తీసుకోమంటే నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఫ్యాక్టరీలో కొన్ని సంవత్సరాల నుంచి ఇది కొనసాగుతూ ఉన్నది. దీని మీద హౌస్ కమిటీ వేయడానికి మంత్రిగారికి అభ్యంతరం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. అక్కడ 16 వేల ఎకరాలు ఉంటే కొన్ని భూములలో ఇప్పటివరకు అసలు పంటలే వేయడం లేదు. అటువంటి భూములను పేద ప్రజలకు ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం చేస్తున్నదా?

శ్రీ మహమ్మద్‌జాని:– అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని నేను ముందే చెప్పాను.

శ్రీ కె. గంగాధర్:– హౌస్ కమిటీని వేయమని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హౌస్ కమిటీ అక్కరలేదని చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– ఇప్పుడు మంత్రిగారు ఒప్పుకున్నారు ప్రతి సంవత్సరం ఎంత లాస్ వస్తోంది? ఇప్పటికి ఎక్యూమిలేటెడ్ లాస్ ఎంత అయింది? దీనిపైన ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటోంది. విద్యాధరరావు గారు అడిగారు. ప్రతి సంవత్సరం రు. 2 కోట్ల నష్టం అయితే ఇప్పటివరకు ఎన్ని కోట్ల నష్టం వచ్చింది? దీనికి కారణాలు ఏమిటి? మంత్రిగారు చెప్పిన దానిలో మేము ప్రైవేటు రైతులకంటే బ్రహ్మాండముగా చేస్తున్నాము. రొటేషన్ పద్ధతిలో వేస్తున్నాము, 25, 30 టన్నులు చెరకు పండిస్తున్నామని చెప్పారు. అయితే లాస్ ఎందుకు వస్తోందో స్పష్టముగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. 5 వేల ఎకరాలు ఎవ్రీ ఇయర్ సాగు చెస్తున్నారు. రొటేషన్‌లో 10 వేల ఎకరాలు కవర్ చేస్తున్నారు. ఈ సంవత్సరం 5 వేల ఎకరాలు. నెక్స్ట్ ఇయర్ 5 వేల ఎకరాలు. ఈ సేద్యం మేము ఎక్కడా వినలేదు, చాలా మంది రైతులు ఇక్కడ ఉన్నారు. ఇది గవర్నమెంట్ సేద్యం. గవర్నమెంట్ సేద్యం ఇదే మాదిరిగా ఉంటుంది. దీని

పెన చర్య తీసుకొని నష్టాలు ఏవయితే వస్తున్నాయో వాటిని నిలుపుదల చేయడం కోసం మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ మహమ్మద్ జాని:– నష్టాలు వస్తున్నాయి కాబట్టి ఎక్కువ సాగు బడి చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాము. స్థాపయితే మా దగ్గర ఉన్నారు. వర్కర్స్ ఉన్నారు. పే బిల్స్ ఇస్తున్నాము. మీకు లెక్క చెపుతాను – 1981–82లో రు. 26 లక్షలు, 1982–83లో రు. 30 లక్షలు, 83–84లో రు. 85 లక్షలు లాభం. అప్పటి నుంచి మైనస్‌లో వస్తున్నాము. 1984–85 లో రు. 65 లక్షలు, 1985–86 లో రు. 164 లక్షలు, రు. 1986–87 లో రు. 141 లక్షలు, 1987–88, 1988–89 (రెండు సంవత్సరాల లో) కలిపి రు 381 లక్షలు, 1989–90 లో రు. 118 లక్షలు నష్టం. 1990–91 లో రు. 118 లక్షలు నష్టం ఈ సంవత్సరం ఎస్టిమేట్ వేసుకొని ఆ నష్టాన్ని రు. 51 లక్షలకు తగ్గించు కొని పంట వేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. దాదాపు 5 వేల ఎకరాలు సాగులోకి తీసుకురావాలని ప్రయత్నం. 'నాబార్డ్' వారితో ఒప్పందము చేసుకొని గ్రౌండ్ వాటర్ ఇంప్రూవ్ చేసుకోవడం కోసం ఆ ఫారమ్ భూములలో ప్రయత్నం అనేది చేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గవర్నమెంటు ఎందుకు చేయాలి, పేదలకు ఇస్తే వారు బాగుపడతారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– డిటెయిల్డ్ ఆన్సర్ యిచ్చారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– ఈ లాస్ ప్రతి సంవత్సరం రావడానికి కారణం మేనేజ్‌మెంట్ చేసే అవకతవకలు ఒకటి. పుష్కలంగా నీరు ఉన్నా బోర్స్ విపరీతంగా వేశారు. వ్యవసాయం బాగా చేసే అవకాశం ఉంది. కాబట్టి అక్కడ నష్టం జరుగుతున్నది అంటే మిస్ మేనేజ్‌మెంట్ వల్ల నష్టం జరుగుతున్నది. 10 సంవత్సరాల క్రిందట లాభాలు వచ్చిన ఆ ఫ్యాక్టరీలో ఇప్పుడు నష్టం రావడానికి కారణం మిస్ మేనేజ్‌మెంట్ కాబట్టి. మిస్‌మేనేజ్ మెంట్ తేసేసి సక్రమంగా వ్యవసాయం అభివృద్ధి చేసేటందుకు ఒక నిపుణుల సంఘాన్ని లేక అవసరమని భావిస్తే శాసనసభ్యులతో కూడిన ఒక టీమ్‌ని, పంపించి దానిని అన్వేషణ చేసి మిస్‌మేనేజ్‌మెంట్ లేకుండా చేసేటందుకు మంత్రి గారు అంగీకరిస్తారా?

శ్రీ మహమ్మద్ జాని:– ఎక్స్‌పర్ట్ కమిటీని పంపించి బాగు చేయడం కోసం ప్రయత్నం అనేది చేస్తున్నాము. విఠల్‌రెడ్డి గారు చెప్పిన దానిలో నిజం కూడా ఉంది. కాదని నేను అనను. మేనేజ్‌మెంట్‌ను పటిష్టం చేయ డానికి కూడా మేము ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):– అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మొత్తం హోల్డింగ్ కంపెనీగా ఉంది. అన్ని యూనిట్స్ ఒక మేనేజ్‌మెంట్ క్రిందే పనిచేస్తున్నాయి. దీనివల్ల మా యూనిట్ ఎక్కువ రికవరీతో లాభాల్లో నడుస్తున్నప్పటికీ; ఇతర యూనిట్స్ నష్టాలతో నడుస్తున్నందువలనగానూ, అన్ని యూనిట్స్‌కూ కలిపి బేలన్స్‌షీట్ తయారుచేస్తుండడంతో రాకు వచ్చే లాభాలన్నీ ఈ నష్టాలలో కలిసిపోతున్నాయి. 1983 నుంచి 1989–90 వరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి కొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చింది. అన్ని యూనిట్లకు కలిపిక్రాకుండా ఏ యూనిట్‌కు ఆ యూనిట్ బేలన్స్‌షీట్స్ సపరేట్‌గా తయారుచేసినట్లయితే ప్రాఫిట్స్‌తో నడుస్తున్న యూనిట్లలో రైతులకు బోనస్ ఇవ్వడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా పాలసీని ఛేంజ్‌చేస్తారా?

శ్రీ మహమ్మద్ జానీ:– ఆలోచనచేస్తాం అధ్యక్షా.

*

భూముల మార్కెటు విలువను పెంచుట

3–

*2976–సర్వశ్రీ సి. విఠల్‌రెడ్డి, జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), ఎ. నారయణ రావు (మునుగోడు):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపేదరా:

(ఉ) 16–8–1990 నుండి అమలులోకి వచ్చునట్లుగా భూముల కొనుగోలు మరియు అమ్మకములకు సంబంధించి ప్రస్తుత మార్కెటు విలువను పెంచుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా: అయినచో, ఈ చర్య ద్వారా రాష్ట్ర ఖజానాకు ఎంత ఆదాయం వచ్చు అవకాశమున్నది;

(ఆ) దీనివలన ప్రజా ప్రయోజనముల నిమిత్తం సేకరించిన భూములకు ప్రభుత్వం పెంచిన మార్కెటు విలువను చెల్లించ వలెనన్న విషయం కూడా వాస్తవమేనా?

ముఖ్యమంత్రి తరఫున బారీ పరిశ్రమలశాఖ మంత్రి (శ్రీ పి. రామచందారెడ్డి):–

(అ) అవునండీ.

(ఆ) కాదండీ మౌలిక విలువల రిజిష్టర్‌ను అంటే బేసిక్‌వాల్యూ రిజిష్టర్‌ను 1982 నుంచి 1985 వరకు సర్వే చేయించి భూములయొక్క విలువ వాస్తవంగా ఎంత ఉన్నాయో తెలుసుకొనబడింది. రిజిష్ట్రేషన్ పర్పస్ కొరకు ఆస్థుల విలువ యొక్క రిజిష్టర్ మెయిన్‌టెయిన్ చేయబడుతుంది. ఆ ఆస్థి ఏ ధరకు అమ్మబడిందో బేసిక్ వాల్యూ రిజిష్టర్‌లో వాల్యూ వ్రాసి వుంటుంది. దానిపైన రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ డ్యూటీ ఇవ్వవలసివుంటుంది. కనుక ఇది రిజిష్ట్రేషన్ పర్పస్‌కొరకు చేశారేకాని దీనికీ, ల్యాండ్ ఎక్విజిషన్‌కూ ఏమీ సంబంధంలేదు. 16-8-90 నాడు లాస్ట్ రివిజన్ జరిగింది. ఈవిధంగా 1982 నుంచి 1985 వరకు, ఆమధ్యలో ఒకసారి రివిజన్‌చేయడం జరిగింది, లెటెస్ట్‌గా 16 ఆగస్టు 1990లో జరిగింది లేటేస్ట్‌గా చేసిన రివిజన్‌వల్ల అంతకుమునుపు ప్రభుత్వానికి 172 కోట్ల ఆదాయం ఉంటే మరో 20 కోట్లవరకు పెరిగే అవకాశం ఉంది. అయితే దీనివల్ల ల్యాండ్ ఎక్విజిషన్‌పై ఎఫెక్ట్‌పడదా అన్న ఉపప్రశ్న ఉంది. ల్యాండ్ ఎక్విజిషన్‌కు ఇది అప్లికబుల్‌కాదు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఉంది. "It is only for the Registration and Stamps purposes. The market value cannot be derived out of this statement of basic register."అని కోర్టు జడ్జిమెంట్లు ఉన్నాయి. అందువల్ల దీనివల్ల ల్యాండ్ ఎక్విజిషన్‌పై ఎఫెక్ట్‌పడదు. అలాంటి ప్రమాదం ఏమీలేదు. 1982 లో ప్రభుత్వానికి 57 కోట్ల రూపాయల ఆదాయంవుంటే ఈవిధమైన రివిజన్లవల్ల ఈనాడు ఆదాయం 171 కోట్ల 94 వేలకు పెరిగింది. లేటెస్ట్‌గా జరిగినదానివల్ల మరో 15 నుంచి 20 కోట్లదాకా ఆదాయం పెరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ప్రైవేటు భూముల అమ్మకం, కొనుగోళ్లు జరిగినప్పుడు వాటి విలువపై ఆధారపడి రిజిష్ట్రేషన్ ఫీజ్ చెల్లించాలి. అయితే మంత్రిగారు ఏమంటున్నారంటే ప్రజా ప్రయోజనాలకోసం అంటే ప్రాజెక్టులు మెదలైనవాటి నిర్మాణానికి భూములు సేకరిస్తే వాటి విలువ పెరగదు, రిజిష్ట్రేషన్ ఫీజ్ పెరగదు అంటున్నారు. ఇది వాస్తవం కాదు. ఎందుకంటే అసలు అమ్మకం, కొనుగోళ్లపై ఎప్పుడు మనం రిజిష్ట్రేషన్ ఫీజు పెంచుతామో సహజంగా అన్ని భూములపై కూడా రిజిష్ట్రేషన్ ఫీజు పెరుగుతుంది. మనం పెంచకున్నా భూముల యజమానులు కోర్టులకు వెళ్లి లక్షలాది రూపాయలు తీసుకొంటున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇది రిజిష్ట్రేషన్ ఫీజుకు సంబంధించిన ప్రశ్నకాదు, మార్కెట్ వాల్యూకు సంబంధించింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మార్కెట్ వాల్యూ పెరిగినప్పుడు రిజిష్ట్రేషన్ ఫీజు పెరుగుతుంది. ఈ విధంగా మార్కెట్ వాల్యూ పెంచడంవల్ల ప్రజోపయోగంకొరకు అంటే ప్రాజెక్టులు మున్నగువాటికోసం సేకరించిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం అధికంగా భరించవలసివుంటుంది. మనం వాటికి ఎక్కువ విలువకట్టకున్నా. భూముల యజమానులు న్యాయస్థానాలకు పోయి కోట్లాది రూపాయలు కాజేయడం జరుగుతున్నది కాబట్టి దీనికి ఇది ఏవిధంగా వర్తించదో మంత్రిగారు వివరంగా చెపితే బాగుంటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– గతంలో సుమారు 15 సంవత్సరాల క్రితం రిజిష్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ స్టాటిస్టిక్స్ ఆధారంచేసిన ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ ఎవార్డ్ పాస్‌చేసేది. ఆ ఎవార్డ్‌లో స్టాంప్‌డ్యూటీ మొదల్నైన వివరాలు ఉండేవి. ఆ తరువాత బేసిక్ వాల్యూ రిజిష్ట్రేషన్ సిస్టం వచ్చిన తరువాత భూములు కోల్పోయినవారు కోర్టుకు వెడితే కోర్టు ఇచ్చిన క్లియర్ ఫైండింగ్స్, ఉన్నాయి. ఇది మార్కెట్ వాల్యూ కాదు, బజారులో ఉన్న ధర కాదు. రిజిష్ట్రేషన్ పర్పస్‌కొరకు వున్న స్టాంప్‌డ్యూటీకి మాత్రం ఇది వర్తిస్తుంది. ఏ ల్యాండ్ ఎక్విజిషన్ కేసులో అయినా మార్కెట్ వాల్యూ నిర్ణయం చేయడంలో గత 10,15 సంవత్సరాలనుంచి కోర్టులు దీనినే ఒప్పుకోవడంలేదు. కాబట్టి విఠల్‌రెడ్డి గారు భయపడవలసిన అవసరంలేదని భావిస్తున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– అధ్యక్షా, భూములు కొన్న రెండు రెండు, మూడు రకాలుగా స్టాంప్ డ్యూటీ చెల్లించవలసివస్తోంది. పట్టాలు తొందరగా మార్చుకొనడానికి డిక్రీ కొరకు కోర్టుకువోతే ఫీజు చెల్లించాలి. ఆ తరువాత మళ్లీ రిజిష్ట్రేషన్ ఫీజు చెల్లించవలసి వస్తుంది. ఈ విధంగా రెండు, మూడు రకాలుగా స్టాంప్‌డ్యూటీ చెల్లించనక్కరలేకుండా ఒకేచోట స్టాంప్ డ్యూటీ చెల్లించేటట్టు చర్యలు తీసుకొంటారా? మార్కెట్ వాల్యూ పెంచడంవల్ల రైతులు ఇబ్బందిపడుతున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ద్వంద్వ పద్ధతిలేదు కాని కొన్ని చోట్ల ఎక్కువైన మాట నిజమే. అలాంటప్పుడు రిప్రజెంటేషన్ ఇస్తే రీ రివిజన్ చేయవచ్చు.స్టాంప్ డ్యూట్టీ తక్కువ వుంటే రిజిష్ట్రేషన్ ఆఫీసర్ కలక్టరుకు రెఫర్‌చేస్తారు, ఎక్కువ వుంటే సంబంధిత పార్టీ కూడా కలక్టరు వద్దకువెళ్లి రిప్రజెంట్ చేసుకోవచ్చు. ఆయనా ఆర్డర్ ఇద్దరిపై బైండింగ్ అవుతుంది. కాబట్టి ఎక్కువగా వుందని భావించిన చోట కలక్టరుకు రిప్రజెంట్ చేయవచ్చు. కొన్ని చోట్ల చాలా ఎక్కువ అయిన మాట నిజమే.

అలావుంటే కామన్‌గాకూడా ఇనస్పెక్టర్–జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వారికిగాని, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారికిగాని రిప్రజెంట్‌చేస్తే పరిశీలిస్తారు. కొన్ని చోట్ల బేసిక్ వాల్యూ పూర్వంకంటే తగ్గిన నిదర్శనాలు ఉన్నాయి. హెచ్చుతగ్గులు వున్నచోట్ల "ఇమీడియట్‌గా కలక్టర్లకు రిప్రజెంటేషన్ చేయవచ్చు. బహుషా కలక్టరు, డిప్యూటీ కలక్టరుకు పవర్స్ డెలిగేట్‌చేసినట్లు ఉన్నారు. వారు నిర్ణయంచేస్తారు.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– రిప్రజెంట్‌చేసినాకలక్టరు, ఒప్పుకోవడంలేదు. స్టాంప్ డ్యూటీ విషయమ్మీద ప్రభుత్వం చట్టంచేసింది కాబట్టి కలక్టరుగాని, ఆర్.డి.ఓ.గాని, సబ్–కలక్టరుగాని ఒప్పుకోవడంలేదు. దీనివల్ల లాయర్స్ రెంతులు ఇబ్బందులు పడుతున్నారు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అక్కడ ఆర్.డి.ఓ. ఎందుకు తీసుకోవడంలేదో మేము నల్గొండ కలక్టరుకు చెపుతాము, తీసుకొనే ఏర్పాట్లుచేస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– 16–8–90 నుంచి స్టాంప్ డ్యూటీని పెంచడం జరిగిందనీ, అయితే కొన్ని కేసులలో తగ్గించడం జరిగిందనీ మంత్రిగారు చెప్పారు. ఆ కొన్ని కేసులు ఏమిటో చెపుతారా? అలాగే 16–8–90 నుంచి రిజిస్ట్రేషన్ ఫీజ్ పెంచడంవల్ల అంతకుముందు రోజులలోనే అంటే 11, 12, 13, 14, 15వ తారీఖులలో బ్రిజరీస్ నుంచి కొన్ని రూపాయల స్టాంప్స్ కొన్న మాట వాస్తవమేనా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మీరు పబ్లిక్ ఇంట్రెస్ట్‌ను దృష్టిలో పెట్టుకొని అడుగుతున్నారు. అయితే ప్రస్తుత ప్రశ్న బేసిక్ వాల్యూకు సంబంధించింది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– 16వ తారీఖుకు ముందు రిజిస్ట్రేషన్ చేయించుకొనని వారు కోట్లాది రూపాయల స్టాంప్స్ కొన్న మాట వాస్తవమా? కాదా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– రిజిస్ట్రేషన్ ట్రెండ్‌లో ఎంత వాల్యూగల స్టాంప్స్‌పెట్టాలో అన్ని రూపాయల విలువగల స్టాంప్స్ పెట్టవలసివస్తుంది కాబట్టి స్టాంప్స్ మొదటే కొనుక్కొన్నందువల్ల లాభం ఏమీలేదు. ఎగ్జిమెంట్ ఆఫ్ సేల్ బిఫోర్ నోటిఫికేషన్ ల్యాండ్ రిఫామ్స్ కేసులలో ఇలాంటివి మన దృష్టికి రావచ్చు. కాని ఇందులో అలాంటి అవకాశంలేదు. అయితే కొన్నిచోట్ల స్టాంప్‌డ్యూటీ ఎక్కువ అయింది. ఉదాహరణకు రెండు

ఇండస్ట్రియల్‌బెల్ట్‌ను మధ్య ఒక ఊరు ఉంటుంది, ఇండస్ట్రియల్ ఏరియాలో భూమి గజాలలెక్కన అమ్ముడు పోతుంది, ఇండస్ట్రియల్ బెల్ట్‌ను మధ్య వున్న ఊరిలో గజాలవారీగా అమ్ముడుపోదు. ఇలాంటి చోట్ల డిపార్ట్‌మెంట్‌వారు కూడా ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. ప్రజలు జిల్లా కలక్టరుకుగానీ, జిల్లా రిజిష్ట్రార్‌కుగానీ, ఇన్‌స్పెక్టర్–జనరల్ ఆఫ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు రిప్రజెంటేషన్ ఇస్తే సవరించబడుతుంది.

Sri P. Nageswara Rao:– It is not correct, Sir ఉ. మినిష్టరు గారు చెప్పింది వాస్తవంకాదు. నాకు తెలిసిన ప్రెండు 15వ 9–10 తారీఖుముందు స్టాంపులు కొను క్కొని టెపు చేసి యాక్ యిట్ యాస్‌గా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. రిజిస్ట్రేషన్ జరిగింది. దయచేసి మరొక్క సారి పరిశీలన చేసి చెప్పండి. నాకు అభ్యంతరం లేదు. బిఫోర్ 16కు స్టాంపులు కొని దాని మీద టెపు చేసి ఉంచి, యీ పెంచిన స్టాంపు డ్యూటీ కాకుండా పాత ధరకే రిజిస్ట్రేషన్ జరిగిన మాటవాస్తవమేనా, దానివల్ల నష్టం వచ్చింది. ఏఏ కేసుల్లో తగ్గించారని అడిగాము. కొన్నికేసుల్లో తగ్గించారన్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– లాండుసర్వే నెంబరునుబట్టి, గ్రామంలో ఉన్న లోకేషన్‌ను బట్టి, మార్కెట్ వాల్యూ డిసైడ్ చేస్తారు. కొన్నిచోట్ల బాగా పెరిగాయి. న్యూనియోజకవర్గంలో బిహైష్‌ఇయర్ గజం రూపాయి వెలువ 1962లో ఉంటే ఇప్పుడు వెయ్యి రూపాయలు, రెండు వేల రూపాయల గజం ఉన్నది. అటువంటి చోట్ల రెండుఏరియాల మధ్య చిన్న ఊరు ఉంటుంది. అక్కడ కొనేవారు ఉండరు. అతను స్టాంపు డ్యూటీ ఇవ్వలేమని అంటున్నాడు. అటువంటి సిదర్శనాలు కలక్టరుగారి దృష్టికి తెస్తే తగ్గిస్తున్నారు. స్టాంపు డ్యూటీ పాతరేట్లకు ఒక రెండు చేయగలుగుతారు కాని వందలు చేయలేరు. 24 అవర్స్ చేయగలుగుతారు. 20 తారీఖు అయితే, 19న రెండు చేతులతో వ్రాసినా 10 పేజీలు రాయగలుగుతారు. 100 వ్రాయడానికి వీలులేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వైజాగ్‌లో సుమారు కోటిరూపాయల స్టాంపులు కొన్నారండీ .....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మీరు పేర్లు ఇవ్వండి. సబ్–రిజిస్ట్రార్ పేరు చెప్పినా, ఐవిల్ టేక్ యాక్షన్ .....



శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :– జనాబ్ డిప్టీ స్పీకర్ సాహబ్ హమారే మినిస్టర్ సాహబ్ ఆజ్ ఇస్ అందాజ్ మేఁ జవాబ్ దే రహే హైఁ కి మార్కెట్ కీ కీమత్ కే లిహాజ్ సే రజిస్ట్రేషన్ ఫీస్ రఖ్తే హైఁ। అగర్ గవర్నమెంట్ వాకఈ రఖ్బా కే లిహాజ్ సే రజిస్ట్రేషన్ ఫీస్ ఫిక్స్ హై తో బతాయే జిస్ జగహ్ జో జమీన్ జిస్ దామ్ సే ఫరోఖ్త్ హో రహీ హై ఉస్ దామ్ సే రజిస్ట్రేషన్ ఫీస్ ఫిక్స్ హై। తో మైఁ గవర్నమెంట్ సే యహ్ పూఛనా చాహ్తా హూఁ కి ఆప్ జబ్ జమీన్ ఔర్ ప్లాట్స్ కీ రేట్ బఢ్ఆనే కే లియే కహ్ రహే థే కి ఆప్ ఇస్ మార్కెట్ కీ కీమత్ దే రహే హైఁ। ఆప్ ఐసా నహీఁ కర్ రహే హైఁ జబ్ గవర్నమెంట్ కా ఫాయదా హోతా హై తో వహాఁ పర్ కహా జాతా హై కి కీమత్ మఖ్రర్ రహే ఔర్ జబ్ అవామ్ కా ఫాయదా ఆతా హై తో గవర్నమెంట్ ఉన్హేఁ పైసా దేనా పడ్తా హై ఉస్ వఖ్త్ గవర్నమెంట్ ఉన్హేఁ మార్కెట్ కీ కీమత్ నహీఁ దేతీ హై। యహ్ కహాఁ కా అన్సాఫ్ కా ఖానూన్ హై। మైఁ బోలనే కా మఖ్సద్ యహ్ హై కి ఆప్ ఇన్సాఫ్ కరేఁ। ఆప్ జిస్ దామ్ సే రజిస్ట్రేషన్ ఫీస్ లే రహే హైఁ ఉస్ దామ్ సే కీమత్ మఖ్రర్ కరనా చాహియే। ఆప్ నే 14 తారీఖ్ తక్ మఖ్రర్ కియే థే ఇస్ సే పహ్లే షహర్ హైదరాబాద్ మేఁ ఏక్ కరోడ్ రూపయే కే ఇస్టాంప్ ఫరోఖ్త్ హుఏ హైఁ। యహ్ సబ్ ఏక్ దిన్ పహ్లే హుఏ హైఁ। జిస్ వఖ్త్ ఆప్ నే ఇస్టాంప్ డ్యూటీ బఢ్ఆనే కా ఎలాన్ కియా థా। ఆప్ ఇన్సాఫ్ కరతే హుఏ హర్ జగహ్ కా దామ్ మఖ్రర్ కరేఁ ఔర్ ఉస్ పర్ అమల్ కరేఁ।

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మస్కతిగారు చెప్పిన దానిలో వాస్తవం ఉన్నది. కాని, లాండు ఎక్విజిషన్‌కు, మార్కెట్ వాల్యూ గురించి తమకు బాగా తెలుసు. ఒక విల్లింగ్ సెల్లార్, విల్లింగ్ పర్చేజర్. A rate which was arrived at between the willing seller and willing purchaser .....ఇక్కడ రిజిస్ట్రేషన్ పర్పస్‌కు ఒక సిస్టమ్ పెట్టుకుని నోషనల్ వాల్యూ పెట్టుకుని, సెట్‌మెంటు చేస్తారు. 10 వేలకు కొని, 20 వేలు ఉంటే దానిలో వ్యాయవమ్చ. 10 వేలకు కొన్నామని, రిజిస్ట్రేషన్ పర్పస్‌కు 20 వేలు అని వ్యాయవమ్చ. దానిలో నిబంధనలేదు. మస్కతిగారు చెప్పింది రెండు డికేడ్స్ క్రితం వాస్తవంగా ఉండేది. మారిన పరిస్థితులలో గవర్నమెంటుకు ముఖ్య ఆదాయంగా ఉన్నది. రు. 171 కోట్లు ఆదాయం వస్తున్నది. మేము దీన్ని మార్కెట్ వాల్యూతో ముడిపెట్టలేదు. కొర్టుకు పోయినా, కోర్టు వారు ఒప్పుకోలేదు. స్టాంపు కొని పాతడేట్‌లో డీడ్స్-రిజిస్ట్రేషన్ చేస్తారని అంటున్నారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఇక్కడ ఉన్నారు, వారు సరైన చర్య తీసుకోవడానికి చెప్పుతాము.

ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి (యాకుత్‌పురా):– ఇది వాల్యూ కోర్టుకు తీసుకుపోతే ఆ కోర్టులో ఏక్సెపుట్ అవుతున్నాయి. నా కేసు ఒకటి ఏక్సెపుట్ అయింది. 70 వేటు ఇంటరెస్టుగా ఇచ్చారు. ఏమి లాభం? ఇది మంచి పద్ధతి కాదు. ఏదైనా ఒప్పుకోవాలి వీరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు స్టాంపు డ్యూటీ వసూలు చేసుకోవడం .....

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– వాల్యూలో అదే రేటు దొరుకుతున్నది.

Sri P. Ramachandra Reddy:– Registration was for social security and property security.

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, యీ ప్రశ్న ఉద్దేశ్యం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, పేద హరిజనులు, బలహీనవర్గాల వారు తమ భూములను విక్రయించినా, లేక ఇతరుల దగ్గర నుంచి తీసుకున్నా మీ స్టాంపు విలువ పెంచిన పర్యవసానంగా వారిపైన విపరీతమైన భారం పడుతున్నది. కాబట్టి, కనీసం పేద హరిజనులకు, బలహీనవర్గాలకు అయినా కొనుగోలుపైన యీ రిజిస్ట్రేషన్‌కు ఏస్టాంపు డ్యూటీ పెంచారో అది తగ్గించడానికి యీ ప్రభుత్వం పునరాలోచిస్తుందా? చర్యలు తీసుకుంటుందా? మీ ద్వారా స్పష్టంగా తెలుపాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– డిస్టింక్షన్ చేసే వీలులేదు. ఇది ఒక పద్ధతి ప్రకారము జరుగుతున్నది. 1982లో రు. 50 కోట్లు ఆదాయం యీ డిపార్టుమెంటులో ఉండగా ఇప్పుడు రు. 171 కోట్లు వస్తున్నది. ఆస్తులు అమ్మడంలో చిన్నరైతుగాని, పెద్ద రైతుగాని, విలువ పెరిగిన ప్రాంతాలలోనూ స్వాయిర్ మీటరు చొప్పున అందరు కట్టవలసింది. అందరికి వర్తిస్తుంది. గవర్నమెంట్ స్టాంపు డ్యూటీ భరిస్తాడు. విఠల్‌రెడ్డి గారు భూమి అంతా వారే పెట్టుకున్నారో – అమ్మారో లేదో తెలియదు.

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి:– పేద వారు హరిజనులు, గిరిజనులు ఉన్నారు

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– యీ స్టాంపు డ్యూటీలో పబ్లిందారు పాసు పుస్తకాలు ఇవ్వడానికి సవరించాలి. జూరిస్‌డిక్షన్ – రాష్ట్ర ప్రభుత్వానికి ఎమెండు చేసే అవకాశం ఉందా దని ।

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– ఇది ఇండియన్‌స్టాంపు డ్యూటీ ఏక్టు, 1947 కింద చేయబడింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– వీరల్‌రెడ్డి గారు చెప్పినట్లు, హరిజన బలహీన వర్గాలకు సహాయ పడినట్లు ఉంటుంది· ఇది మీరు పరిశీలిస్తారా?

Sri P. Ramachandra Reddy:– I appeal to the Members not to make a socio-economic issue భూమి విలువ పెద్ద పట్టణాలలోనూ· –

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– వారికి పట్టాదారు పాసు పుస్తకాలలో ఎగ్జంప్షన్ ఇస్తే .....

Sri P. Ramachandra Reddy:– It is left to the departments. Law has to be changed. Unless it is done, old system will continue.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పట్టేదారు పాసుపుస్తకాలకు సంబంధించి ఇదివరకు మీటింగులో నిర్ణయం తీసుకున్నారు· మీరే చెప్పుతున్నారు ఎమెండుమెంటు చేయవచ్చునని· ఎమెండుమెంటు చేస్తే పాసుపూస్తకాలకు తీసుకోకండి ..... శ్రీ సిహెచ్· వీరల్‌రెడ్డి గారు చెప్పినట్లు బలహీనవర్గాలకు పాత స్టాంపు డ్యూటీ మీద పాసు బుక్‌లు తీసుకునే అవకాశం కలుగుతుంది అది చేయగలుగుతారా?

Sri P. Ramachandra Reddy:– It is left to the concerned department. Law has to be changed.

నూజివీడు, భూసేకరణ డిప్యూటీ కలక్టరుపై ఫిర్యాదులు

44–

*3337–సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కిరికల్), డి· రాజగోపాల్ (ఆచంట), పి· రామయ్య, పి· నాగేశ్వర రావు, ఆర్· సత్యనారాయణ (మాడుగల), డి· చినమల్లయ్య (ఇందుర్తి) :– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణాజిల్లా, నూజివీడు, భూసేకరణ విభాగం (ఎన్·ఎస్·ఫి·) ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు అవినీతి చర్యలను గూర్చి, 1989, జూలై–1990 జూలై మధ్యకాలంలో కృష్ణాజిల్లా కలక్టరుకు, ప్రభుత్వానికి ఏవైనా ఫిర్యాదులు దాఖలు చేయబడినవా;

(ఆ) ఇందుకు సంబంధించి ఏదైనా విచారణ జరపబడిందా; అయినచో అందుపై తీసుకున్న చర్య ఏమి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– (అ) అవునండీ.

(ఆ) హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమాఖ్య సెక్రటరీ జనరలు దాఖలు చేసిన ఫిర్యాదు పిటీషన్నుపై విచారణ జరిపి నివేదించడానికి ఈ విషయాన్ని కృష్ణా జిల్లా కలెక్టరు భూమిశిస్తు కమీషనరుకు పంపడం జరిగింది. కృష్ణా జిల్లా కలెక్టరు భూమిశిస్తు కమీషనరు ద్వారా తన నివేదికను సమర్పించారు. ఆరోపణలు ధృవపడి నందున పదవీ విరమణచేసిన అధికారిపై తగు చర్య తీసుకోవలసిందిగా భూమి శిస్తు కమీషనరు సిఫారసు చేశారు. 16-3-1991న నివేదిక అందింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– మంత్రిగారు అవునండి – పరిశీలనలో ఉందని సమాదానం చెప్పారు. నేను మీద్వారా మంత్రిగారిని ప్రశ్నించేది ఏమిటంటే, ఇది పరిశీలనలో ఉందని చెప్పి దానిలో పదవీ విరమణ చేసిన అధికారిపై తగిన చర్య తీసుకోవలసిందిగా భూమి శిస్తు కమీషనర్ సిఫార్సు చేశారని చెప్పారు. ఆరోపణలు వచ్చిన తరువాత ఎన్ని రోజులకు ఈ అధికారి రిటైర్ అయ్యారు? రెండు – ఈ అధికారి మీద వచ్చిన ఆరోపణలు ఏమిటి? సరి అయిన సమాధానం కావాలి. అధ్యక్షా, ఈ సందర్భంగా తమ దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. మొట్టమొదట 1989 సంవత్సరం మేనెలలో ఇతని మీద ఒక ఆరోపణ వచ్చింది. అది ఏమిటి అంటే కండెం అయిన జీపును తీసి పారవేయకుండా రూ. 10, 116 డ్రా చేసి కేవలం రూ. 2,000 మాత్రమే ఖర్చు చేసి మిగతాది క్నెంకర్యం చేశాడు అనేది. మరొక ఆరోపణ ఏమిటంటే జీప్ పని చేయకుండా వున్న కాలంలో రూ. 9,608.85 పైసలు పెట్రోలు పేరుతో బిల్లు వసూలు చేసి క్నెంకర్యం చేశాడు అనేది. ఇందులో చీటింగ్, కరప్షన్ రెండూ యిమిడి వున్నాయి. ఇతనిపై చర్య తీసుకోవలసిందిగా భూమిశిస్తు కమీషనర్ సిఫారసు చేశారు. పదవీ విరమణ చేసిన తరువాత చర్య తీసుకోబోతున్నామని అన్నారు. గతంలో నాగార్జున సాగర్ కాల్వల విషయంలో కోటి రూపాయలు ఫ్రాడ్ జరిగిన యిస్యూలో దర్యాప్తు చేస్తే. తీర్పు కూడా వస్తే, రిటైర్ అయిన తరువాత ఏమీ చేయలేము అన్నారు. అటువంటి పరిస్థితే ఈ యిస్యూలో కూడా వస్తుందేమో అనేది నావుద్దేశం, ఆయన ఆస్తులు కాన్‌ఫిస్‌కేట్ చేశారా? అటువంటి

ఉ. 9-20

నేరారోపణలు ఎప్పుడు ముజువు అయ్యాయి? నా రిక్వెస్టు ఏమిటంటే, ఇందు లో ప్రభుత్వాన్ని మోసగించడం అనేది వుందా? లేదా? కరప్షన్ ఛార్జెస్ వున్నాయా, లేదా? ఆయన ఎప్పుడు రిటైర్ అయినారు? ఈ విషయంలో ఎంక్వయిరీ వేసిన దాని మీద సూటిగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ పి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ కేసు విషయంలో అవసరం లేకుండానే సబార్డినేట్స్ అంతా కలిసి వారి సంఘ కార్యదర్శి ద్వారా కంప్లయింట్ యిచ్చారు· ఛార్జెస్ ప్రూవ్ అయ్యాయా, లేదా అనే విషయం తెలుసుకోవడం చాలా అవసరం· ఇందులో వున్న ఛార్జెస్ ఏవీ ప్రూవ్ కాలేదు· వారు అడిగారు కనుక చెబుతున్నాను· పరిశీలనలో వున్నాయి కనుక మెదట డిటెయిల్స్ చెప్పలేదు· ఇప్పుడు చెబుతున్నాను· (1) నాన్ సెటిల్‌మెంట్ ఆఫ్ టి·ఎ· బిల్స్ ఆఫ్ ది స్టాఫ్· ఈ విషయంలో కలెక్టరుగారు ఏమి వ్యాఖ్యానంటే 'నాట్ ప్రూవ్డ్' అన్నారు టి·ఎ· బిల్లును త్వరగా పాస్ చేయలేదనేది ఫస్ట్ ఛార్జ్· విచారణ జరిపి స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ యొక్క యిన్‌టెన్షనల్ డిలే ఏదీ లేదు అని వ్యాయడం జరిగింది· (2) జీప్ రిపెయిర్స్ విషయంలో~స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ రూ· 8 వేలు మిస్ అప్రాప్రియేట్ చేయడం గురించి· ఆయన ఛీఫ్ ఇంజనీర్, మెకానికల్, గారితో అప్రూవల్ తీసుకున్నారు· ఎకౌంటెంట్ ఆఫీస్‌లో కూడా అప్రూవల్ తీసుకున్నారు· 29–6–89 తేదీన వారు చెక్ ద్వారానే పేమెంట్ చేశారు· అందువల్ల ఈ ఛార్జ్ కూడా ఫార్ ఫ్రం ట్రూత్· మరొక ఛార్జ్· సబ్‌స్టిట్యూట్ రాకుండానే రిలీవ్ చేయడం గురించి· ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు రిలీవర్ రాకముందే రిలీవ్ చేశారు· ఆయన ఆ విధంగా చేయడానికి కాంపిటెంట్· వేరే ఆయన వచ్చి జాయిన్ అయిన తరువాతనే రిలీఫ్ చేయాలి, లేక పోతే రిలీవ్ చేయరాదు అని వుంటే తప్ప, లేకపోతే ఈ విధంగా చేయడానికి ఈయన కాంపిటెంట్· జీప్ పని చేయకుండా షెడ్‌లో వున్న కాలంలో బిల్ పెట్రోల్ కొరకు డబ్బు డ్రా చేశారు అనేది మరొక ఆరోపణ· ఈ విషయంలో విచారణ చేసి పెట్రోల్ ఎమౌంట్ డ్రా చేయలేదని ఫైండింగ్స్ యిచ్చారు· 'నాట్ ప్రూవ్డ్' అన్నారు· టెలిఫోన్ బిల్ విషయంలో ఆయన కాకినాడలోని ఫోన్ నెం· 73673 నంబర్ కు అప్పుడప్పుడు ఫోన్ చేస్తూ వుండే వారు· బహుశా అది వారి ఊరేమో, నాకు తెలియదు· దాని మీద రూ· 867 బిల్ వచ్చింది· ఆయన స్వంతంగా పే చేయలేదు, గవర్నమెంట్ డబ్బు నుండి కట్టలేదు· టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ బాకీ అలాగే వుంది· అది ఆయన ద్వారా, లేదా కుటుంబ సభ్యుల ద్వారా వసూలు చేయాలని ఫైండింగ్ యిచ్చారు· అది డిశ్చార్జింగ్ డ్యూటీస్ క్రింద

రాదు. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ రాగానే రిలీవ్ చేశారనీ, రిలీవ్ చేయడానికి డబ్బు అడిగారనీ ఛార్జ్. ఈ విషయంలో ఉద్యోగులు తన ముందు ఏ విధమైన సాక్ష్యం యివ్వలేదని కలెక్టర్ గారు వ్రాశారు. పబ్లికేషన్ ఆఫ్ నోటిఫికేషన్స్ యిన్ లోకల్ న్యూస్ పేపర్ బెనిది స్పెషల్ డెప్యూటీ కలెక్టర్. ఆయన లోకల్ న్యూస్ పేపర్‌లో నోటిఫై చేశారు. రెండవ సారి నోటిఫై చేయడంలో డిలే అయింది. వారు గవర్నమెంట్ ఆర్డర్‌ను న్యాయంగానే క్యారీ చేశారు. ఇందులో ఏమీ చెడ్డ బుద్ధి లేదు. నెక్స్ట్ టైమ్ యల్.ఎ. ప్రపోజల్ యిచ్చినందువల్ల, డ్యురేషన్ వల్ల ల్యాండ్ అక్విజిషన్ కాస్ట్ ఏమీ పెరుగలేదు. డి.యన్.డి.డి. పబ్లిక్ చేశారు. కాంపెన్‌జేషన్ పే చేశారు. మెదటి ప్రిలిమినరీ స్టేట్‌మెంట్ అధారంగానే కాంపెన్‌జేషన్ యిచ్చారు. దీని వల్ల ఎవరికీ నష్టం కలగలేదు. ఏ చార్జ్ ప్రూవ్ కలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమాఖ్య కార్యదర్శి ద్వారా రిప్రజెంటేషన్ యిచ్చారు. ఇక్కడ గౌరవసభ్యుల ద్వారా ప్రశ్న వేయించారు. ఇందులో వాస్తవం లేదు. మనం ఒక యిన్‌ఫెరెన్స్ డ్రా చేయగలుగుతాము. స్క్రిప్టు ఆఫీసర్ అయి వుండి, డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేస్తున్నందున, అందరూ ఒకట్టై ఈయన మీద ఛార్జెస్ పెట్టారు. ఆయన ఇప్పుడు రిట్టైర్ అయినారు. టెలిఫోన్ బిల్లు అఫిషయల్ పర్పస్ కొరకువాడి వుంటే ఆయన డబ్బు యివ్వనక్కరలేదు. ప్రూవ్ చేయలేకపోతే రూ 867 ఆయన నుండి కలెక్టు చేయవలసి వుంటుంది. నేరం ముజువు కాలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు చాలా డిఫెన్సు వాదన పెట్టారు. అవసరానికి మించి సమాధానం చెప్పారు. ఇట్ ఈజ్ గుడ్. వారి దగ్గర ఎక్కువ యిన్‌ఫర్‌మేషన్ వుండి వుండవచ్చు. జవాబులో Commissioner of Land Revenue has submitted some recommendations. There are some allegations which are proved. అనే అభిప్రాయానికి వచ్చే విధంగా యిచ్చారు. "కృష్ణా జిల్లా కలెక్టరు భూమిశిస్తు కమిషనర్ ద్వారా తన నివేదికను సమర్పించారు. ఆరోపణలు ధృవపడినందున పదవీ విరమణ చేసిన అధికారిపై తగు చర్య తీసుకోవలసింది గా భూమిశిస్తు కమిషనర్ శిఫారసు చేశారు. 16–3–91 న నివేదిక అందింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది." దీని విషయం ఏమిటి?

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– రూ. 867 రికవరీ చేయండని వుంది. అంతకంటే ఏమీ లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఏమివుందో, లేదో, ఆ నివేదికను సభ ముందు పెడితే మంచిది. ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ ఏ బేసిస్ మీద సిఫారసు చేశారు? ఆ రిపోర్టులో కంటెంట్స్ ఏమిటనేది మాకు కావాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– కలెక్టరు గారి విచారణలో ఈ ఒక్క ఛార్జ్ ప్రూవ్ అయినట్లు వుంది. అయన ప్రాపర్టీ నుండి రికవర్ చేయండని అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– క్రిమినల్ యాక్షన్ ఏమయినా తీసుకున్నారా? మిస్‌అప్రాప్రియేషన్ ఒకటి ప్రూవ్ అయింది. అన్ని అలిగేషన్స్‌లో ఒకటి ప్రూవ్ అయింది. ఒక తప్పు చేస్తే తప్పు కాదా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– 89 జూన్లో ఈ అలిగేషన్స్‌తో రిప్రజెంటేషన్ యిచ్చారు. 16-3-91 నాడు అది గవర్నమెంట్‌కు వచ్చింది. ట్రూ కమీషనర్. అ ప్రశ్న అడగబడింది. ఫెలు తేసి చూశాము. ఇన్ని అలిగేషన్స్‌లో ఏదయినా లయబిలిటీ అనేది వుంటే, ఈ టెలిఫోన్ బిల్ విషయంలో కూడా ప్రైవేటు పర్పస్ కొరకు వాడినట్లు ప్రూవ్ అయితే తప్ప కలెక్టు చేయడానికి వీలు లేదు. అంతకు మించి ఏమీ లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, సమాధానం వేరుగావుంది. వారు యిచ్చిన వివరణ వేరుగా వుంది. ఈ వివరణ అంతా సమాధానంలో యిస్తే అడిగే వారమే కాదు. ఆరోపణలు ధృవపడినందున పదవీ విరమణ చేసిన అధికారిపైతగుచర్య తీసుకోవలసిందిగా భూమిశిస్తు కమిషనర్ శిఫారసు. పాజిటివ్‌గా ఆన్సర్ చెప్పారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– రూ. 867 కలెక్ట్ చేయడమే చర్య అండీ.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అవన్ని మా దగ్గర లేవు. మీరు ఏమైనా క్రిమినల్ యాక్షన్ కొరకు ప్రపోజ్ చేస్తున్నారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– శ్రీ వెంకటేశ్వరరావు గారు ప్రశ్నలో అడిగిన దానికి సమాధానం చెప్పాను. మొదట పరిశీలనలో వుంది, చూస్తాము అని చెప్పాను. డిటెయిల్స్ చెప్పలేదు. వారు ఎలిగేషన్ వివరాలు చెప్పేవరకు, పరిశీలనలో వున్నట్లుగా చెప్పాను. దీన్ని సీరియస్‌గా తీసుకోవద్దని నా మనవి.

మిస్పర్ డెప్యూటీ స్పీకర్:– ఇక వదిలేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:– 'ఆరోపణలు ధృవీకరించినందున' అని అన్నారు.

మిస్పర్ డెప్యూటీ స్పీకర్:– ఆరోపణలు అంత సీరియస్‌వా? పెద్ద ఎమౌంట్ ఉంటే....

శ్రీ కె. విద్యాధరరావు:– అది కాదు. కాదనడంలేదు. ఎలిగేషన్స్ సీరియస్ అనలేదు.

Sri P. Ramachandra Reddy:– I will read the English version. Please hear the correct version.

".....The Commissioner, Land Revenue has recommended ....."

శ్రీ ఏ. నాగేశ్వరరావు:– ఉద్యోగ సంఘాలు కావాలని ఆయనను బ్లాక్ మెయిల్ చేయడానికి కౌంటర్ ఎలిగేషన్ చేశారని చెప్పారు. ఆయన చాలా మంచి ఆఫీసర్ అన్నారు. పర్సనల్‌గా ఆయనకు తెలియకపోయినా అన్నారు. ఏ రిపోర్టు ఆధారం లేకుండా చెబుతున్నారని నేను అనుకోవడం లేదు. With due respects to the Minister, it is not appropriate. ఉద్యోగ సంఘాల మీద కౌంటర్ ఎలిగేషన్ చేశారు. మేము అంటున్నాము. దీని మీద వారు నిలబడతారా? విచారణ చేయిస్తారా? Are you prepared to prove his discipline or loyality...

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను పబ్లిక్ లైఫ్‌లో చాలా రోజుల నుంచీ ఉన్నాను. చాలా రేర్‌గా కానీ ఒక ప్రభుత్వ ఉద్యోగి లంచగొండివారనీ, డబ్బు తిన్నారని మరొకరు ఎలిగేషన్ చేయడం జరగదు. ఇంతవరకూ ఇటువంటిది నా లైఫ్‌లో రాలేదు. వారికి వచ్చి ఉంటే వేరే విషయం. జనరల్‌గా అందరూ కలసి తీసుకుంటారు. కనుక ఒకరి మీద ఒకరు కంప్లయింట్ ఇచ్చే సమస్య ఉండదు. సమాధానం ఏమి ఉందో విద్యాధరరావుగారు చూడాలి. ఇంగ్లీష్ వర్షన్ చదువుతాను. చూడండి. కన్‌ఫ్యూజన్ ఎవాయిడ్ అవుతుంది.

శ్రీ డి. వినమల్లయ్య:– అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మైలు వారికే అప్పచెబుతాను. వారి పొలిట్ బ్యూరోలో ఏమి శిక్ష వేస్తారో వేయమనండి. ప్రశ్న అడిగిన గౌరవ సభ్యునికే వారికే ఇస్తాను. మేము పాటిస్తాము. న్యాయం ఉండాలి ప్రతి దానికీ.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్లీజ్ సరిశేలించి గవర్నమెంటుకి రికమెండ్ చేస్తే యివ్వమనే చేసుకుంటామన్నారు.

శ్రీ పి. రామచంద్ర రావు:- ఇప్పుడు ముంత్రిగారు ఫర్వర్‌గా మరొకటి అన్నారు. ప్లీజ్ ఇస్తామని, పొలిటీ బ్యూరోలో ఏమి కిక్ష వేస్తారో వేయండి అంటున్నారు మాకు ఇవ్వడం కాదు. వారి వద్దనే ప్లీజ్ ఉంచుకోమనండి సరిపోతుంది వాగిడి.-మా పొలిటీ బ్యూరో అవసరం లేదు. మా సెక్రెటేరియట్ అవసరం లేదు. అయిన మీద ఎలిగేషన్స్ వచ్చాయి. అవి కరెక్టా, కాదా అనే దానికై పరిపూర్ణ సమాచారం ప్రకారం చెప్పారు. సరే, ఇప్పటికీ కూడా అడుగుతున్నాను. Are you prepared for the ACB? You are having counter allegations. Are you prepared for the enquiry? అయన చాలా సిన్సియర్ ఆఫీసర్ అన్నారు. ఉద్యోగ సంఘాల వారు అయన మీద కావాలని చేస్తాయని అన్నారు. ఉద్యోగ సంఘాలు మీద మంత్రిగారు అరోపణ చేస్తున్నారు. ఆయనను డిఫెండ్ చేస్తే చేశారు కానీ అదే సమయంలో సర్వీస్ అసోసియేషన్స్ మీద ఆరోపణలు చేస్తున్నారు. ఎ సి.బి ఎంక్వయిరీకి ప్రిపేర్ అవుతారా?

Sri P. Ramachandra Reddy:- This is not a fit case to go into.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారికి అరోపణలు చేయడానికి అవకాశం ఇచ్చి, మమ్మల్ని సమాధానం చెప్పుకోనివ్వరా? మంత్రిగారు చాలా సీనియర్‌మోస్ట్. అయన ఎంతో అనుభవం గల లాయర్ ఒకవేళ ఆ ప్రత్యేకమైన అధికారి పైన వారికి ఏమయినా ఉంటే నాకేమీ అభ్యంతరం లేదు. కానీ వారు ఇచ్చిన సమాధానం, మాకు ప్రశ్నించడానికి అవకాశం ఇచ్చింది. అది కరెక్టు కాదు అని వారు చెప్పవచ్చును. పొలిటీ బ్యూరోలో నిర్ణయం చేయాలని చెప్పడం ఏ రకమైన సమాధానం? మాకు అప్పచెప్పడ మేమిటి మమ్మల్ని హేళన చేస్తున్నారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- జోక్‌గా చెప్పి ఉంటారు

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- నిజమా, అబద్ధమా అని అడుగుతున్నాము. అవునో, కాదో చెప్పమనండి ప్లీజ్ ఇస్తాము పొలిటీ

బ్యూరోలో శిక్ష వేయండి అనడం ఏ రకమైన పద్ధతి? ఎందుకు ఆ రకంగా అనడం సరైనది కాదు. మాకు తమ మాటలు నోటు చేసుకోవాలి కరెక్ట్ కాకపోతే చెప్పమనండి. వారు సీనియర్, అనుభవం ఉన్న అధికారి మాట్లాడతారు. అయన ఎందుకు మా మీద ఆరోపణ చేస్తున్నారు? మొదట బ్యూరో ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– అరోపణ కాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి.– నేను ఎవరినీ ఆరోపించలేదు. వెంకటేశ్వర రావు గారిని ఆరోపించే సమస్యే ఉండదు. వారు ఇచ్చిన రెప్రిజంటేషన్‌లోని కంటెంట్స్ ఎలిగేషన్స్ మాపారు కనుక వివరాలు ఇచ్చాను. నెపం వారి వచ్చింది. ప్రియమాఫేసీ ఉంది. టెలిఫోన్ బెల్ కొట్టిన తప్పకుండా చర్య తీసుకుంటాము. తెలుగు ట్రాన్స్‌లేషన్‌లో, ఇంగ్లీష్ ఎక్స్‌ప్లనేషన్‌లో కొంత తేడా ఉంది. Recommended for appropriate action.

(ఇంటరప్షన్స్)

నన్ను చెప్పనివ్వండి. లేదా వారిని చెప్పమనండి. నేను కూర్చుంటాను. ఎందుకు నేను చెప్పేవరకూ ఓపిక వహించరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తెలుగు ట్రాన్స్‌లేషన్‌లో కొంత మిస్టేక్ ఉంది.

Sri P. Ramachandra Reddy:– "The Commissioner, Land Revenue has recommended to take suitable action against the retired officer on the allegations substantiated. ....." తెలుగులో తేడా వచ్చినందుకు 'ఐయాం సారీ'

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– పొలిటీ బ్యూరో అనే మాటను తొలగించండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు సీరియస్‌గా తీసుకుంటే, రామచంద్రా రెడ్డిగారికి అభ్యంతరం ఉంటుందని అనుకోను. వారు జోక్‌గా అని ఉంటారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మేము సీరియస్‌గా తీసుకోవడం ఏమిటి? మీకు అనిపించడం లేదా? మమ్మల్ని యాక్షన్ తీసుకోమంటే .....

Sri P. Ramachandra Reddy:– I have got all respect to both of them (Sri B. Venkateswara Rao and

Sri P. Nageswara Rao). If they felt hurt, I am sorry, I withdraw the word.

శ్రీ పి. రామయ్య:– గౌరవ మంత్రిగారి సమాధానం విన్నాము. నేను చెప్పింది తమరు విన్నారు. కాగితాలు మీ ముందు ఉన్నాయి, చూసుకోమంటున్నారు. ఆ కాగితాలేమిటి? అసలు ఎంక్వయిరీనే ప్రాపర్‌గా జరగలేదు. ఇది ప్రాపర్ ఎంక్వయిరీ కాదు. పై అధికారి క్రింద అధికారికి చెప్పి, కలెక్టరుకి చెప్పి కొన్ని రిమార్క్స్ అడిగారు. సి.సి.ఎ. రూల్స్ ప్రకారం రెగ్యులర్‌గా ఎవరినయినా ఇన్‌ఛార్జి ఆఫీసరును ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేశారా? రూల్స్ ఉన్నాయి. సి.సి.ఎ. రూల్స్ ఉన్నాయా? అట్లా జరిగిందా? జరగలేదు. కలెక్టరుకు చెప్పారు. అన్నీ ఉత్తవే అని అన్నారు. కనుక రెగ్యులర్‌గా ఎంక్వయిరీ చెయ్యలేదు. ప్రాపర్ ఎంక్వయిరీ కాదు. కాగితాలు చూడమని అంటున్నారు. సర్మైన విచారణ చేయాలి. దానికి గాను ఎ.సి.బి. ని వేస్తారా, వేరే ఆఫీసరుని వేసి తిరిగి విచారణ చెయిస్తారా? దీనిపై చెబితే తప్ప సాధ్యం కాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– కలెక్టరుగారు సంబంధిత స్టాఫ్‌ని ట్రాన్స్ ఫర్ చేయాలన్నారు. బి.ఎ. బిల్స్ సెటిల్‌మెంట్స్ అడిగారు. వారు నిరాకరించి నట్లుగా రిపోర్టులో ఉంది. కలెక్టరుగారు సుదీర్ఘంగా విచారణ చేసి ఇస్తే. కమీషనర్ వెరిఫై చేసి ఇచ్చారు. గవర్నమెంటుకు పంపారు. నా దృష్టికి వచ్చింది టెలిఫోన్ బిల్ తప్ప తక్కినవి రాలేదు. ఇంకా ఫర్దర్ ఎంక్వయిరీకి అవకాశం లేదు. అన్నీ నెగిటివ్ చేశారు.

శ్రీ పి. రామయ్య:– విచారణ పద్ధతిలో జరగలేదు. సరిగ్గా లేదు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన అతనిని కాపాడే విధంగా ఎంక్వయిరీ చేశారని అర్థం అవుతోంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ రెడ్డి సత్యనారాయణ:– నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పటికే ఈ ప్రశ్నకు చాలా ఎక్కువ సమయం ఇచ్చాను. ఇంకా అంటే ఎట్లా? చెప్పండి.

శ్రీ రెడ్డి సత్యనారాయణ:– నాలుగు ఎలిగేషన్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. జీప్ కండెం అయింది. ఉపయోగించడానికి వీలు లేదని అన్నా; దాని మీద చాలా డబ్బు ఖర్చు చేశారు. ఉపయోగించని దానికి పెట్రోలు ఖర్చు చేశారు. టెలిఫోన్ బిల్లు ఆరోపణను మంత్రిగారే అంగీకరించారు.

సబార్డినేట్స్ బి.ఎ. బిల్స్‌కి డబ్బు తీసుకుని చేస్తారని ఉంది. అసలు బి.ఎ. బిల్స్ ఎన్ని పెండింగులో ఉన్నాయి? అదే రకంగా ప్రోత్సహిస్తే, ఇంకా చాలా మంది ఇదే రకంగా తయారవుతారు. కనుక ఎ.సి.బి. ఎంక్వయిరీ చేయించండి. చాలా తీవ్రమైన అరోపణలున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దానికి కావలసిన సబ్‌స్టాన్స్ ఫీచర్స్ కానీ ఆ 9–40 టైపు కేసు కాదని ఏ.సి.బి.కి ఇవ్వడానికి కారణాలు ఒకటి, రెండు సార్లు ఉ. మంత్రిగారు చెప్పారు.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, మాకు దేనికీ స్కోప్ లేదా? అడిగే దానిలో కూడా లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ లీడరు గారికి రెండు సార్లు ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీ డి. చినమల్లయ్య:– మా అభిప్రాయం వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ రకంగా నాన్ కో ఆపరేషన్ అయితే క్వశ్చన్స్ నడవవు యు ప్లీజ్ కో అపరేట్. దయచేసి కూర్చోండి.

సింగూర్ ప్రాజెక్టు చేరిక మార్గం ముంపు

45–

*1605–శ్రీ సి. దామోదర్ రాజనరసింహ:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:–

(అ) సంగారెడ్డి–నాందేడ్ మార్గం నుండి గొంగులూరు ద్వారా సింగూర్ ప్రాజక్టుకు చేరిక మార్గం కొన్ని ప్రదేశములలో మంజీరా బ్యారేజి నీటితో ముంపుకు గురవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు మార్గాన్ని రాకపోకలకు అనుకూలంగా మెరుగు పరచుటకు అంచనాలు తయారు చేయబడిన విషయం కూడా వాస్తవమేనా:

(ఇ) అయినచో, ఆపనిని ఎప్పుడు చేపట్టి పూర్తి చేస్తారు?

ముఖ్యమంత్రి తరఫున చిన్నతరహా నీటి పారుదల శాఖమంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):–

(అ) అవునండీ. మంజీర బ్యారేజిలో నీరు నిల్వచేయటం వల్ల సింగూరు

రాజధ్వారంపురం నుండి ఎక్కువ వరద నీటిని విడుదల చేసినప్పుడు 6/6 కిలోమీటర్ నుండి 7/1+40 కిలోమీటర్ల గేజు మధ్య 1/2 కిలోమీటరు పొడవున సంగారెడ్డి నుంచి సింగూరు ప్రాజెక్టు అప్రోచ్ రోడు భాగం మునిగిపోతున్నది.

(ఆ) 0/0 కిలోమీటరు నుండి 23 54 కిలోమీటరు వరకు గల లెఫ్టుపాన్లంకు అప్రోచ్ రోడ్డును బాగుచేసి, తారు వేయటానికి 1989 ఆగష్టులో ప్రభుత్వం అనుమోదం తెలియచేసింది అంచనాలు తయారు అయ్యాయి. టెండరు ఖరారు అవుతున్నాయి.

(ఇ) త్వరలోనే పనిని చేపట్టటానికి కార్యక్రమాన్ని రూపొందించడ మయింది.

శ్రీ సి. దామోదర రాజనర్సింహా:– మంత్రి గారు ఎస్టిమేట్స్ తయారు చేసాము అంటున్నారు. కనీసం వర్షాకాలం కన్నా ముందు ఈ పనులు కంప్లీట్ చేస్తారా?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– 1991–92 లో పూర్తి చేస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఈ మార్గానికి ఎస్టిమేట్ ఎంత? నిధులు విడుదల చేస్తారా? ఎప్పుడు ప్రారంభిస్తారు?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ప్లాన్‌లో ఉన్న నిధులు పొర్వెడ్ చేయడం జరిగింది. ఎస్టిమేట్ రు. 32.55 లక్షలు. కానీ టెండర్లు ఎక్కువ కోట్ చేయడం వల్ల ఒకసారి కాన్సిల్ చేయడం జరిగింది. టెండర్స్ మళ్లీ పిలిచారు. త్వరలోనే పూర్తి చేస్తాము.

ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలలో విద్యాసంవత్సరానికి భంగం వాటిల్లుట

46–)

*3955–శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) యాజమాన్యానికి, సిబ్బందికి నడుమ తగదాల వలన విజయవాడ లోని కొనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల, మచిలీపట్నం లోని ఎస్.వి.హెచ్. ఇంజనీరింగ్ కళాశాల వంటి ప్రైవేటు విద్యార్థుల ప్రయోజనాలకు ప్రతికూలంగా విద్యా సంవత్సరమునకు తరచుగా భంగం వాటిల్లుతున్న విషయం వాస్తవమేనా.

(ఆ) అయినచో, విద్యార్థుల ప్రయోజనాలను రక్షించుటకై ఈ రుగ్మతను అరికట్టడం కోసం ప్రభుత్వం తీసికొన్న చర్య లేమి?

ముఖ్యమంత్రి తరఫున చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ జె. ప్రసాద్‌రావు):–

(అ) ఎస్.వి.హెచ్. ఇంజనీరింగు కళాశాల సిబ్బంది 17-12-1990 నుండి సమ్మెలో పోల్గొన్నారు. దీనితో విద్యాసంవత్సరంలో కొద్ది భాగం పాటు అంతరాయం కలిగింది. అయితే, సాంకేతిక విద్యాశాఖ కమీషనరు జోక్యం చేసుకోవడం మూలంగా 29-1-1991 తేదీ నుండి సిబ్బంది సమ్మెను విరమించారు. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగు కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది 25-2-1991 తేదీ నుండి సమ్మెలో వున్నారు. అంతకు ముందు బోధనేతర సిబ్బంది 27-11-1990 నుండి 18-1-1991 తేది వరకు సమ్మెలో వున్నారు

(ఆ) యాజమాన్యం, సిబ్బంది మధ్య వున్న సమస్యలను పరిష్కరించ దానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలను చేస్తున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఈ ప్రైవేటు ఇంజనిరింగ్ కాలేజీలకు గతంలో 1983లో క్యాపిటేషన్ ఫీజు లేదు. దాని తరువాత ఫీజు తీసుకుంటున్నారు. దాదాపు రు.10 వేలు వసూలు చేస్తున్నారు. ఈ క్వశ్చన్ లోనే స్కోప్ ఉంది. కేవలం ఇందులో ఉన్న ఎస్.వి.హెచ్ ఇంజనీరింగ్, కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీలు కాకుండా ఇతర కళాశాలలు కూడా ఉన్నాయి. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్, విజయవాడ ఉంది. ఇందులో బోధన, బోధనేతర సిబ్బందికి సాలరీస్ ఇవ్వడం లేదు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్న సాలరీస్ ఇవ్వడంలో సమస్యలు ఉన్నాయి. విద్యార్థులకు ఎకడమిక్ ఇయర్ వేస్ట్ కాకుండా రక్షించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? చెప్పలేదు. అంతే కాకుండా ఇంజనీరింగ్ కళాశాలలు ప్రభుత్వం గ్రాంట్ ఇన ఎయిడ్ వాళ్ళు వసూలు చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు. కానీ అడిట్ చేయడం లేదు. బోధన, బోధనేతర సిబ్బందికి జీతభత్యాల గురించి జీ.వో.లో పెప్పి పెట్టినా వారు ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఇంతవరకూ అడిట్ చేయకపోతే, జీ.ఓ.లో ఉన్న అంశాలను ఇంప్లిమెంటు చేయకపోతే ఏ రకంగా జరుగుతుంది? కాబట్టి మీ ద్వారా మనవి చేసేది – ఒకటి – స్టూడెంట్స్ ఇంటరెస్టు. విద్యార్థుల్ని దూర ప్రాంతాల నుంచి

మెరిటోరియస్‌లో ఎంసెట్ కన్వీనర్ వాళ్లకు ఎలాట్ చేస్తారు. ఎంసెట్ కన్వీనర్ బాధ్యత తీరింది. మన అందరి బాధ్యత తీరింది. రెండవది – స్టాఫ్. బోధన బోధనేతర సిబ్బందికీ, విద్యార్థులకూ మేనేజ్‌మెంట్‌కూ సమన్వయం లోపించింది. మేనేజ్‌మెంట్ ఆ కాన్‌ఫ్రంటేషన్‌కి పోవడం లేదు. కనుక దయచేసి హౌసు కమిటీ వేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ప్రభుత్వానికి కూడా సులువుగా ఉంటుంది. కాబట్టి మంత్రిగారిని హౌసు కమిటీని వేయమని కోరుతున్నాను. ఎంత జీతభత్యాలు ఇస్తున్నారూ, జీ.ఓ. ప్రకారం ఇస్తున్నారా? ఆడిట్ చేస్తారా? ఆడిట్ చేస్తే రిపోర్టు ఏమిటి?

శ్రీ జె. ప్రసాద్‌రావు:– ఆడిట్‌కు ఆర్డరు చేయడం జరిగింది. ఆడిటి కోసం సిబ్బంది వెళితే కోర్టుకి వెళ్లారు. స్టే వెకేట్ కాగానే ఆడిట్ చేస్తాము. సాలరీస్ ఇంప్లిమెంట్ కూడా రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి వారు విద్యాలయాల ఉపాధ్యాయులతో సంప్రదించి – నాన్ టీచింగ్ టెక్నికల్ స్టాఫ్‌కు కూడా గవర్నమెంట్ సాలరీస్ లేవు కనుక దానిని తప్పకుండా వారితో సంప్రదించి స్పెసిఫిక్‌గా వచ్చిన తరువాత ఇంప్లిమెంటు చేస్తాము. దానికి కాలేజీ బోర్డులో ఉన్నాయి. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగు కాలేజీకు ఆల్ రెడీ నోటీసు ఇస్యూ చేస్తాము. డిస్కషన్‌కు 22వ తేదీన వస్తున్నారు. గవర్నమెంట్ డెఫినేట్‌గా సాల్వ్ చేస్తుంది. విద్యార్థులు మెరిట్‌లో సెలక్టయినా కూడా రు.600 నుంచీ రు. 10 వేల వరకూ ఫీజ్ కూడా వసూలు చేస్తున్నారు. నాన్ టీచింగ్, టీచింగ్ స్టాఫ్ ప్రాబ్లమ్స్ త్వరలో సాల్వ్ చేసి కాలేజీ నడిపేదానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– వాళ్ల మీద ఈగ వాలకుండా సేవ తీసుకు వచ్చారు.

శ్రీ జె. ప్రసాద్‌రావు:– ఆడిట్ చేయడానికి. స్టాఫ్ వెళితే వాళ్లు సేవ తెచ్చారు.

మిస్టర్ డెపూటీ స్పీకర్:– హౌసు కమిటీ వేస్తారా?

శ్రీ జె. ప్రసాద్ రావు:– వేయమండీ. గవర్నమెంట్ తప్పకుండా సాల్వ్ చేస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– కోర్టులో వాళ్ల మీద ఈగ వాలకుండా కోర్టు సేవ తెచ్చుకున్నారు.

My submission is only to strengthen the hands of the Hon'ble Minister. A House Committee is necessary.

శ్రీ జె. ప్రసాద్‌రావు:– నో, నో.

శ్రీ సివెచ్. విద్యాసాగర్‌రావు:– సేవ్ అంటే తెచ్చుకున్నారు. అని చెబితే మీ గొప్పతనం ఏముంది? మా వ్యాండ్స్ స్ట్రెంగ్థెన్ చేయాలంటే హౌసు కమిటీ వేస్తే వందలాది మంది స్టూడెంట్సు మెరిట్‌లో వచ్చిన స్టూడెంట్సు యొక్క ఎకడమిక్ ఇయర్ సేవ్ అవుతుంది. 2,3 నెలలు స్ట్రయిక్ మీద పోతే వాళ్లను ఏ విధంగా సేవ్ చేస్తారు? వేరే ఇంజనీరింగ్ కాలేజీకి అవకాశం ఇస్తారా? వేరే యూనివర్సిటీకి ఛేంజ్ చేసుకునే అవకాశం ఇస్తారా – ఇన్ ది ఇంటరెస్ట్ ఆఫ్ ది స్టూడెంట్స్.

శ్రీ జె. ప్రసాద్‌రావు:– వారికన్నా అవేదన మాకు ఉంది. వారు మూడు కాలేజీల గురించి చెప్పారు. మచిలీపట్నం ఇంజనీరింగ్ కాలేజీలో పిల్లలు ఇదే విధంగా స్ట్రయికులో వెళితే కమీషనర్ ఫర్ టెక్నాటిజీ కూర్చుని సాల్వ్ చేయడం జరిగింది. కాలేజీ తెరిపించడం జరిగింది. సిద్ధార్థ ఇంజనీరింగు కాలేజీ విషయంలో రత్నకుమారి గారు ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. దాని విషయం కూడా తప్పకుండా వెంటనే సాల్వ్ చేయడం జరుగుతుంది. కాలేజీ నడిపిస్తాము. నాన్ టెక్నికల్ స్టాఫ్ సాలరీస్ ఏ విధంగా ఫిక్స్ చేయాలన్నది కమిటీ వేసాము. త్వరలో రిపోర్టు వస్తుంది. కోనేరు లక్ష్మయ్య కాలేజీ వారివే 22న మీటింగు పెట్టుకున్నాము. దానిలో తప్పక సక్సీడ్ అవుతాము. కాకపోతే యాక్షన్ వేరే ఉంది. తప్పకుండా ప్రభుత్వం అవసరమయిన చర్యలు తీసుకుంటుంది.

Sri K. Vidyadhara Rao:– They are cheating crores of rupees.

శ్రీ పి. నాగేశ్వరరావు:– సర్, నాకూ అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చనవర్ దాటిపోయాము. చాలా టైం అయింది. నాగేశ్వరరావు గారూ, మొన్న కూడా మీరు ఈ పాయింట్స్ రెయిజ్ చేసారు. ఇక వదిలేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– యస్ అగ్రీ. మంత్రిగారి అవేదన చెబుతున్నారు. వారి అవేదనతోబాటు మా అవేదన అర్థం చేసుకుని హౌసు కమిటీ వేయమనండి. ఒక్క మాటతో అయిపోతుంది.

శ్రీ జె ప్రసాద్‌రావు:– ఈ రాష్ట్రంలో 17 కాలేజీలు ప్రైవేటువి నడుస్తున్నాయి. ఎక్కడా ఈ ఇబ్బంది రాలేదు మూడు కాలేజీలలో ఇబ్బంది వచ్చింది. దానిలో కూడా విద్యాసాగర్‌రావు గారి సన్ అక్కడ చదువుతున్నారు. నాకు తెలుసు. తప్పకుండా ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తాను. వారే అని కాదు మొత్తం పిల్లల ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తానని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:- Therefore, he knows more things.

శ్రీ కె. విద్యాధరరావు:– దయచేసి పోస్ట్‌పోన్ చేయమనండి ఈ క్వశ్చన్. మంత్రి గారికి బాగా తెలుసు. ప్రజలను ఘోషం చేస్తున్నారు. క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ జె. ప్రసాద్‌రావు:– 22వ తేదీ మీటింగు పెట్టాము. కమీషనర్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వస్తారు. లోగడ కూడా ఒకసారి స్ట్రయిక్ జరిగింది. ఆఫ్టర్ అగ్రిమెంట్ పి పేజ్ గాన్ బ్యాక్.

శ్రీ కె. విద్యాధర రావు:– 23న సభలో ఎనౌన్స్ చేయమనండి.

EXTINCT BIRD JORDAN CRUSAL

47– *1703(Q)-Q.- Sarvasri G. Muddukrishnama Naidu (Puttur), B. Gopalakrishna Reddy (Srikalahasthi). and A. Madhava Reddy:- Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that the Jordan Crusal is an extinct bird in the world;

(b) whether it is also a fact that the said bird appeared in Rollapadu of Cuddapah District;

(c) whether Rollapadu is declared as sanctuary to save that bird;

(d) the amount earmarked for the said sanctuary and the steps taken to save that Bird; and

(e) the number of Jordan Crusals in the state?

Minister for Forest (M. Chandrasekhar):-

(a) No, Sir. It is a very rare and endanagered bird.

(b) No, Sir, Jerdon's Courser is found in Srilankamalleswara Wild Life Sanctuary, Cuddapah District in Andhra Pradesh and no where else in the world.

(c) Rollapadu Sanctuary is declared- as a Sanctuary to save the Great Indian Bustard and not the Jerdon's Courser.

(d) During 1989-90, an amount of Rs. 8.45 lakhs was provided for Srilankamalleswara Wild Life Sanctuary. Of this Rs. 0.60 lakhs is the State share and Rs. 7.85 lakhs is the Central share. During the year 1990-91, an amount of Rs. 6.50 lakhs has been provided. Of this, Rs. 5.75 lakhs is the Central share and Rs. 0.75 lakhs is the State share. However, the Govt. of India have released an amount of Rs. 3.96 lakhs only and the expenditure to the extent of central share will be limited to the amount released. One Range Officer and (6) Watchmen have been sanctioned for protection and development of the Sanctuary.

(e) Census of these birds cannot be carried out, as they are sighted during nights only. However, ten (10) birds are reported to have been sighted by Bombay Natural History Society during their one year research.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా యిపుడు మంత్రిగారు మా ప్రశ్నకు సమాధానం కరెక్టుగానే చెప్పారు. కాని ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య ఉంది. దాని కోసము శాంక్చ్యువరీ డిక్లేర్ చేసారు. దానికి కేంద్రప్రభుత్వంవారు కూడా నిధులు యిస్తున్నారు. ఆ ఏనుగులు తిరుపతిలో ఒక శాంక్చ్యువరీని ఏర్పాటుచేసి దానికిగాను ఖర్చుగా రూ. 4.13 లక్షలు ప్రభుత్వం శాంక్షను చేసినది. టి.టి.డి. వారు గవర్నమెంటు ద్వారా యీ డబ్బు యివ్వాలి. దాని విషయం ఏమి చేస్తున్నారు. ఈ వెల్ఫేర్ యూనిమల్స్‌ను ప్రొటెక్ట్ చేయడం కోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? 9.50 ఉ.

శ్రీ ఎం. చంద్రశేఖర్:- అధ్యక్షా, ప్రశ్నలో సభ్యులు అడిగింది శాంక్చ్యువరీ గురించి అడిగారు. కాని యిపుడు సభ్యులు ఏనుగుల గురించి

అడుగుతున్నారు. కాబట్టి సభ్యులు అడిగిన ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పలేదు. చిత్తూరు జిల్లాలో షాంక్చ్యువరీకి గాను 4 లక్షల రూపాయలు శాంక్షను చేసాము. దీనికి సెంట్రల్ గవర్నమెంటు షేర్ కూడా ఉంటుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– రేర్‌గా కనపడే యీపక్ష్ణుల ప్రొటెక్షన్ విషయంలో ఏమి చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది? పక్ష్ణులు, పాములు, మెదల్నెన వాటిమీద ప్రశ్నలు వేస్తే స్టార్డ్ ప్రశ్నలు క్రింద డిప్యూటీ స్పీకరుగారు ఎలా చేస్తున్నారు గాని అసలు ప్రశ్నలను ప్రతి పక్ష సభ్యులకు సంబంధించినవి అన్‌స్టార్డ్ క్వశ్చన్స్‌గా మార్చు చేస్తున్నారు.

శ్రీ ఎం. చంద్రశేఖర్:– ఇపుడు రాళ్లపాడు శాంక్చ్యువరీ యీ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్‌ను సేవ్ చేయడానికి పెట్టినది. కడప జిల్లాలో శ్రీలంకా మల్లేశ్వరం వెస్ట్ ల్యాప్–శాంక్చ్యువరీ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నది.

భీమా ప్రాజెక్టు

48–

*2589–సర్వశ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్), కె. రామచందర్ రావు (కోల్లాపూర్): ముఖ్య – మంత్రి – దయచేసి ఈ – క్రింది – విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్ తాలుకాలోని భూములకు భీమ ప్రాజక్టు జలాలను విడుదల చేయనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎప్పటికి విడుదలచేయు అవకాశమున్నది?

డా।। డి. ఎల్. రవీంద్రారెడ్డి:–

(అ) మహబూనగర్ జిల్లా మక్తల్, ఆత్మకూరు, వనపర్తి, కొల్లాపూరు తాలూకాల భాగాలలోని ఎగువ ప్రాంతాలలో గల 2.03 లక్షల ఎకరాల భూమిని సాగు చేయడానికి భీమా తోడివోత సాగునీటి ప్రాజెక్టును ప్రతిపాదించడమయింది. ఈ ప్రాజెక్టు నివేదికను కేంద్రజలసంఘానికి ఆమోదం నిమిత్తం పంపడమయింది.

(ఆ) ఈ ప్రాజెక్టుకు కేంద్రజల సంఘం నుండి ఆమోదం అందవలసి ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధక్ష, యీ ప్రశ్నకు సమాధానం చెప్పడంలో మంత్రిగారు కేవలం సమాధానం దాటవేసే ఉద్దేశ్యంతో ఉన్నట్లు కనపడుతోంది. ఎందుకంటే మంత్రిగారు సమాధానంలో యీ భీమా ప్రాజెక్టు నిర్మాణానికి శాంక్షను కొరకు కేంద్ర జలవిద్యుత్ సంఘానికి పంపించామని అన్నారు. ఇందులో ఏ మాత్రం నిజంలేదు. మాకు తెలిసినంతవరకూ దీనిని కేంద్ర జలవిద్యుత్ సంఘం అమోదం కొరకు పంపలేదు. ఈ ప్రాజెక్టు విషయంలో యిదివరకే కేంద్రంలోని అధికారులతో చర్చించడం జరిగింది. దీనికొరకు ఒక సబ్ కమిటీని వేసారు. నేను కూడా అందులో సభ్యుడిగా ఉన్నాను. దని రిపోర్టు మేము సబ్‌మిట్ చేసాము. ఇపుడు యీ మహబూబ్ నగర్ జిల్లా కరువుకు గురి అవుతున్న ప్రాంతం. దానిని పరిష్కారం చేయడానికి మంత్రిగారు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇది కేంద్ర జలవిద్యుత్ సంఘం యొక్క అమోదం యిదివరకే పొందింది.

డా|| డి.ఎల్. రవీంద్రారెడ్డి:– చీఫ్ ఇంజనీరు 27–5–87 సంవత్సరంలో దీనిని కేంద్ర జలవిద్యుత్ సంఘ అయోదం కొరకు పంపించారు. దీనివిషయంలో ఎక్స్‌పర్ట్స్ కమిటీవారిని సంప్రదించడం జరిగింది. వారి సలహామేరకు మరల 13–3–1991 వ తేదీన సెంట్రల్ వాటర్ మరియు పవర్ కమిషన్ వారికి అమోదం కొరకు పంపడం జరిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గాను సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ వారి అమోదం కావలసి ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– సెంట్రల్ వాటర్ మరియు పవర్ కమిషన్ వారికి దీనిని పంపనవసరంలేదు. ఎందుకంటే ఇటీవరకు సంవత్సరంలోనే 17.84 టి.ఎం.సి. వాటర్‌ను మనం వాడుకోవచ్చని వారు పర్మిషన్ యిచ్చారు. జూరాలా ప్రాజెక్టు క్రింద 10.5 టి.ఎం.సి. వాటర్ వాడుకోవడం జరిగింది. కాబట్టి యింకా మనం యీ పధకం క్రింద వాటర్‌ను వాడుకోవచ్చును. కాబట్టి యీ విషయాన్ని ప్రభుత్వం మరల పరిశీలన చేస్తుందా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇది వేరే ప్రాజెక్టు కాబట్టి ప్రభుత్వం దీనికి సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ అమోదం పొందాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– తెలుగుగంగ ప్రాజెక్టుకు ఏ విధంగా క్లియరెన్సు రాకుండానే పనిని మొదలు పెట్టారో అదే విధంగా యీ భీమా ప్రాజెక్టును కూడా మొదలుపెట్టవచ్చును కదా?

డా।। డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ప్రాజెక్టుకు రిపోర్టు తయారు చేసిన తరువాత ఎక్స్‌పర్ట్స్ కమిటీవారు దానిని కేంద్ర జలవిద్యుత్ సంఘానికి ఆమోదంకోసం పంపాలని అన్నమీదట ఆ విధంగా కేంద్రప్రభుత్వం వారికి పంపడం జరిగింది. అయినా యిపుడు సభ్యులు చెప్పిన విషయాలన్నీ కూడా పరిశీలన చేస్తాము.

డా।। ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్):– అధ్యక్షా, మనం సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌కు ప్రాజెక్టు రిపోర్టులు పంపుకొని ప్రాజెక్టులు కట్టుకోకుండా అలస్యం చేస్తూ ఉంటే కర్నాటక ప్రాంతంలోనూ యితర రాష్ట్రములవారు వారి ప్రాంతాలలో యీ నదుల మీద ప్రాజెక్టులు పూర్తిచేసుకుంటున్నారు. అందువల్ల మనకు మన రివర్స్‌లో వాటర్ మిగిలే అవకాశం ఉండదు. ఇపుడు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్‌వారికి కనుక యీ ప్రాజెక్టు ఆమోదం కొరకు పంపితే కర్నాటక ప్రభుత్వం అడ్డువస్తుంది. 1981 సంవత్సరంలోనే యీ భీమా ప్రాజెక్టుకు ఫౌండేషన్ స్టోన్ వేసారు కాబట్టి తెలుగుగంగ ప్రాజెక్టును ఏ విధంగా టెకప్ చేసారో అదే విధంగా యీ జూరాలా ప్రాజెక్టు, భీమా ప్రాజెక్టుల పనులు మొదలు పెట్టి పూర్తి చేయడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

డా।। డి.ఎల్. రవీంద్రారెడ్డి:– సభ్యులు చెప్పిన విషయాలు పరిశీలన చేయిసాను.

డా।। ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– ఇపుడు పరిశీలన అంటే ఫీల్డ్‌కి వెళ్లి అంతకుమించి జరుగదు. మహబూబ్‌నగర్ జిల్లా వేనుకబడిన జిల్లా కాబట్టి వెంటనే యీ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

DRINKING WATER SCARCITY IN CUDDAPAH

49–

*1703–(U)–Q.– Sri K. Sivananda Reddy (Cuddapah):– Will the Chief Minister be pleased to state:

(a) whether the Government are aware of the acute drinking water scarcity prevailing in Cuddapah town; and

(b) whether the Government will consider to divert the excess water from Lingampally water supply scheme to Cuddapah town to meet the drinking water needs of the public of Cuddapah town?

On behalf of Chief Minister, the Minister for Civil suplies (Sri P. Venkat Rao):-

(a) No, Sir. The ideal per capita supply is 120 litres per day. The present supply is 82.5 litres per day. Hence the present supply cannot be termed as acute scarcity.

(b) Yes, Sir. 2.00 lakh gallons per day are already being drawn from Lingampally Water Supply Scheme to Cuddapah town to meet the drinking water needs of the public of Cuddapah Town.

శ్రీ కె. శివానంద రెడ్డి:– అధ్యక్షా, కడప పట్టణంలో మంచినీటి 10.00 ఉ.
సమస్య చాలా ఎక్కువగా ఉంది. కనీసం రోజుకు దాదాపు 40 లక్షల గాలన్ల నీరు అవసరం ఉంటే, 18 లక్షల గాలన్ల నీరు కూడా మునిసిపాలిటీ యిచ్చే పరిస్థితిలో లేదు. 30,40 సంవత్సరాల క్రితం వేసిన పైప్‌లైన్ ప్రస్తుతం పనిచేస్తున్నది. ఇంకా కొత్తపైప్‌లైన్ వేస్తేనే తప్ప అవసరాలు తీరని పరిస్థితి. లింగంపల్లి వాటర్‌సప్లైనుండి 105 టి.ఎం.సి వాటర్ వస్తే సరిపోతుంది అంటే, ఆ పరిస్థితి ప్రస్తుతంలో లేదు. 10 కోట్ల అడుగు తున్నా, ప్రభుత్వం వారు కనీసం 5 కోట్లయినా అంగీకరిస్తే బాగుంటుంది. లింగంపల్లి వాటర్ స్కీమ్ కడప మునిసిపాలిటీ వారికి అప్పగిస్తే కడప పట్టణానికి శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరించ వచ్చును. ముఖ్య మంత్రిగారు కడప జిల్లాకు వచ్చినప్పుడు కూడా చెప్పారు. దీనిని ప్రభుత్వం వారు అంగీకరించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు:– నీరు అయితే వుంది. కడప మునిసిపాలిటీకి అప్పగించితే అది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారి స్కీమ్ కాబట్టి వారు కట్టాలని, మునిసిపాలిటీ వారిని డబ్బు అడుగుతున్నారు. మునిసిపాలిటీ వారి వద్ద డబ్బులేదు. అందువలన వారికి ప్రాబ్లమ్ అయింది. వాటర్ డ్రా చేయాలంటే 2 లక్షల రూపాయలు కట్టమన్నారు. ఎక్స్‌ప్ కావాలంటే 10 రూపాయలు కట్టమంటే దానికి 7-20 పైసలు కడతామన్నారు. కడప పట్టణానికి నీరు సప్లై చేయడం జరుగుతుంది.

శ్రీ కె. శివానందరెడ్డి:– రీ ఎస్టిమేట్ చేసి పంపిస్తే ప్రభుత్వంవారు తిరస్కరించారు. వెంటనే దానిని ఆమోదించి పంపాలని మనవి చేస్తున్నాను.

ఈ వేసవికాలంలో నీటిసమస్య తీర్చడానికి 20 లక్షలు గ్రాంట్‌యిచ్చి, ఎగ్జిస్టింగ్ బోర్‌వెల్స్, మోటార్స్ బాగుచేసేదానికి తక్షణమే మంత్రిగారు చర్యలు తీసుకోవాలి.

శ్రీ పి. వెంకటరావు:- సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చే డబ్బునుంచి, లేకపోతే స్టేట్ గవర్నమెంట్ ఫండ్ నుంచి డైవర్ట్‌చేసిగానీ, దేనినుంచి డబ్బు యిచ్చేది డిపార్ట్‌మెంట్ ఇక నిర్ణయం తీసుకుంటుంది

DRINKING WATER SCARCITY IN VANASTHALIPURAM

50-

*1871-Q.- Sri P. Sudhir Kumar (Malakpet):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the residents of Sachivalaya Nagar and N.G.O's Colonies at Vanasthalipuram where nearly six thousand families are residing, are facing difficulties because of insufficient supply of drinking water;

(b) whether it is also a fact that the drinking water is being supplied to the said Colonies for only ten minutes every day by L.B. Nagar Municipality; and

(c) if so, whether the Government will take immediate steps for the supply of dinking water atleast for thirty minutes everyday?

Shri P. Venkat Rao:- Sir,

(a) The L.B. Nagar Municipality is supplying water to the area at an average of 2.20 lakh gallons per day, which the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board is supplying as against 3.00 lakhs gallons agreed by the Hyderabad Metropolitan Water Supply and Sewerage Board.

(b) & (c) No, Sir. The Municipality is supplying 2.20 lakhs gallons per day on an average. In a short duration, the Municipality is supplying 2.20 lakhs gallons per day. Efforts shall be made to increase the duration.

శ్రీ పి. సుధీర్‌కుమార్:– అధ్యక్షా, మినిస్టర్‌గారి స్టేట్‌మెంట్ సరైన విధంగా లేదు. నేను మినిస్టర్‌గారిని తప్పు అనడం లేదు. అధికారులు వారిని మిస్‌గైడ్ చేశారని అనుకుంటున్నాను. ఇకపోతే, 2 లక్షల 20 వేల గాలన్లు నీటిని యిచ్చినామంటున్నారు. ఈ ప్రశ్న అడిగిన తరువాత, అంటే రెండు రోజులనుండి ఇంకొంచెం నీరు వదులుతున్నారు. రెండు మాసాలనుండి 1 లక్ష గాలన్లకంటే ఎక్కువ ఎప్పుడూ యివ్వలేదు. రోజుకు 15 నిమిషాలు సప్లై చేస్తామని అంటున్నారు. ఎగ్రిమెంట్ ప్రకారం మంజీరా థర్డ్ ఫేజ్ వస్తే 11 లక్షల గాలన్లు యిస్తామన్నారు. యిప్పుడు 5 లక్షల గాలన్లు మాత్రమే నీరు యిస్తున్నారు. దీనికి మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలి. రెగ్యులర్‌గా నీరు రోజుకు కనీసం అరగంట్నైనా సప్లైచేయాలని, చాలకుండా నీరు సప్లై చేయము అని మంత్రిగారు హామీ యివ్వాలి. వనస్థలిపురం, సచివాలయనగర్ కాలనీలలో బోర్‌వాటర్ సప్లై చేస్తున్నారు. మంజీరా వాటర్ కాలనీస్‌కు కలపాలని మంత్రిగారిని కోరుతూ, రోజుకు అరగంట్నైనా వాటర్ యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డ్రింకింగ్ వాటర్ క్రింద టైమ్ కేటాయించడం జరిగింది. 2 గంటల టైమ్ దానిగురించి ఎలాట్ చేశాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, సిటీ విషయం కనుక అవకాశం 10.10 ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెండు గంటల డిస్కషన్ ఉంది. వాటర్ గురించి. అప్పుడు మాట్లాడండి. ఒక్క సప్లమెంటరీనే. అంతకన్నా లేదు. క్వశ్చనవరయిపోయింది.

మహ్మద్ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతీ:– వాటర్ గురించే ఉందండి హైదరాబాదు నీళ్లన్నీ వనస్థలిపురానికే పోతున్నాయి. హైదరాబాదుకి నీళ్లు దొరకడం లేదు. సిటీలో చాలా ప్రాబ్లమ్ ఉంది. ఓల్డ్ సిటీకి నీళ్లు అసలు రావడం లేదు. ఓల్డ్ సిటీకి మంజీరా థర్డ్ ఫేజ్ నుంచే నీళ్లు రావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు వేరే సమయం ఇస్తాను. మంచి నీళ్లగురించి వేరేరోజు చర్చ ఉంది. ఆ చర్చలో మీరుకూడా పాల్గొందురు గాని.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఇల్లీగల్ కనక్షన్లు ఉన్నాయి. వాటిని కంట్రోల్ చేయిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఐ డోంట్ పర్మిట్ ఎనీ థింగ్ మోర్. దీనీజ్ నాట్ ది వే. ప్లీజ్‌రెజ్యూమ్ యువర్ సీట్. బాల్‌రెడ్డి గారు దయచేసి కూర్చోండి.

శ్రీ పి. వెంకట్రావు:– అధ్యక్షా .....

శ్రీ పి. సుధీర్‌కుమార్:– అరగంట నీళ్లు ఇవ్వమంటున్నాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– సర్ ఇల్లీగల్ కనక్షన్లు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సుధీర్‌కుమార్ గారూ కూర్చోండి. అందరూ కూర్చోండి.

శ్రీ పి. వెంట్రావు:– నేను ఏమి చెబుతానో మీరు వినకుండా మాట్లాడితే ఎట్లా? ఉన్న నీరు ఎట్లా డిస్ట్రిబ్యూట్ చేయాలి, ప్రజలందరినీ ఎట్లా తృప్తి పెట్టగలుగుతామూ అన్నది ఆలోచించాలి. పైపుగా వాటర్ వర్క్స్ మామూలుగా అంటే క్యారీ చేసే పోర్టబుల్ వాటర్ ఎట్లా ఇవ్వగలుగుతామూ, అండర్ గ్రౌండ్ వాటర్ ఎట్లా ఇవ్వగలుగుతమూ అన్న విషయాలు డిస్కషన్ చేసి -ఎందుకంటే -ప్రస్తుతం ఫైల్సులో..చూస్తే కూడా -వీలయ్యే -పరిస్థితి ఎక్కడా కనపడడం లేదు. అందుకని నేను ఈ సెషన్‌లోనే మొత్తం ఆఫీసర్సుని కూర్చోపెట్టి ఎం.ఎల్.ఏలను పిలిచి ఉన్న సిస్టాన్ని ఏ రకంగా చేసుకుంటే టౌన్‌లో ప్రజలను ఏ విధంగా తృప్తి పరచగలమన్నది చూసి ఆ రకంగా ఉపయోగించుకుందాము.

మహ్మద్ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి:– ఎప్పుడూ పిలవడం లేదు. డేట్ చెప్పండి.

శ్రీ పి. చంద్రవ్వ (రిప్లై):– 28 తారీఖ్ కే రోజ్ పానీ కీ కమీ పర్ ఏక్ దిన్ కా సమయ్ దీనే మే బహస్ కీజియే – దూసరే ఇలాకోం కే సాథ్ షహర్ హైదరాబాద్ మే పీనే కే పానీ కీ కమీ కే తాల్లుక్ సే జవాబ్ దే సక్తే హై. అబ్ మిస్టర్ స్పీకర్ సాహబ్ ఔర్ మంత్రీ మండల్ కే పీనే కే పానీ కే తాల్లుక్ సే జవాబ్ దే రహే హై 28 తారీఖ్ కే రోజ్ పానీ కే తాల్లుక్ సే బహస్ హోనే వాలీ హై అప్ ఇస్ దిన్ బహస్ మే హిస్సా లే సక్తే హై.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– సిటీ ఎం.ఎల్.ఏ. ల మీటింగు పెట్టండి. తాగడానికి నీళ్లు లేవు. అరగంట కూడా నీళ్లు ఇవ్వక పోతే ఎట్లా?

శ్రీ పి. వెంకట్రావు:– అధ్యక్షా, సభ్యులకు మనవి చేసేది – మొత్తం ఫైల్ చూసాను. స్కోర్‌సిటీ ఉంది– మొత్తం టౌన్‌లో. నేను యాక్సెప్ట్ చేస్తున్నాను. దానిని ఎట్లా మాడరన్నైజ్ చేసుకుని అందరినీ ఎట్లా తృప్తిపరచాలో ఏమిటో అన్నది అందరం కూర్చుని మాట్లాడుకుందాం.

మహ్మద్ ఇబ్రాహీం బిన్ అబుల్లా మస్కతి:– డేట్ చెప్పండి.

شری پی وینکٹ راؤ:۔ صفطی صاحب آپ کس تاریخ کے دوز بحث میں حصہ لے رہے ہیں۔

شری ابراہیم بن عبداللہ صفطی:۔ کئی مرتبہ اسمبلی میں بحث ہوئی ہے لیکن ابھی عمل نہیں کیا جا رہا ہے۔

శ్రీ పి. వెంకట్రావు:– అసెంబ్లీ లోపల పిలిచి మాట్లాడతాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డేట్ అఫిషయల్స్‌తో డిస్కస్ చేసి కన్వీనియంట్ టైం ఫిక్స్ చేసి అందరికీ తెలియజేస్తారు. ఈ వీక్‌లోనే మీ అందరికీ నోటీసు ఇచ్చి చేస్తాము అన్నారు.

శ్రీ పి. సుధీర్‌కుమార్:– నాకు జవాబు రాలేదు.

శ్రీ పి. వెంకట్రావు:– వారికి కూడా ఇబ్బంది తీర్చడానికి, నీళ్లు అందేట్లు చర్య తీసుకుంటాము.

శ్రీ పి. సుధీర్‌కుమార్:– మంత్రిగారు స్పష్టంగా జి.ఓ. ప్రకారం అర గంట ఇస్తారా? అస్యూరెన్సు ఇస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాటర్ సప్లయి సరిగా అమలు జరిగేట్లుగా చర్య తీసుకుంటామన్నారు.

శ్రీ పి. వెంకట్రావు:– క్వశ్చన్ ప్రకారం సంబంధించిన కాలనీలకు 2.2 లక్షల గ్యాలన్స్ ఇప్పుడు ఇస్తున్నాము. యాక్చ్యుయల్ అగ్రిమెంటు 3 లక్షల గ్యాలన్లు ఉంది. అది ఎట్లా సర్దుబాటు చేయాలన్నది ప్రయత్నం చేస్తున్నాము. అదర్ మెథడ్స్ దే ఆర్ ట్రయింగ్. ఆ మట్టుప్రక్కల ఉన్న టౌన్స్‌లో 5.50 లక్షల గ్యాలన్లు everyday they are giving. There is nothing to hide. ఇంకా ఇంక్రీజ్ చేయాలన్న ఆలోచన ఉంది. అదర్ మెథడ్స్ ఉంటే చెప్పండి.

శ్రీ పి. సుధీర్‌కుమార్:– 5.50 ఫిగర్ ఎక్కడి నుంచి వచ్చిందో నాకు తెలియడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇక వదిలేయండి.

స్వల్ప వ్యవధి ప్రశ్న – సమాధానములు

ధర్మవరం పట్టణంలో విద్యుత్తు ద్వారా కల్గిన ప్రమాదములో మృగ్గురిమృతి

50–ఎ

4655–(ఇ)–శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం):– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ధర్మవరం పట్టణంలో ఇటీవల జరిగిన విద్యుత్ మూలంగా ఏర్పడిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయం వాస్తవమేనా?

(ఆ) వారిలో ఇద్దరు వ్యక్తులు బాధితులను రక్షించడానికి వెళ్లిన వారు అయిన విషయం కూడా నిజమేనా?

(ఇ) అయితే, ప్రమాదంలో మరణించిన రెండు కుటుంబాల వారికి ప్రత్యేక సహాయాన్ని ప్రభుత్వం అందచేస్తుందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:–

(అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(సి) షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో రాఘవేంద్ర, షేక్‌హైదర్ వలీ, సత్యబాబు ముగ్గురూ మరణించారు. రాఘవేంద్ర అన్నతనికి ఇన్‌కమ్ లేదు కనుక, ఎర్నింగ్ మెంబర్ కాడు కనుక రు. 2 వేలు ఎక్స్ గ్రేషియా ఇచ్చారు. షేక్ హైదరవలీకు ఎక్స్ గ్రేషియా రు. 5 వేలు ఇచ్చారు. సత్యబాబు గారి ఆదాయం రు. 500 కంటే ఎక్కువ ఉంది కనుక ఏమీ ఇవ్వలేదు. కలక్టరు గారు కూడా సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచీ ఎక్కువ సహాయం చేయాలని ప్రపోజల్ పంపుతున్నాము అన్నారు. ఆ ప్రపోజల్ తప్ప కుండా అంగీకరించబడుతుంది. ఈ ట్రాజడి షార్ట్ సర్క్యూట్ వల్ల మంచం అంతా తగులుకుని ఆ ఇంటిలో ఉన్న వారిని రక్షించాలనుకుని షేక్ హైదర్‌వలీ, సత్యబాబు అన్న ఇద్దరూ ఆ మంటలలో చొరబడి తమ ప్రాణాలు కోల్పోయారు. అందరినీ రక్షించగలిగారు రాఘవేంద్ర అన్నతనను తప్ప.

వాళ్లను బ్రతికించే వాళ్లు మాత్రం కాలి చనిపోయారు. ఇది బ్రేవరీ క్రింద కూడా వాళ్లకు సహాయం చేయవచ్చు. కలెక్టరు తన రిపోర్టులో అటువంటి ప్రపోజల్ పంపిస్తున్నాము అన్నారు. నేను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చాను. ప్రయారిటీ ఇచ్చి ఎక్కువ డబ్బు బ్రేవరీ క్రింద ఇవ్వాలని కలెక్టరు గారు ప్రతిపాదించిన ప్రకారం ఆలస్యం కాకుండా ఇది ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. నాగిరెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ ఒక పాయింటేమంటే ఎక్కడ చూసినా సమాజంలో ఇప్పుడు ఈ మతకలహాలు పేరుతో అతలాకుతలం అయిపోతున్న పరిస్థితిలో ఉంది. ఆదర్శవంతమయిన, హృదయవిదారకమయిన ఈ సంఘటన అనూరాధ అన్న ఆమె కొడుకు రాఘవేంద్ర అన్న అబ్బాయితో కలసి ఆ ఇంటిలో ఉంటున్నారు. ఇందాక మంత్రి గారు చెప్పినట్లు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు లేవడం, ఆ మంటలలో చిక్కుకు పోయిన వారు హాహాకారాలు పెట్టడం జరిగింది. చుట్టు ప్రక్కల 500, 600 మంది ఉన్నా షేక్ హైదర్ వలీ, బి.జె. సత్యబాబు వారిలో ఒకరు ముస్లిము, ఒకరు క్రిస్టియన్ ఇద్దరూ కలసి హిందూ యువతిని రక్షించడానికి మంటలలోకి దూకి ఆమెను రక్షించగలిగారు. వాళ్లు మాత్రం సజీవంగా దానిలో కాలిపోయారు రాఘవేంద్ర అన్న అబ్బాయి కూడా చనిపోవడం జరిగింది. ఒక ముస్లిమూ, ఒక క్రిస్టియనూ ఒక హిందూ యువతిని రక్షించడం కోసం తమ ప్రాణాలు కోల్పోయారు. షేక్ హైదర్‌వలీ భార్య జైనుబీకి; పిచ్చి పట్టింది ఆ స్పాట్‌లోనే. ఈ పరిస్థితులలో కలక్టరు గారు హైదర్‌వలీకి రు. 5 వేలు రాఘవేంద్రకు, రు. 2 వేలు ఇవ్వడానికి రికమెండు చేయడం జరిగింది. దాని ప్రకారం వాళ్లు ఇవ్వడం కూడా జరిగింది. అయితే సత్యబాబుకి ఏమీ ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదంటే అతను ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు నెలకు రు. 500 లు జీతం ఉందీ అన్నారు. రు.500లు ఉపాధి పోయి ఆ కుటుంబం రోడ్డున పడింది. కాబట్టి అతనికి ఎక్కువ ఇవ్వవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా ఈ ఇద్దరూ తమ ప్రాణాలు కోల్పోయి ఆమెను కాపాడినందుకు కలక్టరు గారు చెరి రు.50 వేలు ఇవ్వాలని రికమెండు చేసారు. ఆ రు.50వేలు తప్పకుండా ఇస్తామని మంత్రి గారు మాట ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– చాలా ధైర్య సాహసాలతో వారిద్దరూ చేసిన దానికి మేచ్చి రీజనబుల్‌గా కాంపెన్సేషన్ ఇవ్వాలనీ, ఆ కుటుంబంలో

ఎవరయినా బ్రతికి ఉంటే వారిలో ఒకరికి ఉద్యోగం కూడా ఇవ్వాలనీ, వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీం క్రింద ఇల్లు కూడా ఇవ్వబడుతుందనీ మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:–50 వేల రూపాయలు ఇస్తామనే మాట కూడా చెప్పండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నేను ఆ మాట చెప్పలేను. అది రిలీఫ్ రూల్స్ క్రింద ఇచ్చింది కరక్టే. ఒక్కాయనకు ఇవ్వకుండా ఉండటం కూడా కరక్టే. రీఫ్ మిసిస్టర్ రిలీఫ్ ఫండు చూసి ఎక్కువ ఇవ్వాలని నేను చెబుతాను.

శ్రీ జి. నాగిరెడ్డి:– ఆ మాట ఇస్తే సరిపోతుంది. శ్రీ సత్యబాబుకు అయితే ఏమీ ఇవ్వలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– వారు సాహసంతో త్యాగం చేసారని చెబుతున్నారు కదా.

Sri P. Ramachandra Reddy:– We will be generous and we will be liberal in giving the aid.

శ్రీ కె. విద్యాధరరావు:– మాటలలో లిబరల్‌గా కనిపిస్తున్నారు కాని యాక్షనులో కనిపించడం లేదు. దయచేసి వారికి ఎక్కువ ఇప్పించాలని కోరుతున్నాను. సత్యబాబుకు ఇవ్వలేదని అంటున్నారు. అందుచేత సత్యబాబుకు ఇస్తామని కమిట్ అవండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఆ రూలు క్రింద ఇవ్వలేరు. ఎందుకంటే 500 రు.ల కన్నా ఎక్కువ ఆదాయం ఉంది. But, we will give from here.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, సంపూర్ణమైన రిప్లయి కావాలని కోరుతున్నాను. వారు క్రియస్థవ మతానికి చెందినవారు, ముస్లిం మతానికి చెందినవారు. స్త్రీ హిందూ మతానికి చెందిన అవిడ. వారు సాహస కృత్యానికి పాల్పడి ప్రాణాలు కోల్పోయారు. అందుచేత వారికి ఎక్కువ సదుపాయం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. వారికి 50 వేల రూపాయల వరకు వచ్చేట్లు మంత్రిగారు కృషి చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– కరెక్టు ఫిగర్ చెప్పలేను కానీ వారి ధైర్య సాహసాలను మెచ్చుకొని చాలా ఉదారత్వంతో అందరూ ఎప్రిషియేట్ చేసేట్లు వారికి సహాయం చేయబడుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– వారు ఇంత సాహసకృత్యాలు చేస్తే మంత్రిగారు ఒకసారి సాహసం చేస్తే సరిపోతుంది. అది ఎందుకు ఎజిటేట్ చేస్తున్నారో తెలియదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్స్ చూడకుండా కమిట్ కావడానికి కొంచెము ఎజిటేట్ చేస్తున్నట్లు ఉన్నారు.

Sri P. Ramachandra Reddy:– I was so moved by this that before answering the question in the House I consulted the Hon. Chief Minister and Hon. Chief Minister was pleased to agree to help liberally. All kinds of help which their family deserves will be given. I assure you that we will not disappoint you.

విశేషాధికారముల సమస్య భారత-ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్య గురించి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (కోవూరు):– అధ్యక్షా, శ్రీ రంగనాథ మిశ్రాగారి మీద ప్రివిలేజ్ మోషను ఇస్తే నిన్ననే మీరు రూలింగు ఇస్తామని అన్నారు. ఈరోజు దయచేసి మీరు నా నోటీసు చదివి వినిపించి తరువాత ఇప్పుడే రూలింగు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ విషయంలో మీతోను, ఇతర సభ్యులు చెప్పిన ఒపీనియన్స్‌తోను నేను ఏకీభవిస్తున్నాను. డిఫరెన్స్ ఏమీ లేదు. అసలు రూలింగు నెసిసిటీ కనిపించడం లేదు. ఏదైన స్పందించి ఎక్స్‌ప్లనేషన్‌నో లేకపోతే క్లారిఫికేషన్‌నో వస్తే ఏ యాక్షను అవసరం ఉండదు. ఏదైనా అటువంటిది రాకపోతే ఒకటి, రెండు రోజులలో What steps we have to take అనేది కన్‌సెన్సెస్ ఆఫ్ ది హౌసును బట్టి మనం ప్రొసీడ్ అవుదాము. మీ నోటీసు ఉన్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:– మొన్న రాత్రి టీవీలో వచ్చింది. ఢిల్లీ పేపర్లలో నిన్న ఉదయం వచ్చింది. రంగనాథ్ మిశ్రాగారు నేను అనలేదని అనలేదు, ఉపసంహరించుకొంటున్నాను అని అనలేదు. కనుక వారు అన్నారని స్పష్టం అయింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కటింగు మీరు చూసి ఉంటారు Only judiciary is functioning. అని ఫుల్‌స్టాప్ పెట్టి ఉన్నారు. ధానిమీద మనం స్పందించకపోతే ఇక ఈ సభ ఉండి ఒకటే లేకా ఒకటే. ఆయన చెప్పింది కరెక్టు అనిపిస్తున్నది. అందువల్ల మనం స్పందించి ఫర్దర్ యాక్షను ఏమి చేయాలి, ఈ విధంగా జుడీషియరీ అవమానిస్తూ ఉంటే లెజిస్లేచరును మనం ఏవిధంగా స్పందించాలనే విషయం గురించి కనీసం మీ నోటిగుండా I want a Ruling from the Chair. కనీసం నా

నోటీసు అయినా చదివి వినిపించండి. నా హృదయంలో ఉండే బాధను ఆ నోటీసుద్వారా మీకు పంపించాను, అది చదివి వినిపించి మీరు ఏమి రూలింగు ఇస్తారో దయచేసి చెప్పండి. ఇది దేశానికంతటికీ సంబంధించింది, ఒక్క శాసనసభకే కాదు. ఆయన మెత్తం పార్లమెంటరీ డెమోక్రసీనే ఇబ్బందిలో పెట్టాడు, దెబ్బ కొట్టాడు. కనుక అందరూ దేశా వ్యాప్తంగా స్పందించ వలసిన అవసరం ఉంది. ఆయన రాజ్యాంగం మీద హస్తం ప్రయోగించాడని మనవిచేస్తున్నాను. దయచేసి మీరు రూలింగు ఇవ్వండి. ఏదో ఆషామాషీగా అట్లాగ జరిగిపోయిందిలే, ఇట్లాగ జరిగిపోయిందిలే అని భావించకూడదు. స్పీకరు నోటీగుండా స్పెసిఫిక్ రూలింగు కోరుతున్నాను. మధ్యస్తం కాదు మిమ్ములను నేను కోరేది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అలాగే. I am in agreement with the concensus of the House. We are all of the same view.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, రూలింగు ఇవ్వవలసిన అవసరం లేదని మీరు అన్నారు. శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారు రంగనాథ మిశ్రాగారి మాటల గురించి చెప్పారు. మన కాన్‌స్టిట్యూషనులో మన లెజిస్లేచరుకు ఉన్నటువంటి పవర్సు ఎంతవరకైతే కోడిహ్ని కావో అంతవరకు శ్రీనివాసుల్‌రెడ్డిగారు చెప్పినట్లు మీరు ఉపయోగించుకోవచ్చు. మనకు డిస్క్రిషను ఉంది. ఎవరు సుప్రిమనే అనేదానిలో కేశవానంద భారతి కేసు, ఆ కేసు, ఈ కేసు అన్ని కేసుల గురించి ఇదివరకు శ్రీ డి.కె. సమరసింహారెడ్డి గారు చెప్పారు. వీరి హక్కుల గురించి ఒకసారి కోడిహ్ని కావాలని సుప్రీం కోర్టువారు చెప్పి విడివి పెట్టారు. అది కోడిహ్ని కాలేదు కనుక మన హక్కులు మనం ఉపయోగించుకునే అవకాశం మనకు ఉంది. ఆ అవకాశాన్ని మనం ఉపయోగించుకోవాలి. నేను గతంలో చెప్పాను. ఈనాడు శాసనసభ్యులను పనులు చేయడం లేదని ప్రజలు తిడుతున్నారు, గవర్నరు గారు శాసనసభ్యులను బ్రోకర్సు అని అంటున్నారు. గవర్నరుగారు బ్రోకర్సు అన్న విషయం గురించి గౌరవనీయులైన శ్రీ పి. రామవందారెడ్డిగారు స్పీకరు స్థానంలో ఉన్నప్పుడు మేము మెన్షన్ చేయడం జరిగింది. రెండు గంటలు చర్చ అయిన తరువాత దానిమీద ఎటువంటి వివరణ ఇవ్వలేదు, మనం స్పందించలేదు. కనుక మనం అసలు లోఫర్సు అని ఒప్పుకొంటున్నామా

అనేటటువంటి భయం మాకు కలుగుతున్నది. అటు ప్రజలు తిడుతున్నారు, ఇటు గవర్నరు తిడుతున్నారు, రంగనాథ మిశ్రా తిడుతున్నారు. సినీమా ప్రొడ్యూసరు కూడాతిడుతున్నారని మొన్న హౌసులో వచ్చింది. మన రాజ్యాంగంలో అది కోడిపై కాలేదు కనుక ఖచ్చితంగా ఈ సందర్భంలో మనం ఒక రిజల్యూషన్ పాస్ చేద్దాము ఎగెనెస్టు రంగనాథ మిశ్రా ఒక రిజల్యూషన్ పాస్ చేద్దాము

Mr. Deputy Speaker:- I am in agreement with Mr. Srinivasul Reddy and also you. We take appropriate steps.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- ఈ సభ నష్టపోతున్నది, అవమానపడుతున్నది ఆ అవమానానికి పుల్‌స్టాప్ పెట్టాలి కనుక మీరు ఏమి సజెక్టు చేస్తారు. కనీసం మీరు రూలింగూ అయినా ఇవ్వాలి కదా రంగనాథ మిశ్రాగారు అన్నది తప్ప అని మీ నోటిగుండా వస్తే మీరు మాతో ఏకీభవించినట్లు అవుతుంది లేకపోతే మీరు ఏకీభవించినట్లుగా మేము భావించడం లేదు. కనీసం నా నోటిను అయినా చదివి ఇప్పుడు మీ రూలింగు ఇవ్వండి అప్పుడు రిజల్యూషను పెట్టడమా, లేకపోతే పర్సోన్నంగా ఈ సభమొక్క ఉద్దేశాన్ని అయనకు తెలపడమా, లేకపోతే మనం ఏవిధంగా స్పందించింది ప్రసిడెంటు ఆఫ్ ఇండియాకు అయినా తెలియజేయవచ్చు. మన మనసులో ఇండేది, మనం ఏవిధంగా స్పందించింది ప్రెసిడెంటు ఆఫ్ ఇండియాకు అయినా మనం తెలియజేయాలి. అయన కానిస్టిట్యూషనల్ హెడ్. అయనకు అయినా మనం తెలియజెయాలి. జుడిషియరీకి లేజిస్లేచరుకు భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా డోక్యం పెట్టుకోవాలని ఈ సభ కోరవలసినటువంటి అవసరం ఉంది. మీరు సిన్నినే రూలింగ్ ఇస్తామని అన్నారు. సిన్న బడ్జెటు ప్రెజంటేషను కనుక మేము అడగలేక పోయాము దయచేసి ఇప్పుడు మీరు రూలింగ్ ఇవ్వండి, జాప్యం చేయవద్దు, పార్లమెంటరీ డెమోక్రసి కాపాడండని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ వేళ ఈ సభ ముగిసే లోపల చెబుతాను లెండి

సభా కార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్ష, ఈ సభలో కొన్ని ఎస్యూరెన్సులు ఇచ్చి ప్రభుత్వం వాటి గురించి మరచిపోతున్నదా లేకపోతే పట్టించుకోవడం లేదా అనే అనుమానం వస్తున్నది. కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మసాల ఈరన్నగారు షడ్యూల్డ్ కాస్ట్కు చెందినవారు అను ఉద్దేశం ఏమో నాకు తెలియదు కాని అక్కడున్నటువంటి జిల్లా డెవలప్మెంటు ఆఫీసరు, జిల్లా పరిషత్ చైర్మన్ యొక్క హక్కులను అతిక్రమించి, జి.ఓ.నెం. 95, 231 లను కూడా తిరస్కరించి జిల్లా పరిషత్ చైర్మన్కు తెలియకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు రోస్టరును పాటించకుండా కొంతమంది టీజర్సును నియామకాలు చేసారని నేను ఆరోపణ చేసాను. చేస్తే అక్టోబరు 13న ఎంక్వయిరీ చేసి చర్య తీసుకుంటామని అన్నారు. ఆ ఎంక్వయిరీ రిపోర్టు ఇంతవరకు ఏమి అయిందో తెలియదు. ఇంతవరకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుక్తున్నది ఈ సభకు తెలియచేయాలి. ఆ రిపోర్టు వచ్చిందని వింటున్నాము. అలాగే సింగూరు ప్రాజెక్టు లాండు ఎక్విజీషను గురించి సిఎల్ఆర్ ఎంక్వయిరీ వేస్తే రిపోర్టు వచ్చింది, మేము పరీశీలిస్తున్నాము, పరీశీలించిన **తరువాత** చర్యలు తీసుకొబోతున్నామని చెప్పారు. ఆ పరీశీలన ఏమి అయింది, ఆ చర్య ఏమి అయిందీ ఇంతవరకు ఈ సభకు తెలియజేయలేదు. మేము షార్టు నోటీసు క్వశ్చన్ కూడా మీకు ఇచ్చాము. తమరు అది ఇంతవరకు పోస్టు చేయలేదు. ఇందాకా శ్రీ ముద్దుకృష్ణమ నాయుడుగారు అన్నట్లు పక్షులు, పిట్టలు వస్తున్నాయి కాని అసలైనవి రావడంలేదు.

Mr. Dy. Speaker:- You need not repeat it.

శ్రీ కె. విద్యాధరరావు:- దీని గురించి షార్టు నోటీసు క్వశ్చను యివ్వడం జరిగింది. సంగూరులో లాండ్ ఎక్విజీషను విషయంలో టోటల్గా ఫ్రాడ్ జరిగినట్లుగా ప్రభుత్వము ఒప్పుకుంది. సి. యల్ ఆర్. ఒప్పుకున్నారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామని సభలో హామీ యిచ్చారు. షార్టు నోటీసు క్వశ్చను గతి ఏమైనదో తెలియదు. ప్రభుత్వము చేత ఈ సభ ముగిసే లోగా సమాధానం యిప్పిస్తారా? మసాలా ఈరన్నగారి విషయంలో కూడా జి.ఓ.లు వాయిలేట్ చేసినట్లుగా ప్రభుత్వానికి రిపోర్టు వచ్చింది. లాండు ఎక్విజీషను విషయంలో టోటల్గా ఫ్రాడ్ జరిగినట్లుగా లోకల్ యం.యల్.ఏ. గారి ఇన్వాల్వమెంటు ఉన్నట్లు రిపోర్టు వచ్చింది. కాబట్టి ప్రభుత్వము చేత సభ ముగిసే లోగా సమాధానం యిప్పిస్తారా?

Mr. Deputy Speaker:- Government will take note of the mention made. This is not Zero-Hour mention.

Sri K. Vidyadhara Rao:- These are the assurances given earlier. What is the action taken on that? the CLR report has also come. What action is taken by the Government on that? These are the assurances given earlier on the floor of the House. I want clarification.

Mr. Deputy Speaker:- By way of Zero-Hour mention you can get clarifications for them.

Sri K. Vidyadhara Rao:- This is not Zero-Hour mention, Sir? please come to our rescue.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్ అని అంటూ సమయం అంతా తీసుకురబే ఎట్లాగు? యింకా చాలా బిజినెస్ ఉంది. ఆ బిజినెస్ ఎప్పుడు తీసుకుంటాము.....

శ్రీ కె. విద్యాధరరావు:- మసాల ఈరన్న గారి విషయంలో - హౌస్‌లో ఎంక్వైరీ చేస్తామన్నారు. హరిజనుల పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటి?

Sri P. Ramachandra Reddy:- We have taken note of it.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ సభలో ఉన్నప్పుడు వారి చేత సమాధానం చెప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌గా మీరు మాట్లాడుతున్నారు. వెంటనే వారు ఏమి చెబుతారు?

Sri P. Ramachandra Reddy:- I have taken note of the two things which Mr. Vidyadhara Rao, mentioned.

Sri K. Vidyadhara Rao, What is this? కి వారు నోట్ చేసుకుంటే అయిపోతుందా? గవర్నమెంటు నుంచి సమాధానాలు స్పీకరు గారు తెప్పించేది లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంటు యిక్కడ పెట్టకపోతే — ఎస్యూరెన్సు కమిటిలో తీసుకోవచ్చు.....

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి షార్ట్ నోటీసు క్వశ్చను ఎడ్మిట్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- షార్ట్ నోటీసు క్వశ్చనుకు రిప్లయి వస్తే ఎడ్మిట్ చేస్తాను.

Sri K. Vidyadhara Rao:- Thank you Sir. This is not Zero hour. These are assurances given by the Government.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- శాసనసభ ప్రారంభమైన రోజున నేను ప్రివిలేజ్ మోషను బ్రీఫుల్ కాపీ మీకు అందచేశాను. మంత్రుల జాబితా సమాచారం మీకు ముందు తెలియకుండా పేపర్లో వచ్చింది. క్షమ్మల్లి కాదని మంత్రిగారు వారికి ముందు సమాచారం రిలీజ్ చేశారు అని యిచ్చాను. రామచంద్రారెడ్డి గారి మీద - ప్రివిలేజ్ మోషను యిచ్చాను. నేను బాధపడుతున్నది ఏమిటంటే నా ప్రివిలేజ్ మోషను ఏమైనదిని. దానికి సమాధానం ..... ఎన్నో రోజులైంది. అతీగతీ లేదు. I am very eagre to know what happened to the rejected one.

Mr. Deputy Speaker:- It is under my consideration. I will let you know later.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 17వ తేదీ నాడు నాగార్జున సాగర్ ఎడమ కాలువ 21 కిలోమీటరు దగ్గర 83 అడుగులు గండి పడి ఖమ్మం, కృష్ణా జిల్లాలలోని మూడు లక్షల ఎకరాలలోని పంటను సర్వ నాశనము చేసి కోట్ల రూపాయలను నష్టపరిచింది. ఎడమ కాలువ అక్టోబరు లో నల్గండ జిల్లాలో రెండు చోట్ల గండి పడి చోట్ల మీద ఉన్నటువంటి వరి పంటను సర్వనాశనము చేసినది. జనవరి, ఫిబ్రవరి మాసాలలో గండి పడింది. మార్చిలో - మొత్తం మూడు సార్లు గండి పడింది. అది మెయిన్ కాలువ. కొన్ని లక్షల ఎకరాలలోని పంటను సర్వనాశనము చేసినది. రైతాంగానికి కొన్ని కోట్ల రూపాయలు నష్టము జరిగింది. ప్రత్తి, వరి, వేరుశనగ, మిరప పంటలు పాడైపోయినవి. మా జిల్లా పర్యటనకు ముఖ్య మంత్రిగారు వచ్చినప్పుడు వారితో చెప్పడం జరిగింది. నా విజ్ఞప్తికి మంత్రి గారు స్పందించి దానికి వారు అన్నారు చేయాలి. రైతులు యకరానికి రెండు వేలు, మూడు వేల రూపాయలు ఖర్చు పెట్టారు వారి పంట సర్వనాశనము

అయింది· వారికి నష్టపరిహారం చెల్లించాలి· యిప్పుడున్నటువంటి పెరును కాపాడాలి· దీని మీద నిర్దుష్టమైన ప్రకటన మంత్రిగారు చేయాలి·

Mr. Deputy Speaker:- Government may take a note of it and take action on it.

Sri P. Ramachandra Reddy:- I have taken note of it and steps will be taken.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్):- అధ్యక్షా, నా నియోజకవర్గములో లో గండి పడింది· ఈ విధముగా నిర్లక్ష్యము చేసుకుంటూ పోతే ఎట్లాగు? 14 సంవత్సరాలుగా ఉన్నటువంటికాలువ అది· పాలకులు ఉన్నారూ· కాని ఏమీ చేయడం లేదు· లక్షలాది ఎకరాలు భూమికి టైయిల్ ఎండ్ భూములకు నీరు సప్లయి చేసే కాలువ అది· అది చాలా అవసరం· ఒక పంట నాశనము అయినది· కోట్ల రూపాయల పంట ఉత్పత్తులు నాశనము అయినవి· ముఖ్య మంత్రిగారు వచ్చినప్పుడు వారితో చెప్పడం జరిగింది· తాత్కాలికంగా ఏదో చేశారు· మూడు సార్లు నాశనము అయినది· రైతాంగము గగ్గోలు పెడుతూంది· ఏదో ఒక చిన్న మాట యిక్కడ చేబితే సరిపోదు? ఈ పంటను కాపాడవలసినదిగా కోరుతున్నాను· యిది పబ్లిక్ ఇంపార్టెన్స్· సీరియస్ ఎటెన్షను దీనికి యివ్వాలి· తమరు సమాధానం మంత్రిగారితో చెప్పించాలి· మంత్రిగారితో సమాధానం చెప్పించి మాకు కొంత ఉపశమనం కలిగించండి· యిది చాలా ఆందోళన చెందేటటువంటి సమస్య· ఈ కాలువ తెలంగాణాలో పెద్ద కాలువ· ప్రభుత్వము తీసుకున్నటువంటి మెజరు ఏమిటి? రైతుల పంటలను ఏ విధముగా కాపాడుతున్నారు?

శ్రీ పి· రామచంద్రారెడ్డి:- మేము యిక్కడికిక్కడే సమాధానం చెప్పే బదులు – మేము నోట్ చేసుకుని సంబంధిత డిపార్టుమెంటుకు పంపించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా చెబుతున్నాము· వారు చెప్పిన విషయాలు నోట్ చేసుకుంటున్నాము·

శ్రీ సివిచ్· విద్యాసాగర్‌రావు:- యన్·టి·పి·సి· రామగుండం యూనిట్ 10 సంవత్సరాల క్రితము ప్రారంభమైనప్పుడు వేలాది ఎకరాలు రైతాంగం నుంచి స్వాధీనము చేసుకోవడం జరిగింది· వారు భూములు, యిండ్లు సర్వస్వము కోల్పోయినారు· యన్·టి·పి·సి· కరెంటు ఉత్పత్తి

చేస్తున్నది. మన రాష్ట్రానికి సరిగా కరెంటు యివ్వడం లేదు. 10 సంవత్సరాల క్రితము నిర్వాసితులకు ఉద్యోగాలు యిస్తామని ఎగ్రిమెంటు కుదుర్చుకున్నారు. యిప్పుడు మానివ్ హంగర్ స్ట్రైకున్న, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారు. 1988 దివర వరకు ఖచ్చితంగా ఉద్యోగాలు యిస్తామని లేబరు మినిష్టరు గారి చాంబరులో ఎగ్రిమెంటు అయినది. రెండు సంవత్సరాలలో ఎంతో మంది లేబరు మినిష్టర్లు మారారు. యిప్పటి వరకు కూర్చున్న లేబరు మినిష్టరుగారు యిప్పుడే ఎటో వెళ్ళారు. యిప్పుడు లేరు. ఎన్.టి.పి.సి కరెంటు యిస్తామన్నారు కాని చెప్పినట్లుగా మన రాష్ట్రానికి కరెంటు యివ్వలేదు. గౌరవనీయులైన మంత్రిగారి చాంబరులో కుదుర్చుకున్న ఒప్పందము ప్రకారం ఈ సమావేశాలు పూర్తి అయ్యేలోగా వారికి ఉద్యోగాలు యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ramachandra Reddy:- This is about giving Government employment to the displaced persons. One job to one family. Government instructions are there. I will verify why they have not been implemented. If they have not been implemented we will take action.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- సెపను అయ్యేలోగా వారికి ఉద్యోగాలు యిప్పించండి. యిప్పటివరకు చాలామంది లేబరు మినిష్టర్లు మారారు.

Sri P. Ramachandra Reddy:- Ramagundam is not very near like Sangareddy. It takes time.

10-40 ఉ. శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, పార్టబ్లెం లెక్చరర్లు ఎప్పటి నుండో అసెంబ్లీ చుట్టూ, ప్రభుత్వము చుట్టూ తిరుగుతున్నారు. ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కలిసినా, వారి సమస్య పరిష్కారము కాలేదు. ఇపుడు ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టారు. వాళ్ళు చచ్చిపోతారేమో భయంగా వుంది. వారి సమస్యను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వము త్వరగా పరిష్కరించడానికి ముందుకు వస్తుందా? వాళ్ళు ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టి ఇప్పటికి 7వ రోజు ఎంటర్ అయ్యారు. వాళ్ళను ఎవరూ పలకరించేవారే లేరు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఏ దీక్షకయినా ఒక్కొక్క ప్రాసెస్ వుంటుంది. స్టెప్ బై స్టెప్ వుంటుంది. దానికి సంబంధించిన సబ్జెక్ట

పరిణామం గాని చెప్పాలంటే చెప్పగలుగుతాము. కానీ వారి దగ్గరకు పోయి పరామర్శించాలంటే అది సాధ్యము కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మన డిస్కషన్స్‌లో ఈ ఐటం వుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఇప్పటికయినా వారికి హామీ ఇస్తారా? లేకపోతే వారు చేసే పని తప్పని ఏదయినా చెబుతారా? ఒక ప్రొసీజరూ అంటూ ఫాలో కావాలి. లేకపోతే వాళ్లను చావనిస్తారా? చెప్పండి. చచ్చిపోవాలని అంటారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నర్సిరెడ్డి గారికి స్టాటిస్టిక్స్ బుక్ అక్కర లేదు. పొట్టి శ్రీరాములు గారు ఫాస్ట్ చేసి చనిపోయిన తరువాత దేశములో ఎవరూ చావలేదు. The last man who died was Potti Sriramulu. ఇటువంటి హంగర్ స్ట్రయికులు చేస్తున్నారు. అది మంచి పద్ధతి అయితే మాత్రం కాదు. మీరు అన్ని విధాలా పెర్స్యూయేడ్ చేసి, ప్రభుత్వము వీసిననాడు ఇటువంటి దీక్ష చేయడం మంచిది. ఏ ప్రభుత్వమున్నా ఆ సబ్జెక్టు ఏమిటో తెలుసుకొని, వాళ్లు కంటిన్యూ చేయాలా ఆ దీక్ష అనే విషయం వారి ఇష్టము. విషయం మా దృష్టికి తెచ్చారు. సంతోషం. We will look into the subject and not of hunger strike.

శ్రీ సి. నర్సిరెడ్డి:- న్యాయం చేస్తామని హామీ ఇస్తారా? వారు కోరింది ఇమ్మని మేము చెప్పడం లేదు. పార్టిక్యులర్స్‌గా పది సంవత్సరాల నుండి పని చేస్తున్నాము కాబట్టి, మాకు న్యాయం చేకూర్చమని వారు కోరుకొంటున్నారు. అంతవరకయినా న్యాయం చేస్తామని చెప్పవచ్చు కదా. వాళ్లకు న్యాయమైనా చేయండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- బయట జరిగేది హౌస్‌లో చెప్పేటంత ప్రివిలేజి కంటే పెద్ద ప్రివిలేజి ఏమీ లేదు. గౌరవ సభ్యులద్వారా వారి సమస్యను ప్రభుత్వ దృష్టికి, హౌస్ దృష్టికి తెచ్చారు. ఇంతకంటే పెద్ద ప్రివిలేజి ఏ సంఘానికి గాని, ఏ కోర్టే వారికి గాని కూడా లేదు. That the Hon'ble Member has done it. I will inform the Department to consider the demands if acceptable. Otherwise, sometimes it will be very difficult, though they sit on a hunger strike.

Md. Virasat Rasool Khan:- Mr. Deputy Speaker, Sir, I want to bring to your kind notice a very important matter. All the District Planning Boards in the State are not working due to the frequent change of the Ministers. All the developmental works have been stopped. The people are after the MLAs. The MLAs are approaching the District Collectors and the District Collectors are saying that they cannot do anything because the District Ministers have not been appointed. In the Ranga Reddy district in the last fifteen months two meetings were held. In the first meeting there was one Collector and one Minister. In the second meeting the Collector was removed and the Minister was removed and in the third meeting the Minister who attended the second meeting has been removed from the Ministership. I do not understand when will the Government appoint the new Minister and when will the District Planning Board function. Sir, I want an assurance from you and I want you to issue a direction to the Government to immediately appoint the District Minister. One more thing. Last time when I requested you to give direction to the Power Minister to stop frequent power cut he did not give instructions. The Chief Minister has assured on the floor of the House that in the month of March speakers will be allowed. The Commissioner is here. The chief Minister is giving the orders. He is not agreeing to the Chief Minister's orders. Though the Chief Minister has assured on the floor of the House that he will allow use of speakers in the Mosques the Commissioner is refusing.

Mr. Deputy Speaker:- Leave it there. Next man.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- మీరు ఏమి చెబుతున్నారో విన్నాము. మొత్తం సిటీ రంజాన్ దినాల్లున్నాయి. అందరికి లౌడు స్పీకర్స్ అవసరం వుంది. లౌడుస్పీకర్స్ కావాలి. ఏమి జరుగుతున్నాయి అఘాయిత్యాలు లౌడు స్పీక్లర నుండి? ఏమి అవుతున్నది కమీషనర్‌కు? అందరివి లౌడుస్పీకర్లు తీసుకొనిపోయి నాకాలో పెడుతున్నారు. అంతా తీసుకొని పోయి ఎవడబ్బ సొమ్మని? ఏమవుతున్నదీ కమీషనర్‌కు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒకే సబ్జెక్టు రెయిజ్ చేయాలి. అందరూ ఒకసారేలేస్తారేమిటి?

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- స్పీకరు సాబ్ నా మాట వినుఁ ఏమవుతున్నదంటే ఇక్కడ సి.ఎం.గారు ఇస్తున్నాము, కమీషనర్ గారికి చెప్పాము ఇస్తారు అనిఁ అయితే అందరూ మాదగ్గరకు వచ్చి లొల్లి పెడుతున్నారుఁ మీరు అసెంబ్లీలో లొల్లి పెడుతున్నారా లేదా? సి.ఎం. సాబ్ ఇస్తామని ఆర్డరు వేశారని అంటారు మా లౌడుస్పీక్కర్లన్నీ తీసుకోనిపోయి నాకాలో పెడుతున్నారు; అని మమ్ములను అడుగుతున్నారుఁ ఆర్డరును ఎందుకు అబద్దము చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదుఁ ఎక్కడా ఎమీ జరగలేదుఁ ఎమిటీ ఇది?

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నా ఒకమాట వినండిఁ

Mr. Deputy Speaker:- Please come to order. Your leader has availed the opportunity. విద్యాసాగర్‌రావు గారు గౌరవ సభ్యులు పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేశారుఁ

(Interruptions)

That does not go into record. In this way, I cannot run the House. Unless you co-operate, it is very difficult to run the House.

Sri P. Ramachandra Reddy:- I am here to answer.

Sri Ch. Vidyasagar Rao:- What is this? Why is he obstructing me? Before you give answer what is your suggestion?

Sri P. Ramachandra Reddy:- Because the Officer is here I have contacted him and I want to tell something.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీరు పేపర్లో ఇంత పెద్ద ఎనౌన్స్‌మెంట్ మ్మెకులుంటాయని ఇచ్చారుఁ With due respect to the Police and the Muslim brothers we are submitting. When they used some big mikes some policemen did not take action. We have received number of telephone calls from the Old City.

Sri P. Ramachandra Reddy:- Are you supposed to answer to the Hon'ble Member?

Sri Ch. Vidyasagar Rao:- I am not answering him, Sir. I am only stating that because repeatedly this announcement.... బాల్‌రెడ్డి గారి నియోజకవర్గములో రిపీటెడ్ టెలిఫోన్ కాల్స్ వస్తున్నాయి. రోజూ వస్తున్నాయి. పేపర్లో వచ్చింది కూడా. పోలీసు వారు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతీ నియోజకవర్గ సమస్యలను ఇక్కడ పెట్టడానికి సమయం లేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- రంజాన్ నెలలో స్పెరన్ పెట్టడం - ఎక్కడ దరఖాస్తులు పెడితే అక్కడ అందరికి లౌడుస్పీకర్లు ఇవ్వబడుతున్నాయి. రెగులర్ నమాజ్ అజా ఇచ్చేటప్పుడు పూర్వం 15 లేక 16 మసీదులు వుంటే ఇపుడు 23 మసీదులపైన పెట్టారు. ఎక్కడ, ఎప్పుడయితే దరఖాస్తులు ఇచ్చారో, అక్కడ పరిస్థితిని బట్టి, పరిశీలన చేసి, లిబరల్‌గా ఇవ్వబడుతున్నాయి. అదేవిధంగా మందిరాలకు గతములోకన్నా ఎక్కువగా ఇచ్చారు. ఇంకా అవసరం అనుకొన్నప్పుడు దానివల్ల చెడ్డ ప్రభావాలు లేకుండా వుంటే, అక్కడ కూడా ఇవ్వబడుతాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- ఒక మాట .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో రిపిటేషన్ I have given the opportunity twice. You have availed more than enough.

Sri K. Vidyadhara Rao:- Sir, the Chief Minister announced in the House that he has instructed the Commissioner. Still, the Commissioner does not take action.

Sri Ch. Vidyasagara Rao:- This is a serious issue.

Mr. Deputy Speaker:- There may be thousand problems. But we have to deal with the problems now on the agenda.

Sri K. Vidyadhara Rao:- I do not deny that, Sir.

Mr. Deputy Speaker:- We cannot go to different problems.

Sri K. Vidyadhara Rao:- The Chief Minister has assured the House that instructions will be given to the Commissioner and he has instructed the Commissioner. In vew of the instructions, the Commissioner should be brought before the Assembly on the breach of the privilege.

Mr. Deputy Speaker:- That subject is over.

Sri Ch. Vidyasagara Rao:- One submission, Sir. As stated by the Hon'ble Minister.....

Sri K. Vidyadhara Rao:- You give ruling on this, Sir.

Mr. Deputy Speaker:- There should be an end to this discussion. ఫ్లోర్ లీడర్స్ ఎజెండా వదలి, వేరేదానికి పోతున్నారు. సమయం వృధా అవుతున్నది.

శ్రీ సివాచ్. విద్యాసాగర్‌రావు:- ఒక మనవి. గౌరవ మంత్రి గారు అన్నట్లు, మ్మెకుపర్మిషన్ సార్. రంజాన్ పండుగ సందర్భంలో నమాజు చదువుకోడానికి స్పెరన్ గాని, మీరు ఇవ్వండి. మాకేమీ అభ్యంతరం లేదు. మాకు కూడా టెలిఫోన్ కాల్స్ వస్తున్నాయి. చాలా భయకంపితులుగా ప్రజలు-కొన్ని కమ్యునిటీస్ వున్నాయి. ఇండిస్క్రిమినేట్‌గా మ్మెకులకు పర్మిషన్స్ ఇస్తున్నారనే బాధతో మాకు ఫోన్ చేస్తున్నారు. పోలీసు వారికి డిస్క్రిషన్ వదలి పెట్టండి. వారు వారి డిస్క్రిషన్ ప్రకారం వారు చూసు కొంటారు. అట్లాకాకుండా, చేసినట్లయితే మతసామరస్యము దెబ్బతినే ప్రమాదముంది. దయచేసి, వారికి సలహాలు ఇవ్వండి. పోలీసు వారు పరిస్థితిని బట్టి మాస్తారు. వాళ్లని ఓవర్‌టేక్ చేసి, ఓవర్ రెడు చేసి ఫలానా చోటి మ్మెకు పెట్టండి అని స్పెరవి చేస్తుంటే మంచిది కాదు.

10-50 ఉ. శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతి:- మసీదులవి, మందిర్‌లవి మొత్తం తీసుకు పోయి నాకాలో పెట్టుకున్నారు. నాకాలో పెట్టుకున్నవి మాకు ఇచ్చివేయమనండి. కొత్తవి మాకు అవసరం లేదు.

Mr. Deputy Speaker:- The Government have noted it.

(Interruptions)

Sri P. Ramachandra Reddy:- Let me explain, Sir. మ్మెకు ఏక్ష్మక్కింద మ్మెకు యూజ్ చేయడానికి పర్మిషన్ అవసరం. కాని లిబరల్‌గా పర్మిషన్ లేకుండా అందరూ వాడుకుంటున్నారు. గత నెలలో సిట్యుయేషన్ చూసి పోలీసువారు వాటిని కాన్‌ఫిస్కేట్ చేశారు. ఎవరెవరివి తీసుకు పోయారో వాళ్లంతా దరఖాస్తు ఇవ్వాలి. ల్మెసెన్సుకు కూడా ఆప్లికేషన్ పెట్టుకోవాలి. వారికి ఇవ్వబడతాయి.

پہلے 15 مساجد میں اذان مائک سے دیتے تھے آج 23 مساجد میں اسکی اجازت دی گئی ہے رمضان کا مہینہ ہے ہم سائرن کے خلاف نہیں ہے تقریباً سب ہی مساجد کو سائرن کی اجازت دی گئی ہے۔ اگر آپ کو کسی قسم کی شکایت ہے تو آپ تحریر میں ایک لیٹر کمشنر کو دیجئے یا گورنمنٹ کو دیجئے۔ لاء اینڈ آرڈر کو دیکھنا کمشنر کا کام ہے۔

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ لاؤڈ اسپیکر کے سٹس ناکوں میں رکھے گئے ہیں۔

شری پی لاجندر ریڈی:۔ یہ اسپیکرس استعمال کرنے کیلئے لائسنس لینا پڑتا ہے۔ یہ اسپیکرس کہاں کہاں ہیں۔ ۔ ۔ ۔ لائسنس کیا جائیگا۔

ఏవి తీసుకుపోయారో నాకాలో పెట్టుకున్నారో అవి వాపసు ఇవ్వాల. ఎవరన్ను నొమ్ము అని పెట్టుకున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- మ్మెకు గాని ల్మెసెన్సు లేకుండా, పర్మిషన్ లేకుండా యూజ్ చేస్తే పోలీసుకి అధికారం ఉంది కాన్‌ఫిస్కేట్ చేయడానికి. ల్మెసెన్సు హోల్డరు అయి ఉండి పర్మిషన్ తీసుకున్నట్లయితే వాళ్లకి ఇచ్చేస్తారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలని మా ఉద్దేశం కాదు. టెంపుల్సుని గాని, మసీదులను గాని ప్రభుత్వం సమంగానే చూస్తుంది. ఇండివిడ్యువల్ కేసులు ఉంటే మా దృష్టికి తెండి, మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. బాపిరాజు (క్మెకలూరు):- అధ్యక్షా, తమరు ఇప్పుడు మాట్లాడుతూ మీరు కూడా పోలీసు లీడర్సు లాగ ఉంటే ఎలాగ అన్నారు. అంటే మీ దృష్టిలో పోలీసు లీడర్సు గాని వాళ్లు మా స్టాండర్డ్ సబ్ స్టాండర్డు అని భావించినట్లుగా మీరు కూడా పోలీసు లీడరులాగ అనడం మీరు దృష్టిలో మా స్టాండర్డు సబ్ స్టాండర్డు అనే భావము మీకు ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. ఇక్కడ మీతో కూడ అందరిదీ ఒకటే స్టాండర్డు. Do not expect different standards.

Mr. Deputy Speaker:- I have no difference of opinion about the other Members. What I said was that every Member is having a high standards and the floor leaders have got a special place.

Sri K. Bapi Raju:- You mean to say that they behave more than us. We can equally behave well like them.

(Interruptions)

ఇప్పుడు మీ తప్పులేదు. ఎవర్నైనా రాజకీయాలలో ఒక స్థానం పైకి వెడితే అట్లా చేస్తారు. అది కాలం తప్పు. మీ తప్పకాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది మీ అండర్‌స్టాండింగు తప్పు తప్ప మరొకటికాదు. గౌరవసభ్యులంతా సమానమే. ఫ్లోర్ లీడర్సు నిర్ణయం తీసుకోవడంలో భాగస్తులు మీ నిర్ణయాన్ని మీరే డివియేట్ అయితే ఎట్లా అని నేను అన్నాను. నిర్ణయానికి మించి మాట్లాడితే ఎట్లా అని నేను అన్నాను. సమయం పాటించడం గురించి అన్నాను. సమయం గురించి బి.ఏ.సి. లో డిస్కస్ చేశాము కాబట్టి మీరు చేసిన నిర్ణయాన్ని మీరే అధిగమించారు అని అన్నాను. నిర్ణయం అందరు మెంబర్సు చేయరు. బి.ఎ.సి. మెంబర్సు మాత్రమే చేస్తారు. I do not mean anything low about the M.L.As.

(Interruptions)

శ్రీ సివాచ్. విద్యాసాగర్‌రావు:- బాపిరాజుగారికి బాధ కలిగింది కాబట్టి, అధ్యక్ష, నేను మీతో మనవి చేస్తున్నాను. ఎక్స్-మినిష్టర్సు స్పీచస్ కూడా మెంటెయిన్ చేస్తే మీరు మెంటెయిన్ చేయండి. మాకు ఏమీ అభ్యంతరం లేదు.

(ఇంటరప్షన్స్)

Sri M. Raghuma Reddy (Nalgonda):- Mr. Bapi Raju has spoken with some good intention. Let us take it sportively.

Sri P. Ramachandra Reddy:- Now, I appeal to all through you, Sir, let us go to the Agenda. Mr. Bapi Raju has made the remark with good intention. Now, let us take up the Agenda, Sir.

(Interruptions)

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, యీ హౌస్‌కు ఒక హృదయవిదారకమైన విషయం చెప్పవలసివస్తున్నది. నిన్న కరీంనగర్ జిల్లా సిరిసిల్లాలో ఉదయం మల్లేష్ అనే అతనిని పోలీసులు అరెస్టు చేసి పట్టపగలు చెట్లకు కట్టి దారుణంగా కాల్చిచంపడం జరిగింది. ఇక్కడ హౌస్ జరుగుతూ ఉండగా యీ రకంగా పార్లమెంటు ఎన్నికలలో తమకు ఓట్లు వేయించుకునేందుకుగాను ప్రజలను భయభ్రాంతులను చేయడానికి యీ విధంగా అక్కడ కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి. ఇపుడే జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా యీ నక్సలైట్ల విషయంలో ఎన్‌కౌంటర్స్ జరపబోమని హామీ యిచ్చిన సమయంలోనే యీ విధంగా పోలీసులు దారుణకాండ జరిపించారంటే వెంటనే దీనికి బాధ్యులైన పోలీసు అధికారులమీద యీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా యీ విషయాలన్ని కూలంకషంగా పరిశీలించడానికి గాను ఒక హౌస్ కమిటీని వేయాలని కూడా కోరుతున్నాను. ప్రభుత్వం యిటువంటి సంఘటనలు యికముందు జరుగకుండా కూడా హామీ యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హోమ్‌మినిష్టరుగారు నోట్ చేసుకొని దీనిక రిప్లయి తొందరలో యివ్వండి.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– అధ్యక్షా, తిరుపతి దేవస్థానం తరువాత పుణ్య క్షేత్రములలో నల్గండ జిల్లాలోని యాదగిరి లక్ష్మీనరశింహస్వామి వారి దేవస్థానం ప్రాముఖ్యత చెందినది. అటువంటి దేవస్థానములకు సంబంధించిన లెక్కలు తనిఖీ చేయడానికి గాను ఆడిట్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన ఆడిటరు వచ్చి లెక్కలు తనిఖీ చేస్తున్నపుడు అక్కడ స్టాఫ్ అతనికి నీరు, ఆహారము యివ్వకుండా ఒక్క గదిలో బంధించి తమ యిష్టము వచ్చిన విధంగా ఆడిటింగ్ చేస్తేనే వదిలేస్తామని ఆయనను నానాహింసలు పెట్టడం జరిగింది. ఆయన ఎట్లాగో దేవస్థానం లెక్కలు ఆడిట్ చేసి బయట పడ్డారు. అందులో చాలా అవకతవకలు జరిగినాయికాబట్టి యీ ప్రభుత్వం వెంటనే దేవస్థానం రికార్డులను సీలుచేయించాలని కోరుతున్నాను. ధర్మ శాలలు వాటి భూములకు సంబంధించిన కుంభకోణములు చాలా ఉన్నవి. రెండు లక్షల రూపాయల ఖరీదు చేసే మాగాణీ భూములు స్వంతం చేసుకుంటున్నారు. వాటికి సంబంధించినవి రికార్డులలో లేకుండా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ దేవస్థానంలోనే ఒక సంవత్సరం కాలం క్రితం ఒక వెండి విగ్రహము దొంగిలించ బడింది. అది 5 కేజీలు బరువుకలది.

ఆ దొంగిలించిన వానిని అరెస్టు చేసి పోలీసులు 5 కె.జిల వెండి వీలువ కట్టకుండా ఏదో 5 వేల రూపాయలు వీలువకట్టించి ఆ దొంగను వదలివేసారు. కాబట్టి యివన్నీ విచారణ జరిపించడానకి దీనిమీద ఒక హవుస్ కమిటీని వేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ కూడా జరిపించాలని కోరుతున్నాను. రికార్డులు వెంటనే సీలు చేయించాలని కొరుతున్నాను. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును కిడ్నాప్ చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నారు కాబట్టి వెంటనే మంత్రిగారు చర్యలు తీసుకొవాలిని కొరుతున్నాను. దీనికి వెంటనే మంత్రిగారు చర్యలు తీసుకొవాలని కొరుతున్నాను. దీనికి సంబంధించి శ్రీ యాదగిరి లక్ష్మినరసింహా స్వామి దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ వారు సమర్పించుకొన్న మహజరును మంత్రిగారికి, డిప్యూటీ స్పీకరుగారికా పంపిస్తున్నాను.

(మహజరును అందజేసారు.)

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, జీరో అవర్‌కు; మంత్రులు రిప్లయి యివ్వడంలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో రిప్లయి రాదు.

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి:– ఇక్కడ జీరో అవర్‌లో ఎన్నో కుంభకోణాలు జరుగుతున్నవి చెబుతున్నప్పుడు మంత్రులు స్పందించి వాటిని విచారణ చేయిస్తామని గానీ, వాటిమీద చర్యతీసుకుంటామని గాని చెప్పాలి కదా?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– నోటీసు ద్వారా వచ్చిన వాటికే రిప్లయిలు వస్తాయి. కాబట్టి మీరేమైనా ముఖ్యమనుకుంటే నోటీసు యివ్వండి. జీరో అవర్‌లో ప్రభుత్వం తరఫునుంచి ఎవరో ఒకరు మంత్రి ఉండి నోట్‌చెసుకుంటారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, యిప్పుడు సభ్యులు చెప్పినవన్ని నోట్ చేసుకున్నాము. ఆ విషయాలను సంబంధిత మంత్రులకు ఫాస్ ఆన్ చేయడం జరుగుతుంది. వాటిమీద ఏమి చర్యలు తీసుకున్నది సభ్యులకు తెలియపరచడం జరుగుతుంది.

శ్రీ కి. యాదగిరిరెడ్డి:– ఇప్పుడు యాదగిరి లక్ష్మినరశింహాస్వామి వారి దేవాలయంలో వెండి విగ్రహం దొంగిలించబడినా ఏమి విచారణ జరపలేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):– అధ్యక్షా, పబ్లిక్ సర్వీసు కమిషన్‌వారు ఆర్. అండ్ బి.కి సంబంధించి, మైనిసిపాలిటీస్‌కు సంబంధించి అసిస్టెంటు ఇంజనీర్సుపోస్టులలో అభ్యర్థులను వైసుకోవడానికి కాల్‌ఫర్ చేసారు. జోనల్‌వైజ్ అవి ప్రకటింపబడినాయి. ఇప్పుడు జోనల్‌వైజ్‌గా కాండిడేట్సును ఇంటర్‌వ్యూలకు పిలుస్తారా? ఏ విధంగా చేస్తారు అనేది మంత్రిగారు యిక్కడ ఉన్నవారు నోట్‌చేసుకొని జవాబు యిప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రభుత్వం తరఫు నుంచి నోట్ చేసుకున్నారు. రిప్లయి యివ్వడం జరుగుతుంది.

11.10 ఉ. శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):– కేంద్ర ప్రభుత్వం మన జనతా వస్త్రాలపై 1–7–90వ తేదీన చీరకు రూ. 4–90, ధోవతికి రూ. 3–70 పెంచడం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మన చేనేత కార్మికులకు చీరకు రూ. 1–20, ధోవతికి రూ. 1–02 ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యంగా గత ప్రభుత్వములో సబ్సిడీ ఇచ్చి రూ. 212లకు నూలు సప్లయి చేసేవారు ఈ జనతా వస్త్రాలకు. అయితే ఇప్పుడు ఆప్కో ద్వారా రూ. 246 లకు సప్లయి చేస్తున్నారు. ఈ డబ్బు అంతా కూడా, వ్యత్యాసము అంతా చీరకు రూ. 3–75, ధోవతికి రూ. 2–65 కూడా కేవలం ఆప్కోకు మన రాష్ట్ర ప్రభుత్వం దఖలు చేయడం జరుగుతోంది. ముఖ్యంగా పేద చేనేత కార్మికులకు చాలా అన్యాయం జరుగుతోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు మన రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇవ్వలేని పరిస్థితి. మరి మాటలు చూస్తే చేనేత కార్మికులకు ఎంతో సహాయం చేస్తున్నామని చెప్పారు. మరి గతములో 5 వేల ఇళ్లు సాంక్షన్ చేశారు 1990–91కి. ఇంతవరకు కూడా బేస్‌మెంట్ లెవెల్లో ఉంచారు. వారు పందిళ్లు వేసుకొని వర్షాకాలం వస్తోందని మగ్గాలు తీసుకొని బయట పెట్టుకుంటున్నారు. మరి డబ్బుకూడా పే చేశారు. ఇప్పటికీ ఏవిధమైన ప్రోగ్రెస్ లేదు. ముఖ్యంగా ప్రభుత్వం, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పెంచినట్లు చీరకు రూ. 4–90, చీరకు రూ. 3–70 ఇవ్వాలి. అలాగే ఇళ్లు కూడా తక్షణమే ప్రారంభించి మే నెలాఖరుకు పూర్తిచేయాలని మనవిచేస్తున్నాను.

తరువాత ఐ.టి.డి.ఏ, ఉట్నూరు, ఆదిలాబాదు జిల్లాలో వెయ్యి మంది గిరిజన అధ్యాపకులకు జీతాలు బ్యాంకరద్వారా ఇవ్వాలని కోరుతున్నారు. అది గ్రాంట్–ఇన్–ఎయిడ్ ద్వారా ఇస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది వేరే సబ్జక్టు.

శ్రీ కె. రామచంద్రరాజు:– రెండింటికి కలిపి సమాధానం చెప్పమనండి

Mr. Deputy Speaker:– The Government will note it and take necessary action.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, తమ ద్వారా ఆరోగ్య శాఖా మంత్రిగారికి చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే – విజయవాడలో సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ఉంది. దానిని 1986 డిశంబరులో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే స్వాధీనం అయిన తరువాత పాల్ట్ యూనివర్శిటీకి అప్పగించారు. అయితే స్వాధీనం చేసుకొన్న తరువాత 1988–89 బేచ్‌లలో అడ్మిట్ అయిన విద్యార్థుల నుంచి ట్యూషన్ ఫీజ్‌గా రూ. 540 చొప్పున తీసుకుంటున్నారు. కాని, అంతకుముందు, గవర్నమెంట్ టేకోవర్ చేయకముందు ఉన్న విద్యార్థుల నుంచి రూ. 7,500 వసూలు చేస్తున్నారు. రూ. 540 ఏమో టేకోవర్ చేసిన తరువాత అడ్మిట్‌అయిన విద్యార్థుల దగ్గరనుంచి, రూ.7500 వసూలు చేస్తున్నారు. అదేవిధంగా కాకతీయ మెడికల్ కాలేజ్, వరంగల్లు, రంగరాయ మెడికల్ కాలేజ్, కాకినాడ గవర్నమెంట్ టేకోవర్ చేసిన తరువాత అన్ని కాలేజీలలో ఉన్నట్లుగానే రూ. 540 వసూలు చేస్తున్నారు. కాని ఒక్క సిద్ధార్థ మెడికల్ కాలేజ్‌లోనే రూ. 7,500 వసూలు చేస్తున్నారు. ఇది డిస్క్రిమినేషన్. ఇది అన్యాయం. అందుకోసం ఒక మెమరాండము పంపుతున్నాను మంత్రిగారికి తమ ద్వారా. మంత్రిగారిని కోరేది ఏమిటంటే అందరి విద్యార్థుల దగ్గర నుంచి రూ. 540 చొప్పున వసూలు చేయాలి. రూ. 7500 చొప్పున బకాయిలు అనేది గవర్నమెంట్ టేకోవర్ చేసే నాటికి ఉన్న బకాయిలు రద్దుచేయాలి. ఈ రెండు డిమాండ్స్ కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు హామీ ఇచ్చారు. అది అమలుజరగలేదు.

(మెమరాండము ఉప సభాపతికి అందజేశారు)

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):– మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఆదిలాబాదు జిల్లాలో జరిగిన, పోలీస్టులు చేసిన రెండు హత్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌కి మోటార్ సైకిల్ మీద పోయిన బి. సుకుమారరావును పోలీసు స్టేషన్‌లో కాల్చిచంపారు. అదే విధంగా నా నియోజకవర్గంలోని భూపాలపట్నంలో అలస కమ్మలు అనే

యువకున్ని పోలీసులు తీవ్రంగా కొట్టి చంపారు లేనిపోని వివిధ కారణాలతో. అమాయకుల్నెన వారిని చంపారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు తుపాకితో రాజ్యం చేయనీయమన్నారు. ఈ రెండు హత్యలు పోలీసులు చేసినవే అని దేశమంతా తెలుసు. అయినా కాని ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. మీ ద్వారా కోరుతున్నాను. పోలీసులు చేసిన ఈ రెండు హత్యలు – అలస కచ్చులు, సుకుమారరావు గార్లను హత్యచేసిన పోలీసుల మీద విచారణకు జుడిషీయల్ విచారణ జరిపించాలని తత్సంబంధమ్నెన అధికారులపై చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి (ముషీరాబాదు):– గత మూడు మాసాలుగా జంటనగరాల ప్రజలకు పామెలీన్ ఆయిల్ సప్లయి చేయలేదు. జంటనగరాల లోని ప్రజలకు ఒక్కకిలో కూడా ఇవ్వకుండా ఈ మొత్తం కోటాను రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. ఇది అన్యాయం. ఇప్పటికెనా రాబోయే కోటాలో గత మాసములో ఇవ్వవలసిన కోటా, ఈ మాసం కోటా కూడా కలిపి జంటనగరాల ప్రజలకు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను జంటనగరాల ప్రజలకు నీరు సరిగా ఇవ్వడం లేదు, కరెంట్ సరిగా ఇవ్వడం లేదు కనీసం నూనె అయినా ఇప్పించండి. దీని మీద వెంటనే సమాధానం సభకు చెప్పమని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

Mr. Deputy Speaker:- The House is adjourned for tea break.

(The House then adjourned at 11.15 A.M.)

(సభ తిరిగి ఉదయం గం. 11.40 లకు సమావేశమ్నెంది)

(ఉపసభాపతీ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్ 304 క్రింద మొదటి అంశాన్ని తీసుకొందాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కమ్యూనల్ వయొలెన్స్పై ప్రభుత్వం ఇంతవరకూ నోట్ ఇవ్వలేదు. నోట్ ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– [illegible]

సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Deputy Speaker:- Papers which have to be laid on the Table of the House are deemed to have been laid.

re: notification issued in G.O. Rt.No. 15, T.R.&B (Tr.II) Dept. dt. 4-1-1990

A copy of the notification issued in G.O.Rt. No. 15, T.R.&B (Tr.II) Dept. dt. 4-1-1990, as required under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

re: Notification issued in G.O.Rt.No. 1054, T.R.&B (Tr.II) Dept. dt. 3-9-1990.

A copy of the notification issued in G.O.Rt. No. 1054, T.R.&B (Tr.II) Dept. dt. 3-9-1990, as required under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

re: 10th Annual Report and Accounts on the working of the A.P. Fisheries Corporation Limited.

A copy of the 10th Annual Report and Accounts on the working of the Andhra Pradesh Fisheries Corporation Limited together with the audit Report for the period ended 30th June, 1984, as required under Section 619 of the Companies Act, 1956.

సభాసమక్షములో పెట్టిన పత్రము –
సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు

REPORT ON THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 19TH MARCH, 1991.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 19th March, 1991 in regard to the Business to be transacted in the Assembly.

(1)	(2)
20-3-1991 (Wednesday)	1. The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1991 (L.A. Bill No. 1 of 1991).
	2. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1991 (L.A. Bill No. 2 of 1991).
	3. The Andhra Pradesh University Acts (Amendment) Bill, 1991 (L.A. Bill No. 3 of 1991).
21-3-1991 (Thursday)	General Discussion on Budget (Vote on Account) for 1991-92.
22-3-1991 (Friday)	1. Presentation of Supplementary Estimates of Expenditure for 1990-91.
	2. General Discussion on Budget (Vote on Account) for 1991-92.
	3. Private Members Business
23-3-1991 (Saturday)	NO SITTING
24-3-1991	HOLIDAY

(1)	(2)
25-3-1991 (Monday)	General Discussion on Budget (Vote on Account) for 1991-92.
26-3-1991 (Tuesday)	1. Last day of General Discussion on Budget (Vote on Account) for 1991-92. 2. Reply by the Chief Minister and Voting. 3. Discussion and Voting of Supplementary Estimates of Expenditure for 1990-91.
27-3-1991 (Wednesday) Morning.	1. The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1991. 2. The Andhra Pradesh Appropriation Bill, 1991 (Supplementary Estimates)
Evening	1. Government Bills. 2. Short Discussion on Irrigation Projects in the State.
28-3-1991 (Thursday) Morning and Evening	1. Short Discussion on drought situation and scarcity of drinking water in the State. 2. Short Discussion on farmers problems. 3. Short Discussion on Service problems pertaining to part-time Lecturers, Selected Teachers, Paid Secretaries, Work Inspectors and Diploma Engineers.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

ప్రభుత్వ బిల్లు

1991, ఆంధ్రప్రదేశ్ శిక్షణపొందని ఉపాధ్యాయుల విద్యా సర్వీసు (సర్వీసుల క్రమబద్ధీకరణ మరియు వేతన నిర్ధారణ) బిల్లు:-

ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్యశాఖామంత్రి (శ్రీమతి జి. కుతూహలమ్మ):- అధ్యక్షా, 1991, ఆంధ్రప్రదేశ్ శిక్షణపొందని ఉపాధ్యాయుల విద్యా సర్వీసు (సర్వీసుల క్రమబద్ధీకరణ మరియు వేతన నిర్ధారణ) బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

Mr. Deputy Speaker:- Motion moved

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Educational Service Untrained Teachers (Regulation of Services and Fixation of Pay) Bill, 1991."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, రూల్-304 అంశంపై నోట్ ఇవ్వలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఎంతో ముఖ్యమైన విషయం ఇది. ఈ దుస్సంఘటనలో ఎన్నో వందల మంది చనిపోయారు, వేలాది మంది గాయపడ్డారు. ఇంత సీరియస్ ఇష్యూను అసెంబ్లీలో మనం చాలా చిన్న విషయంగా తీసుకొంటున్నాం. ప్రభుత్వానికి ఎందుకో సిన్సియారిటీ లేనట్లుగా ఉంది. నోటీ ఎందుకు ఇవ్వలేదు? నోటీ ఇవ్వకుండా ఎలా డిస్కస్ చేద్దామనుకొన్నారు? అంతేకాక ఈరోజు ఇంత ప్రాముఖ్యతగల విషయంపై చర్చజరగవలసియుండే ముఖ్యమంత్రిగారు సభలోలేరు. మేము ఎవరికి చెప్పుకోవాలనుకొంటున్నారు? దీనికంటే ముఖ్యమైన విషయం మరొకటి ఉందా అని అడుగుతున్నాను. గవర్నరుగారి ప్రసంగం నేను

వినాను, బ్రిహ్మాండంగా స్పందించాను' అని సిన్న ఇక్కడ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అలాంటప్పుడు ముఖ్యమంత్రిగారు సభకు తక్షణంవస్తేనే మనం జరిపే చర్చకు న్యాయం జరుగుతుంది. లేకుంటే ఈ విషయాలు ఆయన దృష్టికితేలేము. దీనినిబట్టి చూస్తే ప్రభుత్వం ఈ విషయంలో హాఫ్ హార్టెడ్‌గా ఉన్నట్టు ఉంది. ఈ సమస్యను ఎవాయిడ్ చేయాలని చూస్తున్నారని క్లియర్‌గా అర్థమవుతోంది. ఇది మంచి పద్ధతికాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-(శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి);- రోడ్లు మరియు భవనముల శాఖామంత్రిని ఉద్దేశించి ; హోం పోర్ట్‌ఫోలియోను చూస్తున్న మీరు ఏమైనా ఇన్‌ఫర్మేషన్ ఫర్నిష్ చేస్తారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, నోట్ ఇవ్వలేదు. వారు అడిగిన వాటికి జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అంతేకాకుండా ఒక విషయం తమకు మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు అన్నట్టుగా ఇది ప్రజా ప్రాముఖ్యతగల విషయం, సున్నితమైన విషయం కూడా. అయితే దీనిపై ఇదివరకే జుడిషియల్ ఎంక్వయిరీకి ఆదేశించడం జరిగింది.

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జుడిషియల్ ఎంక్వయిరీ ఎప్పుడు వేశారు.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- ఒకప్రక్క చాలా ప్రజాప్రాముఖ్యతగల విషయం, సున్నితమైన విషయమంటూనే మరోవైపు నన్ను మాట్లాడనివ్వక పోతే ఎట్లా ?

(అధికార పక్ష సభ్యులు చాలా మంది ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారిని చెప్పనివ్వండి. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము నోట్ ఇవ్వాలని అడుగుతున్నాం.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– నేను ఇప్పుడే తమతో మనవిచేసినట్టుగా దీని పై జుడిషియల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది.

(అంతరాయము)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– 'నోట్' ఎందుకు ఇవ్వలేదు, మీకు ఎంబరాస్‌మెంట్ ఏమిటి? ఇప్పటికే ఐదు రోజులుగా దీనిని పోస్ట్‌పోన్ చేస్తున్నారు.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– నన్ను సాంతం చెప్పనివ్వకుండా తమరే మాట్లాడితే ఏమీచేయలేను. మీరు పది మంది ఒకేసారి మాట్లాడితే సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగాలేను.

(అనేక మంది ప్రతిపక్ష గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇది అసమర్థ ప్రభుత్వం, అధ్యక్షా, నోట్ ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నోటికి ఇష్టంవచ్చినట్టు మాట్లాడకండి మాధవరెడ్డిగారూ, జాస్తిగా మాట్లాడుతున్నారు.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– మీ ఖాతాలో ఎంతమంది చనిపోయారో చెప్పండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– 'నోట్' ఇవ్వకపోవడంగురించీ, ముఖ్యమంత్రి గారు అసెంబ్లీకి రాకపోవడంగురించీ–ఈ రెండు విషయాల గురించి చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కేవలం మీరు అడిగే పాయింట్స్ గురించే కాదు, ఇతర సభ్యులు అడిగినవాటిగురించి కూడా చెప్పాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇది రూల్ 304 అంశంగనక మూవర్స్‌ను ముందు మాట్లాడనివ్వండి, తరువాత మంత్రిగారు చెపుతారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీరు ఎలా డీవియేట్ అవుతారండీ, యూ హావ్ టు సప్లయ్ నోట్. నోట్ సప్లయిచేయకపోవడం అన్యాయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– రూల్ 304 క్రింద ఇచ్చిన నోటీసులకు సంబంధించి నోట్ ఇవ్వడం కంపల్సరీ కాదు, అందుకు ఇన్‌సిస్ట్ చేయలేము, కాని కొన్ని సందర్భాలలో మెంబర్స్ ఫెసిలిటీకోసం నోట్ ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– గతంలో ఎన్నడూలేని విధంగా కమ్యూనల్ వయిలెన్స్ జరిగింది. రాష్ట్రాన్ని అతలాకుతలంచేసి అనేక ఆందోళనలకు గురి చేసిన సమస్య ఇది. ఈ సమస్యగురించి శాసన సభలో చర్చించాలని మొట్టమొదటి రోజునే మేము చెప్పాం. అప్పుడే నోటీసు కూడా ఇచ్చి ఉన్నాం. అత్యంత ప్రాముఖ్యంగల ఈ అంశంపై ప్రభుత్వం నోట్ ఇవ్వకుండా మామూలుగా ఏదో మీరు చెప్పండి, మేము సమాధానమిస్తాం అని వారు అనడం సర్నెంది కాదు. నోట్ ఇచ్చాకే చర్చించాలి. ఈ అంశంపై చర్చించ కుండాపోవడం కూడా సర్నెంది కాదు. జుడిషియల్ ఎంక్వయిరీ వేశామని చెప్పి మా నోరు మూయించవద్దు. ఇది రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సీరియస్ సమస్య. దీనిని మీరు తక్కువగా అంచనావేయవద్దు, మా హక్కులను కాపాడాలని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. ముఖ్యంగా 'నోట్' ఇవ్వాలన్నది మా విజ్ఞప్తి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:–అధ్యక్షా, 'నోట్' ప్రిపేర్ అయివచ్చింది, రెండు నిమిషాల్లో ఇస్తాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అంతవరకూ ఈ హౌస్‌ను ఎడ్జర్న్ చేయండి.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు (విజయనగరం):– వి హేవ్ టు స్టడీ ది నోట్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈలోగా వేరే సబ్జక్ట్ తీసుకొందాం.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారు రెండు నిమిషాల్లో 'నోట్' వస్తుందన్నారు. 5 నిమిషాలు సభను ఎడ్జర్న్ చేస్తే చదువుకొంటాము.

శ్రీ ఎన్ జనార్ధనరెడ్డి:– ఈలోగా కాల్‌ఎటన్షన్ నోటీసులు తీసు కొందాం సభ జరగాలి. ట్వెంటీ చాలడంలేదని బి.ఏ.సి. లో మీరే అంటున్నారు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పిత్ డ్యూ రెస్పెక్ట్ టు యువర్ రిమార్క్స్– మీరు నోట్ ఇచ్చిన తరువాత దానిని చదవడానికి మాకు కొంత టైం ఉంటే మేము మాట్లాడేందుకు వీలుగావుంటుంది.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– మీరు చదువడానికి టైం కావాలనడంలో డిస్‌ప్యూట్ ఏమీలేదు. ఎడ్జర్న్ అయితేనే టైం వుంటుందని కాదు. మీకు నోట్ ఇస్తారు, ఈలోగా వేరే బిజినెస్ కాల్‌ఎటన్షన్ తీసుకొందాం.

శ్రీ పి. నాగేశ్వరరావు:– 304 అంశం కాకుండా ఎట్లా స్కిప్ ఆఫ్ అవుదాం?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– మనం అనుకొంటే అవుతుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇట్ కెనాట్ బి డన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీని తరువాత ఇంకో 304 నోటీసు ఉంది, ఈలోగా అది తీసుకొందాం నాగేశ్వరరావుగారూ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈరోజుది కాదు, దీనిని వారం రోజులుగా పోస్ట్‌పోన్ చేస్తున్నారు. అంతేకాకుండా గవర్నమెంట్‌కు బాగా తెలుసు. తెలిసిన తరువాత నిర్లక్ష్యం చేశారు. ఎందుకు నిర్లక్ష్యం చేశారో చెప్పండి? ఇంత నిర్లక్ష్యమా? 300 మంది చనిపోయారు, వేలాది మంది గాయపడ్డారు, కొన్ని కోట్ల రూపాయల విలువైన ఆస్తి లూటీ జరిగింది. అలాంటప్పుడు అసెంబ్లీలో వర్చించవలసిన దీనికంటే ఇంపార్టెంట్ ఇష్యూ ఉందా? ఎందుకు ప్రభుత్వం ఇక్కడ నిర్లక్ష్యంచేస్తోంది? అసలు సమావేశాలు ప్రారంభమైన మొదటిరోజునే మీరే స్టేట్‌మెంట్ ఇవ్వవలసి వుండింది. ఇలాంటిది మీరు స్టేట్‌మెంట్ ఇవ్వకుండా మేము ఇక్కడ ఫోర్స్ చేస్తే ఒప్పుకొన్నారు. ఇది కూడా మీకు ఇష్టంలేకుండానే చెపుతున్నారు. ఎందుకంటే మీరే ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి.

Sri P. Ramachandra Reddy:– If hon'ble Members agree we will take up notice under 304 (No. 2) లేదు

మొదటి 304 నోటీసుకు సంబంధించిన 'నోట్' వచ్చిన తరువాతే మాట్లాడదాం అది వచ్చేదాకా, వారు చదివేదాకా అట్లాగే కూర్చుందామంటే మాకు అభ్యంతరం లేదు. There is nothing wrong if another notice is taken up. అక్కడ అనుకోవడం ఒకటి ఇక్కడ జరిగేది మరొకటి. అక్కడ అన్నవారు ఒకరైతే ఇక్కడ అబ్స్ట్రక్ట్ చేసేవారు మరొకరుఅవుతే మంచిది కాదు. దయచేసి మనందరం తీసుకొన్న నిర్ణయాన్ని పాటిద్దాం. ఎజెండా ప్రకారం బిజినెస్ చేద్దాం అంటున్నాం కాని వేరే దురుద్దేశంలేదు. 'నోట్' సర్కులేట్ చేస్తాం. ఈలోగా రెండవ నోటీస్ తీసుకొందామని నేను సూచిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– (ప్రతిపక్షాల సభ్యులను ఉద్దేశించి) రూల్ 304 క్రింద రెండవ నోటీసు ఉంది, అది తీసుకొందాం.

శ్రీ కె. విద్యాధరరావు:– లేజిస్లేచర్ ఎఫెయిర్స్ మినిస్టరుగారు మామీద ఆరోపణచేసి మేము సహకరించడంలేదని చెప్పడం సమంజసంగా లేదు. మొదటి రోజే బి.ఏ.సి. కూర్చున్నప్పుడు కమ్యూనల్ రెట్స్కు సంబంధించిన అంశానికి టాప్ ప్రయారిటీ ఇద్దామని నేను చెప్పాను. ఇందాక చంద్రబాబునాయుడుగారు అన్నట్టు మేము అడక్కముందే ప్రభుత్వమే ఈ విషయంలో ఒక స్టేట్మెంట్ ఇవ్వవలసి ఉండింది. Because it should be given top priority. The Government should come out with a statement on it. It is the first session after communal violence. వారంతటవారే స్టేట్మెంట్ ఇవ్వకపోగా మేము నాలుగు రోజులుగా గొడవచేస్తుంటే ఇంకో రెండు నిమిషాల్లో నోట్ వస్తుందని అనడంలో అర్థంలేదు. దయచేసి ఈ అసెంబ్లీ ఈ సమస్యకి టైం ఇస్తున్నట్టుగా గుర్తింపు పొందడానికి హౌస్ను ఎడ్జర్న్ చేసి దయచేసి మాకు 5 నిమిషాల టైం ఇస్తే మేము చదువుకొంటాం. బి.ఏ.సి. లో అనుకొన్నది ఒకటి, ఇక్కడ జరుగుతున్నది మరొకటి, మేము సహకరించడం లేదు అని మంత్రిగారు అంటున్నారు. బి.ఏ.సి.లో కమ్యూనల్ వయిలెన్స్కు టాప్ ప్రయారిటీ ఇవ్వాలని మేము చెప్పిన సంగతి వారికి తెలియదా? దీనిపై 'నోట్' ఇవ్వాలన్న సంగతి తెలియదా? ఇది ఐదు రోజులుగా హోస్టేజ్ అవుతూ వస్తున్నది. ఇదివరకే 'నోట్' ఇవ్వకుండా నిర్లక్ష్యంచేసి, తప్పు

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

మీదగ్గర పెట్టుకొని ఈ రోజు అపొజిషన్ వారిపై నేరం మోపడం న్యాయం కాదు. లోపం మీ మంత్రివర్గంలో, మీ ప్రభుత్వంలో ఉంది, మీ నిర్లక్ష్యం వల్ల ఇలా జరిగింది. ఇప్పటికైనా నోట్ ఇవ్వండి, నోట్ ఇచ్చిన తరువాత మేము దానిని చదవడానికి 5 నిమిషాల టైం ఇవ్వండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– వారు ఉపన్యాసం ఇవ్వడం పద్ధతి కాదు. మనం కోఆపరేట్ చేసుకొంటున్నామో లేదో గడియారం చూస్తే తెలుస్తుంది, ఎజెండా చూస్తే తెలుస్తుంది,, ఉపన్యాసం వల్ల కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్ 304 క్రింద ఇచ్చిన రెండవ నోటీసుపైన వర్చ ప్రారంభిస్తే మీరు నోట్‌ను చదువుకొనేందుకు టైం కూడా వుంటుంది, అనవసరంగా పంతాలుపట్టింపులకుపోకుండా సభా సమయాన్ని మనం వినియోగించు కొన్నట్టుగా ఉంటుంది. appeal to the Hon'ble Members to maintain the dignity of the House. There is another notice under Rule 304. It is a small one. We can consider it within few minutes.

Sri P. Ashok Gajapathi Raju:- This is very important issue.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– 4, 5 నిమిషాలు సభను ఎడ్జార్న్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారు, 10 నిమిషాలు ఎడ్జార్న్‌చేస్తే మీకు వచ్చే లాభం ఏమిటి? ఈలోగా ఇంకో నోటీస్ తీసుకొంటే మీకు వచ్చే నష్టం ఏమిటి? సభా సమయం వృధాచేయడం న్యాయమా? సభా సమావేశాల నిర్వహణకు ఎంతో డబ్బు ఖర్చవుతోంది. అలాంటప్పుడు సమయాన్ని వ్యర్థం చేయడం న్యాయమేనా? ఈలోగా ఇంకో సబ్జక్ట్ తీసుకొందాం.

శ్రీ కె. విద్యాధరరావు:– ప్రభుత్వం ఈ సమస్యపై ఇప్పటికైనా శ్రద్ధ ఎపిసోందని నమ్మకం కలుగజేయాలంటే మాకు కొంత టైం ఇవ్వండి.

సభను ఎడ్జర్న్ చేయండి. అలాకాకుండా రెండవ నోటీసు తీసుకొని దానిపై అరగంట సేపు చర్చించి దీనిని తప్పదాటుగా దాటుకుపోవాలనే ఆలోచన వున్నట్టుంది. ఇది ఇప్పటికే మూడు రోజులుగా పోస్ట్‌పోన్ చేసినా ఇప్పటికీ 'నోట్' తయారుచేయకపోతే మీరుచెప్పేది నమ్మశక్యంగా వుంటుందా? దీని అర్థం ఏమిటి? కేవలం కప్పదాటు దాటాలనే ఇలా చేస్తున్నారు. దయచేసి సభను ఎడ్జర్న్ చేయండి. నోట్ ఇచ్చాక కొనసాగిద్దాం.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-II):– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దాటివేయడంగాని, పోస్ట్‌పోన్ చేయడం అన్న సమస్యలేదు. కమ్యునల్ వయిలేన్స్ సీరియస్ ఇష్యూ అంటూనే మరోవైపు ఈ అల్లరి ఏమిటి? ఈ నవ్వులాట ఏమిటి?

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులకు 'నోటీసు' సర్క్యులేట్ చేయడం జరిగింది).

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు):– ఆయన డిక్టేట్‌మీద ఈ సభను నడుపుతారా?

శ్రీ కె. విద్యాధరరావు:– 5 నిమిషాలు టైం ఇవ్వండి, వి కెన్ టేక్ ఇట్‌అప్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎడ్జర్న్‌మెంట్ చేయాలన్నది ఒక పాయింట్‌గా పెట్టుకొన్నారు పంతాలుపట్టింపులు పెట్టుకొన్నారెందుకు? అసలు 'నోట్' ఇవ్వకుండా రూల్ 304 క్రింద చర్చించిన అంశాలు ఎన్నో ఉన్నాయి. దీనిమీద ఎడ్జర్న్‌మెంట్ ఎందుకు? 'నోట్' వచ్చింది, తీసుకోండి, దీనికోసం ఇంత రభసా? నాగార్జునసాగర్ కాలువల విషయం కూడా ఇంపార్టెంటే.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– మా మాట కూడా వినండి. మొదటి రెండవ నోటీసు తీసుకొండి. ఆ తరువాత మొదటి నోటీసును చర్చకు తీసుకోవచ్చు. మేము ఇచ్చిన నోటీసు రైతుల సమస్యకు సంబంధించింది. వారు నోట్‌ను ఛదవు కొంటున్నారు, వారు చదివేదాకా మేము కూర్చోవాలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– త్వరగా అయిపోతుంది, తరువాత మీ నోటీసు తీసుకొందాం.

శ్రీ కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):– రైతులు సమస్యపై మేము నోటీసు ఇచ్చాం. అందాకా దానిని తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రైతుల సమస్య ఇంపార్టెంట్ అని చెపితే దానిని కూడా 304 క్రింద అడ్మిట్‌చేయడం జరిగింది. కాని అంతకంటే ముందు కమ్యూనల్ వయిలెన్స్‌పై వచ్చిన నోటీసును పోస్ట్‌పోన్ చేశాం.

12.00 మ. శ్రీ కె. లక్ష్మీనారాయణ:– వారిని నోట్ చదివిన తరువాత మాట్లాడ మనండి. ముందు మా 304 నాగార్జునసాగర్ కెనాల్‌కి సంబంధించింది తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది యిప్పుడు మొదలు పెడితే క్లోజ్ చేయలేము. ఎవరో ఒకరు సర్దుకోవాలి. లేకపోతే సమయం చాలదు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– మేము సభ్యులం కాదా? మాకు సంబంధించిన సమస్య చర్చకు తీసుకోరా?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఈరోజు ఒక దురదృష్టకరం అయిన దినం అధ్యక్షా. ఎందుకంటే .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రబాబు నాయుడుగారూ, సబ్‌జుడిస్ మ్యాటర్‌ను దృష్టిలో వుంచుకొని మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– సబ్‌జుడిస్ ఏమీ కాదు. వాస్తవాలను మాట్లాడుకుంటున్నాము.

(ఇంటరప్షన్స్)

నాట్ సబ్‌జుడిస్. చాలా యింపార్టంట్ యిస్యూ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది ఎఫెక్ట్ కాకుండా మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జ్యుడిషయల్ ఎంక్వయిరీ వుంది కనుక, మన అభిప్రాయాలు దానిపై పడకుండా, యింపార్షియల్‌గా జడ్జిమెంట్ వచ్చేందుకు గాను మనం కోఆపరేట్ చేయాలి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– వాస్తవాలను మీ దృష్టికి, హౌస్ దృష్టికి, రాష్ట్ర ప్రజల దృష్టికి వచ్చే విధంగా వాస్తవాలే మాట్లాడుతున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వాస్తవాలు కాకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని అనడం లేదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వుంది కాబట్టి....

(ఇంటరప్షన్స్)

('మీరు ఏమి మాట్లాడతారు' అంటూ ఉపసభాపతిని వుద్దేశించి అనడం వినబడింది.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు 40 మంది మాట్లాడితే నేను మాట్లాడ వలసి వస్తుంది. అందరూ ఒకేసారి లేచే అలవాటును ముందు మానండి.

శ్రీ వి. మాధవరెడ్డి:– మా అందరికంటే మీవే ఎక్కువ మాటలు వున్నాయి. రికార్డ్స్ తీసి చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యు ఆర్ ఫోర్సింగ్ మీ టు టాక్ మోర్

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఎంతో ఆచారంతో, మానవతా దృష్టితో ఎవరైనా ఆలోచిస్తే ప్రతి ఒక్కరి మనసు చలించే విధంగా ఈ సంఘటనలు జరిగాయి. ఈ సంఘటనలను గురించి ఒకసారి అలోచిస్తే, సుమారు 40 రోజుల్లో 300 మందిని పొట్టన పెట్టుకోవడం జరిగింది. మొత్తం 2 వేలమంది ఈ స్టాబింగ్స్ మూలంగా గాయపడ్డారని నేను మీ ద్వారా ఈ సభ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా. అధ్యక్షా; ఈ రోజు మీరు చూస్తే ఎంత పేథటిక్‌గా వుందంటే, ఓల్డ్ సిటీలో (ఫోటోను ఎత్తి చూపారు).

(ఈ దశలో ముఖ్యమంత్రిగారు సభ నుండి వెళ్లిపోయారు)

ముఖ్యమంత్రిగారు వెళ్లి పోతున్నారు. మేము మాట్లాడవలసిన పని లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. సంతోష్‌రెడ్డి:– మేము వున్నాము యిక్కడ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు యిక్కడే వున్నారు.

శ్రీ మహమ్మద్ జానీ:– వారు హౌస్‌ను యిన్‌సల్ట్ చేస్తున్నారు.

Sri N. Chandrababu Naidu|– His is insulting the House.

(ఇంటరప్షన్స్)

He is the first culprit. ఎందుకు భయం? చేసిన వాస్తవాలు బయట పడతాయని ఆ భయం, యిక్కడే వుంటే.

(అధికార పక్షము నుండి కొంతమంది మాట్లాడారు)
చేసినవి బయట పడతాయని మీకు భయంగా వుంది.

Mr. Deputy Speaker:– Mr. Chandra Babu Naidu, Don't talk more. Please be in your limits. Why do you talk like that?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– ఏమి చెప్పాము మేము? ఏమి చెప్పామండీ. మీ యిష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మీరు నా నోరు మూయలేరు.

Mr. Deputy Speaker:– Mr. Chandra Babu Naidu, you withdraw your remarks. You cannot defy the Chair. You cannot take the House to ransum. You cannot dictate. స్పీకర్ గురించి అనేది ఎమిటి? Number of times, you did so.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:– మా రెమార్క్స్ మాకు వున్నాయి. మేరు డిక్టేట్ చేయలేరు.

Mr. Deputy Speaker:– That will not go on record. I have not permitted him. విద్యాధరరావు గారు, ఏమిటండీ గారు మాట్లాడేది? మిగతా వారిని కూర్చోబెట్టి మీరు మాట్లాడతారా?

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు:- డోంట్, టాక్ అన్నారు మీరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావు గారు, మీరు మీ మిగతా వారిని కూర్చోబెట్టి మాట్లాడతారా? I said, "no more talk".

శ్రీ జి. ముద్దుకృష్ణమ్మ నాయుడు:- వారు డోంట్ టాక్ అన్నారు. అది అన్‌పార్లమెంటరీ. You have no right to say.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు తగాదాపడడానికి వచ్చినట్లు కనబడుతోంది కాని సభా కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చినట్లుగా కనబడడం లేదు. సభను ఆపడానికి వచ్చినట్లు కనబడుతోంది మీ వ్యవహారం.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇది అతి ప్రాముఖ్యత గల విషయం. Communal violence is an improtant issue due to which the Government itself is changed. అయితే సి.ఎం. ఆయన హౌస్‌లోకి వచ్చి, మాట్లాడే సందర్భంలో, సభ్యుడు ప్రస్తావించగానే లేచి వెళ్లడం ఈ సభను కేవలం నిర్లక్ష్యం చేయడమే. ఈ కమ్యూనల్ వయిలెన్స్‌కు అయనదే రెస్పాన్సిబిలిటీ అనేది స్పష్టంగా తెలుస్తోంది.

(ప్రతిపక్షాల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు)

దాని మీద సభ్యుడు ప్రస్తావిస్తే మేరు డోంట్ టాక్ అన్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో మోర్ టాక్ అని అన్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈనాడు ముఖ్యమంత్రిగారు సభలో నుండి వెళ్లిపోకపోతే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని కదిలించింది కమ్యూనల్ వయిలెన్స్. ప్రభుత్వాన్ని తలక్రిందులు చేసింది. దీనికి కారకులు వారు అని వారు వెళ్లిపోవడం నిదర్శనం. అందుచేత దయచేసి ముఖ్యమంత్రిగారిని వెంటనే యిక్కడకు రప్పించండి. ముఖ్యమంత్రిగారి సమక్షంలో చర్చ జరగాలి. ముఖ్యమంత్రిగారు లేకుండా ఈ చర్చ కొనసాగదు. సభ్యులు ప్రస్తావిస్తే మాట్లాడవద్దు అనడం, వారి యొక్క

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము - రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

రైట్‌ను కోల్పోయే విధంగా చేయడం న్యాయం కాదు. దయచేసి ముఖ్య మంత్రిగారిని వెంటనే రప్పించండి. ముఖ్యమంత్రిగారు వచ్చాకనే ఈ చర్చ కొనసాగుతుంది. అంతవరకు కొనసాగదు. ఈ సభ సక్రమంగా జరగాలంటే ముఖ్యమంత్రి గారు వెంటనే రావాలి. సభకు వచ్చి, మాట్లాడేటప్పుడు వెళ్లడం, నిర్లక్ష్యమైఖరి, అది గిల్టీ కాన్షస్ దయచేసి వెంటనే రప్పించండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, అందరం నిశ్శబ్దంగా వుంటేనే బిజినెస్ చేసుకోగలుగుతాము. We cannot compel the Chief Minister that he should be in the House. The Chair has given rulings to this affect in earlier occasions also. The Chief Minister has come here. After the issue was taken up, the left the House. The Home Minister who is in-charge of its, is taking note of the points and he will answer.

(Interruptions)

It is dadagiri, be careful.

Sri G. Muddukrishnama Naidu:- So many times.....

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- మీరు దయచేసి కూర్చోండి. We don't allow your dadagiri. Please sit down. He has no business to interefere when the Chair has permitted me to talk. I am making my statement. Hon'ble Member has no business to interfer.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడు గారు, ఆ చేతులు వూపడం ఏమిటో? ఆ గెశ్చర్స్ ఏమిటి? పాయింట్ ఏమిటో చెప్పండి. పార్లమెంటరీ పద్ధతిలో చెప్పండి.

Sri P. Ramachandra Reddy:- I once again appeal the Members that this is not the democratic functioning rising 10 people and shouting to each other. Nobody is afraid of your dadagiri. Others also know your dadagiri.

శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు:- అధ్యక్షా, మీరు ఇష్టం వచ్చినట్టు చేస్తే, బిజినెస్ జరగదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ముఖ్యమంత్రిగారు ఎందుకు వెళ్లిపోయారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు మాట్లాడిన తరువాత మీరు మట్లాడండి. మధ్యలో అడ్డంకులు ఏమిటి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– 304 విషయం ఇంపార్టెంటా, అన్ ఇంపార్టెంటా అనేది .....

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, ...

Mr. Deputy Speaker:– You cannot disturb the proceedings like this. Please behave orderly in this House.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– నాయుడు గారికి రెగ్యులేషన్స్ లేవా? రూల్స్ లేవా? I can quote the rules. ఎవరయినా సాంప్రదాయ, రూల్స్ పాటిస్తే మంచిది. ఇష్టం ఉన్న వారు, ఇష్టం వచ్చినట్లు, తమరి పర్మిషన్ లేకుండా మాట్లాడడం సబబు కాదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఇది వారి అలవాటే, ఇక్కడున్నప్పుడు వారేం చేశారో తెలుసు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మా అలవాట్లు నేర్చుకోండి. మీ అలవాట్లలో మంచివి ఉంటే మేమూ నేర్చుకుంటాము మాధవరెడ్డిగారు ముందు మంచిగా ఉండేవారు. ఇప్పుడు చెడిపోయారు. ఇక్కడకు వచ్చి కూర్చుని చూడండి. చంద్రబాబు నాయుడుగారి గెశ్చర్స్ చూడండి. అవి మాస్తే హ్యావొ కేషన్ రాదా? ఎవరో ఒకరు ఇక్కడకు వచ్చి కూర్చుని చూడమనండి. ఇది పద్ధతా? సి.ఎం. గారు ఉండాలనే నిబంధన ఏమీ లేదు. అవసరం ఉన్నప్పుడు వస్తారు. వారు వేరే పనిలో ఉన్నారు. వస్తారు. హోం మినిస్టర్‌గారున్నారు వారు చెబుతారు. ఇబ్బంది ఏమీ లేదు. ఆర్డర్లో హావుస్ నడపండి. ఇది పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

మీరు కో ఆపరేట్ చేస్తారని ఆశిస్తున్నాను. స్పీస్ అండ్ స్పెయిన్స్ లేకుండా డిబేట్ స్టార్ట్ చేద్దాము. Don't spend further time on argument. చంద్రబాబునాయుడుగారి స్పీచ్‌ని ముఖ్యమంత్రిగారు వారి రూములో కూడా వినాలనుకుంటే వింటారు. జవాబు ఇచ్చేవారున్నారు. డిబేట్ స్టార్ట్ చెయ్యమనండి.

Shri K. Vidyadhara Rao:- Sir, in this House,

Sri K. Vidyadhara Rao:- Sir, in this House, during the seven years regime of the T.D.P., the House was adjourned to summon the Chief Minister to be present in the House when a major issue was discussed and I hope, when Mr. Ramachandra Reddy who was a Member here – the Hon'ble Legislature Minister now-has not forgotten these instances. So I request you that when such an important discussion was being discussed, when the Chief Minister is within the prescincts of the Assembly, he just cannot be seen in the House. I request you to call for the Chief Minister here. Let him be here and face whatever the allegations. He has to clear himself and he has to answer the people. He cannot run away from the House. This is not correct. He cannot stay away from the proceedings. Please requisition the Chief Minister. In order to see that the proceedings go on smoothly and as we have now a disorderly House, let him be here, since he is here – which was being done in the past.

Sri P. Ramchandra Reddy:- You cannot compel the Chief Minister to be here or nobody else can compel Sir. Let the debate go on, if you are interested....

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- When the Hon'ble Minister is on his legs I should not get up. When I am on my legs, he should also not get up Sir. So, I request you Sir, you please summon the Chief Minister in order to see that the House proceedings go on smoothly. Sir, it is your duty to come to the

rescue of the Members. We very well know that Mr. Santhosh Reddy has been entrusted with the Home portfolio to answer. We do not want a man- de facto Home Minister to answer. We want the very Chief Minister to answer, to solve the problem, to clear the image of this Government, to clear the doubts of the people of twin cities that this Government is not reponsible for all those violences that were taken place.

Sri P. Ramachandra Reddy:- Sir, as far as the principle is concerned, we cannot compel the Chief Minister to appear as previous cases are there.

Mr. Deputy Speaker:- I know. From the Chair also such rulings are there.

(Interruptions)

This is not the way please. I know the Chair has no powers to compel the Chief Minister to come to this House and that he alone give reply. Secondly, there were also many incidents formerly when the Chief Minister was not present and the other Ministers continued replying in the most important discussion those precedents you need not take as guide-lines for us now. Because the Chief Minister is available in the (prescincts) of the House - the feelings of the Member is - nodoubt he (Mr. Santhosh Reddy) is the concerned Minister and he has to reply according to the arrangements of the business of the House made but at the same time having regard to the seriousness and importance of the matter, the Chief Minister also should follow if necessary.

Sri P. Ramachandra Reddy:- We will convey to him Sir, we will convey to him. Generally the Chief Minister will arrange his business according to our Agenda and he will be doing other business also by sitting here - that is the practice every time. But insisting for sake of that and no speeches .... You know Sir, that in every room mike arrangements are there .....

Mr. Deputy Speaker:- As you said, the members have no right to insist for his presence but the thing is .....

Shri P. Ramachandra Reddy:- It will be a bad precedent Sir.

(Interruptions)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇంతకుముందు ఎన్.టి. రామారావుగారు ఎన్నిసార్లు సభలోఉన్నారు? చాలా సార్లు లేరు. మరచిపోయారేమో?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధనరెడ్డిగారు, ఇంతకుముందు సభలో వారు లేకపోతే మనం క్వశ్చన్ చేస్తూ వచ్చాం కదా? ఆ క్వశ్చన్ ఇప్పుడు మీరు చేయించుకోకుండా ఉండాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- క్వశ్చన్ చేస్తే మాత్రం వచ్చారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- గతంలో వారు ఎన్ని రోజులు ఉన్నారో చెప్పమనండి.

శ్రీమతి ఎన్. రాజకుమారి (విసుకోండ):- ఇంపార్టెంట్ ఇష్యూ సమయంలో అపోజిషన్ నాయకులు రామారావు గారు సభలో లేరు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- ఇప్పుడు రామారావుగారు ఎందుకమ్మా? కాళ్లు కడగడానికా? అయితే కాళ్లు కడుగు వచ్చి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, ఒక్క విషయం. ఇప్పటికి 304 నిబంధన క్రింద విషయం మొదలు పెట్టిన తరువాత ఒకసారి పేపర్ రాలేదన్నారు. అయిదు నిమిషాలు చేశారు. మళ్లీ మాట్లాడాలనుకున్నారు. ఈలోగా ముఖ్యమంత్రిగారు వచ్చి, అవతల ఎంగేజ్‌మెంట్స్ ఉంటే వెళ్లి ఉంటారు.

(ఇంటరప్షన్స్)

వారికి వినే ఓపిక లేకపోతే, భగవంతుడు కూడా వారిని రక్షించలేడు ఈ రాష్ట్రంలో. నేను చెబుతున్నాను. వారిని భగవంతుడు కూడా రక్షించలేడు.

శ్రీ మహమ్మద్ ఇబ్రహీం-బిన్-అబ్దుల్లా మస్కతి:- ఇప్పుడు ఇంత ఇంపార్టెంట్ విషయం పెట్టుకుని ముఖ్యమంత్రిగారు లేకపోతే ఎట్లా? వారు తప్పక రావాలి. చీఫ్‌విప్‌గారు రామారావుగారు లేరు అన్నారు. ఈ విధంగా ఒకడి మీద ఒకరు అనుకుని డ్రామర్ట్ చేస్తున్నారు. ఇదేమిటి? వారున్నారు, వీరు లేరు అని కాదు, ముఖ్యమంత్రిగారు తప్పక రావాలి. మేమందరం చెప్పేది తప్పక వినాలి. ఇంత ప్రాముఖ్యత గల విషయాన్ని డ్రామర్ట్ చేస్తున్నారు. ఇది కాదు. ఎవరు ఏమి చేశారో అంతా బయటకు రావాలి. అందరూ వస్తారు. పాత నగరం అంతా మొత్తం కాలిపోయింది. ఎంతో మంది చనిపోయారు. సి.ఎం. గారు తప్పకుండా ఉండాలి. లేకపోతే లాభం లేదు. లేదా 304 అప్పీయాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిమిషం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ లీడర్ మాట్లాడారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మీరు డెప్యూటీ స్పీకరుగా ఎప్పుడయినా ఒక్కరోజు నాకు మైకు ఇచ్చారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కొన్ని వందల సార్లు ఇచ్చాను. అన్యాయంగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఇది చాలా ముఖ్య అంశము. ముఖ్యమంత్రిగారు సభలో ఉండవలసిన విషయం. రాజకుమారిగారు అన్నట్లు ఇది రామారావు గారికి సంబంధించినది కాదు. వారు సమాధానం చెప్పేది కాదు. సి.ఎం. గారు చెప్పాలి. ***

(Interruptions)

Mr. Deputy Speaker:- No, it does nto go into records. I never permitted him to speak. He cannot make personal allegations. Those personal allegations do not go into records.

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– *** ప్రజలు నమ్ముతున్నారు. ఇప్పుడు అయన రాకపోతే ఆయనకు మొహం చెల్లక, సమాధానం చెప్పలేక, చెప్పే స్థైర్యం లేక రాలేదనుకోవాలి. కనుక వారు తప్పకుండా సభలో ఉండాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నోటీసు ఇవ్వకుండా పర్సనల్ ఎలిగేషన్స్ చెయ్యడానికి వీలు లేదు.

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, ఒక్క విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జానీగారూ, ఏమిటి మీ వాడావుడి?

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, ఆయన అబ్జెక్షనబుల్‌గా కావాలని సృష్టించి మాట్లాడారు. ఆ మాటలు రికార్డు నుంచి పోవాలి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పోయింది. అది రికార్డులోకి పోదు. నేను ఎలవ్ చేయ్యలేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– ****

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ****

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ:– "మీరు చేసిన పాపాలు మూటలు మూటలు ఉన్నాయి".

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో మ్యూచ్యువల్ టాక్స్.

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

శ్రీ మహమ్మద్ జాన:- (ప్రతిపక్షాల వైపు చెతితో చూపిస్తూ) అధ్యక్షా, నన్ను కొడతామంటున్నారు ఈ రౌడీయిజం నేను టాలరేట్ చెయ్యను. ఈ సభలో ఈ రౌడీయిజం జరగడానికి వీలు లేదు.

(Interruptions)

Mr. Deputy Speaker:- No mutual and cross talks please. We don't allow it. That will not go into records. The mutual cross talks will not go into records. Any mutual cross talks, will never go into the records.

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- వారిని స్పీచ్ స్టార్ట్ చేయమనండి ముఖ్యమంత్రిగారు వస్తారు. వారిని మొదలు పెట్టమనండి మీన్‌వైల్ పాపం వెల్‌కమ్.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ నవ్వులాట ఏమిటి? ఈ అంతరాయం ఏమిటి? సీరియస్‌గా సభను నడిపించాలంటే ఒక పద్ధతి ఫాలో కావాలి.

(టి.డి.పి. సభ్యుల నుంచే సి ఎం.గారు రావాలి, సి.ఎం.గారు రావాలి అన్న కేకలూ, చప్పుట్లూ)

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభకు వస్తున్నారు.

(ఈ సమయంలో ముఖ్యమంత్రి గారు సభకు వచ్చారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలా సున్నితమయిన విషయం. చాలా ఇంపార్టెంటు విషయం. అనవసరంగా టెన్షన్స్ పెంచడానికి ప్రయత్నం చేయకండి. అగ్నిలో ఆజ్యం పోయడానికి ప్రయత్నం చేయకుండి. అగ్ని చల్లారిందే ఆరిపోయిన అగ్నిని మళ్లీ వెలిగించాలని ప్రయత్నం చేయకండి. నేను అందరికీ మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇది మనం అనుకున్నట్లు అతి ప్రాముఖ్యమయిన విషయం. అంతే కాకుండా ఆంధ్ర దేశ చరిత్రలో

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

కనీ వినీ ఎరుగని సంఘటన. సుమారు 300 మంది మరణించడం జరిగింది. రెండు వేల మందికి పైన కత్తి పోటు గాయాలు తగలడం జరిగింది. కొన్ని వందల కోట్ల రూపాయల ప్రాపర్టీ డ్యామేజ్ అయింది. ప్రాపర్టీ లూటీ చేయడం జరిగింది. ఒకసారి ఈ ఫోటోలు చూస్తే మానవత్వం ఉంటే తప్ప కుండా చలించి తీరతారు.(ఫోటోలను చూపిస్తూ ప్రసంగించారు) సుమారు కొన్ని వందల మంది డెడ్ బాడీస్ రక్తపు మరకలతో రోడ్ల మీద పడి ఉన్న దృశ్యం. ఒక ఇంటిలో 5 మందిని భార్యా బిడ్డలను చంపి ఇల్లంతా రక్తంతో తడిసిపోయిన దృశ్యము. అంతేకాకుండా మామూలుగా ఒక సారి కర్ఫ్యూ రిలీక్ చేసినప్పుడు భార్యాభర్త, కూరగాయలకని బయటకు స్కూటర్ మీద వేళుతుంటే వారిద్ధరినీ అక్కడికక్కడే లాగి చంపడం జరిగింది. అదే కాదు. గర్భిణీ స్త్రీలను కత్తి తీసుకుని పొట్టలో పొడిచి చంపిన దృశ్యాలు. ఇంకో ఫోటోలో చూసినట్లయితే శవాలను తీసేవేసే దిక్కు లేకుండా ఉంటే వాటిని కుక్కలు తినే దృశ్యం. చనిపోయిన వారికి కర్మ చేసుకోవడానికి బయటకు వెళ్లి ప్రేసుకోలేక ఇంటి ముందే చేసుకునే పరిస్థితి. ఒక ఇంటిలో భార్య, పిల్లలు కలిపి 5 మంది ఉంటే పెట్రోలు పోసి తగులబెట్టారు. ఈ ఫోటోలో క్లియర్‌గా ఉంది. ఈ పోటోలో ఒక ముసలమ్మకు ముక్కు, చెవులూ కట్ చేసిన దృశ్యం. నడి రోడ్డు మీద ఎంతో మందిని పెట్రోలు పోసి తగుల బెట్టారు. ఈ సంఘటనలు అన్నిటిని ఒకసారి ఆలోచిస్తే ఇవన్నీ కూడా చిన్నా, పెద్దా అన్న బేధం లేకుండా, ఆడ మగా అన్న బేధం లేకుండా, పని చేసుకునే వారిని, కూలీ పని చేసుకునే వారిని అన్న బేధం లేకుండా అందరినీ కూడా ఎక్కడ దొరికితే అక్కడ చంపడం జరిగింది. ఈ విధంగా ఈ సంఘటనలు జరిగాయని మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. ఈరోజు మనం ఆలోచిస్తే – మేము చెప్పడం కాదు – ఇవన్నీ పేపర్లలో వచ్చాయి. ఆరోజు అక్కడకు వెళ్లినప్పుడు చాలా మంది చెప్పడం జరిగింది. 300, 400 మంది ఒక గ్యాంగుగా తయారయి వాళ్లంత కారుల్లో, లారీల్లో పోతూ అల్లర్లు చేస్తూ పోతుంటే పోలీసులు చూస్తూ ఉరుకున్న సంఘటనలు విన్నాము. ఇలాంటి సంఘటనలు ఎక్కడా ఆంధ్ర రాష్ట్రంలో ఇంతకు ముందు జరగలేదు ఇంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రమేజాబీ విషయంలో జరిగింది. 1978-83 వరకూ అప్పట్లో ఎన్నో సంఘటనలు జరిగాయి. తెలుగు దేశం పార్టీ వచ్చిన తరువాత, తెలుగు దేశం పార్టీ పాలించిన 6 1/2 సంవత్సరాలలో ఒక్క సంఘటన కూడా జరగలేదని చెప్పి

మనవి చేస్తున్నాను. 6 1/2 సంవత్సరాలలో ఒక్క సంఘటన కూడా జరగలేదు.

(అంతరాయం)

అప్పుడు కూడా జరిగింది. అప్పుడు కూడా మీరే జరిపించారు. అందుకనే జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో ఇంటరప్షన్స్ ప్లీజ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ రోజు ముఖ్యమంత్రి గారు 6 వేల మంది పోలీసులను ఎక్స్‌ట్రా రిక్రూట్ చేసామన్నారు. ఆరోజు ఇదే పోలీసు ఫోర్స్‌తో అదనపు పోలీసు ఫోర్స్ లేకుండానే హైదరాబాదులో కమ్యూనల్ టెన్షన్స్ లేకుండా ఏ మాత్రం ప్రాణాలకు నష్టం రాకుండా ప్రశాంతమయిన జీవితాన్ని తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం కలుగ జేసింది.

(అంతరాయం)

ఇది ఒక్కటే కాదు. ఇలాంటివి చాలా జరిగాయి. చాలామంది దానిలో ఉన్నారు. అందరి గురించీ చెబుతాను. అందరి హిస్టరీలు వస్తాయి. తొందరెందుకు. వెయిట్ చేయండి.

(అంతరాయం)

ఇవన్ని ఒక పధకం ప్రకారంగా, ఒక ప్లాన్ ప్రకారంగా ఈ సంఘటనలు జరిగాయని మీ దృష్టికి తెస్తున్నాను. ఇవన్నీ నేను చెప్పడం కాదు. చాలా సంఘటనలు పేపర్లలో వచ్చాయి. అప్పుడు పాత బస్తీలో ప్రజలు అడిగేది బియ్యం. పప్పులు, పాలు, కిరోసిన్, నీళ్లు, దుస్తులు కాదు. ఇవన్నీ ఇవ్వకపోయినా ఫర్వాలేదు పోలీసులను ప్రాణ రక్షణకు ఇవ్వాలని గగ్గొలు పెట్టిన పరిస్థితులు. ఓల్డ్ సిటీ అనే కాదు మొత్తం హైదరాబాదులో జూబ్లీ హిల్స్‌లో, బంజారా హిల్స్‌లో, సికిందరాబాదులో మొత్తం అట్టుడికిపోయింది. చిన్న పిల్లలు కూడా భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతికారు. నేనే కాదు మొత్తం శాసన సభ్యులు, కాంగ్రెసు శాసనసభ్యులు కూడా బయటకు రాకుండా నీళ్లు నిమిలే పరిస్థితి, భయపడిన సంఘటనలూ ఉన్నాయి. ఇవన్ని ఆలోచించుకుంటే మనం జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేము కొన్ని సంఘటనలు పేపర్లలో రావడం జరిగింది. ఇవన్నీ ఆలోచించుకున్నట్లయితే ఒక పద్ధతి ప్రకారం, ఒక ప్లాన్ ప్రకారం చేసారని నేను మీద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. అధ్యక్షా, న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్సులో కొన్ని

రూములలో 5,7,9,11 రూములలో, అదే విధంగా కొన్ని హోటల్స్‌లో కొంతమంది బయటి వ్యక్తులు వచ్చి ఉన్నారు. అక్కడ వీళ్ళకు షెల్టర్ ఇచ్చారని పేపర్లలో వచ్చింది. నాగేశ్వరరావు గారు ఆరోజు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. వాళ్ళకు భోజన వసతి, అన్ని వనరులూ కాకుండా కత్తులూ, వెపన్స్ ఇచ్చారు. షెల్టర్‌తీసుకున్న గూండాలు ఓల్డ్‌సిటీలో ఇన్‌డిస్క్రిమినేట్‌గా మనుషులను హతమార్చిన సంఘటన క్లియర్‌గా ఉంది. ఎక్కడా ఆంధ్ర దేశంలో ఏ రాష్ట్రంలో జరగని పరిస్థితి జరిగింది. క్లియర్ రికార్డు ఉంది. ఆ మూడు రూములూ ఎవరి పేరు మీద ఉన్నాయో రికార్డులు చూడండి. గూండాలను పిలిచి ఈ సంఘటనలకు ఉపయోగించుకున్నారు. *** అనే డ్రైవరూ, *** అనే డ్రైవర్లను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కత్తులూ, వెపన్స్ ఉన్నాయి. వారి వెనక *** ఫాలో అయ్యారని క్లియర్‌గా ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. ఇవన్నీ పేపర్లలో ఉన్నాయి.

12.30 మ. (Number of Members both from the Treasury benches and also the Opposition rose simultaneously and tried to speak)

Mr. Deputy Speaker:- Please resume your seats. It will not go on record. *** మీ పేరు రికార్డులోకి పోదు మీరుకూర్చోండి మెంబర్స్ ముద్ర పర్సనల్‌గా చేసే ఏలిగేషన్స్ రికార్డులోకి పోవు. ఎవరు ఎవరి మీద చేసిన అవిపోవు.

Sri K. Vidyadhara Rao:- Sir, when a specific allegation has to be made aginst a Member, a notice has to be given through you. I do agree with you. But, when something is reported in the newspapers and when that has been quoted, that is not a specific allegation made by a Member. He is just repeating what is reported in the newspapers. When the Member has failed to take legal action against him or contradict that statement and when the same matter that is reported in the paper is reproduced, it is not a specific allegation. Let not the Chair grab the right of the Member to reproduce or restate what has been reported. I hope the Chair

---

*** Expunged as ordered by the Chair.

will not remove all these matters from the record. I request the Hon. Deputy Speaker to reverify the records and Rules of the Assembly and then give his ruling.

Mr. Deputy Speaker:- According to Rule 280, a member while speaking shall not refer to any matter of fact on which a judicial decision is pending or make personal charge against a member.

(Repeated interruptions from both sides)

Sri K. Vidyadhara Rao:- I want a ruling on my point of order.

Mr. Deputy Speaker:- A member shall not make a personal charge against a member; use offensive expression about the conduct of proceedings of the Parliament or any State Legislature. You cannot attribute anything to any member either directly or indirectly without giving notice. If you want to make any allegation, you have to give notice and that member will have the right to reply.

Sri K. Vidyadhara Rao:- I do agree that before making an allegation directly or indirectly the Chair has to be informed. But, the member has every right to quote what is reported in the press when the concerned member has not negatived or given a rejoinder or proceeded against the paper for defamation or taken objection to what is reported in the press and when a Member refers here to what is reported in the Press, I think that is not a specific allegation or an indirect allegation. Please see the Rules. Which Rule.....

Mr. Deputy Speaker:- Please refer to rule 280 clause (2).

Sri K. Vidyadhara Rao:- It says that a member while speaking shall not make a personal charge against a member. It is not a personal charge.

Mr. Deputy Speaker:- Then, what for he is speaking What for he is quoting taking the name of the member? Is he attributing anything to the member or is he attempting to prove the innocence of the member?

Sri K. Vidyadhara Rao:- Please give me an opportunity. I would like to seek a clarification. Mr. Chandrababu Naidu is talking about a matter that is reported in the press. He is not making any direct allegation. Rule 280 says that a member shall not make a personal charge against a Member. He is not making any charge. He has not said that *** is involved. He said that it is reported in the press that *** is involved. *** has a right to contradict that news item. He has neither negatived nor filed a defamation case against them.

Mr. Deputy Speaker:- Ultimately, what is your motive? Is it to attribute something or to say he is a gentleman and he is innocent? to attribute something is not permitted here.

Sri K. Vidyadhara Rao:- When the Member has sufficient time and opportunity to prove his innocence or to attack the newspaper, he has kept quiet.

Mr. Deputy Speaker:- We are not concerned with the newspapers.

Sri K. Vidyadhara Rao:- Just because there is the Speaker and Rule 280, he cannot take shelter. When it is reported in the press, he has kept quiet all the time. Does it not mean that he is involved in it. In order to prove that he is not concerned, did he give a rejoinder? Did he take recourse to the legal action?

Mr. Deputy Speaker:- You are willing to wound but afriad to strike. మీరు చెప్పేది ఎలా ఉంది అంటే Willing

*** Expunged as ordered by the Chair.

to wound but afraid to strike. That does not do here. మళ్ళీ నోటీసు ఇవ్వవలసిన అవసరం లేదు అంటారు.

శ్రీ కె. విద్యాధరరావు:- స్పీకర్ సర్, మీరు ఒక మాట అన్నారు. మెంబరు మీద ఏలిగేషన్ చేసి అయన డిఫెండు చేసుకోడానికి అవకాశం ఇవ్వకుండా ఏమి న్యాయం అని తమరు రూలింగులో ఇచ్చారు. తప్పకుండా అ అవకాశం ఇవ్వాలని పట్టుపట్టే మనుషులలో మేము ఒకరము.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- దానికి ప్రొసీజరు ఉందండి. నోటీసు ఇవ్వాలండి ముందు.

శ్రీ కె. విద్యాధరరావు.- నాకు తెలుసు, నాకు తెలియదు అనడం లేదు. This matter has been reported in the press. The Member cannot take shelter under any Act or Rule or the Constitution.

Mr. Deputy Speaker:- We are not concerned with the press reports here.

Sri K. Vidyadhara Rao:- Let me complete. Then you can give your finding.

Mr. Deputy Speaker:- You have repeated it twice.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- If they continuously interruption it is not justified. అధ్యక్ష, పత్రికలలో వచ్చిన తరువాత సభ్యులకు తగినంత అవకాశం ఉంది. కొన్ని నెలలు తరబడి, ప్రెస్‌లో ఈ సభలో ఎవరిమీద అయితే ఆరోపణ వచ్చిందో దానిని నెగెటివ్ చేస్తూ రిజాయిండరు ఇంతవరకు ఇవ్వలేదు ప్రెస్‌లో.

(ఇంటరప్షన్స్)

అధ్యక్ష, సభ్యులకు అవకాశం ఉందా లేదా అన్న ప్రశ్న మీరు ఇక్కడ ఉత్పన్నం చేశారు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– నోటీసు అండి. మీరు నోటీసు ఇవ్వాలి.

శ్రీ కె. విద్యాధరరావు:– అయ్యా, రూలు చూడండి. According to Rule 280, no specific allegation should be made and if it has to be made, notice has to be given. Mr. Chandrababu Naidu is not making any specific allegation.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– మీరు లేనిది చెబుతూ ఉంటే చూస్తూ ఊరుకోవాలా? Rule 280(2) is about making a personal charge against a Member.

12.40-మ. Sri K. Vidyadhara Rao:- Rule 280 is about making a personal charge against a Member. He has not made any personal charge. Mr. Chandra Babu Naidu has not said that *** is involved. What he has said is that when it is clearly reported in the press that *** is involved, he has kept quiet. He has the option to contradict it or go to the court. He has conveniently forgotten it. Mr. Chandrababu Naidu is saying what is reorted in the press. He is not saying anything new. If he has said something new, it is different.

Sri D.K. Samarasimha Reddy (Gadwal):- For the smooth conduct of proceedings, I invite the kind attention of all the Members through you to Rule 280 and Rule 281 of the Rules of Procedure and Conduct of Business in the House. I invite your attention to the subsequent provisions of Rule 280 as the earlier provisions have already been read by my friend. Clause (vii) says 'utter unreasonable, seditious or defamatory words'. Then, you may kindly refer to Rule 281. No allegation of a defamatory or incriminatory nature shall be made by a member against any person unless the member has given intimation to the Speaker and also the Minister concerned; Provided that the speaker may at any time prohibit any member from making such allegation if he is of the opinion that such allegation is derogatory to the dignity of the House or that no public interest is served by making such

*** Expunged as ordered by the Chair.

allegation. I lay stress on the proviso. If you read the proviso in conjunction with Rule 280, we have to come to a definite conclusion that naming the member, *** in a defamatory character or derogatory character affecting the dignity of the House should not be permitted on the floor of the House. Let the Hon. members conduct themselves in accordance with the provisions of Rules.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, మనం ఈ శాసనసభలో మాట్లాడుకోడానికి, నడుచుకోడానికి కొన్ని రూల్స్ తయారు చేశాము. గౌరవ శాసనసభ్యులు విద్యాధరరావుగారు పత్రికలలో స్టేట్‌మెంట్ వచ్చి కాంట్రడిక్టరీ చేయలేదు కాబట్టి సభ రన్‌చేసింది తప్పులేదని చెప్పారు. గమనించవలసిన విషయం ఏమిటంటే ఒక స్టేట్‌మెంట్ పత్రికలలో వస్తుంది. నేను శ్రీకాకుళంలో ఉంటాను. నేను చదవకపోవచ్చు. ఈ రోజు ఇక్కడ జరుగుతున్న సభ రూల్స్‌కు పరిమితం కాబట్టి కంప్లీట్ డిఫమేటరీ ఆవుతుంది. 281 రూల్ ప్రకారం నోటీస్ యివ్వాలని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఒకరికి జరిగితే, ఇంకొకరోజు ఇంకొకరికి జరుగవచ్చు. కాబట్టి సభ్యుల తాలూకు హక్కులు ప్రొటెక్ట్ చేయాలని మీదృష్టికి తెస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పినదానితో భేదాభిప్రాయం లేదు. ప్రొవిజన్ ఉంది. దానిని మనం కాపాడాలి. సభలో మాట్లాడిన దాని మీద పత్రికలలో వచ్చిన విషయాన్ని కోట్ చేయడం ఎప్పుడు నిషేధింపబడ లేదు. ఫలానా విషయంలో, ఫలానారోజు భేదాభిప్రాయం వచ్చింది అని చెప్పడానికి సంపూర్ణమైన అధికారం సభలో ఉంది. రూల్ అడ్డు రాదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. Just he is quoting what has come in the paper.

Sri K. Vidyadhar Rao:- There are many precedents in this House.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- పేపర్‌లో వచ్చిన ఆరోపణలు కోట్ చేయడానికి 281లో ప్రొహిబిషన్ లేదు. ఈ పరిస్థితిలో 281 ప్రకారం నోటీస్ యిచ్చి, మీ అమోదం తీసుకొంటే సభ్యునిమీద కానీ, ఒక పర్సన్‌మీద కానీ,

*** Expunged as ordered by the Chair.

ఇంకో మెంబర్ మీద కానీ ఎటువంటి ఆరోపణ చేయాలన్నా నోటీసుయిచ్చి ప్రయర్ పర్మిషన్ తీసుకోవాలి. It is 'any person', not only the member of this House. అందువలన పేపర్‌లో వచ్చింది *** డిన్నై చేయలేదు కాబట్టి 281 ప్రకారం ప్రొటెక్ట్ యివ్వడం లేదు. అందువలన దయచేసి ఏడ్నైనా పాలసీమీద ఎటాక్ చేయడంలో, మెంబర్‌మీద ఎటాక్ చేయడంలో నేను. *** దొరికామా అని అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్ష, రూల్స్‌కు సంబంధించి చెప్పకలిగినంత పండితుణ్ణి కాదు. కానీ, 281 లో ఉన్నదానిని మీరు చదవి చెప్పారు. ఈ పేపర్‌లో వచ్చిన వార్తలను కోట్ చెయడం తప్ప అనేమాట ఎక్కడా రాలేదు. ప్రత్యేకించి ఆయనమీద నేరారోపణ చేయబోవడం లేదు. గతంలో ఒక సాంప్రదాయం ఉంది. ఎవర్నైనా ఈ సభలో మాట్లాడుతున్నప్పుడు ఇంటరప్ట్ చేయవద్దని; నేను రెండువైపులనుండి మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన టూ సెడ్స్ అంటున్నారు కామెంట్ చెయవద్దు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– రెండవ విషయం ఏమిటంటే, మీరు కూడా సభలో మాట్లాడదలచుకుంటే చెప్పిన తరువాత రూలింగ్ యివ్వండి. మేము చెప్పినది విని తరువాత రూలింగ్ యివ్వండి. అభ్యంతరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– రామారావుగారి మీద, చంద్రబాబు నాయుడు గారిమీద, వారు హౌస్‌లో లేకపోయినప్పటికి, 'డక్కన్ క్రానికల్స్', ఆంధ్ర భూమిలో వారిపై రాయించి ఈ హౌస్‌లో ఎలిగేషన్స్ చేయించిన సందర్భాలు లేవా, అని అడుగుతున్నాను. 281 అనిచెప్పినా కూడా ప్రెస్‌లో వచ్చింది కోట్ చేస్తామని చెప్పి ఈ హౌస్‌లో రైజ్ చేయడం జరిగింది. ఈనాడు కేవలం నాలుగు మాసాల అనంతరం మెంబర్‌కు అవకాశం ఉన్నప్పటికీ కూడా వినకుండా రూలింగ్ యిచ్చి ఈ చర్చ జరిగినప్పుడు ఈ సభ ఏమిచేస్తుంది అని అడుగుతున్నాను. When there is a clear cut precedent

*** Expunged as ordered by the Chair.

in this House, that Precedent cannot be denied to the Members of this House. మీరు ఆ స్థానంలో కూర్చొని ఈ హౌస్‌యొక్క హుందాను కాపాడవలసిన బాధ్యత ఉంది. దయచేసి న్యాయమైన రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను. ప్రజలు గ్రహిస్తున్నారు. వారే సరైన నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– చంద్రబాబునాయుడు గారి మీద ఎలిగేషన్స్ వచ్చినప్పుడు దానినే డిస్కస్ చేయడానికి నోటీస్ యిచ్చాము. స్పీకర్‌గారితో పర్మిషన్ తీసుకొని మాట్లాడాము. లేకుండా ఎలా మాట్లాడ తాము. ఎందుకంటే, రెఫర్ చేసింది నేనే కాబట్టి నాకు బాగా గుర్తు. The Hon'ble Speaker at that time asked whether we had given the notice. When I have replied in the affirmative and only after he is convinced that notice is there, then alone he has allowed discussion. న్యూస్ పేపర్‌లో వచ్చిన ఆయిటమ్‌లో న్యూస్ ఆయిటమ్ చెప్పదలచుకొంటే తప్ప .... it should not be utilised for the purpose of levelling defamatory allegations or any libel against a particular person. i remember that it is there in the Practice and Procedure of Parliament by Kaul and Shakder. I cannot quote it right now by way of page, but it is there. The book must be there with you. Kindly refer to it. Let them refer to the news paper item just as a news item, but not for the prupose of levelling allegations against a particular person for which a notice is required.

(Interruptions)

Mr. Deputy Speaker:– Let us conclude this here. Our time is being consumed by this controversy. The main issue is there and we are not able to do justice to the main issue. I have heard sufficiently. Now I would like to give my ruling. A combined reading of Rules 280 and 281 and also the passage in Kaul and Shakder, no allegation of defamatory or incriminatory nature can be made by a member against any person unless the member has given previous intimation to the Speaker and taken his permission and has also informed the Minister concerned so that the Minister could make an investigation

into the matter for the purpose of reply. Nevertheless, the Speaker may, at any time, prohibit any member from making any allegation if he is of the opinion that such an allegation is derogatory to the dignity of the House or that it does not serve any public interest. Let have a combined reading and understanding of these matters. We know the situation in the Twin Cities. It had, unfortunately taken a grave turn and now, fortunately, the situation is calm. The calm situation and atmosphere cannot be disturbed by our discussion here. We must add something to develop harmony. We must add something to give solace to the families and help the
12·50 families who have suffered. Therefore, we have to
మ· keep all these things in view. moreover, there is a judicial enquiry already pending. Now, taking all these facts into consideration, I am of the opinion that allegations against members either through the Newspapers or oral cannot be made. They are not conducive to the atmosphere in the House and not useful for our discussions and I request all the Members who participate in this discussion to avoid that aspect. The Members need not refer to each other and they may refer to the facts only and give their suggestions so as to do some justice to the public in the twin Cities in particular and the State in general. I am, therefore, of the opinion that the reference made to *** is not admissible and I request Mr. Chandrababu Naidu to avoid that and narrate the facts.

శ్రీ కె· విద్యాధరరావు:- మీరు రూలింగు యివ్వండి· :I want the Hon'ble Deputy Speaker to give a ruling whether this House has any precedents that what is reported in the Press cannot be reproduced verbatim in the House.

Mr. Deputy Speaker:- Even to quote the Press reports here will affect the judicial enquiry pending. Therefore, that also I do not allow to be quoted here. If influcences the judicial enquiry. It hampers the Judge in coming to a correct and just decision. Therefore, that also I do not allow.

*** Expunged as ordered by the Chair.

Sri K. Vidyadhara Rao:- Not allowing what is reported in the Press to be read here is curtailing the rights of the members. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వంక మీద జరిగిన అవకతవకలను మీరు కప్పి పుచ్చడానికి వారి రక్షణకు రావడం న్యాయం కాదు.

Mr. Deputy Speaker:- Your remarks are uncharitable. Let us keep the public interest in view. Let us not try to accuse each other and take vengeance against each other.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రెస్ లో వచ్చిన వెర్బాటం రిపోర్టును వారు చదువుతున్నారు. అధికార పక్ష సభ్యులు కూడ చెప్పారు. ప్రెస్‌లో వచ్చిన వెర్బాటం రిపోర్టు చదువ వచ్చు. అట్లా వెర్బాటం చదివితే కాదని అనడానికి ఏ హౌస్‌లో యిలాంటి రూలింగు లేదు ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది సబ్‌జ్యుడీస్ ...

శ్రీ కె. విద్యాధరరావు:- భారతదేశ చరిత్రలో ఏ శాసన సభలో కూడ యీ విధమైనటువంటి రూలింగు లేదు. దయచేసి రీకన్సిడరు చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- The question of reconsideration does not arise. Because it is sub judice and if this House allows to quote the Newspapers regarding facts or narrations or culprits or persons involved that will affect the judicial enquiry. We have now come to the conclusion not to raise these things. This will have an affect on the judicial enquiry. Therefore, I do not allow even the Press reports to be quoted here.

Sri K. Vidyadhara Rao:- If you say that more discussion will affect the judicial enquiry, then, where is the scope of discussion of 304 today, Sir? We have been assured by the previous Chief Minister that the judicial enquiry will be ordered by a sitting Judge. This Chief Minister has conveniently

forgotten that and he has appointed a retired Judge. What is the purpose, Sir? Where is the purpose and where is the sanctity of this judicial enquiry by a retired Judge? తమరు, యీ విధమైనటువంటి కఠినమైనటువంటి వైఖరి అవలంబించడం న్యాయం కాదు. దయచేసి రీకన్సిడరు చేయాలి. Give us the right and allow what has been reported in the Press to be reproduced verbatim.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జ్యుడిషియల్ ఎంక్వయిరి విషయం మీకు తెలియనిది కాదు విద్యాధరరావు గారు. It shall not ordinarily ask about matters pending before any statutory tribunal or statutory authority or any judicial or quasi-judicial functions or any commission or court of enquiry appointed to enquire into or investigate any matter. To refer to matters concerned with the procedure or subject or stage of enquiry is allowed. అంతవరకే. We can refer to procedure, subject and stage of enquiry. It is not likely to prejudice the considerations of the matter before a tribunal or commission or court of enquiry or before court or competent authority. Now, the judicial enquiry is pending.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు ఒకసారి 304 క్రింద యీ విషయము పై చర్చకు అనుమతి యిచ్చారు. ఇంకా జ్యుడిషియల్ ఎంక్వయిరీ ప్రస్తావన దేనికి? The Speaker has got every right to set aside the rules.

Mr. Deputy Speaker:- No. I cannot set aside.

Sri K. Vidyadhara Rao:- These rules can be set aside completely by the Speaker. The Speaker has got the right and authority to dispense with the rules. మీరు, జ్యుడిషియల్ ఎంక్వయిరీ వుందని తెలిసిన తరువాత కూడ 304 క్రింద ఎలా చేశారు.

Mr. Deputy Speaker:- No. No.

Sri K. Vidyadhara Rao:- Sir, You can set aside these rules. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వుందని తెలిసి కూడ మీరు చర్చకు అనుమతిచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనుమతి ఏ మేరకు యివ్వవచ్చునంటే – But, to refer to matters concerned with procedure or subject or stage of enquiry అంతే, అది కూడా It is not likely to prejudice the considerations of the matter pending before a tribunal or commission or court of enquiry or competent authority. ఆ మేరకు మాత్రమే. To that extent only we can discuss. We cannot make allegations against each other to decide who is the culprit. This may affect the judicial enquiry definitely.

Sri K. Vidyadhara Rao:- The Speaker has got every right to dispense with all the rules and give his own ruling. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వుందని తెలిసి కూడా 304 క్రింద చర్చకు అనుమతి యిచ్చారు. తమరు అవకాశం యిచ్చారు. ఆ అవకాశాన్ని వెనక్కు తీసుకోవద్దని కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక సబ్మిషన్. 304 క్రింద మీరు అడ్మిట్ చేసిన దానిలో తప్పు ఏమీ లేదనీ, మనవి చేస్తున్నాను. ఎందుకంటే మనము ఫ్యాక్ట్స్‌లోకి పోవచ్చు. కాని మెరిట్స్‌లోకి పోకూడదు యీ కేసులో, ఎందుకంటే this is pending before the judiciary.జ్యుడిషియల్ ఎంక్వయిరి క్రింద నడుస్తున్నది. అందులో మెరిట్స్ లోకి పోయి, మనం చెప్పిన భాష, లెజిస్లేచర్స్ చెప్పిన భాష,ఆ జ్యుడిషియల్ ఎంక్వయిరీ మీద, దాని ప్రభావం పడకుండా చూడవలసిన బాధ్యత మన మీద వుంది. ఇప్పుడు *** గారిని తీసుకు షెళ్లి యిరకపెడితే జ్యుడిషయల్ ఎంక్వయిరిలో *** మనము ముద్దాయిగా చేసినట్లు వుంటుంది. అది న్యాయం కాదు. మంచిది కాదు అని చెబుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు విద్యాధరరావు గారు, వారు ఎంతో స్నేహితులు నాకు చిన్నప్పటినుండి. అయ్యా, మీరు పోరాడేది హీరోలతో, విలన్స్‌తో పోరాడండి, కమేడియన్స్‌తో, చిన్న చిన్న వారితో ఎందుకు పోరాడుతారు?

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఒక విధంగా ఆలోచిస్తే చాలా డిస్క్రిమినేషన్ కనబడుతున్నది. నా యిస్యూలో యిదే హౌస్‌లో ఆ రోజు పేపర్లలో స్టేటుమెంటు యిప్పించి ఆ స్టేటుమెంటును అందరు చదివారు. దాని మీద డిస్కషను జరిగింది. ఈ రోజు నేను దాని మీద మాట్లాడడం లేదు. పేపర్లలో యీ విధంగా వచ్చిందని కోట్ చేస్తున్నాను. దానికి కూడ అబ్జెక్షను చెబితే ఏమీ చేయలేకపోతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ రోజు జ్యుడిషియల్ ఎంక్వయిరీ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మెరిట్స్ ఆఫ్ ది కేసు మాట్లాడడం లేదు. ఇన్‌ఫ్లూయన్స్ చేయడం లేదు. కొన్ని విషయాలు చూస్తే, జ్యుడిషియల్ ఎంక్వయిరీలో యిన్‌ఫ్లూయన్స్ చేసే విధంగా గవర్నమెంటు పెద్దలు మాట్లాడారు. ఈ రోజు పేపర్సు కూడా వున్నవి, అవి కూడ చూపిస్తాను, ఏది సబ్‌జ్యుడీస్, ఎవరు ఏమి మాట్లాడుతున్నారో మీరు ఆలోచించండి. నేను కోట్ చేసింది – పేపర్లో వచ్చింది యాజ్ యిటీజ్ చదివి చెబుతున్నాను.

Mr. Deputy Speaker:- No. Not advisable.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– పేపర్లో వుండేదే చదువుతున్నాను. I am not levelling allegation against anybody. నేను ఎలిగేషన్సు పెట్టడం లేదు. పేపర్లో వున్నది చదువుతాను.

Sri K. Vidyadhara Rao:- Let it go into the history of the Legislature. You have to give certain ruling.

Mr. Deputy Speaker:- I have already given my ruling.

Sri N. Chandrababu Naidu:- Police arrested one *** driver of who met ***.

Mr. Deputy Speaker:- That does not go into record. I have already given my ruling.

*** Expunged as ordered by the Chair.

Sri N. Chandrababu Naidu:- In the house of Councillor *** is a notorious rowdy from whom ....

Mr. Deputy Speaker:- No. చంద్రబాబునాయుడు గారు, అది రికార్డులోకి పోదు.

Sri N. Chandrababu Naidu:- P. Sudhir Kumar, a leading dissident MLA and son of a former Union Minister, P. Siva Sanker.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- ఎలిగెషన్సు పెడితే తీసివేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు యిక్కడ వుంటారు. మేము అక్కడ వుంటాము, రేపు మళ్ళీ చూద్దాము, యివి అన్ని మళ్ళీ మీరు రిపీట్ చేయవలసి వస్తుంది. దానికి కూడ ప్రిపేర్ కండి. కాదనడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరిని ఎక్కడ పెట్టాలో ప్రజలు అన్ని అలోచించి చేస్తారు. అది అనవసరం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పటికే పెట్టారు, అది కూడ చూస్తారు గదా. ఏ స్పీకరు గారు యివ్వ లేదు. ఒక విధంగా యిది దురదృష్టం అనుకుంటాము. ఇలాంటి రూలింగు రావడం మా దురదృష్టం. *** అనే ఇక డ్రైవరును పోలీసులు పట్టుకున్నారు. *** అనే అతని డ్రైవరు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– మెరిట్స్‌లోకి పోతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వాస్తవాలు చెబుతున్నాను I am not going into the merits. యితనికి ఒక శాసన సభ్యుడితో సంబంధాలు వున్నవని క్లియర్‌గా రావడం జరిగింది. ఇంతవరకు అతని మీద యాక్షను తీసుకోలేదు. పోలీసులు అరెస్టు చేసినా, అతనిని వదలి పెట్టారని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా అంబర్‌పేట నుండి రౌడీలు వెళ్ళి సరూర్ నగర్ చైతన్యపురిలో స్టాబింగ్స్ జరపబోతే అక్కడి పబ్లిక్ పట్టుకొని వారిని పోలీసులకు అప్పజెప్పారు. వారు యిద్దరికి కూడా పి.సి.సి

*** Expunged as ordered by the Chair.

అగ్రస్థానములో వున్న ఒక నాయకుడితో సంబంధాలు వున్నవని పోలీసులు చెప్పారు. ఈ విషయం కూడా మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. అంతే గాకుండా ఒక శాసన సభ్యుడు ఎ.ఐ.సి.సి. ....

(ఇంటరప్షన్స్)

1.00 ఇంకొక శాసనసభ్యుడు ఎ.ఐ.సి.సి కమిటీతో ఓల్డ్ సిటీకి పోతే అక్కడ మ ప్రజలు తిరగబడితే ఎ.ఐ.సి.సి కమిటీ కోపపడి ఆ శాసన సభ్యుడిని తిరిగి పంపించారు. ఆయనకు కూడా ఈ విషయాలతో సంబంధం ఉందని క్లియర్‌గా చెప్పారు. అంతేగాకుండా ఇంకొక సభ్యుడు మొత్తం నాయకత్వం వహించారు. ఆయన ఈనాడు మంత్రిగా ఉన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఇవన్నీ జరిగాయని క్లియర్‌గా చెప్పారు.

(అధికార పార్టీ నుండి అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు).

నేను అయన పేరు చెప్పడం లేదు, మీరెందుకు భయపడతారు. నేను సర్‌క మస్టాన్సెస్ చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– (చంద్రబాబునాయుడు గారిని ఉద్దేశించి) మీరు చెయిర్ మీద తిరగబడతారా ఏమిటీ? నా మీద తిరగబడతారా ఏమిటీ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈవిధంగా చాలామంది ఇన్‌వాల్వు అయినారు. మీరు ఒకసారి పేపర్లలో వచ్చిన రిపోర్టు చూడండి. ఓల్డ్ సిటీలో ఒక పద్ధతి ప్రకారం జరిగాయి, ఒక ప్లాన్ ప్రకారం జరిగాయి. ఇది కమ్యూనల్ వైలెన్సు అయితే ఇక్కడ ఒక వార్ మాదిరిగా వచ్చేది, కొన్ని వెలమంది చనిపోయే వారం. ఆవిధంగా కాకుండా బైటవారు వచ్చి మమ్మలను ఇన్‌డిస్క్రిమినేట్‌గా కనిపించిన వారిని కనిపించినట్లుగా చంపారని చెప్పి ప్రజలు వాపోయారు. ఈ విషయం మీద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. హైదరాబాద్ అంతా తగలబడిపోతే, కొన్ని వందలమంది చనిపోతే, కొన్ని వేలమందికి గాయాలు అయితే ఒక్క కాంగ్రెస్ ఎమ్ఎల్ఎ తిరగలేదు. ఒక్కరు ఆ ప్రాంతాలకు రాలేదు. ఒక్క మంత్రి పోలేదు, పోయే ధైర్యం లేక పోలేదు.

(అధికార పార్టీ నుండి అనేకమంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

ఈనాటి ముఖ్యమంత్రి ఆరోజున ఒక మంత్రి. ఇంత జరిగితే ఆయన కూడా ఓల్డ్ సిటీకి పోలేదంటే ఎంత దురదృష్టకరము ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఆయనకు కూడా బాధ్యత ఉంది, కలెక్టివ్ రెస్పాన్సిబిలిటి. హైదరాబాద్‌లో ఇంత జరుగుతూ ఉంటే ఆయన ఒక ప్రేక్షకుడు మాదిరి చూస్తూ ఉన్నారే తప్ప ఆయన ఆ రోజున పోలేదంటే దీనిలోని అంతరార్థం ఏమిటని అడుగుతున్నాను. దానిలో వీరి ఉద్దేశం ఏమిటని అడుగుతున్నాను. వీరు మాత్రం ఎవరూ పోలేదు కాని ఢిల్లీనుంచి ఎ.ఐ.సి.సి కమిటీ వచ్చింది. ఆంధ్రుల ఆత్మాభిమానం దెబ్బతినే విధంగా మనలను అగౌరవ పరిచారని మీకు నేను తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ నుండి అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

నేను చెప్పడం కాదు, ప్రజలు ఘోషిస్తున్నారు, ప్రజలు ఛీ కొడుతున్నారు, మేమంతా సిగ్గుతో తల వంచుకొంటున్నాము. ఏమిటంటే – కాన్‌స్టిట్యూషనల్‌గా ఎలెక్టు అయిన ముఖ్యమంత్రి ఉన్నాడు. ఈ ఎమ్.ఎల్.ఏలే ఆ ముఖ్యమంత్రిని ఎలెక్టు చేసుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది మీకెందుకండి, మీరు ఇన్సిడెంట్స్ గురించి చెప్పండి.

శ్రీ ఎన్. వంద్రబాబునాయుడు:– నేను వాస్తవాలు చెబుతున్నాను. ఎ.ఐ.సి.సి. కమిటీవారు వచ్చి మంత్రులు లేకుండా, చీఫ్ మినిస్టరు లేకుండా పోలీసు ఆఫీసర్సును పిలిపించి వారికి ఆర్డర్సు ఇచ్చారు.

(అధికార పార్టీ నుండి అనేక మంది గౌరవ సభ్యులు మట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు వాటిలోకిపోకండి. సమస్యకు రాజకీయాలు పరిష్కారం కాదు.

శ్రీ. ఎన్. వంద్రబాబునాయుడు:– నేను ఫ్యాక్టును చెబుతున్నాను.

ఎ.ఐ.సి.సి అబ్జర్వర్సుకు పోలీసు అధికారులను పిలిపించి ఆర్డర్సు ఇవ్వడానికి ఏమి అధికారాలు ఉన్నాయి? అలాగే సివిల్ సప్లయిస్ అధికారులను పిలిపించి ఆర్డర్సు ఇచ్చారు.

(అధికార పార్టీ నుండి అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

నా దగ్గర ఫోటోలతో సహా ఇన్ఫర్మేషను ఉంది, ఎవరికి ఏమి ఆర్డర్సు ఇచ్చారో ఫోటోలతో సహా ఇన్ఫర్మేషను ఉంది, చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవకాశం ఇచ్చారు కదా అని హౌసును ప్రొవోక్ చేయడం ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రొవోక్ చేయడం కాదు, వారు ప్రొవోక్ అవుతున్నారు. వారు గిల్టీ కనుక వారు భయపడుతున్నారు, దానికి నన్ను ఏమి చేయమంటారు? నేను వాస్తవాలు చెబుతున్నాను. ఎ.ఐ.సి.సి అబ్జర్వర్సు వచ్చి లేక్‌వ్యూ గెస్టు హౌసులో కూర్చొని ఉంటే ఆయనను తీసి వేయాలని కోలాహలంగా వీరందరూ అక్కడకు వెళ్ళారు. ఆ రోజున ముఖ్య మంత్రిని అవమానపరచి, ఘోరావ్‌చేసి ఇన్‌సల్టు చేసారని నేను మనవిచేస్తున్నాను. ఆ ముఖ్యమంత్రి విషయం నేను మాట్లాడడం లేదు కాని డెమోక్రటిక్‌గా ఎన్నికయిన ముఖ్యమంత్రిని, కాన్స్టిట్యూషనల్‌గా రైట్ ఉన్న ముఖ్య మంత్రిని ఆ విధంగా చేయడం గురించి అలోచించాలని మనవిచేస్తున్నాను. ఈ విషయం నేను చెప్పడం కాదు, ఆ ముఖ్యమంత్రి ఢిల్లీకి ఫోనుచేసి ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంటును అడిగారు. ***

Mr. Deputy Speaker:- The allegations do not go into records.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు పోనిస్తే పోనీయండి లేకపోతే లేదు.

(అధికార పార్టీ నుండి అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

*** Expunged as ordered by the Chair.

ఈ విధంగా అయితే కష్టం. నేను వాస్తవాలు చెబుతున్నాను మీకు. ఎ.ఐ.సి.సి. కమిటీ గురించి ఫిర్యాదు చేయడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎమ్.ఎల్.ఏలను గురించి చెప్పింది రికార్డులోకి పోదండి.

(అధికార పార్టీ నుండి అనేక మంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను సర్కమస్టాన్సెస్, వాస్తవాలు సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను, వినే ఓపిక లేకపోతే నేను ఏమీ చేయలేను. నేను ఏమీ డీవియేట్ కావడం లేదు, నేను ఫ్యాక్ట్సుఅన్నీ చెబుతున్నాను. ఇవన్నీ వాస్తవాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శ్రీ చంద్రబాబునాయుడు గారు మీరు ఇంకా ఎంత సేపు మాట్లాడతారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు, మీవాళ్లు డిస్టర్బ్ చేస్తున్నారు. నన్ను మాట్లాడనివ్వడం లేదు. అందువల్ల నేను మాట్లాడలేక పోతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మా వాళ్లు ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎమ్.ఎల్.ఏలండి (నవ్వుతూ) మీరు హౌసును ఆర్డరులో ఉంచండి, నేను మాట్లాడతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆ నవ్వు ఏమిటి? ఒక ప్రక్క నవ్వా, ఒక్క ప్రక్క సీరియస్ ఎలిగేషన్సా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీరు నవ్వులాట చేస్తున్నారు. అందరూ సిగ్గుతో తల వంచుకోవాలి. ఇంత సీరియస్ ఇష్యూను ఇంత డీవియేట్ చేసారు. మీరు ఇంత డయల్యూట్ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పటికి మీరు అరడజను సార్లు అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– దానికి మీరే రెస్పాన్సిబుల్, మేము కాదు, మేము ఎందుకు అవుతాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు తగాదా కోసం మాట్లాడుతున్నట్లు ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇవన్నీ వాస్తవాలు, మీరు స్టేట్ మెంటు ఇవ్వలేదు. మీరు హ్యాండ్ చేస్తున్నారు. దీనిమీద మీకు ఇంట్రెస్టు లేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– సారీ ఫర్ ఇంట్రప్షను. అధ్యక్షా, నేను రెండు రోజులకు పూర్వం గ్రామ పంచాయతీలలోని సర్పంచ్‌లకు సంబంధించి ఒక స్టేట్‌మెంటు టేబులుమీద పెడతానని అన్నాను. ఈ రోజున అది టేబులు మీద పెట్టబడింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మధ్యలో ఇదేమిటీ? ఇది డీవియేట్ చేయడం కోసం చేస్తున్నారు. నేను మాట్లాడుతూ ఉండగా ఇంకోక సబ్జెక్టుకు ఎందుకు అవకాశం ఇస్తున్నారు?

Mr. Deputy Speaker:- He is only mentioning the facts.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు అధికారం ఉందని మీ ఇష్ట ప్రకారం దుర్వినియోగం చేసుకోండి. ప్రజలే తీర్పు చెబుతారు. ఇటువంటి ప్రిసిడెంటు ఏమీ లేదు. ఒక సభ్యుడు మాట్లాడుతూ ఉంటే ఒక మంత్రి లేచి వేరే సబ్జెక్టు మాట్లాడతారా? మీరు దేనికైనా ఎవరికైనా పర్మిషను ఇస్తారా? వారికి మీరు ఎందుకు పర్మిషను ఇస్తున్నారు? మమ్మల్ను మంత్రి మాట్లాడనియ్యరు, ఇదేమిటీ?

Mr. Deputy Speaker:- Your allegations are uncharitable and motivated. If you go further, you will have to be named.

Sri N. Chandrababu Naidu:- It is not correct This House has got decency and decorum.

Mr. Deputy Speaker:- A large number of speakers are there. Only five minutes for you. After all, 304 is expected only to be fifteen or twenty minutes.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- డిగ్నిటీ ఉందా? డెకోరమ్ ఉందా? మ. హౌస్‌ను ఆర్డరులో పెట్టి యిచ్చారా? 1-00

Mr. Deputy Speaker:- The Rule 304 matter is expected to be completed .....

(Interruptions)

శ్రీ వి. రామచంద్రారెడ్డి:- టు-అవర్ డిస్కషన్ కాదు. హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్ కాదు. 304 క్రింద యిచ్చినటువంటిది 304 రూలు క్రింద గంటన్నర సేపు ఇంట్రడక్టరీ స్పీచ్ చెబితే ఎట్లాగు? దీని మీద అందరూ మాట్లాడాలి. ఈ విధముగా మాట్లాడితే ఎప్పటికి పూర్తి అవుతుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మధ్యలో డివియేట్ చేస్తే ఎట్లాగు?

శ్రీ వి.రామచంద్రారెడ్డి:- రూల్సు ఫాలో అవ్వండి. కుప్పముగా మాట్లాడండి. చాలామంది సిగ్నేచర్సు ఉన్నారు. కుప్పముగా మాట్లాడండి. అందురూ మాట్లాడాక మీసిష్టరు గారు రిప్లయి యివ్వాలి. ఆల్‌రెడీ 1-00 గంట దాటిపోయింది. మీరు ఒక్కరే గంటల తరబడి మాట్లాడితే ఎట్లాగు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ రేటున గంటలు తరబడి మాట్లాడితే కాదు. ఒక్కరే గంటల కొలది తీసుకుంటే ఎట్లాగు? యిప్పటికే చాలా టైము తీసుకున్నారు. కృష్ణారావు గారు ఇందాకటి నుంచి మీరు ఏదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏమిటండి చెప్పండి కృష్ణారావు గారూ.

డా. యం.వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం):- అందరూ నవ్వుతూ ఉంటే మీరు ఏడ్వమంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏడవవలసిన సమయంలో ఏడవాలి. నవ్వ వలసిన సమయంలో నవ్వాలి. ఏడవవలసిన విషయాలు చెబుతూ ఉంటే-నవ్వుతూ ఉంటే ఎడ్మానిష్ చేశాను.

శ్రీ యన్.• చంద్రబాబునాయుడు:– ఆ రోజున వచ్చిన ఎ.ఐ.సి.సి కమిటీ మీద ఆ నాటి ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి కంప్లెయింటు చేసి ప్రొటెస్ట్ చేసినారు. ఈ విషయం అందరికి తెలిసిన విషయమే. మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఆ రోజున ముఖ్యమంత్రిగారు క్రియరుగా విజయవాడ నుంచి, వేరే ప్రాంతాల నుంచి గుండాలు వచ్చారు. దీని మీద నిరుత్సాహమైన సమాచారం ఉంది. ఎంక్వైరీ చేయించారు. ఆ రోజున పర్సన్స్ గురించి వెరిఫై చేయించారు. విజయవాడ గూండాలు అక్కడ లేరని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. అంతేకాక ఆ రోజున ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి గారు ఈ విషయాలన్నింటి పైన హైకోర్టు సిట్టింగు జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించుతాను అని ఎనౌన్సు చేయించిన విషయం కూడా తమ దృష్టికి తీసుకుని వస్తున్నాను. యిది జరుగుతూ ఉంటే ఓల్డ్ సిటీ పి.సి.సి. కమిటీని పంపించారు. ఆ కమిటీని అక్కడ ప్రజలందరూ నిలదీశారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పి.సి.సి. ఎ.సి.సి. అని అంటారేమిటి? ఢిల్లీ అంటారేమిటండి. క్లియర్‌గా రండి. వాస్తవాలు చెప్పండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– నేను ఎవరి పేరు ఎత్త లేదు. కమిటీ అని చెప్పకూడదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంతసేపూ తగాదాయేనా? మీ లీడర్సును వెనకకు నెట్టి మీరు మాట్లాడానికి ముందుకు వస్తే ఎంతసేపూ తగాదా పడడానికా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– పి.సి.సి. కమిటీ వారు వెళ్ళారు. దీని మీద ఎలిగేషన్స్ చెప్పడం జరిగింది. అంతేకాదు, సంఘటనలు జరిగితే, జరిగిన 40 రోజుల తరువాత ***

Mr. Deputy Speaker:– No. It does not go into records. He is an high dignatory. It is a statement against a high dignatory. I do not allow.

(Interruptions)

*** Expunged as ordered by the Chair.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– యివన్నీ జరిగిన వాస్తవాలు కాదా? యివన్నీ ఫాకుల్స్.

Mr. Deputy Speaker:– No. I do not allow this.

(Interruptions)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:– మీరు ఆ మార్గంలో ఉంటే చెప్పలేను. యివ్వన్నీ ఫాకుల్స్ కావా?

Mr. Deputy Speaker:– You cannot make wild allegations against ordinary persons. Now, against a high dignitory? వేల్డ్ ఏలిగేషన్స్ చేయడానికా? డిఫెండు చేయడానికా?

Sri K. Vidyadhara Rao:– What is derogatory here?

(Interruptions)

ఆయన ఎవరి గురించి చెప్పడం లేదు. వ్యక్తుల పేర్లు ఏమీ చెప్పలేదు.

శ్రీ యం. రఘుమారెడ్డి:– గుమ్మడికాయ దొంగ అంటే ఎందుకు బుజాలెగరేసుకుంటారు? మీరు ఎందుకు బుజాన వేసుకుని వస్తారు?

Sri K. Vidyadhara Rao:– Let me make a submission, Sir.....

Mr. Deputy Speaker:– Please resume your seat.

Sri K. Vidyadhara Rao:– The point here is .....

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అనవసరంగా టైము వేస్ట్ చేస్తున్నారు...

శ్రీ కె. విద్యాధరరావు:– డిగ్నిటరీ ఏమిటో చెప్పండి.

Mr. Deputy Speaker:– There cannot be any wild allegations against the high dignitories .....

Sri K. Vidyadhara Rao:- Who is the high dignitory referred here ....

Mr. Deputy Speaker:- No. I do not allow ....

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడు గారూ మీరు అయిదు నిమిషాలే మాట్లాడండి. మీకు యిష్టము లేకపోతే వదలివేయండి. మీకు ఒకరికే, మీ పార్టీ ఒక్కటికే సంబంధించిన సమస్య కాదు.....

Sri V. Jagapathi Rao:- Sir, point of order....

(Interruptions)

Mr. Deputy Speaker:- Let Mr. Jagapathi Rao speak.

శ్రీ వి. జగపతిరావు:- దాదాపు ఒకటిన్నర గంటల నుంచి మత కలహాల మీద, సంబంధిత విషయాల మైన రక రకాల సందేహాలు, మిన్‌రిప్రజెంటింగు సెన్‌టెన్స్, మిన్ రిపోర్టింగు ఫ్యాక్టుస్ చెప్పడం జరుగుతున్నవి. చాలా ఘోరమైన విషయాలు జరుగుతున్నవి. కొన్ని పేపర్లలో వచ్చినవితీసుకుని అవి సత్యాలని చెప్పడము మంచిది కాదు. చీఫ్ శక్తిధరి గారి రిపోర్టు ఉంది. కమీషనరు గారి రిపోర్టు ఉంది. సెంట్రలు గవర్నమెంటు కమిటీలు యిచ్చిన రిపోర్టులు ఉన్నవి. అవి కాంట్రడిక్టరీగా ఉన్నాయి. ఒన్ సైడు తీసుకుని చెప్పడం మంచిది కాదు. గత ముఖ్యమంత్రిగారు యిచ్చినారు. పేపర్లో వచ్చాయని చెప్పి మత కలహాలు పేరిట శవ రాజకీయాలను రాజకీయ పార్టీల ప్రాబల్యము కొరకు రాజకీయాలను తీసుకుని రావద్దు. యివి ఏమీ ఎన్నికలు కావు. పర్మనెంటు సొల్యూషను గురించి చెప్పండి. శవ రాజకీయాలు ఉపయోగించవద్దు. మనుష్యుల మైన, పార్టీలమైన ఉపయోగించవద్దని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మరొక అయిదు నిమిషాలే మాట్లాడండి. చంద్రబాబునాయుడు గారూ.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- యిదేనా వారు చెప్పే పాయంటు ఆఫ్ ఆర్డరు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ..... అవును పాయంటు ఆఫ్ ఆర్డరే.

శ్రీ కె. విద్యాధరరావు:– * * *

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాకు అనుకూలంఏమిటీ Youare making making uncharitable allegations and reckless allegations. I remove those remarks from the records.

(Interruptions)

మీరు అయిదు నిముషాలు ఎవ్వెల్ చేసుకుంటారా, లేదా, లేకపోతే యింకొక మెంబరుకు చాన్సు యిస్తాను.

Sri M. Raghumareddy:– How you are removing the remarks. You quote the Rule.

(Interruptions)

శ్రీ యన్ యతిరాజారావు:– వారు ఒక నోట్ యిచ్చారు అట్లాగే ఆ విధంగానే సమాధానం వ్రాసి యిస్తే చంద్రబాబునాయుడు గారు చదివేస్తారు. సరిపోతుంది. యిందాకటి నుంచి చూస్తున్నాను. ఏమిటండి ఈ పద్ధతి. ఎక్కడ నుంచి వచ్చిందీ ఈ పద్ధతి. **మీకన్నా ఎక్కువగా** 10 సంవత్సరాల నుంచి నేను సభ్యునిగా ఉన్నాను. 20 సంవత్సరాల నుంచి ఉన్నాను. యిదా పద్ధతి, ఏమిటి యిది. యిది సభా ..... ఏమిటండి,

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, దయచేసి గౌరవనీయులైన సభ్యులు హౌస్‌ను ఆర్డరులోకి తెచ్చి రూలు 304కు కన్‌ఫేన్ కావాలి దయచేసి కుప్పముగా మాట్లాడండి. యితర సభ్యులకు ఈ సబ్జెక్టు మీద మాట్లాడడానికి అవకాశం యివ్వండి. యింతసేపూ అవకాశం యివ్వకూడదు ఎప్పుడూ లేదు. చెరును తెర్‌టెన్ చేసి మాట్లాడడం అనేది మర్యాద కాదు

*** Expunged as ordered by the Chair.

ఏమైనా విషయాలుంటే బి.ఎ.సిలో మాట్లాడండి. అంతేకాని ప్రతి వారు లేచి వెలును తెల్లెన్ చేయడం మంచిది కాదు. మంచి సాంప్రదాయం కాదు. అక్కడ కూర్చుని ప్రిస్క్రైడు చేసి చూడండి. ఎంత స్ట్రెయిన్ ఉంటుందో, ఎంత ప్రెషర్ ఉంటుందో, ఎంత స్ట్రెస్ ఉంటుందో తెలుస్తుంది. శాంతి భద్రతలు గురించి డిస్కస్ చేయవలసింది పోయి కయ్యానికి కాలు దువ్వినట్లుగా మాట్లాడితే ఎట్లాగు? రెండు గంటల చర్చ ఏమీ కాదు. రూలు 304 మీద మాట్లాడాలి. చాలామంది సిగ్నేటరున్ ఉన్నారు. నలుగురు ఒకేసారి బయట మాట్లాడవచ్చును కాని అసెంబ్లీలో పోట్లాడకూడదు. బయట జరుగుతుంది. అది కోరన్ అంటారు. శక్తివంతుడు అయినంత మాత్రాన తనను డిఫెండు చేసుకోవడం మంచిది కాదు. యింకా చాలా లీస్టెడ్ ఎజెండా ఉంది. కయ్యాలకు దారి తీసే పద్ధతిలోను, వెల్లను తెల్లెన్ చేసే పద్ధతిలో మాట్లాడ కూడదు. చక్కటి ఎట్‌మాస్‌ఫియరులో మాట్లాడండి. పీస్‌ఫుల్ ఎట్‌మాస్‌ఫియరు తీసుకునిరండి.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:– మీ వెలపు సభ్యులే ....

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– ప్రజలు చూస్తారు. పత్రికలు వారు మాస్తున్నారు. అవి వ్రాస్తాయి ఎవరు చేస్తున్నది. మర్యాదగా మాట్లాడండి. హోల్‌వోక్ చేయకుండా స్పీచ్ యివ్వండి. తమ పని పూర్తి చేసుకుని మీగతా వారికి టైము యివ్వండి. హవుస్‌లో పీస్‌ఫుల్ ఎట్‌మాస్‌ఫియరు క్రియేట్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రబాబునాయుడు గారూ రెండు నిముషాలే మాట్లాడండి.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:– ముందు అయిదు నిముషాలు అన్నారు. తరువాత రెండు నిముషాలు అన్నారు. తరువాత ఒక నిముషమే అంటారు. అధికారం ఉన్నది కాదా యని యిట్లాగు చెబితే ఎట్లాగు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాకు అధికారం ఉన్నా మీకు అవకాశం యిస్తూన్నాను.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- మేము యం.యల్.ఏ.లము

(ఇంటరప్షన్స్)

ఇవి ప్రజాసమస్యలండీ. నా స్వంత సమస్యలు కావండీ. అవిధంగా బెదిరిస్తే మరి మేము కూడా.. మాకు రైట్ వుంది మాట్లాడేటందుకు. 1.20 మ.

(Interruptions)

Mr. Deputy Speaker:- I withdraw the mike to Mr. Chandrababu Naidu. I request Sri Chandrababu Naidu to resume the seat.

(టి.డి.పి. గౌరవ సభ్యులందరూ లేచి నిలబడ్డారు)

(ఇంటరప్షన్స్)

విద్యాధరరావు గారూ, ఈ విషయంలో తగాదా పెట్టుకోవలెనని వచ్చినట్లు కనబడుతున్నది. ఏదో ఒక విషయంను చర్చించి, సభను స్మూత్‌గా నడిపించే విధానము కనిపించలేదు. అందువల్లనే చంద్రబాబునాయుడు గారిని ముందు పెట్టారు. సభ నడిపే పరిస్థితి కనిపించలేదు. నార్మల్ టైంలో కంటే అనేక రెట్లు టైం ఎక్కువ ఇచ్చాను. ఫరదర్‌గా ఇవ్వడానికి సాధ్యము కాదు. దయచేసి కో ఆపరేట్ చేయండి. మీ ఒక పార్టీనే కాదు. అన్ని పార్టీల మెంబర్స్‌న్నారు. వారికి కూడా అవకాశమివ్వండి.

Mr. Deputy Speaker:- I request Sri N. Sreenivasul Reddy to speak.

('No' 'No' from the T.D.P. Members)

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- You are not in a position to keep the House in order.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు హౌస్‌ను డిస్‌ఆర్డరులో పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అందువల్ల నేనేమి చేస్తాను. You are bent upon

to break the House into disorder. You are deliberately throwing the House into disorder.

(Interruptions)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, వాస్తవాలను బయటకు లాగాలని చంద్రబాబునాయుడు గారు ప్రయత్నిస్తున్నారు. You are not doing justice.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మరల దానికి క్లారిఫికేషన్ అడిగితే వుండదు. ఇంకా చాలా మంది వున్నారు. Please close in 5 minutes.

శ్రీ ఎన్. యతిరాజారావు:- ఇక ఐదు నిముషాలు ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏ.ఐ.సి.సి. కమిటీ వచ్చినప్పుడు, గొలిపుర, అదేవిధంగా ఇంకా కొన్ని ప్రాంతాలలో సుల్తానేషాపా, ఓల్డ్ సిటీ అక్కడ తిరిగారు. అక్కడ తిరిగినప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. ప్రజలందరూ నిలేశారు. వాళ్లను. కొంతమంది ఎం.ఎల్.ఎ.ల పేర్లు చెప్పి, మీరే ఇవన్ని చేశారు, ఇతని మీద చర్య తీసుకొమ్మని డిమాండు చేశారు. అంతేకాదు ప్రజలు శాపనార్థాలు పెట్టారు. "దొంగనాయాండ్లు మీరే చేశారు, ఇపుడు మరల మీరే వచ్చారు" అని తిరగబడి ప్రజలు శాపనార్థాలు పెట్టారు. ఇంతకంటే సీరియస్ ఇష్యూ యింకొకటి వుందాయని అంటున్నాను? ఇవి ప్రజా కోర్టులు కావాయని అడుగుతున్నాను? ప్రజలు అంత ఓపెన్‌గా కొన్నివేల, లక్షల మంది చెప్పినప్పుడు, దానికంటే అధారాలు ఏమికావాలని అడుగుతున్నాను? వాళ్లు నిరసన తెలియజేశారు. వీళ్లే ముద్దాయిలని చెప్పారు ప్రజలు అనాడు. చెప్పులు విసిరేశారు. కారు అద్దాలు పగుల గొట్టారు. వాళ్లపై ఎటాక్ చేశారు. ఆ విధంగా వారు అనాడు నిరసన తెలియ చేశారని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఇన్ని సంఘటనలు జరిగితే, ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. కాంగ్రెసు వాళ్లను ఎవరినీ అరెస్టు చేయలేదు. వేరే పార్టీల వారిని ఎరెస్టు చేయడంలో దాని అంతరార్థం ఏమిటని అడుగుతున్నాను? అంతేకాదు ....

(ఇంటరప్షన్స్)

ఈ ప్రభుత్వము వచ్చి ఒక సంవత్సరం అయితే ఐదుగురు పోలీసు కమీషనర్లను మార్చారు. పోలీసు కమీషనర్ ఓపన్‌గా చెప్పారు. "రాజకీయ నాయకుల యొక్క వత్తిడులవల్ల నేను (కమీషనర్) న్యాయం చేయలేక పోతున్నాను" అని ఓపెన్‌గా అంటే, దీనికంటే సిగ్గుచేటు యింకొకటి వుందా యని అడుగుతున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రి గారు పదే పదే మాట్లాడు తూ సేబుల్ గవర్నమెంటును ఇస్తామని, ఈ కాంగ్రెసుకే ఆ కెపాసిటీ వుందని మాట్లాడారు. ఇలాంటి సేబుల్ గవర్నమెంటునేనా మేరు ఇచ్చేదని అడుగుతు న్నాను? అంతేకాకుండా, ఒక ప్రజాస్వామికంగా ఎన్నికయిన .....

(ఇంటరప్షన్స్)

ప్రజాస్వామికంగా ఎన్నికయిన వారిని అవసరమయితే ముఖ్య మంత్రిని గానీ ప్రజాస్వామికంగా తీసి వేయవచ్చు లేదా మార్చవచ్చు. ఆ అధికారం వారికుంది. కాని మొన్న వందలమందిని పోట్టన పెట్టుకొని, కొన్నివందల మందిని గాయపరచి యింతో ముఖ్యమంత్రిని మార్చుకోవలసిన అవసరం లేదు. ఆ విధంగా మీ పార్టీలో డిసిడెంటు నాయకులు ఆ రోజు చేశారని మీద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఇది సిగ్గుచేటయిన విషయమని మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ రోజు ఈ ముఖ్యమంత్రి గారికి, కాంగ్రెసు పార్టీకి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదని మనవి చేస్తు న్నాను. ఇది చాలా నీచాతినీచమైన కార్యక్రమమని తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యములో ఇలాంటి చర్యలు ప్రజలు క్షమించరు. ఇన్ని జరిగినా ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చి, చీఫ్ సెక్రటరీతో ఎంక్వయిరీ వేయిస్తారట. ఎంత న్యాయమిది. ముఖ్యమంత్రి గారు అధికారంలోకి వచ్చిన తరువాత మొక్కుబడిగా ఒకసారి ఓల్డ్ సిటీకి పోయారేతప్ప, వాళ్ల బాధలు వినలేదు. అయితే, 3-4 రోజులు ఢిల్లీలో కూర్చొని అక్కడ వారి వారి నాయకులతో మంతనాలు జరిపి, పార్టీ వ్యవహారాలు చూసుకొన్నారు. చీఫ్ సెక్రటరీ గారితో ఎంక్వయిరీ చేయిద్దామని ఈ ముఖ్యమంత్రి గారు ఆన్ రికార్డు కమిట్ అయ్యారు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు విజయవాడ నుండి గూండాలు వచ్చారా అంటే ఈ ముఖ్యమంత్రి గారు మాట్లా డుతూ విజయవాడ నుండి ఎవరూ రాలేదని, అవన్ని వాస్తవం కాదని అన్నారు. ***.

*** Expunged as ordered by the Chair.

Mr. Deputy Speaker:- That allegation does not go into records.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము డిమాండు చేసేది సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జి గాని, లేకపోతే హైకోర్టు సిటింగ్ జడ్జి ద్వారా గానీ ఎంక్వయిరీ చేయంచండి. వాస్తవాలు బయటకు వస్తాయి. ఇందులో మీరే ముద్దాయిలు. మీరే చెప్పించి, అమాయకులను బలికొన్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజాస్వామ్య సంప్రదాయం కాదని నేను ఖండిస్తున్నాను. అందువల్లనే నేను డిమాండు చేస్తున్నాను. మీరు ఆలోచన చేసి, ఈ నెపం మీ మీద వుంది. రేపు రాబోయే రోజుల్లో మరల డిసిడెంట్సు ఏర్పడి ఈ కార్యక్రమాన్ని జరుపకుండా, మాడండి. లేక ఇదే పద్ధతి బాగుందని అంటే, ఇంకా కొన్ని వందల ప్రాణాలు తీసుకొని, మిమ్ములను కూడా దింమతారు అధ్యక్షా. అందువల్లనే ఎవరయినాసరే ముద్దాయిలు వారికి శిక్ష పడవలసిన అవసరం వుంది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చేయవలసిన బాధ్యత ప్రతియొక్కరి మీదుంది. హైకోర్టు సిటింగ్ జడ్జిని గాని, సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జిద్వారా గాని న్యాయవిచారణ జరిపించాలని కోరుతున్నాను. అదేవిధంగా న్యాయం చేయాలని కోరుతున్నాను .....

(ఇంటరప్షన్స్)

అదేవిధంగా 300 మంది మొత్తం చనిపోయారు. ఆఫీసర్లకు సంబంధించి, ఐదు మంది కమీషనర్లను మార్చారు. అంతేకాకుండా. వాళ్ల మాటలు వినే అధికారులు ఎక్కువగా వున్నారు. దానివల్లనే ఇవన్ని జరిగాయి. అందువల్ల సమర్ధవంతమైన ఆఫీసర్లను వేసి, హైదరాబాదులో లా అండ్ ఆర్డరును కంట్రోల్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మూడు వందల మందికి పైన చచ్చి పోయారు, రెండువేల మందికి గాయాలు తగిలాయి. కొన్ని కోట్ల రూపాయలు లూటీ అయింది. అయినా కూడ ఇంత వరకు గవర్నమెంటు సంతాప తీర్మానం పెట్టలేదు అంటే చాల బాధగా ఉంది.

అందుకని నేను మీ ద్వారా ఈ సభను కోరేది రెండు నిమిషాల ఎవరైతే వచ్చిపోయారో వాళ్ల మనశ్శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా మీ ద్వారా సభను రిక్వెస్టు చేస్తున్నాను. అది అంతా పద్ధతి ఉంది. ఇవి అన్ని ముఖ్యమంత్రిగారే చేయించారు అని అపోహ ఉంది. ముఖ్యమంత్రిగారిని న్యాయ విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:– అధ్యక్షా, మరి ప్రభుత్వం పక్షం వారు కోపము తగ్గించుకుని మాటలతో ఎటాక్ చేయాలి గాని ––

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఇది మత సామరస్యాన్ని గురించి చర్చించేప్పుడు ఒకరి మతం మీద ఒకరు పరస్పర ఆరోపణలు ఉద్రిక్తలు పనికి రావు అని మనవి చేస్తున్నాను. ఈ భారత దేశంలో మనం మనుగడ కొరకు ప్రయత్నించ దలచుకుంటే అన్ని మాతాలు సమానం అని చూసుకుని అంతా ఒక రక్తముతో పుట్టాము అని అనుకున్నప్పుడు బ్రతకగలము అని మనవి చేస్తున్నాను. పరస్పర ఆరోపణలు మంచివి కావని మనవి చేస్తున్నాను. ఒకటే మనవి చేస్తున్నాను. ఈనాడు సుబోద్‌ఖాన్ సహాయ్ కూడ చెప్పాడు. ఇందులో కాంగ్రెస్ డిసిటెంట్సుకి సంబంధంలేదు అని. నేను అంటున్నాను. పరస్పర ఆరోపణలు చేయాలి అంటే చేయవచ్చు. ఆ నాడు తెలుగుదేశం డిసిడెంట్సు విజయవాడలో అటువంటి పనులు చేశారు అని ఆరోపిస్తే ఎట్లా ఉంటుంది మీ హృదయాలు. అందుకని అటువంటి పని నేను ఆరోపణ చేయడం లేదు. ఎందుకని అంటే ఒకవేళ జుడీషియల్ ఎంక్వయిరీ మీరు కోరుతే అది సిటింగు జడ్జితో వేస్తారా, మాజీ జడ్జితో వేస్తారా అనేది వేరేవిషయం. నేనుకూడ ఎప్పుడూ సిటింగు జడ్జినే కోరుకునే వాడిని. ఆనాడు కూడ కోరినాను. రామారావు గారి కాలంలో కూడ సిటింగు జడ్జినే వేయమని ఎలుగెత్తి చాటినటువంటి వ్యక్తిని. ఈనాడు కూడా చెబుతున్నాను. మా పార్టి వచ్చి ఉండవచ్చు. ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. భవిష్యత్తులో జుడీషియల్ ఎంక్వయిరీ అంటే ఎప్పుడైనా సిటింగు జడ్జికి ప్రాముఖ్యత ఇవ్వాలి, విధి లేని పరిస్థితిలో గత్యంతరం లేక పోతేనో మాజీ జడ్జిని వేయాలి అని నా అభిప్రాయంగా నేను మనవి చేస్తున్నాను. ఈనాడు అంటున్నాను. ఇప్పుడు జుడీషియల్ ఎంక్వయిరీ జరుగుతూ ఉంటే అందులో కాంగ్రెస్ డిసిడెంట్సు ప్రమేయం ఉంది అని కాంగ్రెస్ వాదుల ప్రమేయం ఉంది అని ఆరోపిస్తే మరి కాంగ్రెస్ వాదులను

తరువాత జుడీషియల్ ఎంక్వయిరీ లో ముద్దాయిలుగా తయారు చేయాలనీ ఉన్నారా? పరస్పర ఆరోపణలు చేసి ఈ విధంగా ఇరికించడం ఇన్వెస్టిగేషన్ను చేయడం జుడిషియల్ ఎంక్వయిరీ లో ప్రమేయం కల్పించుకున్నట్టు అవుతుందని మనవి చేస్తున్నాను. సుహృద్భావంతో, సుహృద్భావన వాతావరణంలో ఆలోచించమని మనవి చేస్తున్నాను. ఇప్పటికే రక్తము ప్రవహించింది, ఓల్డ్ సిటీలో. 400 సంవత్సరాలు అయింది. ఈ ట్విన్‌సిటీస్ పుట్టి. మరి ఈ పరిస్థితిలో కేవలం మనం ఇంకొక మతం మీద ఆ మతం ఈ మతం మీద రెచ్చగొట్టుకుంటే వీడియో కేసెట్లు లేకపోతే ఆడియో కేసెట్లు పెట్టి మరల రెచ్చగొట్టి రక్తాన్ని ప్రవహింప చేస్తే అది న్యాయమేనా అని నేను అడుగుతున్నాను ఉచకోత. ఎవరనేది కాదు. ఎవరు అనేది మనం విచారించ కూడదు. That should be before judicial enquiry. Judiciary will decide who are the culprits. It is not our duty. It is not the duty of the Legislature in a Parliamentary democracy. It is the duty of the Judiciary to take action after finding out the details. We are not the judges here. నేను మనవి చేస్తున్నాను. నేను ఏ పరిస్థితిలో కూడ ఒకటే మనవి చేస్తున్నాను. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగడానికి వీలు లేదు. పీస్ కమిటీలు ఫారమ్ కావాలి. ఎఫెక్టివ్‌గా జరగాలి. ప్రతి వార్డులో కూడ జరగాలి. అన్ని మతాల వారిని అన్ని కులాల వారిని కూడ అందులో ఇన్‌వాల్వ్ చేయాలి, అవి కూడ ఎఫెక్టివ్‌గా జరగాలి. కేవలం నామ మాత్రంగా ఉంటే మాత్రం న్యాయ సమ్మతం కాదు అని నేను మనవి చేస్తున్నాను. ఇక రెండు విషయాలు ప్రస్తావిస్తాను. వలస పోయారు. అన్ని మతాల వారు ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి వలస పోయారు. వారికి రీహేబిలిటేషన్ ఎట్లా? స్టేటు గవర్నమెంటు ఆలోచించి తీరాలి; అని నేను మనవి చేస్తున్నాను. ఊరు వదలి పెట్టి వెళ్లి పోయినాడు. ఆ ఊరిలో ఆస్తి కూడ మా అనుమతి లేనిదే అమ్మడానికి వీలు లేదు అంటే ఎట్లా? వారి గతి ఏమిటి అని అడుగుతున్నాను. వాళ్ల ఆస్తిని నువ్వు కాపాడాలి. వాళ్ల ఆస్తిని ప్రాణాలను, మానాలను నువ్వు కాపాడవలసింది పోయి వాళ్లు తట్ట బుట్ట ఎత్తుకుని ఊరు వదలి, లేక వీధి వదలి ఇంకొక ప్రాంతానికి వెళ్లి పోతూ ఉంటే అయ్యో నీ ఇల్లు కూడ అమ్మడానికి లేదు, నీ ప్రహారీ గోడ కూడ అమ్మడానికి వీలు లేదు తట్ట బుట్ట అమ్మాలి అన్న సెక్రటేరియట్ చుట్టు మా చుట్టూ తిరిగి అనుమతి పొందినాక ఆ ఆస్తి అమ్మితే ఎంత వస్తుందో అది అంతా కూడ సెక్రటేరియట్ చుట్టు

తిరగడానికి ఖర్చు పెట్టుకుని మరి అడుక్కు తినమని మీరు చెబితే న్యాయంగా ఉంటుందా అలోచించమని అత్మ పరిశీలన చేసుకోమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తిరిగి వాళ్ల రిహేబిలిటేషన్ ఎట్లా? వారి ఆస్తిపాస్తులు కాపాడేది ఎట్లా? వారి ఆస్తులకు కనీసం సరి అయిన ధర వచ్చేది ఎట్లా. ప్రభుత్వం కొంటుందా ఆ ఆస్తులను, లేకపోతే గాలికి వదిలేసి కొనుక్కోండి రండి నాయనా అని అనుమతించి వదిలేసి ఊరుకుంటుందా? మరి పది వేల రూపాయల ఆస్తి 10 రూపాయలకే అమ్ముకుని బయటికి వచ్చి ప్రాణాలు దక్కించుకోడానికి ప్రయత్నించ మంటారా అని మనవి చేస్తున్నాను. ఏ పరిస్థితిలో కూడ ఒకరి మీద ఒకరు ఆరోపణలు లేకుండా ఇక్కడ కాడికి స్వస్తి చెప్పండి అని మనవి చేస్తున్నాను. ఈ సభను కేవలం ఉద్రిక్తతలతో రెచ్చెగొట్టే నిలయంగా లేక ఒక మతానికి ఇంకొక మత్రానికి ఇంకా అభిప్రాయ భేదాలు పెంచి రెచ్చగొట్టే ప్రయత్నం చేయవద్దని- ముకుళిత హస్తాలతో అర్థిస్తున్నాను. ఇది న్యాయం కాదు. ఈ దేశంలో మనము బ్రతకాలి అంటే మత సామరస్యం జాతీయ సమైక్యత ఈ రెండు నినాదాలతోనే మనం బ్రతకాలి. లేకుంటే పార్లమెంటరీ డెమోక్రసీ యే కాదు మరి ఈ దేశం మనుగడకే ప్రమాదము వచ్చేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఒకరిని ఒకరు పొడుముకునేదానికి మనస్సు ఎట్లా ఒప్పుతుంది అని నేను అడుగుతున్నాను. పశువులు కూడ ఆ పని చేయవు. రాక్షసుల కాలంలో రాక్షసులు చేసి ఉండవచ్చు. కాని మానవులకు తగనటువంటి పని ఇది. మానవత్వం ఉండే మనిషి ఎవరైనా గాని ఇటువంటి పని చేయడు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి, ఎవరు తప్పు చేసినా పాలకుడు తప్పు చేసినా క్షమారుహుడు కాదు అని మనవి చేస్తున్నాను. తగిన చర్య తీసుకోవాలి ఎవరైనా గాని. ఏకులానికి ఏమాతానికి ఏ పార్టీకి చెందినటువంటి వ్యక్తి అయినా శిక్షించి తీరాలి. జుడీషియల్ ఎంక్వయిరి రిపోర్టు వచ్చిన దాకా ఆగకుండా అంతలోపల వేలెనంత మందిని కష్టోడియన్ బుక్ చేయగలిగినటువంటి స్కామల్స్ నియస్‌గా మీరు ఎక్షన్ తీసుకోకపోతే మళ్లీ ఇటువంటిది రికర అవుతుంది. రిపీట్ అవుతుంది. అది సహించరాని విషయము. అది హైదరాబాదుకే కాదు చుటు ప్రక్కల రంగారెడ్డి జిల్లాకు కూడ పెరిగింది. మసీదులు ధ్వంసం అయ్యాయి. దేవాలయాలు ధ్వంసం అయినాయి. మరి మనస్సు ఎట్లా ఒప్పింది, మసీదులను ధ్వంసం చేయడానికి ఇంకొకరికి ఎట్లా మనస్సు ఒప్పింది, దేవాలయం ధ్వంసం చేయడానికి మరొకరికి ఎట్లా మనస్సు ఒప్పింది. మనది సెక్యులర్ సెటప్. పరమత సహనం ఉండాలి. ఇంకొక దేవుడిని కూడ మేము పూజిస్తాము.

మా ఊరిలో సంగతి నేను చెబుతున్నాను. మా ముస్లిమ్ దర్గాకి మేము పోతాము. హిందూ దేవాలయాలకు ముస్లిములు వస్తారు. అది మత సామరస్యము అంటే. పీర్ల పండుగకు మేము పోతాము. గోకులాష్టమికి వారు వస్తారు. అది మ్యూచువల్ అండ్ రెసిప్రోకల్. ఒకరికి ఒకరం కలసి వుంటేనే బ్రతకగలము. అదే వాతావరణం ఈ జంట నగరాలలో సృష్టించాలి. 400 సంవత్సరాల చరిత్ర కలిగిన భాగ్యనగరంలో మత సామరస్యం వుంటేనే రాష్ట్రం అంతటా అదే వాతావరణం వుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. మరీ ఘోరంగా మసీదులను, దేవాలయాలను పడగొట్టారు. వీటినన్నిటిని నిలుపు కోవాలి. మళ్లీ మసీదులు, దేవాలయాలు వగ్గైరా యథాస్థానానికి వచ్చే విధంగా యుద్ధ ప్రాతిపదిక మీద ఒక 15 రోజులు, నెల లోపల పునర్నిర్మాణం చేసి ఈ సభలోని అందరి సభ్యులను తీసుకవెళ్లి చూపించాలి. అది ప్రభుత్వ బాధ్యత అని మనవిచేస్తున్నాను. ప్రజల ఆస్తులు, మానాలు, ప్రాణాలు, కాపాడవలసిన బాధ్యత, భారం ఈ ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, గం. 1–30 అయిపోయింది. మరల సాయంత్రము గం. 4–00లకు - సమావేశమయి బిజినెస్ మూసుకుందాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కంటిన్యూ చేద్దాము. ఇది ఒక్కటి పూర్తి చేసి అడ్జర్న్ చేద్దాము. దయచేసి కో ఆపరేట్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అయితే ఎంత సమయం వరకు కూర్చుందాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంకొక గంటలో పూర్తి చేయలేమా.

శ్రీ పి. నాగేశ్వరరావు:– చేయలేము. సమాధానం కావాలి. తరువాత క్లారిఫికేషన్స్ కావాలి. దీనికి న్యాయం జరగాలి. ఎవరి ఇష్టం వచ్చినట్లు కాదు గదా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సబ్జక్ట్‌కు న్యాయం జరగాలని రెండు గంటలు డిస్కషన్ పెడదామని అనేక సార్లు సజెస్ట్ చేస్తే దానికి వెల్డ్‌గా రియాక్ట్ అయి 304 క్రింద పెట్టమన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మధ్యలో రెండు గంటల పాటు వాద, ప్రతి వాదాలు విన్నాము. మాకు చాలా స్పష్టమైన అభిప్రాయాలు వున్నాయి. ఎవరికి ఏమి బాధ కలిగినా మేము చెప్పవలసినది వున్నాయి. దానికి న్యాయం జరగాలి. ఎలిగేషన్స్ కౌంటర్ కావు. ఆంధ్ర ప్రదేశ్ మండిపోతున్నది. మనం అంతా చూస్తూ అందులో ఏదో ఏరుకోడానికి ప్రయత్నం చేసే వాళ్లం కాదు. ఇవన్నీ ఫర్‌దర్‌గా రాకుండా చూడాలి. ఆంధ్ర దేశాన్ని కాపాడాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.–శాసనసభ వ్యవహారాల మంత్రిగారు ఇప్పుడు ఒక గంట కూర్చొని దీనిని పూర్తి చేద్దామా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి.– రేపటి బిజినెస్ బడ్జెట్ మీద డిస్‌కషన్ కమెన్స్ అవుతుంది. చిన్న బిల్స్ వున్నాయి. అవసరం అనుకుంటే సాయంత్రం కూర్చుని బిల్స్ చేసుకోవచ్చు. ఇప్పుడు 304ను వదలిపెట్టడం సమంజసం కాదు. అందరిని మాట్లాడమనండి. మంత్రిగారు సమాధానం ఇస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మేము ఆపు చేయమని చెప్పడం లేదు. ఈ రోజు పూర్తి చేయాలని నాగేశ్వరరావుగారు చెప్పారు. మా అందరి అభిప్రాయం కూడా అదే. న్యాయం జరగాలి. అందుకని లంచ్ అయిన తరువాత కూర్చుందాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఉపన్యాసాలు అందరు ఇస్తారు. లంచ్ చేసి మరల రావాలంటే కష్టం. కంటిన్యూ చేద్దాము. ఈ ఒక్క ఐటమ్ పూర్తి చేయమని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– చేయలేము. సబ్‌జెక్ట్‌కు న్యాయం జరగదు. ఎందుకంటే మంత్రిగారి సమాధానం వుంటుంది. తరువాత వివరణ వుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాసాగరరావు గారు ఇంకొక గంటో, గంటన్నరో కూర్చుని చేయలేమా?

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– గం. 4–00లకు కూర్చుందాము.

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వనీయండి. తరువాత డిబేట్ పెట్టుకుందాము .....

Sri P. Nageswara Rao:- We will not continue it. What is this?

(Interruptions)

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అదేమి మాట. రామచంద్రారెడ్డి గారి లాంటి విజ్ఞత కలిగిన వాళ్ళు బండిని ముందర పెట్టి వెనక ఎద్దులను కట్టడం ఎందుకు.

(అంతరాయం)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఒక గంట అసెంబ్లీ వర్క్ డిస్టర్బ్ అయితే వారు ఏమీ అనలేదు. అనవసరంగా ఉద్రేకాలు తెచ్చుకొని చేతులు చూపించి ఇలా మాట్లాడడం మర్యాద కాదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అలా ఏమీ లేదు. మిమ్ములను ఓపిక పట్టమని రిక్వస్ట్ చేస్తున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:– సాయంత్రం అయితే సభ్యులలో కూడా వేడి తగ్గుతుంది. గం. 4–00లకు కూర్చుందాము.

Sri P. Ramachandra Reddy:- If you think cooly there can be a way out, otherwise matters under 304 will go to the list tomorrow. వారు ప్రతి దానికి బెదిరించి నాకు నోరు లేదనుకుంటే మంచిది కాదు. అగ్రి అయితే కావచ్చు లేకపోతే లేదు. దీనితోబాటు ఇతర బిజినెస్ కూడా మిగిలిపోయింది. క్యారీ చేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరే డిస్క్రిషన్ ఉపయోగించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇప్పుడు సాయంత్రి గం. 4–00లకు కూర్చుని ఇది పూర్తి చేసి బిల్స్ కూడా పూర్తి చేద్దాము. ఒక బిజినెస్ అన్నా అయిపోయినట్లు వుంటుంది. మిగిలిపోయిన 304 రూల్ 74 రేపు తీసుకుందాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సరేనండి.

Mr. Deputy Speaker:– The House now stands adjourned till 4 P.M. to-day.

(The House then adjourned at 1-46 P.M. till 4-00 P.M.)

(సభ తిరిగి సాయంత్రం 4-04 గంటలకు సమావేశమైనది)

ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకు వచ్చిన విషయము: రాష్ట్రములో మతపరమైన హింసాకాండను గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఆంధ్ర దేశాన్ని కలచి వేసినటువంటి మతమారణకాండ మన రాజధాని నగరములో అక్టోబరు, నవంబరు మాసాలలో జరిగిన సంగతి మీకు తెలుసు. దాని మీద ప్రభుత్వానికి ఎటు వంటి అభిప్రాయం ఉన్నదనే విషయం మాకు సర్కులేట్ చేసిన నోట్ ద్వారా అర్థమవుతోంది. అంతా బాగానే చేశాము, లా అండ్ ఆర్డర్ బాగా కంట్రోల్ చేశాము, కాంపెన్సేషన్ ఇచ్చాము, పరిస్థితులు అన్నీ చక్కపడ్డట్లు ఈ నోట్ ద్వారా మాకు తెలియజేసారు. కాకపోతే రిట్నైర్డ్ జడ్జిని వకాయనను వేసి న్యాయవిచారణకు కూడా ఆదేశించారు. పోద్దున్న ఈ సభ ఎడ్జరన్ అయ్యే దానికి ముందు లెజిస్లేటివ్ ఎఫెయిర్స్ మంత్రిగారు మేము సమాధానం చెప్పేస్తాము మీరు వివరణలు అడగండన్న పద్ధతే వారి యొక్క వైఖరి ఈ రాష్ట్రములో జరిగినటువంటి నష్టాలు, కష్టాలు మతమారణకాండ ద్వారా దాని యొక్క లోతుపాతులు అర్థం చేసుకోవడములో, భవిష్యత్తులో ఇవి పునరావృతం కావడానికి వీలులేకుండా మనము తీసుకోవలసిన చర్యలు, వాటిల్లో విఫలమవుతారనే అభిప్రాయం, నాకు ఆవేదన కలిగే మీ ద్వారా సాయంత్రము అయినా ఫరవాలేదు, చర్చ సమగ్రంగా జరగాలి అభిప్రాయాలు పరస్పర మార్పిడి జరగాలి, ఆంధ్రదేశ ప్రజలకు అర్థం కావాలి, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా, వీలులేకుండా రాష్ట్ర శాసనసభ ఒక స్పష్టమైన అవగాహనకు రాగలిగింది. ఈ పేర్పడిన గాయాలు – ఉండ్స్ ఏవయితే ఉన్నాయో వాటిని హీల్ చేయడం కోసం సరయిన ప్రయత్నం చేశారనే అభిప్రాయం రావాలనే అందరికి అవకాశం ఇవ్వండి మాట్లాడడానికి ఆ

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

. తరువాతనే సమాధానం చెపితే మంచిగా ఉంటుందని నేను మీ ద్వారా కోరాను. మొదటి విషయం సరే, మన రాష్ట్రములోనే జరగలేదు ఇవి చాలా రాష్ట్రాలలో జరిగాయి, చాలా ప్రాంతాలలో జరిగాయి మరి అందరికి తెలుసు. దురదృష్టవశాత్తు భారత దేశములో ఏదైతే రాజ్యాంగాన్ని రచించేటప్పుడు మతాతీత లౌకిక రాజ్యాంగము అని అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగములో పొందుపరిచారో దానికి భిన్నముగా రాజకీయాల కోసం మతాన్ని వాడుకోవడం ఓట్ల కోసం రాజకీయ పార్టీలు తపన చెందే పరిస్థితి రావడం వల్ల ఈ వేళ ఈ పరిస్థితి భారత దేశములో ముందుగా, మనకు అంధ్ర దేశములో అయితే వెట్టి చాకిరీ రద్దు కావాలని నిజాం రాచరిక వ్యవస్థఅంతం కావాలని చాలా ఉద్యమాలు చేశారు భుజం-భుజం కలిపి అనేక మతాలకు, కులాలకు సంబంధించిన వారు సామాజిక న్యాయం కోసం పోరాటాలు. ఆంధ్ర దేశంలోనే రాజధాని నగరములో ఇటువంటి కక్షలు కార్పణ్యాలు ఏర్పడడం పసిపిల్లలని కూడా చూడకుండా నిర్థాక్షిణ్యంగా చంపడం, గర్భిణి స్త్రీలను చంపడం, 80 ఏళ్ళు ఉండి కాటికి కాళ్ళు చాచిన ముసలాళ్ల మీద దౌర్జన్యాలు చేయడం ఇవన్నీ పైశాచిక కృత్యాలుగా జరిగిపోయాయి. అందుకని ఈ జరిగిన తీరు కాని వీటిని ఎవరు సమర్థించినా లేకపోతే వాటిని రాజకీయాలకు ముడిపెట్టి ఏదో స్వార్థం కోసం. ప్రచారం చేసుకోడానికి ప్రయత్నం చేసిన భవిష్యత్తు తరములో ప్రజలు మనల్ని క్షమించరనే దానిని దృష్టిలో పెట్టుకొని ఈ అంశాలను పరిశీలించవలసిన అవసరం ఉంది. దురదృష్టవశాత్తు భారత దేశములో, నేను ఇందాక చెప్పినట్లు, ఓట్ల కోసం మతముతో రాజీ పడడం అనేది తరతమ భేదాలలో అన్ని పార్టీలు చూసిన తరువాత ముఖ్యంగా పాలక పార్టీ కూడా తన బాధ్యతలు విస్మరించజాలదు. పంజాబులో కాని, కాశ్మీరులో కాని, లేకపోతే ఇతర ప్రాంతాలలో కాని జరిగినటువంటి ఘటనలు ఆఖరుకు తమిళనాడులో కాని – ఓట్ల రాజకీయాల కోసం ఇటువంటి వారితో రాజీ చేయడం, తరువాత ఈ శక్తులు పెరిగి సంపాదించి మనం ఎందుకు పెత్తనం చేయకూడదు అనే అభిప్రాయం మత శక్తులకు ఏర్పడిన తరువాత ఇటువంటి విషాదకరమైన పరిణామాలు మనకు వస్తూ వున్నాయి అధ్యక్ష. ఏదిఏమైనప్పటికీ, మనరాష్ట్రంలో, ఇందాకా శ్రీ సంద్రబాబునాయుడు గారు చెప్పినట్లు చాలా ఘోరకలి జరిగిపోయింది. ముఖ్యంగా హైదరాబాదు నగరంలో ఘోరకలి జరిగిపోయింది. అదే విధంగా

మట్టుపక్కల జిల్లాలలో, రంగారెడ్డి జిల్లాలో, మహాబూబ్‌నగర్ జిల్లాలో, కడప జిల్లాలో కూడా జరిగింది. ఈయొక్క మత విద్వేషాలకు తావు యిచ్చేటటువంటి అవకాశం కల్పించబడింది దురదృష్టవశాత్తూ; కనీవినీ ఎరుగనటువంటి రీతిలో సుమారు రెండు నెలల కాలం కర్ఫ్యూ పెట్టారు, బహుశా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం యిటువంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదు. సుమారు రెండు నెలలకాలం కూలీ నాలీ చేసుకోవడానికి వీలు లేకుండా. కార్మికులు పనికిపోవడానికి వీలు లేకుండా, ఉద్యోగస్థులు ఆఫీసులకు సక్రమంగా వెళ్లడానికి వీలులేకుండా, ఉత్పత్తి స్తంభించి పోయి జన జీవన పరిస్థితులు స్తంభించిపోయి, పేద ప్రజలకు, కష్టజీవులకు చాలా యిబ్బందికరమైన పరిస్థితులు కలిగాయనే విషయం మీ ద్వారా మనవి చేయదలచుకున్నాను. ఇందులో దాదాపు మూడు వందల మంది చనిపోయారు. లెక్కలు రెండు వందల చిల్లరకు తయారుచేశారు. చాలా సందర్భాల్లో లెక్కలు సరిగా తేలవు. ఇందాక చంద్రబాబునాయుడు గారు మీకు ఫోటో పంపి వుంటారు. కుక్కలు శవాలు ఈడ్చుకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. మార్చురీలో రోజుల తరబడి, పోస్టుమార్టం చేసే పరిస్థితి లేకుండా దుర్గంధభూరితంగా, ఉస్మానియా హాస్పిటల్‌లో శవాలు పడివున్నాయి మీరు తక్కువ లెక్కలు చెబుతున్నారు. దాదాపు వెయ్యిమంది కత్తిపోట్లకు గురి అయి వైద్యం తీసుకోవడం జరిగింది. వేలాదిమంది పాత బస్తీ నుండి క్రొత్త బస్తీకి, అక్కడి నుండి యింకా సుదూర ప్రాంతాలకు వలసి వెళ్లిన తరువాత కూడా, ఈ తీవ్ర పరిస్థితికి యివ్వవలసినంత లోతుపాతులను యివ్వడంలోను, పరిశీలించడంలోను ఈ గవర్నమెంట్ వైఫల్యం చెందింది అనే అభిప్రాయం నాకు కలిగింది. ఇది తక్షణమే చర్చించవలసిన అంశం, ఎప్పుడో ఒకసారి చర్చిద్దాము అంటే కాదు. ఈ రాష్ట్రంలో ప్రధానమైన రాజకీయ మార్పు జరిగింది. ఈనాడు జనార్ధన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా కూర్చున్నారు. అది వారి ఆంతరంగిక వ్యవహారం. ఆ డోలికిపోను. ఏ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చారు? కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వచ్చింది ప్రజలే తీర్పు యిచ్చారు. ఒక ఘటనా పరంపరలో రాష్ట్రంలో జరిగిన ఈ నెత్తుటి రాకేయాల వల్ల. యిన్ని కష్టాలు నష్టాలు జరిగిపోయిన తరువాత మీ పార్టీ నిర్ణయం చేసిన మరో ముఖ్యమంత్రిని పెట్టుకోవాలనే పరిస్థితి వైపు ఆ తరువాత ప్రయాణం జరిగింది. ఈ ఫ్యాక్ట్స్ అన్ని దృష్టిలో పెట్టుకోవాలి కాదా. ఒక ముఖ్యమంత్రిని మార్చవలసిన అవసరం ఈ

హైదరాబాదు ఘటనల తరువాత ఏర్పడింది అనే అంశం ఆఖరికి కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంది. కాంగ్రెస్ హై కమాండ్ ఒప్పుకుంది. దాన్ని తక్కువ అంచనా వేసి చెప్పే పరిస్థితి యిక్కడ రాదు అనేది నా అభిప్రాయం. కొన్ని కోట్ల రూపాయల ఆస్తులు విధ్వంసం కావడం, లూటీలు, గృహదహనాలు జరిగాయి. సజీవ దహనాలు చేశారు. ఒక్కొక్క చోట, ముగ్గురు, నలుగురిని కలిపి రోడ్ల మీద కాల్చివేశారు. పెట్రోలు వేసి తగులబెట్టారు; ఎరిగిన మారణకాండ లోతుపాతులను చాలా ఈజీగా ఈ ప్రభుత్వం తేసుకున్నట్లు నాకు అర్థం అయింది. ఒకరి ప్రార్థనా మందిరాలను మరొకరు అగౌరవపరచుకునే వైపు. కూలగొట్టే వైపు చాలా ఘటనలు జరిగాయి. అవన్నీ యిప్పుడు నేరేట్ చేయడం మంచిది కాదు. సమస్య సున్నితమైనది. ఏ పార్టీని, వ్యక్తులను బోనులో నిలబెట్టాలనే అభిప్రాయంతో కాకపోయినా, ఈ నోట్‌లో చెప్పినట్లు ఈ దేశంలో మతపరమైన రాజకీయాలకు ఓట్ల పరమైన రాజకీయాలు జోడి అయిన తరువాత, ఈ దురదృష్టకరమైన పరిణామాలు జరిగాయి. రథయాత్ర పేరు మీద మీరు అంటున్నారు. అది ఎంతవరకు సహాయం చేసింది? సహాయం చేసింది, నో డౌట్ ఎబౌట్‌యిట్. కొందరు మసీదు కావాలని అడగవచ్చు, కొందరు మందిరం కావాలని అడగవచ్చు. మాకు రెండూ కావాలి. ఒకదాన్ని కూలగొట్టి ఇంకొకటి కట్టాలనే పరిస్థితి వైపు దేశం ప్రయాణం అవుతే దేశం విచ్ఛిన్నం అవుతుంది; ఏదేశ స్వాతంత్ర్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ జైలుకు వెళ్ళారో, లాఠీ దెబ్బలు తిన్నారో, ఏదేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి తుపాకీ గుళ్లకు బలి అయ్యారో, ఏ దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ లాంటి మహానుభావులు నవ్వుతూ ఉరికంబం ఎక్కారో, అటువంటి దేశ స్వాతంత్ర్యం ఈనాడు పరిరక్షింపబడుతుందా, లేదా అనే అంశం భారత ప్రజల ముందు వుంది. ఈ సవాలును అందరూ కలిసి ఎదుర్కోవాలి. పరస్పరం విమర్శించుకోవడమే కాదు. అందరి బాధ్యత ఇది. నేను అడుగుతున్నాను. నిజమే, రెండు మతాల వారి మధ్య వైషమ్యం మొదట ప్రారంభించబడింది. అక్కడ కొన్ని యిక్కడ కొన్ని సంఘటనలు జరిగాయి. ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనేది, న్యాయ విచారణ జరిగినదాకా ఒక నిర్ణయానికి రాలేకపోయినా, మొత్తంమీద చేస్కోకాయి, రెచ్చగొట్టే చర్యలు ఈ ప్రాంతంలో జరిగాయి. ఒకసారి జరిగిన గరుచాగ కర్ఫ్యూ పెట్టారు. మరలా కర్ఫ్యూ సడిలించారు. మరలా

రెండవసారి జరిగాయి. దీంట్లో చున ప్రమేయం ఏమిటి? మన ప్రభుత్వం ఎంత బాగా పని చేసింది? నేను చెప్పాను అధ్యక్షా, రెడియోలో ఈసారి భయపడే పరిస్థితులు లేవు అని పోలీసు కమిషనరుతో ప్రకటన యిప్పించారు. రెండవసారి మతకలహాలు పెరగడానికి ముందు పుకార్లు నమ్మవద్దు అని అన్నారు. ప్రజలకు కాన్ఫిడెన్స్ యివ్వవద్దు. కానీ దానితో ఏమైంది ప్రయాణం అయ్యారు? అటువంటి పరిస్థితులు లేవు కాబట్టి సిద్ధపోయారు. అందువల్ల ఈ మారణకాండ జరిగిపోతూ వుంది. ఒకసారి ఆల్ పార్టీ మీటింగ్ జరుగుతూ వుంది. ఆల్‌పార్టీ లీడర్స్‌ను ఆ నాడు ముఖ్యమంత్రి గారు పిలిచారు. మేము ఇది విని మధ్యలో సమావేశం ఆపవలసిందిగా అడిగాము. అవతల మత కల్లోలాలు జరుగుతూ వుంటే అడ్మినిస్ట్రేషన్ అంతా అటువైపు కాన్‌సెన్‌ట్రేట్ కావాలి కదా. ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు సకాలంలో తీసుకున్నారా? లేదా? ప్రభుత్వం మీదే. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నది. చెన్నారెడ్డి, లేదా జనార్ధన్‌రెడ్డి, ముఖ్యమంత్రి ఎవరైనప్పటికీ గవర్నమెంట్ ఈజ్ కంటిన్యుయస్. మీరు మతకల్లోలాలను అదుపాజ్ఞల్లో పెట్టడానికి ఏమి ప్రయత్నం చేశారు? సిటీ లోని మత కల్లోలాలకు వచ్చినారు పోయడానికి, చల్లార్చడానికి చేసిన ప్రయత్నం ఏమిటి? ప్రతి ఒక్కరూ, శాసనసభలోని శాసనసభ్యులందరూ గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఎవరు ఎంత ప్రయత్నం చేశారు? మన ప్రయత్నంసరి అయిందా, కాదా అనే విషయం పరిశీలన చేసుకుందాము. లేకపోతే భావితరాల వారు శిక్షిస్తారు. హైదరాబాదు నగరంలో గతంలో మతకలహాలు చిన్నవి చూశాము. 30 సంవత్సరాల క్రితం మేము చదివే రోజుల్లో యిది కాస్మోపాలిటన్ సిటీ. అటువంటి సిటీలో ఈరోజు యిటువంటి దారుణ పరిస్థితులు ఏర్పడడానికి ప్రాతిపదిక ఏమిటి? మతవిద్వేషాలు రెచ్చగొట్టబడుతూ వుంటే, ఆపడానికి మీరు చేసే ప్రయత్నం ఏమిటి? పోలీస్ కమిషనర్ వెళ్ళవల్యంచెందారు. మీ ప్రభుత్వం తరఫున ఏమి చర్యలు తీసుకున్నారు? గూండాలను ఎప్పుడు అరెస్టు చేశారు? 3,072 మందిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. చాలా ఘటనలు, మారణకాండ జరిగిన తరువాత అక్కడా, ఇక్కడా పేద ప్రజలు చనిపోయారు. తెల్లబట్టల వారు ఎవరూ చావలేదు నాకు తెలిసినంతవరకూ. హాస్పిటల్‌కు వెళ్ళి గాయపడిన

వారిని, శవాలను చూశాము. అక్కడా, యిక్కడా పేదప్రజలే చనిపోయారు. మనం ఎటువైపు ప్రయాణం చేశాము? ఎక్కడ కాపాడడానికి ప్రయత్నం చేసింది ఈ ప్రభుత్వం అనేది ఆలోచిస్తే. Known gundas are creating the trouble. వారిని అదుపు ఆజ్ఞలలోకి తీసుకోవడంలో మీరు వైఫల్యం చెందారనేది అంగీకరించాలి. 3,072 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రథయాత్ర, మరొకటి అంటో అభిప్రాయం వెలిబుచ్చారు కదా. ఆ బ్యాక్‌గ్రౌండ్‌లో అక్కడా. యిక్కడా రెచ్చగొట్టే శక్తులను ముందే ఎదుర్కొని వుంటే, ప్రివెంటివ్ స్టెప్స్ తీసుకొని వుంటే, ఇటువంటి మారణకాండ జరిగేది కాదు. పూర్తిగా అదుపు చేయగలుగుతామా అంటే, చాలావరకు తగ్గడానికి అవకాశం వుండేది. మీరు ప్రివెంటివ్ స్టెప్స్ తీసుకోలేదు. మీ ప్రభుత్వం వైఫల్యం-చెందబట్టే ఈ పరిస్థితిలోకి మనం ప్రయాణం చేయవలసిన అవసరం వచ్చింది అధ్యక్షా. అదే విధంగా మేము ముడూ, నాలుగు రోజులు వరుసగా ఓల్డ్ సిటీలో తిరిగాము. మాకు చేత అయిన సహాయం. మాపరంగా బియ్యం, బట్టలు, మాకు చేతనయింది మేము చేశాము. ప్రభుత్వపరంగా పెద్దఎత్తున సహాయం. అంతా కలిపి కోటి రూపాయల సహాయం వచ్చినట్లుంది. అంతే కాకుండా రూమర్స్ కూడా పెద్ద ఎత్తున వచ్చాయి. మీరు రూమర్స్‌ను ఆపడానికి ఏమి చేశారు? క్యాసెట్లు తయారు కావాలంటే యంత్రం కావాలి. పెద్ద ఎత్తున క్యాసెట్లు తయారై. సిటీలో పంపకం అయి రాత్రి పూట పేల చేస్తూ భయోత్పాతం సృష్టిస్తూ వుంటే మీ ప్రభుత్వం ఏమయింది? మీరు హైదరాబాదులో ఎక్కువ సీట్లు గెలిచారు. నేను అందరిని అనడం లేదు. కొదండరెడ్డి లాంటి పెద్దలు తిరిగారు. నాకు తెలుసు. నేనూ తిరిగాను. పార్టీ పరంగా, మీరు అదుపాజ్ఞలలో పెట్టడానికి ఏమి చేశారు? ప్రజలకు దగ్గరికి తీసుకురావడానికి కాన్‌ఫిడెన్సు క్రియేట్ చేయడానికి మీరు చేసిన ప్రయత్నం ఏమిటి ఒకసారి లోతుగా ఆలోచించండి? దీని వల్ల వచ్చిన నష్టాలు, కష్టాలు ఆలోచించండి ఇందాక వంద్రిబాబునాయుడు గారు కోట్ చేశారు. నేను స్టేట్‌మెంటు ఇచ్చాను. నేను చూశాను వారు స్వయంగా వెళ్లి ఫోటోస్ తీసినట్లుగా చెప్పడంలేదు. న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో కొన్ని రూమ్స్ అన్ అథరైజ్డ్ పర్సన్స్‌కు ఆ టైమ్‌లో ఇచ్చారు. నల్లబట్టలు, అయ్యప్పస్వామి వేషం వేసుకుని, స్కూటర్ల మీద పోయి కత్తిపోట్లకు ఆలవాలం అయిపోయింది సిటీలో అని చెప్పాను ఆ

తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో
మతపరమైన హింసాకాండను గూర్చి.

జెమ్‌లో., న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో అందరు కనిపించేవారు. అందులో అయ్యప్పస్వామి భక్తులు 5-9-11 రూమ్ నెంబర్లు నేను స్టేట్‌మెంటు ఇచ్చాను. I am responsible for it. మీరు చూడండి, ఎవరి పేరు మీద ఉంది? ఎవరు తీసుకున్నారు? యీ రూములు ఎవరికి ఇచ్చారు? అన్ అథరైజ్డ్ వారు ఏమిచేసుకున్నారు ఆ భక్తులకు ఇక్కడ ఏమి పని? న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌లో ఒకసారి పరిశీలన చేయండి? విమర్శ చేస్తున్నారు మీ మీద అభియోగం చేస్తున్నారనే అభిప్రాయం కాకుండా ఎందుకు ఇచ్చారు? చీఫ్ మినిష్టరుగారు ఉన్నారు ....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, యీ రూములలో సాధారణంగా కావాలన్నప్పుడు దొరకవు కొన్ని సందర్భాలలో కాని, అన్‌అథరైజ్డ్ పర్సన్స్ 10 నుంచి 15 మంది వేరు ఉండడానికి అవకాశం ఇచ్చారు. ఎవరి పేరు మీద తీసుకున్నారు? రికార్డు ఉంటుంది కదా? పరిశీలన చేయండి ఇప్పుడు అయినా దీంట్లో ఎవరి పాత్ర ఏమిటి? జనం భయపడడానికి ప్రయత్నం చేశారు – గాలి వేచడానికి ప్రయత్నం చేశారు. ఎవరు చేశారు? ఎన్. జనార్ధన్‌రెడ్డి చేశారని అనడానికి నాకు నోరు కూడారాదు. కాని, ఒక ప్రధానమైన ఘటన జరిగింది. యీ ఘటనల వెనుక అదృశ్యహస్తం పని చేసింది. ఘటనా పరంగా ప్రారంభించి ఇంకా గాలి లేవడానికి ప్రయత్నం చేశారు. కొన్ని శక్తులు, వారా? వీరా? నేను డిసిడెంట్స్ అనడంలేదు., అఫిషియల్ గ్రూపా, ప్రతిపక్షాలా, ఇంకో పక్షమా పరిశీలనచేయండి ఎట్‌లీస్ట్ నిష్పక్షపాతంగా మావారి ప్రమేయం లేదని, మావారు ఆంధ్రదేశవ రాజధానిని తగలపెట్టలేదని, తగలపెట్టినవారు ఎవరుఅయినా పరిశీలనచేసి వారు ఏపార్టీకి సంబంధించినా చర్యతీసుకోవాలి. కొత్తదాసును పట్టుకుని, ఫోటోలు వేశారు – కారులోబరిసెలు, కత్తులు, గొడ్డల్లు, ఇతర మారణాయుధాలు పెట్టుకుంటే పట్టుపడ్డాడు. ఎవరి మనిషి? ఎవరు రెకమండ్ చేయడానికి ప్రయత్నం చేశారు. లోతుపాతులను అలోచించండి? ఇంకా చాలా మందిని పట్టుకున్నారు కదా? ఎవరు రెకమండేషన్ చేశారు – పోలీసు ఆఫీసర్‌ను పని చేయనియ్యరు. పరిశీలన చేయాలి కదా మనం. ఎవరు బాధ్యులు ఏమిటి అనే విషయం రాజకీయంగా తెలుగు ప్రజాపరంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నదనే అంశం లెవ నెత్తున్నాను – బురద చల్లాలనే అభిప్రాయంకాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కుప్పం చేయండి? .....

Sri P. Nageshwar Rao:– My only point is, I want to bring to the notice of the Chief Minister and the Government through you సీరియస్‌నెస్ ఏమిటి అనే అంశం మీద లోతుపాతులు 5 నెలల తరువాత శవపరీక్ష చేస్తున్నాము. ఈ శవ సరీక్ష అయి రియాలిటీ బయటకువస్తే కొంతవరకు మా ఆవేదనపోతుంది. ఉదయం చర్చించారు, పరస్పర ఆరోపణలు జరిగాయి. ఇంత సీరియస్ మేటర్, బాధాకరమైన విషయం డిస్కస్ చేసేటప్పుడు ఎట్లా నవ్వు వస్తూవుంది విచారణకు ఎందుకు రావడంలేదని అన్నారు. మన మాటలు, వాదోపవాదాలు ప్రజలు చూస్తున్నారు. ఎక్కడ ఆపుచేస్తున్నారు? నోరు నొక్కాల్సిందేనా? అవసరంలేదు, ఎవరు బాధ్యులు, ఏమిటి అనే అంశం మీద్వారా ప్రజలకు తెలియచేయడానికి అభ్యంతరం ఏమిటి? పేర్లు చెప్పాలనే అభిప్రాయం లేదు. కేటగారికల్‌గా ఎలిగేషన్స్‌పెడితే, లెటో హిం అన్సర్.... ఒకవేళ కావాలని బురదచల్లడానికి ప్రయత్నంచేస్తే అయిన వ్యక్తిత్వం ఏమిటో రుజువు అవుతుంది. భయపడవలసిన అవసరంలేదు. నేను కోరేది ఏమిటంటే, యీ కర్ఫ్యూను రెండవసారి పెట్టడంలో విఫలం అయ్యారు. మొట్టమొదటిసారి 10–15తో అయిపోయింది. రెండవసారి 30వ తారీఖు వస్తూవున్నది – అయోధ్య – కరసేవ ప్రారంభం అయిపోయింది. ఆ సందర్భంలో అయింది. పుకార్లు పత్రికల్లో వచ్చాయి.....

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– పాయింట్ ఆఫ్ ఆర్డర్.... మీరు నన్ను మన్నించాలి. హోద్దున చర్చ జరిగేటప్పుడు నేను లేను సిటీలో. దీనిలో రిపోర్టులో మీరు జుడిషియల్ ఎంక్వయిరీ ఆర్డర్‌వేశారు. అయోధ్య అనడంలో తప్పులేదు. టరమ్స్ ఆఫ్ డిఫరెన్స్‌లో స్పష్టంగా ఉన్నది. దీనిలో అభ్యంకా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు తరువాత అప్పార్చ్యునిటీ ఉన్నది కదా?

Sri Ch. Vidyasagara Rao:– My humble request is, the Chief Minister would not have circulated this to the House. Already we have ordered a judicial inquiry. In the terms of reference ..... I do not know why the officials of the State Government

wanted to bring my party in this affair. మీరు అనుభవజ్ఞులు. ఇందులో క్లియర్‌గా ఉన్నది. "Whether any individual, group of persons, political parties or organisations are responsible for the outbreak and spread of violence." When this is the terms of reference, they want to sit over the Commission and deliver a judgment. They have clearly stated: ".... following the arrest of Sri L.K. Advani in Bihar on 23-10-1990 during Ratha Yathra." The violence continued till January, 1991 though sporadically, because of the tension built up over Rama Janma Bhoomi issue and the Karseva Programme of the Vishwa Hindu Parisnad ....." What is this nonsense? Is it not against the term of reference? How can the Hon. Speaker allow my party to be blamed like this? నేను మీ డిస్‌క్వాలిఫికేషన్‌ను కాదు అనడంలేదు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పుతాడు. ఎన్. చంద్రబాబునాయుడు గారు ఏమి మాట్లాడారు ఎవరు ఏమి మాట్లాడారు అని కాదు .....You have yourself appointed a Commission of Inquiry. When he is enquiring, you have written everything here. What more is left?

Mr. Deputy Speaker:- Knowing fully well that there is judicial inquiry, all of you have given notices.

Sri Ch. Vidyasagar Rao:- We have not given notice for discussion. I request the Hon. Speaker to come to the rescue of my party and five Members. I gave notice to think about the rehabilitation programmes and how to take preventive steps but not to blame Congress or Telugu Desam. Which party released Sardar and all this I don't want to speak. How is it allowed by the Chair. I request the Hon. Speaker even at this stage kindly delete this sentence from the record. Please pass an order.

Mr. Deputy Speaker:- I will consider. Let Mr. Nageshwar Rao continue.

Sri Ch. Vidyasagar Rao:- Till that time, I request the Hon. Speaker, let it not go into the press.

Mr. Deputy Speaker:- Members insisted for note.

Sri Ch. Vidyasagar Rao:- Sir, you make an annocement.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా .....

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆల్‌రెడి టరమ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో వచ్చింది. వారు మాటాడేటప్పుడు మాట్లాడతారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు మాట్లాడేటప్పుడు చూస్తాను ....

Sri Ch. Vidyasagar Rao:- It is my bounded duty as a Member of that Party to request you. It is left to your discretion. It is included in the terms of reference టరమ్ ఆఫ్ రిఫరెన్సెస్‌లో ఇన్‌క్లూడ్ అయిపోయింది అద్వాని రథయాత్ర చేస్తే సంఘటన జరిగిందని జనార్దన్‌రెడ్డిగారు టరమ్స్ ఆఫ్ రిఫరెన్సెస్‌లో పెట్టడానికి అని మేము అంటున్నాము. My notice is not like that. You take a decision leisurely. Till that time let it not go to the press.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- మార్నింగ్ స్పీచ్ అంతా టరమ్స్ ఆఫ్ రిపరెన్సెస్‌తో జరిగింది అందరు సహకరించారు.

Sri Ch. Vidyasagar Rao:- You take out everything from the record, now that I have pointed it out. నన్ను మీరు క్షమించాలి. అయాం నాట్ అవేలేబుల్ ఇన్‌దిస్ హౌస్ .. నేను చూడలేదు. ఇప్పుడే చూశాను. We are going against the inquiry.

Mr. Deputy Speaker:- I agree.

Sri Ch. Vidyasagar Rao:- Till such time, let it not go into the press.

Mr. Deputy Speaker:- If we strictly go by the principle of sub judice, the notice itself comes under the terms of reference, most of the speeches are encroaching upon the terms of reference.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మధ్యలో యింటరప్షన్స్ ఎందుకండీ?

Sri Ch. Vidyasagar Rao:- With due respect to my Communist brother, I have told him I am not interrupting him. That is not my intention. By the time I have come, he has already started.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు వారిని కోఆర్డినేట్ చేయనీయండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. విఠల్‌రెడ్డి గారు మధ్యలో రావలసిన అవసరం లేదు. అనరబుల్ స్పీకర్ గారిని ఈ విషయంలో ఆర్డర్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇదిసబ్‌జ్యుడిస్ అని మీరు అంటున్నారు. అటువంటప్పుడు మీరు ఆర్డర్ యివ్వవచ్చుకదా.

(శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి, శ్రీ యం. ఓంకార్ నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, నా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో మధ్య మీగతా పార్టీల వారి అభిప్రాయం ఏమిటి సర్. I am requesting the Hon. Deputy Speaker to pass an order. You can pass an order not to go into the press. ప్రభుత్వం వారు రథయాత్ర మీద పెట్టి మత చిచ్చు పెట్టి, తప్పించుకోవాలని అనుకోవడం తప్పు సార్. మేము తప్పు చేస్తే చెప్పండి. If it is against the terms of reference, it is illegal.

శ్రీ సిపెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ హౌస్‌లో మా అభిప్రాయం చెప్పడానికి వీలు లేదా?

(బెల్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగర్‌రావుగారు, వారిని కంక్లూడ్ చేయనీయండి. మీది తరువాత చూద్దాము. నాగేశ్వరరావుగారు, మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది తెలిసిన విషయమే, మనం అర్థం చేసుకోవాలి. మా ఫ్రెండ్ అంటే నాకు గౌరవం వుంది. అద్వానీ గారు రాజకీయ రథయాత్రను అఫిషియల్‌గానే కొనసాగింపుతున్నట్లుగా చెప్పారు.

రాజీవ్‌గాంధీగారు ఈ రథయాత్ర కొనసాగడానికి వీలులేదని చెప్పారు. బొత్ ఆర్ అన్ రికార్డ్. ఏది సబ్‌జుడిస్, ఏది కాదు అనేది నిర్ణయం చేసే ముందు, రథయాత్రను నేను రాజకియంగా తీసుకున్నాను. రథంమీద బి.జె.పి. ఎన్ని కల గుర్తు పెట్టారు. ఆ గుర్తుతోనే రథయాత్ర కొనసాగించారు. రాముడి పేరు మీద ఓట్లు అడిగేది, అడిగేదే అని అన్నారు. దె హ్యావ్ ఆల్‌రెడి గాన్ అన్ రికార్డ్. ఈ రోజు క్రొత్తగా రిఫరెన్సు ఏమి పెట్టుకుంటారో నాకు అనవసరం. అధ్యక్షా, రథయాత్ర హైదరాబాదు మీదుగా కూడా పోయింది.

(ఇంటరప్షన్స్)

మేము ఏమీ అనడం లేదు. ఆ సందర్భంగా కొన్ని సంఘటనలు జరిగాయి. హైదరాబాదులో హోంగార్ లీడర్స్ ఇండ్లలోబాంబులుపేలాయి. ఇట్ ఈజ్ ది ఫ్యాక్ట్. హోంగార్ లీడర్స్ ఇండ్లలో బాంబులు పేలాయి. ఈ హైదరాబాదు నగరంలో, కొందరు రాజకీయ నాయకుల ఇండ్లలో బాంబులు పేలాయి. కొన్ని ఆయుధాలు దొరికాయి. Who is responsible? Who has created that? Government is answerable. వారు ఏమీ మాట్లాడతారో నాకు అనవసరం అండీ. మేము బి.జె.పి. పార్టీని ఏమీ అనలేదు. అఫిషియల్‌గా రికార్డ్ అయిన విషయాలే మాట్లాడాము.

(ఇంటరప్షన్స్)

బి.జె.పి. పార్టీని మేము ఏమీ అనలేదు. అఫిషియల్ రికార్డ్‌లోని అంశాలే మేము మాట్లాడుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగర్‌రావుగారు, ఉదయం టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు గురించి మాట్లాడలేదా? ఇప్పుడూ అనే మాట్లాడుతున్నారు.

శ్రీ సివాజీ. వితల్‌రెడ్డి:- అధ్యక్షా, మేము చెప్పేది వినే పని లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వితల్‌రెడ్డిగారు, మీరు మధ్యలో రాకండి.

Sri P. Nageshwar Rao:- He is entitled to speak.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఉదయం మాట్లాడలేదా?

శ్రీ సిహెచ్. విరల్‌రెడ్డి:– కేంద్రప్రభుత్వం ఎందుకు పడిపోయిందండీ? మతకల్లోలాలు ఆంధ్ర దేశంలో సృష్టించడానికి కారణం ఎవరు?

శ్రీ పి. నాగేశ్వరరావు:– దాచాలన్నా అన్నీ దాచలేరు. భారత దేశ చరిత్రలో ఘటనాఘటన పరంపరలు కొన్ని జరిగాయి. Everybody knows it. They have also gone on record. Everything is on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముందు వారిని చెప్పనివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, వారి పార్టీ నాయకుడే చెబుతున్నారండీ 'మేము అయోధ్య రథయాత్ర చేసేదే రాముడి పేరుతో రథయాత్ర చేస్తాము. మేము ఎన్నికల గుర్తుకూడా రథంమీద పెట్టుకుంటాము'. అని అఫిషియల్‌గా పోయార్లు.

(ఇంటరప్షన్స్)

రాజీవ్‌గాంధీ గారు రథయాత్రను క్యాన్సిల్ చేయవలసిందిగా రిక్వెస్టు చేశారు. They have also gone on record. Everything is on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు తరువాత చెప్పండని అన్నాను కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, ఒక రిక్వస్టు సర్. ఒక తప్పు జరిగినప్పుడు దాన్ని రెక్టిఫై చేసే అధికారం మీకు వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెక్టిఫై అంటే, మెత్తం ఎలాబరేట్, డిస్కషన్ జరిగింది ఉదయం Most of the speeches are effecting the terms of reference. మార్నింగ్ నుండి జరిగిన డిస్కషన్ అంతా చేయవలసి వుంటుందండీ

Sri Ch. Vidyasagar Rao:- Then stop it. You immediately order for an in camera meeting. You rectify the mistake you have noticed. How are you supposed to allow the mistake.

Mr. Deputy Speaker:- Most of the speeches in the morning and part of the speech of Mr. Nageshwar Rao now affect the terms of reference.

Sri Ch. Vidyasagar Rao:- While admitting that how can you proceed?

Mr. Deputy Speaker:- Knowing well you have give notice and you are discussing.

Sri Ch. Vidyasagar Rao:- How are you protecting my interest?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ఒక్కటేనా, మొత్తం ఎక్స్‌పంజ్ చేయాలా

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ఏమైనా చేయండి. ఇట్ కెమెరా-ప్రొసీడింగ్స్ చేయండి. మొత్తం రికార్డ్స్ మూడండి. ఉదయం తప్పు జరిగింది కనుక ఇప్పుడు కూడా జరగనీయండి అంటే ఎలాసర్?

4-40 ప్రా. Mr. Deputy Speaker:- It is a narration of facts. Even in the narration of facts, the terms of reference must be kept in mind. But, the speeches are directly affecting the terms of reference. Nobody is prepared to go back. They are asserting. Most of the members are supporting. It has already gone on record.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సు ప్రభుత్వం యిచ్చింది. మేము ఛేంజ్ చేసేది కాదు. Nothing will prejudice us.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, నాగేశ్వరరావు గారు మాట్లాడింది అంతా ఎలౌ చేయండి. మీ డెసిషన్ కొరకు వెయిట్ చేస్తూ కూర్చుంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మేము ఎవరి పేరూ ఎత్తలేదండి రాముడి పేరు మీద ఓట్లు అడుగుతున్నారు. రామ్ అవుర్ రోటీ పేరుతో ఓట్లు అడుగుతున్నారు. అందులో తప్పేమీ లేదు. ప్రజలే తీర్పు యివ్వాలి.

శ్రీ డి. శ్రీపాదరావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ అని అన్నారు స్టేట్‌మెంట్‌ను ఛీఫ్ మినిష్టర్ గారు యివ్వడంలో రెండు నిముషాలు ఆలశ్యం అయితే గొడవ చేశారు. స్టేట్‌మెంట్‌లో యిచ్చిన టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో 8 విషయాలు వున్నాయి మెత్తం సబ్‌జుడిస్ అయితే స్టేట్‌మెంట్ యివ్వండని ఎందుకు అన్నారు? స్పీకర్‌గారు ఏవిధంగా దీన్ని తీసివేస్తారు అనేది నా ప్రశ్న మీరు అడిగిన దాని మీద Every matter is sub judice pendetilite. How can it be removed. I am unable to understand the point. మీరే విచారించండి 8 పాయింట్స్ మీరు యిచ్చి యివి కాకుండా, ఏదైనా కమ్యూనల్ రిఫరెన్సు వుంటే దాని మీద మీరు చెప్పండి అది అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు – అధ్యక్షా, ఇప్పుడు వారు ఏమి అనుకున్నా, అనుకోకపోయినా మా స్నేహితునికి బాధ కలిగించాలనే అభిప్రాయం నాకు లేదు. కేంద్ర ప్రభుత్వంలో ఒక గవర్నమెంట్ పడిపోయింది. ఏ విషయం మీద పడిపోయిందీ అందరికి తెలుసు. ప్రతి పార్టీకి కొన్ని స్వంత వ్యూస్ వుండవచ్చు. ఒక యిష్యూ మీద వారు ఓట్లు అడుగుతున్నారు. వారు పై కానలసిన అవసరం లేదు. రాబోయే నెలల్లో మనం తీర్పు కొరకు ప్రజల ముందుకు పోబోతున్నాం ఎలక్షన్ మేనిఫెస్టోలో రాముడి పేరు మీద ఓట్లు అడగాలని అనుకున్నారు. అయోధ్య రథయాత్ర తప్పు కాదు అన్నారు. రథయాత్రను ఆపుచేయండని రాజీవ్‌గాంధీ అన్నారు. Every party has got its own views on that. పర్సనల్‌గా ఎవరినీ గాయపరచాలనే అభిప్రాయం లేదు అధ్యక్షా. ఈ హైదరాబాదు సిటీలో కూడా కొందరు నాయకుల ఇళ్లలో బాంబులు పేలాయి. కొంతమంది నాయకులు ఇళ్లకువెళ్లి చూస్తే 5,6 బాంబులు బయటపడ్డాయి. సరి అయిన టైంలో వర్యలను తీసుకోవడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనే విషయం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది అధ్యక్షా. మతకల్లోలాలతో భారతదేశాన్ని, ఆంధ్ర దేశాన్ని కష్టనష్టాలు అవహించాయి. ఏది ఏమి అయినప్పటికీ ప్రజలు

కలిసిమెలిసి జీవించాలి. అంతకంటే వేరే మార్గం లేదు. ఈరోజు కోపతాపాలు వున్నా రేపయినాకలిసి జీవించవలసిందే. అందువల్ల మత సామరస్యాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం కాన్‌ఫిడెన్సును రీయిన్‌స్టేట్ చేయాలి. రిహాబిలిటేషన్ విషయం ఏమి చేశారు? ప్రాపర్టీ విషయం ఏమి చేశారు? ఏదో ఐదు, పది వేల రూపాయలు యిస్తే సరిపోయిందా? బ్యాంక్ వారు అప్పుల రూపంలో ఏదో కొంత యిస్తే సరిపోయిందా? ఆస్థులను అమ్ముకోవడానికి వీలులేదని ఆర్డినెన్సు తీసుకువచ్చారు. ఆ ఆర్డినెన్సు మర్డ్ నష్టం కలిగించింది. అందువల్ల ఫైనల్ రిజిస్ట్రేషన్ లేకుండా ఏదో కొంత యిచ్చినా, అమ్ముకొని బయటపడుతున్నారు. అక్కడ వుండడానికి కాన్‌ఫిడెన్సు లేనివారు అలా చేస్తున్నారు. అమ్మకాలు, కొనుగోల్ల మీద నిషేధం విధించడం వల్ల, నాకు తెలిసినంతవరకు మీకు వచ్చేది ఏమీ లేదు. దానివల్ల మతసామరస్యం ఏర్పాటు చేయలేము. ఇది సరి అయిన నిర్ణయం కాదనేది నా అభిప్రాయం. వెనుక పీస్ కమిటీలు అని వుండేవి. వాటిని ఫంక్షన్ చేయించడంలో కూడా ప్రభుత్వం వైఫల్యం చెందింది. దేనిలో ఎవరు ఎంత వైఫల్యం చెందారు? ఎవరు కారకులు? అటువంటి వారిని శిక్షించడానికి ప్రయత్నం చేస్తారా? ఇందులో లోతుపాతులను అలోచించండి. ఇంటర్‌సెక్షన్ జరగాలి. మాకు సంబంధం లేదు అంటే కాదు. ఏ మేరకు ఎంత సంబంధం వుందనేది పరిశీలన చేయండి. భవిష్యత్తులో అయినా ఉపయోగపడుతుందనే భావంతో ఈ మాట చెబుతున్నాను. రిట్నెర్డ్ జడ్జిని వేశారు. నేను అంటున్నాను – సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ గారిని అడిగి ఎవరినైనా సిటింగ్‌జడ్జిని వేయడానికి ప్రయత్నం చేస్తే మంచిది. రిట్నెర్డ్ జడ్జెస్ గురించి నేను ఏదో అనాలని కాదు, నాకు ఆ అభిప్రాయం లేదు. కానీ రిట్నెర్డ్ జడ్జెస్ కొన్నిసార్లు ఇతర జాబ్స్‌కు పోతున్నారు. గవర్నమెంట్ తరఫున ఉద్యోగాలు యిస్తే తీసుకోవడానికి సిద్ధంగా వున్నారు. అందువల్ల రిట్నెర్డ్ జడ్జెస్ కంటే సిటింగ్ జడ్జెస్‌ను వేయడం వల్ల నిజం బయట పడడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ ఆంధ్ర దేశంలో, రాజధాని నగరంలో జరిగిన ఈ మత మారణకాండను ఖండిస్తూ, ఆ మారణకాండలో బలి పశువులైన అమాయక ప్రజలకు సానుభూతిని వ్యక్తం చేస్తూ వున్నాను. నిజంగా ఈ శాసనసభలో మౌనం పాటించవలసినటువంటి అంశం యిది. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు తీర్మానం పెడతారని అశిస్తున్నాను. వారు

పెట్టకపోతే, హౌస్ తరఫున మీరైనా పెట్టవచ్చు నాకు అభ్యంతరం లేదు మనం విచారించవలసిన సంఘటన అది నేను సంతోషంగా చర్చించడం లేదు. నాకూ మాటలువచ్చు తూలనాడడానికి, ఎదుర్కోడానికి కూడా సిద్ధంగా వున్నాను కానీ అందువల్ల ఫలితాలు తప్పు వస్తాయి వూండ్స్ హీల్ చేయడానికి ప్రయత్నం చేసే వైపు ప్రయాణం కావాలి ఉన్నాడు జనార్ధన్‌రెడ్డి గారు ఛీఫ్ మినిష్టర్ అయినారు

(Interruptions)

What is wrong in it? After all, every Party has got every Independence to discuss anything without prejudice to any one. సంఘటనలు అలా వచ్చాయి ముఖ్యమంత్రిగారి మీద బాధ్యత వుంది ఆయన పదవిలోకి రావడం వల్ల అగిపోయాయి అనే ప్రచారం పత్రికల్లో అవుతూ వుంది. It is a great event. ప్రజలు చెబుతున్నారు కారణం ఏమిటి? అది నిజమా? కాదా? సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత ఆయన మీద వుంది అధ్యక్షా. ప్రజలు కూడా తెలుసుకోవలసిన అవసరం వుంది ఆయన పదవిలోకి వచ్చిన వెంటనే ఎందుకు ఆగిపోయాయి? వారికి సంబంధం వుందా? ఆయనకు సంబంధం వుందా అని కాదు, ఆ పార్టీకి సంబంధం వుందా? చేయించారా, లేదా అనేది పరిశీలన చేయించాలంటే సిటింగ్ హ్యాకోర్టు జడ్జి చేత విచారణ చేయించాలి. అందువలన, తెల్లవారేపాటికి హ్యాదరాబాదు నగరంలోని ప్రజలు హాపిగా వుంటారని అనుకోవడం లేదు ఒక మూసతో మనం చేసే నిర్ణయాత్మకమైన కృషి ద్వారా, వూండ్స్‌ను హీల్ చేయడానికి చేసే కృషి ద్వారా మాత్రమే ప్రజల్లో కాన్‌ఫిడెన్సును రీయిన్‌స్టేట్ చేయడానికి వీలుంటుంది. నేను అపీల్ చేసేది ఏమంటే, నిష్పక్షపాతమైన విచారణ జరగడానికి చర్యలు తీసుకోవాలి అరమరికలు లేకుండా తప్పు ఎక్కడ వున్నా ఒప్పుకునే వైపు ప్రయాణం చేస్తే చరిత్ర క్షమిస్తుంది. లేకపోతే భావితరాల వారు పనిష్‌మెంట్ యిస్తారు. ఎన్నికలలో కూడా పనిష్‌మెంట్ యిస్తారు నేను మీద్వారా ఆశించేది, వూండ్స్ను హీల్ చేసేవైపు ప్రయాణం చేస్తే మంచిదని. ఆ విధంగా చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ బి వెంకటేశ్వరరావు - అధ్యక్షా,

శ్రీ సివాచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, నాగేశ్వరరావుగారి తరువాత నాకు అవకాశం యిస్తానన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ టర్న్ వచ్చినప్పుడు చూస్తాను. వెంకటేశ్వరరావుగారి తరువాత మీ టర్న్ వస్తుంది.

శ్రీ సివాచ్. విద్యాసాగర్‌రావు:– నాగేశ్వరరావుగారి ఉపన్యాసం తరువాత నిర్ణయం తేసుకుంటామని అన్నారు. మీరు కూర్చోమంటే కూర్చుంటాము. పొమ్మంటే పోతాము సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పొమ్మనే అవసరం మాకు ఏమి వుంది?

శ్రీ సివాచ్. విద్యాసాగర్‌రావు:– మా హక్కు విషయం మనవి చేస్తున్నాను. నాగేశ్వరరావు గారి తరువాత నిర్ణయం తేసుకుంటామని అన్నారు. All this proceedings is contrary to the judicial enquiry and you should not allow even at this stage.

Mr. Deputy Speaker:- Most of the discussion on this topic, right from the beginning, has been affecting the judicial enquiry. To some extent it has been affecting the judicial enquiry. I suggested to prevent it but the Members did not agree and insisted to proceed with that. On an occasion like this, it is quite natural that when a discussion is made in the House, to some extent, it encroaches upon the matter. References in most of the speeches are affecting the judicial enquiry to some extent. On the other hand, it is not said that Advani has done anything or your Party has done anything. A Political and historical event has been narrated here. That has been in no way encroaching upon Advani.

Sri Ch. Vidyasagara Rao:- Then you give the ruling about the fate of the Judge. What about the fats of the judicial enquiry?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ ఈవెంట్స్ వల్ల చెన్నారెడ్డి గారి గవర్నమెంట్ మారిపోయి, జనార్ధన్‌రెడ్డి గారు రావడం, ఒక పొలిటికల్ అండ్ హిస్టారికల్ ఈవెంట్ అనేది మనం తేసి వేయడంలేదు కదా. అద్వానీ అరెస్టు సందర్భంగా.

Sri Ch. Vidyasagara Rao:- Becuase of the tension built up by over Ramaroti issue and Kara Seva Programme ..... కరసేవ ప్రోగ్రామ్ ఏమిటండీ? ఇంతకు ఒక సంవత్సరం ముందు నుంచీ ఆ ప్రోగ్రామ్ వుంది కదా విశ్వ హిందూ పరిషత్ కరసేవ' ఇదంతా ఏమిటండీ? ఎందుకు అన్నారు? ఎప్పుడు ఋజువు అయింది? రూలింగ్ పార్టీ కాంగ్రెస్ పార్టీ వారు, చెన్నారెడ్డిగారు ముఖ్య మంత్రిగా వుండగా మీటింగ్ పెట్టినప్పుడు డి.జి.పి. స్పష్టంగా చెప్పారు సర్దార్ హత్య తరువాతనే కమ్యూనల్ టెన్షన్స్ వచ్చాయని వారు చెప్పడం జరిగింది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అదీ వుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అది కారణం అని పెట్టండి. ఇది కారణంగా ఎందుకు పెట్టారు? కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, అవన్నీ పెట్టండి. ఇది ఎందుకు పెట్టారు సర్? If there is any evidence you arrest us. we are prepared for that. Without knowing anything how you are supposed to ride against us or my Party or Advani? It is prejudicial to your judicial enquiry.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- మీరు రూలింగ్ యివ్వండి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఫేట్ ఏమిటో రూలింగ్ యివ్వండి. మన శాసనసభలో జ్యుడిషియల్ ఎంక్వయిరీకి భిన్నంగా మాట్లాడడానికి ఊరుకొని వుంటుందా? మీరు ఎలా చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మార్నింగ్ నుండి ఉరుకొని యిప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు?

Sri Ch. Vidyasagara Rao:- I am not responsible for that. The Hon'ble Deputy Speaker is responsible with due respects to you. If any mistake is committed it is for you to rectify it. You order camera proceedings. Let is not go to the Press. రికార్డులోకి పోనీయకండి. ఇన్ కెమెరా ప్రోసీడింగ్స్ పెట్టండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మార్నింగ్ రికార్డులోకి పోయిన దానికంటే యిది ఎక్కువ కాదు. దీన్నంతా తీసివేయవలసిన అవసరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అదేన్నా మీ రూలింగ్? జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఫేట్ ఏమిటి? రూలింగ్ యివ్వండి. What is the fate of the judicial enquiry? Because we are bound by it we have to give evidence before the judicial commission. My name and my Party name are mentioned.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కాంగ్రెస్ పార్టీ పేరు 10 సార్లు మెన్షన్ చేశారు. సి.పి.ఐ, సి.పి.ఐ(యం) పేర్లు మెన్షన్ చేశారు. అంతమాత్రం చేత, మీకు డైరెక్టుగా ఏమీ సంబంధం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– సబ్‌జుడిస్ అని మీరే అన్నారు. మీరే అన్నప్పుడు – What would be the fate of the commission o enquiry?

Mr. Deputy Speaker:– The whole discussion is encroaching upon the judicial enquiry.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, తప్పు అని తెలిసినప్పటికి, మీకు సర్వాధికారాలు వున్నప్పటికి మీరు ఉపయోగించుకోకుండా, డిస్కషన్ ఎలా చేస్తున్నారు కాబట్టి, యాజ్ ఏ ప్రొటెస్ట్ నేను కూర్చుంటున్నాను.

Mr. Deputy Speaker:– Taking the consensus of the House into consideration I have been allowing the discussion. AgainI am allowing it.

4.50 సా. శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మత సామరస్యానికి పెట్టింది పేరుగా ఉన్నటువంటి మన హైదరాబాదు నగరంలో గతంలో జరిగినటువంటి ఈ మతకల్లోలాలు దారుణాగ్నిలో అనేకమంది మరణించడం, గాయపడడం, కోట్లాది రూపాయల ఆస్తి నష్టం పడడం ఎంతో బాధాకరం. మనం ఇక్కడ చర్చలు జరుపుతున్నాము. సూన్యంలో జరపడం లేదు. గణం మిథ్య, పలాయనం మిథ్య అన్న పద్ధతిలో జరపడం లేదు. వాస్తవ దృక్పథంతో ఈ పరిస్థితులను పరిశీలించాలి. వాస్తవ దృక్పథంతో మనం మాట్లాడుతున్నాము. ఇందులో ప్రభుత్వపాలు ఎంత? ఏ రాజకీయ పార్టీ

యొక్క పాలు ఎంత? సంఘ విద్రోహుల పాలు ఎంత? ఇవన్నీ పరిశీలించ వలసిన అవసరం ఉంది. ఇది గౌరవనీయ సభ్యుని నొప్పించాలని నా అభిమతం కాదు. కానీ వాస్తవ దృక్పథంతో ఆలోచించినప్పుడు, వాస్తవాలను చెప్పినప్పుడు, వాస్తవాలను వాస్తవాలుగా స్వీకరించడానికి సంసద్ధం కావాలి. అది రాజకీయాలలో తప్పకుండా పాటించబడాలి. ఇక్కడ ఆద్వానీ గారు రథ యాత్ర పేర్కొనడం జరిగింది. సరే గౌరవ సభ్యులు వారి దృష్టిలో, వారిపార్టీ దృష్టిలో సరయినది కాదనీ, తొలగించాలనీ అంటున్నారు. నేను ఆ వివరాలలోకి పోకుండా నేను కొన్ని వాస్తవ విషయాలను చెప్పాలి. ఇప్పటికి కూడా రామ్, రోటీ అన్న నినాదం కొనసాగుతున్నది. అంటే కాకుండా అక్కడ మత పరమయిన విధానాన్ని సాగించడం వాస్తవం కాదా? జండాలు పట్టుకుని రథ యాత్ర సాగించడం వాస్తవం కాదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రామ్, రోటీ అన్న ప్రణాళిక మా సిద్ధాంతం. ప్రజల ముందుకు రామ్, రోటీ అన్న సిద్ధాంతంతో పోతాము. మా ప్రణాళికా వాధానంలో మీ సవరణ ఏమిటి? మీ మార్క్సిస్టు పార్టీ సవరణ ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇతర పార్టీలని కాకుండా, ఇతరులు హార్టీ కాకుండా మాట్లాడండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– గజం మిథ్య, పలాయనం మిథ్య అన్నది ఇట్లా అన్నవారే. ఒక సాముల వారు నేను కూర్చున్నది మిథ్య, నేను మాట్లాడింది మిథ్య, నేను అన్నం తిన్నది మిథ్య, అంతా మిథ్యే అనే వారట. చివరకు ఏనుగు వస్తే ఆ స్వాముల వారు శిష్యులు అదేమిటి స్వామీ అలా పరుగు పెట్టారు అంతా మిథ్యే అన్నారు కదా అంటే ఒరేయీ నాయనా గజం మిథ్య, పలాయనం మిథ్య అన్నారు. ఏనుగు లాంటి మిథ్యావాదంలో మేము లేము. మీరు మిథ్యా వాదంలో ఉండ వద్దు అని అంటున్నాను. వాస్తవ విషయాలు వాస్తవ దృష్టితో పరిశీలించాలి.

అధ్యక్షా, ఈ మత కలహాలన్నవి చాలా దీర్ఘ కాలంగా లేనివి హైదరాబాదులో ప్రత్యేకంగా జరిగిన పరిస్థితి ఏమిటి? గౌరవ సభ్యులకు సమాధానం అని కాదు. దీనిలో కొన్ని విషయాలు చెప్పాలి. ఇందులో ప్రభుత్వ పాత్ర ఎంతో నేను చెబుతున్నాను. ఒక సర్వార్ని చంపిన తరువాత ఉద్రిక్త

పరిస్థితి ఏర్పడింది. 7 మంది చనిపోయారని చెప్పారు. అప్పుడు మత కలహాలని వ్రాసారు. ప్రభుత్వం నిర్వహించిన పాత్ర ఏమిటి? దీన్ని అరికట్టడంలో ప్రభుత్వం ఏమి జాగ్రత్తలు తీసుకుంది? అంతేకాదు అద్వానీ గారు రథ యాత్ర దేశం అంతటా జరిగింది. సెక్యులర్ పార్టీ అని అంటున్నారు ఈ రథ యాత్ర అన్ని పార్టీలు కాంగ్రెసు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ, ప్రతి పార్టీ అంటున్నారు. రథ యాత్ర జరిగింది.

మతకలహాలు జరగకుండా అనేక సూచనలు చేసారు. వాటిని ప్రభుత్వం పరిశీలించి ఏమి చేయాలో పరిశీలించాలని కోరుతున్నాను. తరువాత యీ మత కలహాలవల్ల రోడ్ల మీదకు పోయినవారికి పునరావాసము ఏ విధంగా కల్పించారో కూడా ప్రభుత్వం విశదీకరించాలని కోరుతున్నాను. ఈ పునరావాసం కల్పించడంతోపాటు హైదరాబాదులోని రోడ్లను వేడల్పు చేయడం, పాతపట్టణంలోనూ మురికివాడలలోని ప్రజలలో పేదరికాన్ని తొలగించడం కోసము స్కీములు కూడా యీ ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను. అట్లాగే ముఖ్యంగా యువకులకు నిరుద్యోగ సమస్యను తీర్చే విధానం కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఈ సందర్భంలో నేను ప్రభుత్వానికి విన్నవించుకొనేది ఏమిటంటే ఎన్నో రాజకీయపార్టీల వారు వారి అవసరాల కోసము యీ మతతత్వాన్ని నేడు ప్రజలలో పెంపుదల చేస్తున్నారు. వారు నాగుపామును పెంచినట్లుగా యీ మత తత్వాలను ప్రజలలో పెంచుతున్నారు. ఆ విధంగా మత, కులతత్వాలను ప్రజలలో పెంపొందించి ప్రజలలో నాగరికతను నాశనం చేసే విధంగా ఉంటాయి కాబట్టి అన్ని రాజకీయపార్టీల వారూ కూడా యీ మత కలహాల విషయంలో ఎంతో జాగ్రత్త పడాలి. ఈ ప్రభుత్వం యిపుడు జరిగిన సంఘటనల మీద విచారణ జరిపించి తగు న్యాయం చేయాలని కోరుతున్నాను. తరువాత యీ మతకలహాలకు కారణాలు తెలుసుకోనేందుకు గాను కేరళకు సంబంధించిన ఒక రిట్నేర్డ్ జడ్జిని ఎంక్వయిరీకి వేసారు. కాని యిప్పటికైనా ఏమైనా అవకాశం ఉంటే సిటింగ్ సుప్రీమ్‌కోర్టు జడ్జిని దీనికి ఎంక్వయిరీ చేయించడానికి వేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. తరువాత నేను ప్రభుత్వంతోప్రత్యేకంగా చేసే విజ్ఞప్తి ఏమిటంటే యీ మత సామరస్యాన్ని నెలకొల్పడానికి వీల్నెటువంటి చర్యలు బహు ముఖంగా చేపట్టాలి. ఇది ఒక్కరోజులోనో రెండు రోజులలోనో జరిగే పనికాదు. మనము హైదరాబాదు నగరంలో 400 సంవత్సరాల ఉత్సవాలు జరపబోతున్నాము. అందులో మనం యీ మతసామరస్యానికి అనుకూలంగా ఉండేందుకు గాను అనేక మార్గాలు చూపే విధానములు ప్రచారం చేయవచ్చును. ఇపుడు యీ మత సామరస్యము అనేది హిందువులు మెజారిటీలో ఉన్నా, ముస్లిములు మెజారిటీలో ఉన్నా కాని వారికి అక్కడ ఉండడానికి స్వేచ్ఛ ఉండేలా చూడాలి. ఇపుడు విచిత్రం ఏమిటంటే ఎన్నో తీవ్రమైన మత కలహాలు జరిగినా అనేక ప్రాంతాలలో ముస్లిములు హిందువులను కాపాడారు. హిందువులు ముస్లిములను కాపాడారు. ఎందుకంటే మనకు సాంప్రదాయసిద్ధంగా

వస్తున్న అలవాట్లు, సామరస్యధోరణులే యిందకు కారణం. అందువల్ల యీ మత కలహాలను సృష్టించేవారు యిక్కడవారు కాదు. ఎక్కడనుంచో బయటనుంచి వచ్చి యీ మతకలహాలను సృష్టిస్తున్నారు. తరువాత యిపుడు మత కలహాలు జరిగి ఎంతోకాలం అయినా కాని అసలు సేరస్థులను పట్టుకొని యీ ప్రభుత్వం శిక్షించలేకపోతున్నది. టేప్ రికార్డులను స్పష్టించిన వారిని పట్టుకొని ఎందుకు శిక్షించడంలేదు మీరు యీ రహస్యములన్ని కూడా కేవలం మీవద్దనే ఉంచుకొని గోప్యంగా ఉంటే లాభంలేదు. ఈ విషయాలన్ని కూడా ప్రజలందరికీ కూడా తెలియజేయవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత మీద్వారా గుర్తు చేస్తున్నది ఏమిటంటే కేంద్ర ప్రభుత్వంకు సంబంధించిన సి.బి.ఐ వారు విచారణ జరిపినట్లు తెలుస్తున్నది. వారి నివేదిక యీ ప్రభుత్వమునకు అందిందా? అందినట్లయితే ఆ నివేదికలోని వాస్తవ విషయాలు తెలుసుకునేందుకు ఆ నివేదికను సభముందు ఉంచాలని కోరుతున్నాను. మంత్రిగారి ప్రసంగంలో దీనికి సంబంధించిన ముఖ్య విషయాలకు నాకు సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, యీ కమ్యూనల్ డిస్ట్రబెన్సెస్‌కు సంబంధించిన సమస్య మన ముందు చర్చ జరుగుతున్నపుడు నేను చెప్పేది ఏమిటంటే యీ సమస్యగురించి ఫిషింగ్ అవుట్ ఫ్రమ్ ట్రాబుల్డ్ వాటర్ క్రింద ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం హయాములో మత కలహాలు జరగలేదని చెప్పారు. మతకలహాలు వారి టైములో కూడా జరిగాయని అనడానికి నావద్ద చాలా భోగట్టా ఉంది. మతకలహాలలో 1983 సంవత్సరం లో మొత్తం 69 మంది చనిపోయారు. 1984 సంవత్సరంలో 42 మంది చనిపోయారు. 193 మందికి గాయాలు తగిలాయి. ఈ మధ్య కాలంలో కొంత మత సామరస్యముతో హైదరాబాదులో ప్రజలు ఉన్నారు 1984 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ హయాములోని మత కలహాలలో 42 మంది చనిపోవడం జరిగింది. ఆ విధంగా 42 మంది అమాయకులను వారు బలి చేసుకున్నారు. అటువంటివారు యీ విధంగా మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నది. 1985వ సంవత్సరములో కూడా 20 హత్యలు 219 మందికి గాయాలు అయ్యాయి. 86వ సంవత్సరములో 12 మంది చనిపోవడం 101 మందికి గాయాలు అవడం జరిగింది. 87లో 4 మంది చనిపోవడం 58 మందిగాయాలు అయ్యాయి. 88వ సంవత్సరములో 9 మంది చనిపోవడం 6.20 సా.

83 మందికి గాయలు అవడం జరిగింది. 89లో కూడా 6 మంది చనిపోవడం 209 మందికి గాయాలు అవడం జరిగింది. వీటికి కారణం ఎవరు అంటే తెలుగు దేశం పార్టీ అధికారములో ఉన్నప్పుడు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిగినప్పుడు మరి స్వంతముగా ఎమ్. ఎల్.ఏ లను ఆ ప్రాంతానికి పంపించి బాంబులు వేయించారు.

(అధికారపక్ష సభ్యులు 'షేమ్, షేమ్' అని అరిచారు)

ప్రజలు వారిని తరిమి తరిమి కొట్టి బజారులో ఇద్దరు శాసన సభ్యులను పోలీసులకు పట్టించారు. ఆ కేసులు విత్‌డ్రా చేసుకొని వారికి మంత్రి పదవి కూడా ఇచ్చారు. మరి వీరు ఈ దినం మాట్లాడుతున్నారు అంటే .....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ****

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ స్థానం గౌరవం నేను కాపాడుకోగలను, మీరు దయచేసి కూర్చోండి. I withdraw mike to Mr.Vidyadhara Rao.

(Interruptions from Opposition Benches)

శ్రీ కె. విద్యాధరరావు:- ఇది సిగ్గుచేటు .....

Mr. Deputy Speaker:- The derogatory remarks made by Mr. Vidyadhara Rao donot go into records. You are defying the Chair. You are behaving in amost indecent manner. You will have to face the consequences. Right from the morning the TDP Members are making wild allegations. It is unfortunate and undesirable. Any aspersion against the Chair does not go into record. Any aspersion of the TDP Members right from the beginning will not go into record.

*** Expunged as ordered by the Chair.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– ఉదయం చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధక్షా .....

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:– I have not permitted Mr. Chandrababu Naidu. It will not go on record. మీ వయలెన్స్ ప్రదర్శించడానికి కాదు ఇక్కడ, సభ పద్ధతిగా నడవడానికి ఇక్కడ ఉన్నది.

Sri P. Ashok Gajapathi Raju:– It is a disgrace to the institution.

Mr. Deputy Speaker:– You are trying to precipitate the matter in spite of my patience and indulgence shown to you.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– ఇది అంతా ఎందుకు జరిగింది అంటే కేవలం మైనారిటీస్ ఈ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎక్కడ హస్తగతం చేసుకుంటారో అని చెప్పి లారీలలో బాంబులు తెప్పించి, తెలుగు దేశం కార్య కర్తలను తెప్పించి పాతనగరాన్ని అంతా అల్లకల్లోలం చేయించారు అప్పుడు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మైసూరారెడ్డిగారు ఓల్డ్ హిస్టరికి మీరు అంత ప్రాధాన్యత ఇవ్వవద్దు. ఇండివిడ్యుయల్ ఎలిగేషన్స్‌లోకి పోవద్దు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– వారి పాతివ్రత్యాన్ని చెప్పనివ్వండి ఈ మతకలహాలు జరగడానికి కారణం మీ రిపోర్టులో *** హత్య తరువాత దాదాపు 9 మంది చనిపోవడం 32 మంది గాయపడడం జరిగింది. ఎవరు ఈ ***, ఎవరు విడిపించారు ఇతనిని? ఈ *** ఎన్నో హత్యలతో సంబంధము ఉంది, ఎన్నో హత్యలలో ఇతను ముద్దాయిగా ఉంటే, హత్యలలో ఇతను

*** Expunged as ordered by the Chair.

ఇన్‌వాల్వ్ అయి కన్‌విక్ట్ అయితే ఇతనిని రిలీజ్ చేసినది ఎవరంటే అప్పటి హోమ్ శాఖామాత్యులు *** అధ్యక్షా.

Mr. Deputy Speaker:- No names. Name do not go into record.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- పెరోల్ మీద రిలీజ్ చేశారు అప్పటి హోమ్‌శాఖామాత్యులు అయిన *** పోలీసులకు రిఫర్ చేయకుండా ఈ కేసులో స్వంత పూచీకత్తు మీద విడుదల చేయించారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పేరు అనవసరం. ఆ సమయములో ఉన్న హోమ్ మినిష్టర్ అని చెప్పండి.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- తెలుగు దేశం పార్టీ అధికారములో ఉండగా అప్పటి హోమ్‌శాఖా మంత్రిగారు *** పెరోల్ మీద పోలీసుల రిపోర్టు అడగకుండానే విడుదల చేయించారు. ఒక్క నెల మాత్రమే విడుదల చేసి ఆ తరువాత అతను ఎక్స్‌టెన్షన్ అడిగితే దాదాపు 6 మాసాలు ఇచ్చారు. అటువంటి వ్యక్తి అండర్‌గ్రౌండ్‌కు పోవడానికి చేసినది అప్పటి హోమ్‌శాఖా మంత్రిగారని చెపుతున్నాను. దానికి నైతిక బాధ్యత వహించవలసినది ఆ పార్టీ, అప్పటి హోమ్‌శాఖ మంత్రి గారని కూడా చెపుతున్నాను. అంతేకాకుండా ఎన్నికల కోసం బూత్స్ కేప్చర్ చేసుకోవాలని ఎన్నో హత్యలతోను, రేప్స్ తోను అన్ని రకాలుగాను సంబంధము ఉన్న ఏంటి సోషల్ ఎలిమెంట్స్ దాదాపు 17 మందిని విడుదల చేశారు. పేర్లు చెప్పమంటే చెపుతాను. జూలై 89 తరువాత 13 మందిని, జూన్ 89 లో నలుగురిని పెరోల్ మీద విడుదల చేసి హైదరాబాద్ నగరములో అల్లకల్లోలం సృష్టించడానికి కారణం అయిన ఈ గుండాలను విడుదల చేసింది అప్పటి హోమ్ శాఖ మంత్రిగారు, ఆ పార్టీ అని నేను మనవి చేస్తున్నాను. కేవలం ఎన్నికలలో గెలవడం కోసం, ఓట్ల కోసం ఇటువంటి ఏంటి సోషల్ ఎలిమెంట్స్‌ను పోలీసు రిపోర్టు అడగకుండా విడుదల చేసి ఈ దినము మతసామరస్యం గురించి మాట్లాడుతున్నారు అంటే ఒకసారి

*** Expunged as ordered by the Chair.

వారిని గురించి ఆలోచించండి. ఒక ప్రక్క ఓట్ల కోసం విడుదల చేసి ఓడి పోయిన తరువాత ఎలాగోలాగ అధికారాన్ని పంచుకోవాలని చెప్పి, అధికారాన్ని సంపాదించి అందలు ఎక్కాలని చెప్పి ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- *** అనే మాట తీసేయండి.

Dr. M.V. Mysoora Reddy:-It is not unparliamentary. అక్టోబరు మూడవ తేదీన ఎల్.కె. అద్వానిగారు రథయాత్ర జరుపుతూ హైదరాబాదు పట్టణానికి విచ్చేసిన సందర్భముగా వారిని సాదరపూర్వకంగా ఆహ్వానించి, ఇంటికి పిలిపించి బ్రెక్‌ఫాస్ట్ పెట్టి ఏమి మంతనాలు అడినారో చెప్పమనండి ఆ నాయకులను. మరి హిందూ మతతత్వాన్ని రెచ్చగొట్టమన్నారా, రథయాత్ర కొనసాగించమన్నారా, ఈ విషబీజాలు నాటే దానికి కారణం ఇక్కడ మత విద్వేషాగ్నిని రగిల్చే కారణమయిన రథయాత్ర సందర్భముగా వారు ఈ పట్టణానికి విచ్చేసిన సందర్భముగా మరి వారికి బ్రెక్ ఫాస్ట్ పెట్టి ఏమి చర్చలు జరిపినారని అడుగుతున్నాను. మరి వారు ఈరోజు మతసామరస్యాన్ని గురించి మాట్లాడుతున్నారు. దేశములో రాజ్యం ఎలమని వీరికి పట్టం కడితే వీరు అధికారం కోసం అధికారాన్ని చంపు కాని కుక్కలు చించిన విస్తరి మాదిరిగా ఓట్ల కోసం వివాదాలు పడి ఒకరు రథయాత్ర అని ఒకరు మండల్ కమిషన్ అని కులాలను, మతాలను నిర్దేశించినది నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కాదా అని నేను అడుగుతున్నాను. మరి దేశాన్ని అల్లకల్లోలములో ముంచి, శాంతిభద్రతలు కొరవడేటట్లు చేసి ఈ దినం శాంతి వచనాలు వల్లిస్తున్నారు అంటే దీనికి ఏమి చెపుతారు? ఈ పట్టణములో జరిగిన మతకలహాలు వీరు సృష్టించిన అగ్ని కాదా అని అడుగుతున్నాను. ఒకమారు జరిగినవి పరిశీలించితే ఈ మతకలహాలు ఎట్లా జరిగాయో అన్నదానికి యిచ్చిన రిపోర్టు పరిశీలించినట్లయితే మొదటి స్టేజ్ 10 అక్టోబరు నుంచి 22-10-90 వరకు, సర్ధార్ చనిపోయిన తరువాత 9 హత్యలు, 32 దెబ్బలూ తగిలాయి. ఇది ఎవరి పనో మీకు ఇంతకుముందే చెప్పాను. సెకంట్ స్టేజ్ చూస్తే - 23-10-90 నుంచి 7-11-90 వరకు,

*** Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

ఎల్.కె. అద్వాని గారి రథయాత్ర సందర్భంలో అరెస్ట్ అయిన తరువాత – ఈ కాలములో 21 మంది అమాయకులు చనిపోయారు ఈ పట్టణములో. 87 మందికి గాయాలు అయ్యాయి. ఈ రథయాత్రకు ముందుగా ఒక శాసన సభ్యుని యింటిలో బాంబులు పగిలాయే అధ్యక్షా. ఇక్కడ మతవిద్వేషాగ్ని రగిల్చే దానికోసం, అల్లకల్లోలం సృష్టించే దానికోసం బాంబులు తెచ్చి తయారు చేస్తూ ఉంటే ఆ యింటిలో అవి పగిలి ఇద్దరు ముగ్గురు చనిపోవడం జరిగింది. ఇటువంటి కల్లోలం సృష్టించినది ఎవరో ఒకమారు అర్థం చేసుకోండి. అక్కడి నుంచి నోతులు వల్లిస్తున్న వారు, వారి మిత్రులు దీనికి అంతా కారణం.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– మైసూరారెడ్డిగారు అన్నట్లు. ఒకవేళ రవీంద్రారెడ్డిగారు టెంపరరీగా ఉన్నరూమ్‌లో బాంబులు పేలిన మాట వాస్తవమే. దానికి ఒకవేళ రథయాత్ర, మతకలహాలకు సంబంధం ఉందని రుజువు చేయడానికి కమీషన్‌ను వేయండి? ఎంక్వయిరీ చేయండి? దమ్ములుంటే అసలు నిజాన్ని బయటపెట్టండి? మీరు అవకాశం ఉందని మాట్లాడకండని మనవి చేస్తున్నాను. ఎన్.టి. రామారావు, అధ్వాని గారిని పిలిచి మతకలహాల గురించి, మతం గురించి మాట్లాడలేదు. జాతీయ స్థాయిలో గత 43 సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీ సృష్టించిన కమ్యూనలిజంకు వ్యతిరేకంగా, ఏ విధంగా చేయాలని అలోచించాలని మాట్లాడారు. ఏ మతంగురించి, మతపిచ్చి గురించి మాట్లాడలేదని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– వారు చెప్పినట్లు కాంగ్రెసుకు వ్యతిరేకంగా రాజ్యాన్ని పాలించాలని చెప్పి ప్రజలు పట్టం గడితే యీ దేశాన్ని ఏ గతికి దిగజార్చారో ఒకసారి అర్థం చేసుకోమనండి. నేషనల్‌ఫ్రంటు, బీజెపి ఇద్దరూ కలిసి భారతదేశానికి ఏ గతి పట్టించారో, కులాలు, మతాలకు విద్వేషాగ్ని రగిల్చి యీ రోజు మాట్లాడుతున్నారు. ఇంకేమి వర్చిస్తారు అధ్యక్షా, బ్రేక్ ఫాస్ట్‌లో .... ప్రజలను మభ్యపెట్టి ఎన్ని రోజులు బ్రతుకుతారు? .....

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఇద్దరు కానిస్టేబుల్స్ గురించి దేశాన్ని కూల్చివేశారు .....

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- 8-11-90 నుంచి 4-12-1990 వరకు - ఈ రిపోర్టును చూసి చెప్పుతున్నాను. 12 మంది చనిపోయారు. 24 మంది గాయపడ్డారు. ఎప్పుడు అంటే, కరసేవను మహాత్ములు పెట్టి నప్పుడు యీ అమాయకులు చనిపోయారు. ఎవరికి కరసేవ చేయబోయారో గాని ఇక్కడ మాత్రం అందరిని చంపేశారు. మళ్లీ - 'మొగుణ్ణి కొట్టి మెగసాల ఎక్కినట్లు' అందరి మీద పడుతున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:- చెన్నారెడ్డి స్టేట్‌మెంటు చూడండి? .... తమరు మర్చి పోయారు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- వారికి గంటలు గంటలు ఇచ్చారు. నేను ఎక్కువ మాట్లాడడంలేదు. వారి మాదిరిగా ఊకదంపుడు ఉపన్యాసాలు కూడా చెప్పడం లేదు. జరిగిన కాలంలో ఏమేమి జరిగాయో చెప్పుతున్నాను. ఎవరి మీద చెప్పడం లేదు. 5-10-90 నుంచి 21-11-90 వరకు దాదాపు 117 మంది చనిపోయారు, 185 మంది గాయపడ్డారు. మజీద్‌ఖాన్ అనే వ్యక్తి ఓవైసిగారి క్లోజ్ ఎసోసియేట్‌ను పోడిచారు అద్యక్షా కొందరు దుండగులు. వారిపై కేసు పెట్టడం కూడా జరిగింది. ఎఫ్.ఐ.ఆర్. కూడా బుక్ చేశారు వారు ఎవరు అంటే, బిజెపి కార్యకర్తలని పేర్లను బట్టి చెప్పతు న్నాను. వేరే చెప్పడంలేదు.

(ఇంటరప్షన్)

శ్రీ బి. బాల్‌రెడ్డి:- స్పీకర్ సార్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాల్‌రెడ్డిగారు పేర్లు రావడంలేదు.. మీరు ఏమి ఎఫెక్టు అవుతలేదు కూర్చొండి? .... మైసూరారెడ్డిగారు కానీయండి?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– వారు బిజెపి కార్యకర్తలు సార్, ఇటువంటి పరిస్థితి ఉంటే, చంద్రబాబునాయుడు అంటున్నారు – ఎవరికో డ్రైవరు అంట, అయన శిష్యుడు ఇంకొకాయన శాసనసభ్యునికి శిష్యుడు అంట. వీరికి అని, అంటున్నారు. ఇది ఎట్లా ఉందంటె, 'తాత బోడి గుండుకు నాంచారమ్మ మొకాలుకు ముడిపెట్టినట్లు ఉంది. సంబంధంలేదు, సాక్ష్యం లేదు, ఎవరికి ఎవరు శిష్యులో అర్థంకాని పరిస్థితుల్లో, ఆయన అయోమయంగా చెప్పుతున్నారు. ఎఫ్.ఐ.ఆర్ బుక్ చేసినా, కేసులో బిజెపి కార్యకర్తలు ఉంటె వారి గురించి మాట్లాడరు. మజీద్‌ఖాన్ ఓవైసికి క్లోజ్ అసోసియేట్ అయి, ఎన్నికల్లో పని చేసిన వ్యక్తి. ఎవరో డ్రైవరుకు సంబంధించింది అంట – ఆ డ్రైవరుకు సంబంధించిన శిష్యులు అంట–వీరికి శిష్యులు అంట. 'తాత బోడి గుండుకు నాంచారమ్మ మోకాలుకు ముడివేసి నట్లు ఉన్నది కదా? ఇంత అల్లకల్లోలం సృష్టించి ....

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:– అధక్ష, మైసూరారెడ్డిగారు గంటసేపు అయినా చెప్పుతారు. చాలా సమర్థులు. చాలా విషయాలు చెప్పే శక్తి ఉన్నది. సార్, వన్ క్లారిఫికేషన్ ....మనమందరం అధ్యక్ష, వారు చెప్పినటు వంటి విషయాలన్ని పేపర్లో వచ్చాయి. ఇవన్ని వాస్తవాలు చదువుకున్నాం.

(ఇంటర్‌రప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– క్వశ్చన్ ఎందుకు తెచ్చారు? .....

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:– సొల్యూషన్ కనుగొనడానికి సజెషన్ చేస్తే బాగుంటుంది. ఏ పార్టీ వారైనా ఒక ఇండిపెండెంట్ ఇన్‌సిడెంట్‌కు ....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సజెషన్ ఇవ్వమనండి? .....

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:– కరసేవకులు అన్నారు. మేము ఏమీ అనలేదు. ఎసిపి, పోలీసు సత్యయ్యగారు ఉన్నారు కదా – ఆయనే గారు అయనను చంపారు. అయన గారు చంపితే కాంగ్రెసు పార్టీ ముఖ్యమంత్రి ఏమన్నారంటే, గారు చంపడానికి కారణం ఏమిటి అంటే – అయ్యా పాపం 'నీరసించడం' వల్ల గారు చంపాడని అన్నారు. మీ గారు ఉన్నారు,

ముఖ్యమంత్రికి గారు, ఉన్నారు. మైసూరారెడ్డి గారు, ఉన్నారు. వారు కూడా నీరసం అయితే వారి గతి ఏమి గతి అవుతుంది? వాట్ యీజ్ యువర్ ఎవిడెన్స్? దానికి మౌళిక కారణం ఏమిటని చెప్పండి? ఎంతసేపూ అక్కడ మంత్రులు ఇద్దరు ఉన్నారు. మేము సి.ఎం ను మార్చేస్తాము కమ్యూనల్ టెన్షన్ క్రియేట్ చేసి అన్నారు. ఇది పోటీయా అండి? 1983లో జరిగిన దానికి పోటీయా? ఇవి అన్ని ఫ్యాక్ట్స్ అవసరం లేదు. ముఖ్యమంత్రిగారితో రిప్లయి ఇప్పించండి సరిపోతుంది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– దేశం అంతటా అలీఘడ్‌లో తదితర ప్రాంతాలలో మత విద్వేషాగ్నిని ఎవరు రెచ్చగొట్టింది అందరికి తెలుసు అధ్యక్షా, చెప్పనక్కరలేదు. ప్రజలకు తెలుసు. ప్రజలు యీ విషయంలో ఏమీ అమాయకులు కారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 5 నిమిషాలలో క్లోజ్ చేయండి? ...

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– ఇటువంటి పరిస్థితుల్లో యీ దినం నేను ప్రభుత్వాన్ని కోరేది కూడా ఇటువంటి మతకలహాలు జరగకుండా పోలీసు ఎడ్మినిస్ట్రేషన్‌ను సెట్రింతెన్ చేసి తరువాత ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఇటువంటి పరిస్థితి. ఇటువంటి నాయకులకు అమాయకుల బలి కాకుండా చూడాలని నేను ప్రభుత్వాన్నికోరుతు విరమిస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– అధ్యక్షా, ఈనాడు యీ దేశం దౌర్భాగ్యమైన పరిస్థితిలో ఉంది అంటే – 44 సంవత్సరాలు యీ దేశాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెసు పార్టీకి గాని, కాంగ్రెస్ నాయకత్వానికిగాని, సిద్ధాంతరాహిత్యం వల్లగాని, స్వార్థపరమైన సంకుచితత్వం వల్లగాని, అన్నిటికన్నా ముఖ్యంగా అధికారం కోసం నీచాతినీచమైన చర్యలకు వెనుకాడ నటువంటి కాంగ్రెస్ పార్టీ యీ దేశంలో అనేక సంవత్సరాలు పరిపాలించింది. అనేక సంవత్సరాలు యీ భారతదేశాన్ని పాలించినందు వల్ల యీనాడు తతెత్తిన అనేక దేశవ్యతిరేక, జాతి వ్యతిరేక పరిణామాలకు దారి తీసిందిని చెప్పవలసిన అవసరం ఉన్నది. ఆ పరిణామదశలో ఈనాడు హైదరాబదు నగరం గాని, యీ దేశంలో జరిగిన మతకలహాలు గాని యు.పిలో గాని, మధ్యప్రదేశ్‌లో గాని,

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

బీహార్‌లో గాని జరిగినటువంటి మతకలహాలు అన్నిటికి ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ విధానమనే చెప్పవలసిన అవసరం ఉన్నది. అందుకోసం మతం పేరుతో మారణ హోమం సృష్టించే ఏ రాజకీయ పార్టీని అయినా తెలుగుదేశం పార్టీ సిద్ధాంతపరంగా వ్యతిరేకిస్తున్నది. అందువల్లనే గత రాష్ట్ర ప్రభుత్వం రామారావు నాయకత్వంలో 7 సంవత్సరాల కాలంలో సమర్థవంతంగా అరికట్ట డంజరిగింది. ముఖ్యంగా, మొన్నారిటీ వర్గాలకు యీ రాష్ట్రంలో గత ప్రభుత్వం సమర్థవంతంగా మతసామరస్యాన్ని కాపాడడంలో మతవిద్వేష శక్తులను అణచివేసి, మతపరమైన రాజకీయాలకు అవకాశం లేకుండా చేసింది. ముఖ్యంగా, హైదరాబాదు నగరంలోఉన్న భౌగోళిక పరిస్థితులను పరిశీలిస్తే, 1981లో జరిగిన మతఘర్షణలకు మరియు మొన్న మూడు మాసాల క్రితము జరిగిన వాటికి చాలా వైరుధ్యం ఉంది. టప్పాచబుత్రా, తేగల కుంట, తల్లాబ్‌కట్ట, శంకర్‌గండ్, షాహినాయిత్ గండ్, ఫలక్‌నామా, ముషీరాబాదు, లాల్‌దర్వాజా ఇతర ప్రాంతాలలో జరిగిన యీ ఘర్షణలు ఒక సారి ఆలోచిస్తే, ఇది స్పష్టంగా ప్రాథమిక దశలో తలెత్తినా, అది క్రమేణా యీ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ అంతర్గత ముఠాలవల్ల, ముఖ్యమంత్రిని మార్చడానికి సృష్టించిన తగాదా అని చెప్పవలసి ఉన్నది. ఎందుకంటె, ఇక ముఖ్యమంత్రి గారి కొరకు పేద ప్రజల తలలను తీయడానికి ఒక ముఖ్యమంత్రి పదవీ భ్రష్టులను చేయడానికి అనేకమంది అమాయకుల తలలను తీయడం యీ దేశ చరిత్రలో మరియు యీ హైదరాబాదు చరిత్రలో ఎన్నడూ కూడా ఎక్కడా జరగలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఒక ముఖ్యమంత్రిగారు గద్దె దిగిన వెంటనే నూతన ముఖ్య మంత్రిగారు వెంటనే హైదరాబాదు నగరంలో ఎలాంటి మతఘర్షణలు జరగ లేదు అంటే అర్థంచేసుకోవచ్చు. ఈ ప్రధానమైన అంశాలను లోతుగా ఆలోచిస్తే యిది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కుమ్ములాట వల్లనే సామాన్య ప్రజల తలలు సరికి వేసి తమ స్వార్థం కోసం సంకుచిత రాజకీయ అధికారం కోసం కుర్చి కోసం మొన్న జరిగినటువంటి ఘటనలు స్పష్టంగా సూచిస్తు న్నాయి. అందువల్ల యీ సందర్భంగా మనవి చేస్తున్నాను – హైదరాబాదు నగరంలో గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మతసామర స్యానికి సంబంధించిన మౌళిక సమస్యలకు పరిష్కారం కోసం మార్గాలను కనుగొనడం జరిగింది. ఒక ఉదాహరణ చెప్పవలసి ఉంటుంది. 1980 సంవత్సరంలో అయోధ్యలో శిలాన్యాసం జరుగుతున్నా యీ భారతదేశంలో అనేక రాష్ట్రాలలో మత ఘర్షణలు జరిగాయి. హైదరాబాదు నగరంలో గాని

ఆంధ్రరాష్ట్రంలోగాని మతఘర్షణలు జరుగకపోవడం మీరు అలోచించాలి. కాశ్మీర్ వ్యవహారంచూసినప్పుడు, కేరళ వ్యవహారం చూసినప్పుడు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ధ్వందవైఖరులు అవలంబించడం వల్ల అవకాశం కల్పించడం వల్ల యీ దేశంలో ఈనాడు కలహాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా హైదరాబాదు నగరంలో 1967 సంవత్సరంలో ఉన్న భౌగోళిక సాంఘిక, సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా, 94 స్లమ్స్ ఉండేవి ఒక లక్ష ప్రజానికం ఉండగా, 1981 లెక్కల ప్రకారం 6722 స్లమ్స్ పెరిగాయి. 80 లక్షల మంది సుమారు 47 శాతం స్లమ్స్ క్రింద ఉన్నాయి పేదరికంగాని, నిరుద్యోగ సమస్యగాని, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం.

(ఇంటరప్షన్)

వీరియొక్క జీవన ప్రమాణం ఆలోచిస్తే నెలవారిగా కేవలం ఏవరేజ్‌గా రు. 100 వరకు అయినా నోచ్చమత లేని పరిస్థితులు ఈరోజు ఉన్నాయి. దీనికోసం గత 7 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం హయాంలో ఆర్థికపరమైన కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. పాతపట్టణంలోముఖ్యంగా కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని స్థాపించి రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని, ఉపాధిపథకంకోసం. పోలీసు వ్యవస్థలో చిత్తశుద్ధి కలిగే అవకాశం కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాల ద్వారా చేయడం ద్వారా మతసామరస్యాన్ని కాపాడడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితి హైదరాబాదు నగరంలో ఉన్న డెసిసిటీని అలోచించినట్లయితే 5,678 ప్రజలు కి.మీ.కు 1968లో ఉండగా, యీ రోజు 1981కి వస్తే 11,732 పాప్యులేషన్ డెన్సిటీ ఉంది. దీని వల్ల యీనాడు అనేక దుష్టశక్తులు, మతఘర్షణలు, జాతి విద్రోహక శక్తులకు అవకాశం ఉన్నదని యీ సందర్భంగా చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈరోజు ఉన్న జనాభా లెక్కల ప్రకారంగా 30 లక్షల జనాభాకు సరిసమానంగా శాంతి భద్రతల కార్యక్రమాన్ని తీసుకోవలసిన అవసరం ఉన్నది. రంగారెడ్డి జిల్లా కూడా ప్రశాంత వాతావరణంలో ఉండేది కాని, యీ మతఘర్షణలు చెలరేగాయి. దీనికికారణం ఒక్కమాటలో చెప్పాలంటే, హైదరాబాదు నగరం యొక్క చుట్టు ప్రక్కల భూములకు విలువ పెరిగినందువల్లగాని, భూములను కబ్జాదార్లు – కబ్జాచేసినందువల్ల గాని విపరీతమైన మత ఘర్షణలకు దారి తీసింది. ఈ సందర్భంగా చెప్పేది ఏమిటంటే–ల్యాండు గ్రాబింగు టెర్రిబ్యునల్ 6.40 సా.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము – రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి.

ఏది అయితే ఉందో వరంగల్లులో హయగ్రీవాచారి, మాడ్గి మంత్రిగారి కేసులో జడ్జిమెంటు ఇచ్చింది. అతను 22 ఎకరాలు గ్రాబింగు చేసినట్లు జడ్జిమెంటు ఇచ్చింది. చెన్నారెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ల్యాండు గ్రాబింగు బ్రిబ్యునల్‌ను నిర్వీవం చేయడం వల్ల లాండు గ్రాబర్స్ ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని తగాదాలు సృష్టిస్తున్నారు. దీని విషయంలో లాండుగ్రాబింగు బ్రిబ్యునల్స్‌ను ఎఫెక్టివ్‌గా నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో సుమారు 5 లక్షల మంది రైతులు రోజూ, పాలు, పూలు, కూరగాయలు పండించుకుని హైదరాబాదు నగరానికి వస్తున్న పరిస్థితి ఉన్నది. సబ్జిమండిగాని, మీర్‌ఆలం మండిలో సుమారు 48 మంది చనిపోవడం జరిగింది. ఈ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రజలు రైతాంగానికి ప్రశాంత వాతావరణంలో మండికి రావడానికి ఏర్పాట్లు చేస్తారా? ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గారిని, సంబంధిత మంత్రిగారిని చర్యలు తీసుకోవాలని కోరుతూ యీ హైదరాబాదు మతఘర్షణలకు సంబంధించి సిద్ధాంతపరంగా, ఒక ఎక్షన్ ప్లానును యీ ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని శాశ్వత పరిష్కారానికి మార్గాలు వెతకాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దీనిలో సిట్టింగ్ జడ్జితో కమీషన్ వేశారు — ఒక్క మాటలో చెప్పాలంటే. మొన్నూరారెడ్డి గారు వారు ఉపన్యాసంలో వ్యక్తులను విమర్శించు కోవడంఅంత మంచిది కాదు. సున్నితమైన సమస్య కాంగ్రెస్ పార్టీ వాయాంలో సర్దార్ అనే రౌడీని వదిలిపెట్టారు సుమారు ఒక సంవత్సరం సర్దార్ వెచ్చలెవిడిగా తిరుగుతుంటే ప్రభుత్వం చర్య తీసుకోవలసిన అవసరం ఉండింది. ఆ సర్దార్‌ను క్రిమబద్ధికరణ చేయవలసిన అవసరం ఉండేది. ఆ బాధ్యత ప్రభుత్వానిది అని నేను మనవిచేస్తున్నాను. ముస్లింలకు సంబంధించిన, మైనారిటీలకు సంబంధించిన వ్యవహారాలలోగాని, పాత పట్టణంలో శాంతి సంఘాలను పెద్ద ఎత్తున మైనారిటీలు గాని, మెజారిటీ పెద్దలతో గతంలో ఏర్పాటుచేయడంజరిగింది. అవి ఎఫెక్టివ్‌గా పనిచేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిగా తీసివేయడం జరిగింది. వీటిని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గౌరవ మంత్రిగారు రిప్లయి ఇస్తారు ...

(ఇంటరప్షన్)

శ్రీ పి నాగేశ్వరరావు:– మాకుఏటీ అభ్యంతరం లేదు. చీఫ్ మినిష్టరు గారు కూడా ఉంటేమంచిది. దీనికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని .... అడుగుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– నా సమాధానం సంతృప్తికరంగా లేకుంటె – ముఖ్యమంత్రిగారు వస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– డిగ్నిటీ ఆఫ్ ది హౌస్ .... ఇంపార్టెంటు ఇష్యూ డిస్కస్ చేస్తున్నాము. ఇన్ ఫీజ్ ప్రెజెంట్ ఇటీయాజ్ బెటర్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – వస్తారు. ...

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, ఒక్క విషయం మనవి చేస్తాను 6.50 సా.
సభ్యులందరూ మాట్లాడెటప్పుడు ఒక్కసారి కూడా అంతరాయం చేయలేదు. దయచేసి నేను సమాధానము పూర్తి చేసెవరకు ఎవరు అంతరాయం కలుగ చేయరాదని మనవి చేస్తున్నాను. పూర్తి అయిన తరువాత క్లారిఫికేషన్స్ కావాలంటే సమర్థవంతంగా సమాధానం ఇస్తాను.

ఈ రోజు 304 నిబంధన క్రింద జరిగిన ఈ ఆరు గంటల చర్చ, బహుశా ఆంధ్రప్రదేశ్‌లోనే ఇంత సుదీర్ఘంగా జరిగిన చర్చ ఇంతవరకూ నాకు గల సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే లేదనుకుంటాను. ఏమయినా ఈ రోజు గల ఈ సమస్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది కనుక చాలా సుదీర్ఘంగా చర్చించాము. ఇంత చర్చిస్తున్నాము, సభ్యులు ఈ సమస్యకు గల తీవ్రతను బట్టి చక్కని సలహాలు ఇస్తారని, మళ్ళీ మళ్ళీ మత సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉపయోగపడతాయని అనుకున్నాము. కానీ ఇద్దరు ముగ్గురు గౌరవ సభ్యులు మాత్రమే ఎంతో హుందాగా, చక్కని సలహాలిస్తూ మాట్లాడారు. మిగతా సభ్యులు హుందాగా మాట్లాడలేదని నేను అనడం లేదు కానీ కొంత హుందాతనం తగ్గింది. అయినా ఒకటి మాత్రం వాస్తవం. 'కవాసితో ఏకి పొ', కవానెవాలే అలగ్ అలగ్, అన్నట్లు సమస్య ఒకటె, చెప్పేవారు పేరు పేరు. చెప్పే వారందరూ వారి వారి ప్రవృత్తులను బట్టి, వారి వారి సిద్ధాంతాలను బట్టి చెప్పారు. ఏమయినా హైదరాబాదు నగరం మత సామరస్యానికి మారుపేరుగా నాలుగు వందల సంవత్సరాల చరిత్ర కలిగినది. మేము హైదరాబాదులో పుట్టి, పెరిగిన వారం 'హైదరాబాద్‌కి ఇంటీవ్, గంగా

జమునాకే తెజీబ్ అని చెప్పుకుంటూ మురిసిపోయేవారం. కానీ కొన్ని సంవత్సరాలుగా ఎవరి దృష్టిదోషమో కానీ హైదరాబాదు నగరానికి, ఆంధ్ర ప్రదేశ్‌కి ఏదో శని పట్టినట్లుగా ఉంది. నేను ఆ కారణాలలోకి పోదలచుకోలేదు అని ముందే మనవి చేశాను. నేను ముందు మీ అనుమతి అడిగాను. నాకు అనుమతి ఇవ్వలేదు. అప్పుడే చెప్పాను. దీని విషయంలో మేము చిత్త శుద్ధితో ఉన్నాము. కాబట్టి జ్యుడిషియల్ కమీషన్ వేయడం జరిగింది. సబ్ జ్యుడిస్ అవుతుంది కనుక జాగ్రత్తగా అవగాహన చేసుకుని మాట్లాడాలని చెప్పాలని అనుకుంటే తమరు అనుమతి ఇవ్వలేదు. కగితాలు సర్కులేట్ చేసే వరకూ ఉరుకోలేదు. బలవంతంగా చేయించారు. ఏదేమయినా చక్కని సలహాలు ఇస్తే బాగుండేది. తీవ్రమైన పదజాలంతో, తిట్టిన తిట్టు తిట్టకుండా, ఇష్టం వచ్చినట్లు తిట్టారు. ఎవరు ఎట్లా మాట్లాడినా, నేను బాధ్యతాయుతంగానే మాట్లాడతాను. బాధ్యతా రహితంగా మాట్లాడను. "ఈ రాష్ట్రంలో మత కల్లోలాలు, ప్రత్యేకంగా హైదరాబాదులో ముఖ్యమంత్రిని మార్చడానికే ఒక పథకం ప్రకారం చేయడం జరిగింది అది డిసిడెంట్స్ చేశారు, మీకు మీరే బాధ్యత వహించాలని "అన్నారు. మీకు సిగ్గులేదు, మిమ్మలిని ఛీ, ఛీ" అంటున్నారని అన్నారు. ఇదేమిటి అధ్యక్షా? మేము చేసిన నేరం ఏమిటి? మత సామరస్యాన్ని కాపాడడానికి హైదరాబాదులో శాంతి భద్రతలను కాపాడడానికి మా ముఖ్యమంత్రి గౌరవ జనార్ధన్‌రెడ్డి గారు ప్రమాణ స్వీకారం చేయగానే పాత బస్తీలో అక్టోబరు, నవంబరు, డిసెంబరు మాసాలలో జరిగిన మత కల్లోలాలలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శించడానికి వెళ్లారు. ప్రమాణ స్వీకారం చెయ్యగానే ఎవరయినా తాను నమ్ముకున్న దేవుని చూడడానికో, మరొకచోటికో పెడతారు కానీ జనార్ధన్‌రెడ్డి గారు బాధ్యతాయుతంగా పాత బస్తీకి వెళ్లి, వారిలో విశ్వాసం కలుగచేయడానికి 'నేను ఉన్నాను. రక్షిస్తాను, ఎంత గొప్పవాడయినా, ఎంత పెద్దవాడయినా కానీ మత తత్వ శక్తులను విజృంభింప చేస్తే వారిని కాలరాస్తాను, అని చెప్పి వారిలో విశ్వాసం కలుగచేస్తే అది ముఖ్యమంత్రి గారు చేసిన నేరమా? దానికి ఛీ కొట్టబడతామా? ఈ మత కల్లోలాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి, తినడానికి తిండి లేకుండా పోయిన కుటుంబాల వారికి గతంలో ఎక్స్‌గ్రేషియా రు. 10 వేలు ఉండేది, ఇప్పుడు రు. 20 వేలు చేసి అదుకోవడం జరిగింది. ఏ కుటుంబంలో అయినా ఉద్యోగం చేసే వారు చనిపోతే వారికి రు. 20 వేల ఎక్స్‌గ్రేషియాతో పాటు మరొక రు. 30 వేలు అంటే మొత్తం రు. 50 వేలు ఇచ్చి ఆదుకోవడం

నేరమా? ఈ విధంగా చేస్తే అభినందించవలసింది పోయి, ఆశీర్వదించవలసింది పోయి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు కనిపెట్టుకుని లేరనుకుంటే మంచిది కాదు. ఏమయినా దీనిని సమర్థవంతంగా, ఎవరు మమ్మలిని సమర్థులన్నా, అసమర్థులన్నా, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత మేము స్వీకరించాము. తప్పకుండా కాపాడుతాము. ముఖ్యమంత్రిని మార్చడానికి చేసారని అన్నారు. ఏమిటి అధ్యక్షా? ఈ రాష్ట్రంలో ఎవరు ఏమి చేసినా, ఏమతతత్వ శక్తులు బాధ్యత వహించినా, ఏసంఘవిద్రోహశక్తులు దీని వెనుక ఉన్నా, రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదు నగరంలో ఇంత పెద్ద ఎత్తున మారణ హోమం సృష్టించబడి, శాంతి భద్రతలు లేకుండా పోయాయి కాబట్టి దీనికి నైతిక బాధ్యత నేను స్వీకరిస్తున్నాను అని రాష్ట్రంలోనే, దేశంలోనే గొప్ప మహామనిషి అయిన గొప్ప నాయకుడయిన చెన్నారెడ్డి గారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేస్తే అభినందించవలసింది పోయి అపహాస్యం చేస్తున్నారు. కాంగ్రెస్ చరిత్ర తెలీని వారికి ఏం చెప్పాలో అర్థం కావడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో ఇంటరప్షన్స్.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, మీకు తెలుసు. లాల్‌బహదూర్ శాస్త్రి రైలు ప్రమాదం జరిగితే రాజీనామా చేసి ఉన్నత విలువలను కాపాడగలిగిన వ్యక్తి. అటువంటి ఉన్నత విలువలను కాపాడగలిగిన మా పార్టీని అభినందించాలి. అదే బాటలో చెన్నారెడ్డిగారు రాజీనామా చేస్తే అభినందించాలి. కానీ దానికి భిన్నంగా ఆలోచిస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

వారి ఆలోచనా శక్తి అంతే కనుక అంతకంటే అనడానికి ముందుకు రావడం లేదు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఓంకార్‌గారు.

వెంకటేశ్వరరావుగారు, నాగేశ్వరరావుగారు చాలా హుందాగా మాట్లాడారు. వారితో నేను ఎందుకు ఏకీభవిస్తున్నానంటే ఈ మత సమస్యలు రాజకీయాలకు అతీతమైన సమస్య. ఇది మనిషికీ అదే విధంగా మతానికంటే మానవత్వానికి సంబంధించిన విషయం కనుక, దానిని కాపాడాలనే సద్దుద్దేశంతో, చిత్తశుద్ధితో వారు చెప్పినదానికి నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. అదే విధంగా తాత్కాలికంగా కొంత ఉపశమనం కలిగినా, మతసామరస్యం ఏర్పడినా కూడా, వారి గుండెలలో గుమ్ముకున్న బాధ, వారి వ్రణాలను పూర్తిగా మాన్పవలసిన అవసరం ఉందనే మాట వారు చెప్పారు. కనుక నిజంగా దానికోసం అందరమూ కలసికట్టుగా పని చేయాలని మనవి చేస్తున్నాను. వారిని నేను నిండుమనసుతో అభినందిస్తున్నాను. ఓంకార్ గారు ఒక మాట చెప్పారు. జవాబు చెప్పాలని కూడా అన్నారు. సి.బి.ఐ నివేదిక రాలేదనీ, వెలువడదనీ, రహస్యంగా ఉంటుందని అన్నారు. దానికి విషయం చెప్పడానికి వీలు లేదు. కృష్ణారావు కమిటీ నివేదికలో చక్కగా చెప్పారని అన్నారు. చక్కని సలహాలిచ్చారు. సాంస్కృతిక, వైజ్ఞానికి రంగాలలో కృషిచేయాలని చెప్పారు. దానితో ఏకీభవిస్తున్నాను. తప్పకుండా ఆ విధంగా చేసుకుందాము. ఈ రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు గాను మనందరమూ కలసి పని చేద్దామని మనవి చేస్తున్నాను. కొందరు ఈ సభను చర్చా వేదికగా కాకుండా బహిరంగ వేదికగా కూడా చర్చిస్తున్నారు. బహుశా వారిలో ఉండే అభిప్రాయాలు రేపు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వ్యక్తం చేస్తున్నారు కావచ్చు. అయినా నాకు అభ్యంతరం లేదు. మాట్లాడే హక్కు వారికుంది. మాట్లాడారు. ఇంకా కొందరు మాట్లాడిన మాటలు వారికుండే పరిమితమైన రాజకీయ లబ్ధికోసం మాట్లాడినట్లుగా ఉన్నాయి. కొందరు మాట్లాడింది అసభ్యకరంగా, అవమానకరంగా, అసంబద్ధంగా ఉంది. ఎందుకు ఆ విధంగా మాట్లాడారు? ఏమిటి? ఇదంతా ప్రజలు కనిపెడుతూనే ఉన్నారు. నేను ఎవరినీ వ్యక్తిగతంగా పేరు పెట్టి విమర్శించడం లేదు. కానీ వారు మాట్లాడుతుంటే 'దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా' ఉంది. వ్యక్తిగతంగా ఎవరి కల్చర్ ఏమిటి, ఎవరి స్థాయి ఏమిటి అనేది ...

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. జనార్ధన్:– సబ్జెక్ట్ ఏమిటి అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– కాబట్టి ఉన్నతమైన ముఖ్యమంత్రి స్థానాన్ని నిందించారు. వ్యక్తిగతంగా దూషించారు. సంతోషరెడ్డి అంటే స్మాల్ మేన్ కావచ్చు కానీ మంత్రిగా మంత్రే. రేపు వారూ, మేము ఎవరమయినా పదవిలో ఉండవచ్చును. ఒక స్థానాన్ని అగౌరవ పరచే విధంగా మాట్లాడడం సరి కాదు. మమ్మల్ని సమర్థులన్నా, అసమర్థులన్నా మా సమర్థత నిరూపించుకుంటాము. ప్రజలు మా గురించి ఏమనుకుంటున్నారో, ఎన్ని రంగాలలో ప్రశంసలు అందుతున్నాయో వేరుగా చెప్పక్కరలేదు. రోడ్ల విషయంలో, శాంతి భద్రతలను కాపాడే విషయంలో అన్ని రంగాలలో జనార్ధన రెడ్డి గారు దక్షులనే మాట వచ్చింది. ఉన్నతాధికారులను ఇష్టం వచ్చినట్లు గా అనడం సరికాదు. ప్రజాస్వామ్యంలో ఎంత గొప్ప వాడి మీద అయినా ఆరోపణలు ఉంటే ఎంక్వయిరీ వేసి కఠినంగా శిక్షలు వేయడానికి హక్కులు న్నాయి. కాబట్టి ఆ విధంగా చేసుకోవాలి. కానీ మొకు దొరికింది కదా అని, హక్కు ఉందనీ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదు. నేను ఇదివరకూ చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. పోలీసు అధికారులను పట్టుకుని సరిగ్గా పని చెయ్యడం లేదని అంటే బాగుంటుంది. కానీ ఇష్టం వచ్చినట్లు తిరిగి ఉచ్చరించడానికి కూడా వీలు లేకుండా ఉండే మాటలతో అంటే అసభ్యకరంగా ఉంటుంది. ఆ మాటలను దయచేసి రికార్డు నుంచి తొలిగించాలని కోరుతున్నాను. ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్నాను. ఒక మాట చెప్పారు. గత ఏడు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో మత కల్లోలాలే జరగలేదనీ, ఎవరూ కూడా చంప బడలేదనీ, రక్తపాతమే జరగలేదని అన్నారు. చివరగా మాట్లాడిన ఇంద్రారెడ్డి గారు కూడా చెప్పారు. నేను తమ దృష్టికి కొన్ని ఫిగర్స్ తీసుకురావాలనుకుంటున్నాను. 1983వ సంవత్సరం నుంచి చూస్తే, 1983లో 75 మంది, 1984లో 63మంది, 1985లో 20 మంది, 1986లో 12 మంది, 1974లో 4, 1988లో 9 మంది చని పోయారు. సంఖ్య తగ్గుతూ వస్తోంది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా.....

శ్రీ సిపెచ్. విద్యాసాగర్‌రావు:– 1990లో ఎన్ని జరిగాయో చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– క్రమంగా ఏ విధంగా తగ్గుతూ ఉందో, ఆ తగ్గుదలలో మేము కూడా ఉన్నాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 10 మాసాలుగా, రెండు, మూడు మతపరమైన పండుగలు జరిగినా ఒక్క హత్య జరగలేదు. ఒక్క సంఘటన జరగలేదు. 1990 అక్టోబరు మాసం నుంచీ మొదలు అయింది. దీనికి ఏవిధంగా వారు స్పందిస్తారో, ఎవరికి అంటగడతారో తెలియదు. హైదరాబాదులోనే కాదు, దేశవ్యాప్తంగా జరిగింది. ఆ రకంగా జరిగిన మతకల్లోలాలో భాగంగానే హైదరాబాదులో కూడా జరిగింది. ఎన్ని ఆరోపణలు చేసినా, ప్రజలకు దీని గురించి తెలుసు. కాబట్టి ఈ విషయంలో ఇంకేమీ మాట్లాడను. ఇది దేశవ్యాప్తంగా జరిగింది. నేను వేరుగా చెప్పక్కరలేదు. సభ్యులు అందరికీ తెలుసు. నేను ఏమయినా చెబితే విద్యాసాగర్‌రావుగారు వెంటనే లేస్తారు. వారిని నేను ఏమీ అనను. దేనిలోకీ పోదలచుకోలేదు. పీటన్నిటినీ నివారించాలనే ఉద్దేశంతో ఎవరికి కాపీలు ఇవ్వ లేదు. అయినా పట్టుపట్టి కావాలని అన్నారు. దాని తరువాత సబ్‌జుడిస్ అన్నారు. ముందే చెప్పాను. సబ్‌జుడిస్ కనుక చర్చ జరిపినా, దాని పరిధిలోనే మాట్లాడాలని చెప్పాను. ఏమయినా అందరి ఆవేదన ఒకటే. మత కల్లోలాలు జరిగాయి. ఇది మహాఅపరాధమనీ, సభ్య మానవ ప్రపంచం తలవంచుకునే విధంగా, అవమానకరంగా ఉందనీ అందరూ ఆవేదన, ఆందోళన వెలిబుచ్చారు. వారికున్నంత ఆందోళనా, ఆవేదనా మా ప్రభుత్వానికి కూడా ఉంది. ఫ్రీ శక్తులు మత సామరస్యానికి అడ్డుపడ్డాయో, ఎవరైనా సరే, ఎంత గొప్పవారయినా సరే అణచివేస్తామని చిత్తశుద్ధితో మా జనార్ధనరెడ్డి గారి ప్రభుత్వం స్పష్టం చేసింది. మతకల్లోలాలు ఇంతగా జరిగితే ఒక్క శాసన సభ్యుడు కూడా ఆ ప్రదేశాలకు వెళ్లలేదన్నారు. కాగితాలు మూపారు చంద్రబాబునాయుడుగారు. నా వద్ద కూడా ఉన్నాయి. పత్రికా ప్రతులు ఉన్నాయి. మా శాసన సభ్యులు, ఎం.పి.లు కూడా ప్రజల వద్దకు వెళ్ళారు. వారిని ఉరడించి, వారిలో విశ్వాసం కలిగించినట్లుగా మా వద్ద కూడా ఉన్నాయి. నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు.

(ఇంటరప్షన్స్)

*** గురించి చెప్పారు. వారు కన్ఫెమ్ చేయలేదన్నారు. ప్రతికామూఖంగా చేసిన వార్తలున్నాయి.

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారి పేరు రికార్డులోకి పోలేదు.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అన్ని రాజకీయపార్టీలకు కూడా ఆవేదన ఉంది. కొంత లబ్ధి పొందడానికి ఏమయినా ప్రయత్నం చేస్తారేమో కానీ నా వ్యక్తిగత అభిప్రాయంగా, మా పార్టీ అభిప్రాయంగా ఈ కల్లోలాలు జరగడానికి వీలు లేదు. ఇది చాలా బాధాకరమైనది. ఇవి జరగడం ఎంత పాపమో, వీటి వల్ల లబ్ధి పొందాలనుకోవడం, అందుకు ప్రయత్నిస్తే అంతే చెడు. ఉదయం శ్రీనివాసులురెడ్డి గారు మాట్లాడుతూ అస్తులు అమ్ముకోకుండా అర్డినెన్సు తెచ్చారనీ, దానివల్ల ఇంకా పేదలుగానూ, తిండి లేనివారుగానూ అయ్యే ప్రమాదం ఉందనీ అన్నారు. మత సామరస్యాన్ని కాపాడడానికి ఒక వర్గం వారు మైనారిటీలుగా ఉంటే, వారే మరొకచోటకి మైనారిటీలున్న చోటకి వెడితే మత సామరస్యం లేకుండా పోతుందనీ, విశ్వాసం లేకుండా పోతుందనీ, మత సామరస్యాన్ని కలిగించి, మెదటి నుంచీ అన్నదమ్ములలాగా కలసి ఉన్న వారిలో ఒకరిమీద ఒకరికి అవిశ్వాసం ఏర్పడింది కనుక మళ్లీ విశ్వాసం కలుగ జేయడానికి, కల్లోలాలు తాత్కాలికం కనుక సామరస్యాన్ని ఏర్పాటుచేయడానికి ఆర్డినెన్సు అమ్ముకోకుండా తెచ్చాము కానీ వేరే ఉద్దేశంతో కాదు. అయినా ఎవరియినా వెంటనే అమ్ముకోవాలని అనుకుంటేవ ఖచ్చితంగా అదే అభిప్రాయంతో దరఖాస్తు చేసుకున్న 24 గంటిలలో అమ్ముకోడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది.

అదే విధంగా ఇంకా పునరావసం కలిగించే విషయంలో కూడా ప్రభుత్వం 7.10 సా.
ఆలోచిస్తున్నది. తప్పనిసరిగా పునరావసం కార్యక్రమాలు కూడా చేపడతామనీ, దాని విషయంలో త్వరగా నిర్ణయం తీసుకుని ఆదుకుంటామనీ మనవి చేస్తున్నాను. మీరు సుదీర్ఘమయిన చర్చ జరిపారు. నేను మీ అంత సుదీర్ఘంగా మాట్లాడడానికి ఇంకా సిద్ధంగా లేను. జుడిషీయల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. రిటైర్డ్ జడ్జి జార్జి వణక్కల్, కేరళ గారిని నియమించడం ఆయన 15-2-1991న ధార్జ్ తీసుకోవడం జరిగింది. ఒక విషయం అది ఫ్రీడ్ బేస్‌గా ఇప్పుడే చదివారు మీరే – టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో విశాల దృక్పథంతో ఉంది. దీనిలో ఎవరికీ కూడా అపోహలు లేకుండా నిష్పక్షపాతంగా ఇది జుడిషియల్ ఎంక్వయిరీ జరిగే అవకాశం ఉంది. అన్ని పక్షాల వాళ్లమూ ఉపయోగించుకుని తద్వారా దోషులు ఎవరయినా కానీ

కఠినంగా శిక్షించబడేదానికి దోహద పడాలని మనవి చేసుకుంటున్నాను. కాలాతీతం అయింది కాబట్టి ఇంకా సమయాన్ని తీసుకుని ఎవరికీ అసౌకర్యం కలిగించను. దయచేసి ఈ విషయంలో సహకరించవలసిందిగా కోరుకుంటూ స్పీకర్ గారు నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, సంతోష్‌రెడ్డి గారు వారికి ఉన్న కొద్ది అవకాశంతో చక్కగా సుదీర్ఘమయిన ఉపన్యాసం ఇచ్చారు. అంతేకానీ జరిగిన అవకతవకల గురించి కానీ దీనికి ఎక్కడ లోపం జరిగిందీ, ఆ లోపాలను ఏ విధంగా సరి దిద్దతలచుకున్నారు, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించీ ఎక్కడా వ్యాప్తాపించినట్లు కనపడలేదు. రాజకీయ ఉపన్యాసాలు అన్నారు. ఎవరు రాజకీయ ఉపన్యాసం ఇచ్చారో స్పష్టంగా కనపడుతోంది. తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేసేది నిజంగా చిత్తశుద్ధి ఉంటే – మీరే చెప్పారు – ముఖ్యమంత్రిగారు నైతిక బాధ్యత వహించి రిజైన్ చేసారని అన్నారు. ఆనాడు కమీషనర్ గురునాథరావు గారిని మార్చి ఈ ప్రస్తుతం ఉన్న కమీషనర్ గారిని తీసుకు రావడం జరిగింది. తన యంత్రాంగం అసమర్థత మూలాన ఇంత అల్లకల్లోలం జరిగిందిని ఆ కమీషనర్ మీద మీరు ఆరోపణ చేయడం జరిగింది. ఆ కమీషనర్ మీద మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు? ఇప్పటికయినా నెవర్ లేట్ బెటర్... నైతిక బాధ్యత వహించి Are you prepared for C.B.I. enquiry? మీరు జుడిషీయల్ ఎంక్వయిరీ వేసామన్నారు. సి.బి.ఐ. ఎంక్వయిరీ జరిగినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఆ సి.బి.ఐ. ఎంక్వయిరీ రిపోర్టు రిక్విజిషన్ చేసి జుడిషియల్ ఎంక్వయిరీకి మద్దతునివ్వడానికి, వాస్తవాలు తెలియడానికీ కేంద్ర ప్రభుత్వం నుంచీ తెప్పించుకుని, దాని అధారంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుందా జుడిషియల్ ఎంక్వయిరీ చేయించడానికి. రిట్నెర్డ్ జడ్జిని వేసారు .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంకా, ఇంకా అంటే తెల్లవారిపోతుంది. ముగించండి. 304 క్రింద ఇంత టైం తీసుకున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఏమిటి తొందర? ఈ సభ మేము మాట్లాడడానికా. మీరు మాట్లాడడానికా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఫ్రీక్వెంట్‌గా ఏదో ఒకటి మాట్లాడుతుంటే, ఇర్రెలవెంట్‌గా మాట్లాడుతుంటే నా ఇంటర్‌ఫియరెన్సు ఎక్కువ అవుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇర్రెలవెంటా అండి? సిటింగ్ జడ్జిని కాకుండా రిటైర్డ్ జడ్జిని జుడిషియల్ ఎంక్వయిరీకి వేయడం వల్ల న్యాయం జరగదు. దయచేసి సిటింగ్ జడ్జిని వేయడానికి సిద్ధంగా ఉన్నారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- ఏమి న్యాయం అధ్యక్షా? మారిస్తే ఎందుకు మార్చారు? ఉంటే ఎందుకుమార్చరు? ఇదేమి న్యాయం? ఇప్పుడు గురునాథ రావు గారిని ఎందుకు మార్చారు అన్నారు. ఇప్పుడు ఉన్న వారిని మార్చమని అంటున్నారు. అడ్మినిస్ట్రేషన్ లెవల్లో మార్చడం, మార్చకపోవడం అన్న విషయం ప్రభుత్వానికి వదిలేయండి. జుడిషీయల్ ఎంక్వయిరీలో ఇప్పుడే నేను మనవి చేసాను. ఎంక్వయిరీలో అవన్నీ కూడా వస్తాయి. జుడిషియల్ ఎంక్వయిరీకి నిష్పక్ష పాతంగా మీరు దోహదం చేయండి. అన్ని తెలుస్తాయి.

[redacted]

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిష్టర్ గారు సి.బి.ఐ .....

శ్రీ పి. నాగేశ్వరరావు:- లేదు సర్, అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ముందే కాదని స్టేట్‌మెంట్ చేస్తున్నారు. అయినా సరే మా బాధ్యతగా చెబుతున్నాము సాధారణంగా ఇటువంటివి జరిగినప్పుడు రిటైర్డ్ జడ్జి కంటే సిటింగ్ జడ్జి ఉంటే మంచిది. నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన గురించి మాకు తెలియదు. ఆయన ఇంటిగ్రిటీని మేము క్వశ్చన్ చేయడం లేదు. You are under cloud. Everything must come out. ఫాక్ట్స్ మీకూ కావాలి, మాకూ కావాలి. We are appealing you to appoint a sitting judge of the Supreme Court. సి.బి ఐ రిపోర్టుని గురించి మన గవర్నమెంటు అడగవచ్చు; మనకు ఇన్ఫార్మేషన్ ఏమీ లేకపోతే సెంట్రల్ గవర్నమెంటును అడిగి సి.బి.ఐ. రిపోర్టుని తెచ్చుకుని

మాస్టే ఇందులో నిజమయిన దోషులెవరూ అన్నది అందరికీ తెలియడానికి వీలుగా ఉంటుంది. ఫ్రీవన్ టుడే ఇంపార్షియల్‌గా ఉండడానికి మీరే సెంట్రల్ గవర్నమెంటు ద్వారా సి.బి.ఐ రిపోర్టు తెప్పించి బయటకు బహిరంగ పరిస్తే మంచిది. బహిరంగ పరచకపోతే కనీసం మనం అయినా కన్విన్స్ కావడానికి బహిరంగ పరచండి. వూ ఆర్ రెస్పాన్సిబుల్ ఫర్ దిస్ అని అడగవచ్చు. సి.బి.ఐ. రిపోర్టు తెప్పించుకుని మీరు అందరికీ చూపిస్తారా? అందరికీ బహిరంగ పరచడానికి వీలు కాకపోతే అపోజిషన్ లీడర్సుకు చూపిస్తారా? లేక బహిరంగ పరుస్తారా? ప్లయింగ్ కలర్స్‌తో బయటకు వస్తే We will be very happy otherwise we will be under cloud. అని అడుగ తున్నాము.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఏ రాష్ట్రంలోనయినా ప్రత్యేకించి ఈ రాష్ట్రంలో సి.బి.ఐ ఎంక్వయిరీ జరగా లంటే రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ తీసుకోవాలి. No permission was given. They never asked. It is only false thinking that there is a C.B.I. enquiry. నెం.2 రిట్టైర్డ్ జడ్జి అని చెప్పారు. కొన్ని కారణాల వల్ల మత కలహాల వల్ల మరొక మతస్థుని కోసం వెతికి, పెద్ద వారిని సంప్రదించి వేయడం జరిగింది. రిట్టైర్డ్‌జడ్జిని వేయడం కొత్త విషయం కాదు. In 1983 two retired judges were appointed, during 1985 two retired judges were appointed, during 1986 one retired judge was appointed... ఇన్‌స్పైట్ ఆఫ్ మేము ఆలోచించి కమ్యూనల్ వయిలెన్స్ కాబట్టి జాగ్రత్త పడి ఆయన గొప్ప వ్యక్తి అని తెలుసుకున్న తరువాతనే వేసాము. We are sure that justice will be done.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పిన తరువాత కూడా నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. సరే, వారు చెప్పారు. గతంలో వారు వేసారు కాబట్టి మీరు కూడా వేయాలని కాదు. మా కోరిక ఏమంటే రిట్టైర్డ్ జడ్జి కన్నా సిటింగ్ జడ్జి మంచిదని మా కోరిక. సి.బి.ఐ ఎంక్వయిరీ వాళ్లంతట వాళ్లే వేసారని మాకు తెలిసింది. మన కోరిక కాకుండా వాళ్లు చేసినది కనీసం ఫ్లోర్ లీడర్సుకు చెప్పడానికి ఏమిటి అభ్యంతరం?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– జరగలేదని చెబితే నేను చెప్పిన తరువాత మళ్లీ మీరు అడిగితే ఎట్లా?

శ్రీ ఎం. ఓంకార్:– గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినప్పుడే సి.బి.ఐ. వారు వేస్తారు. అలాంటిది మేము అనుమతించ లేదు అన్నారు.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:– మేము అడగలేదు కూడా.

శ్రీ ఎం. ఓంకార్:– మీతో అనుమతి లేకుండా జరిగింది. సి.బి.ఐ. వాళ్లు చేసారు. రిపోర్టు ఉంది. నేను బాధ్యతతో చెబుతున్నాను ఆ మాట. దానిని మీరు ఎందుకు తీసుకు రారు?

Sri N. Janardhana Reddy:- If Omkar has got that report, let him produce that, Sir. 7.20 సా.

శ్రీ ఎం. ఓంకార్:– ఆ రోజు కూడ రాదని అనుకోకండి. దానికన్న ప్రభుత్వం ఏదైనా వ్యూ చేయండి అంటున్నాను. ఆ రోజు కూడా రాదని అనుకోకండి.

శ్రీ సివాచ్. విద్యాసాగర్‌రావు:– ముఖ్యమంత్రిగారికి నేనే మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వైదరాబాదు రోడ్లను అన్నిటిని చాల తొందరగా రిపేరు చేయించి చాల పేరు తెచ్చుకున్నారు. దానికి వారిని అభినందిస్తున్నాను. అదే లైనులో పాత బస్తీలో హిందువులు చని పోయినా, ముస్లింములు చని పోయినా చాల మంది పేద వారు చని పోయారు. కాబట్టి ఆ పాత బస్తీ రూపు రేఖలు మార్చడానికి సత్వర చర్యలు తీసుకుని చేస్తారా? ఇళ్లు లేనివారు అంటే పళ్లు అమ్ముకుని తిరిగే వారు వారి జీవనభృతి కొరకు తిరుగుతారు, వారు ఒక దగ్గర లేకపోయినారు కాబట్టి డిఫెండు చేసుకోలేకపోయినారు. అటువంటి వారికి పక్క గృహనిర్మాణం వాళ్లందరికి చేపట్టడానికి ఒక సమగ్ర పథకాన్ని రూపొందించడానికి వెంటనే మీరు సంకల్పించాలని, తరువాత జుడీషియల్ ఎంక్వయిరీ జార్జి వణక్కం గారిని వేశారు, కాని నేడు

ఆంధ్రప్రదేశ్‌లో శాసన సభ స్పీకరు గారు రూలింగు ఇచ్చినారు. శాసన సభ స్పీకరు రూలింగు అన్నిటికన్న సుప్రీము. కాబట్టి జుడిషియల్ ఎంక్వయిరీ చెల్లదు. ఖచ్చితముగా మీరు తిరిగి ఇంకో ఎంక్వయిరీ జుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డరు చేయక తప్పదు. మేము మీరూలింగుకి కట్టుబడి ఉన్నాము. ఆ ఎంక్వయిరీ చెల్లదు కాబట్టి సుప్రీమ్‌కోర్టు జడ్జి సిటింగు జడ్జితో వేరే జుడిషయల్ ఎంక్వయిరీ ఆర్డరు వేయాలి. టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు చేంజి చేయాలి. మీరు వెంటనే కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేయాలి అని మనవి చేస్తున్నాను. గౌరవనీయులు సంతోష్‌రెడ్డిగారు చెప్పనట్లు ఇటువంటి మత కలహాలు ఇక జరగకుండా ఉండాలంటే 43 సంవత్సరాల అనుభవం తరువాత మీ అందరికి మనవి చేస్తున్నాను. దీనికి శ్రీరామ జన్మ భూమిలో రామ మందిర నిర్మాణం ఒక్కటే పరిష్కారమార్గం కాబట్టి దానికి మీరందరు సహకరించాలి.

శ్రీ ఎం. ఓంకార్:– ఆ నినాదమే వేలాది మంది హత్యలకు దారి తీసింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను రూలింగు [redacted]

Sri Ch. Vidyasagar Rao:– You cannot overrule your ruling. That has gone to the poeple. It has gone out of our reach.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చిన సూచన లను దృష్టిలో పెట్టుకుని పేదవారికి సహాయం అందించడంలో పరిశీలిస్తాము.

... شری سید سجاد (آصف نگر) :– جناب ڈپٹی اسپیکر صاحب۔ سپریم کورٹ کے سٹنگ جج کے ذریعہ اسکی تحقیقات ہونا چاہئے نہیں تو آندھرا پردیش کے مسلمان اسکا بائیکاٹ کرینگے۔ جب تک پولیس آفیسرس کو یہاں سے ہٹایا نہیں جاتا جب تک تحقیقات غیر جانبدار اور مکمل نہیں ہو سکتی۔ اسلئے میں چیف منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ ان پولیس آفیسرس کا تبادلہ کردیں نہیں تو وہ لوگوں کو ڈرائینگے دھمکائینگے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ انکوائری غیر جانبدار ہونا چاہئے اور اسمیں جو بھی ملوث ہیں ان کو سخت سے سخت سزا ملنی چاہئے۔ شہر حیدرآباد کے ہندو مسلمان میں جو پرامن اور محبت کا گہوارہ ہے وہ باقی رہے اور پھر کبھی ایسے حالات سے دوچار نہیں ہونا چاہئے۔

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– నేను కండోలెన్స్ మూవ్ చేస్తున్నాను. మన రాష్ట్రంలో ఇటీవల జరిగిన అల్లర్లలో అనేక మంది అమాయక ప్రజలు మృతి చెందడం పట్ల ఈ సభ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. అమాయక ప్రజలకు అంతులేని విషాదాన్ని తెచ్చిపెట్టిన ఈ అమానుష ఘాతుక కృత్యాలు ఈ సభ ముక్త కంఠముతో ఖండిస్తున్నది. పరస్పర విశ్వాసము సుహృద్భావ వాతావరణం నెలకొనడానికి కృషిని కొనసాగించవలసిందిగా రాష్ట్రములోని అన్ని వర్గాల ప్రజలకు ఈ సభ విజ్ఞప్తి చేస్తున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెషన్ మూవ్ చేయడమైనది. ఇప్పుడు మనం చని పోయిన వారి అత్మ శాంతి కోసం రెండు నిమిషములు మౌనం పాటిద్దాము:

(సభ్యులందరు లేచి నిలబడి రెండు నిమిషములు మౌనం పాటించారు)

Mr. Deputy Speaker:- The House now stands adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 7.26 P.M. to meet again at 8.30 A.M. on Thursday, the 21st March, 1991).

పేజీ నెం.

7. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:–
1. రాష్ట్రంలో మతపరమైన హింసాకాండను గూర్చి. 754